09-05Pg1exHMNWJQEBPR:Layout 1 5/9/23 12:09 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 98, పేజీలు : 10+6 వెల : 6.50

పసిబిడ్డను రూ. 3 లక్షలకు అమ్మిన తల్లి అరెస్టు

జైలులోకి 4 కత్తులు ఎలావచ్చాయి? హైకోర్టు

13లో

# సిక్కుల సంక్షేమానికి కార్పొరేషన్



సోమవారం సిఎం జగన్‌ను కలిసిన సిక్కుమత పెద్దలు

## గురునానక్ జయంతి సందర్భంగా కార్తీక పౌర్ణమినాడు సెలవు

## సిక్కులకోసం మైనారిటీ విద్యా సంస్థ ఏర్పాటుకు సహకారం: సిఎం జగన్

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సిక్కుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని, ఇందుకు అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.వచ్చే మంత్రి వర్గంలో ఇందుకు సంబంధించి తీర్మానం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రానికి చెందిన పలువురు సిక్కు మత పెద్దలు ఏపీ స్టేట్ మైనార్టీస్ కమీషన్ సభ్యుడు జితేందర్‌జిత్‌సింగ్ నేతృత్వంలో సిఎం వైఎస్ జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలిసారు.సిక్కు మత పెద్దలు సిఎం జగన్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి సన్మానించారు.ఆయనను ఘనంగా సన్మానించారు.సిక్కు సంప్రదాయసిద్ధంగా ఆయన శిరస్త్రాణం పెట్టారు. సంప్రదాయక కరవాలాన్ని అందించారు.

అనంతరం సిఎం జగన్ వారితో సమావేశమయ్యారు. వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పందర్భంగా సిక్కుపెద్దలు ఒక శతాబ్దం కిందటి నుంచి రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాల్లో తమ సిక్కు మతస్తులందరం నివాసముంటున్నట్లు సిఎం జగన్‌కు తెలిపారు. వాణిజ్య, సామాజిక, ఆర్థిక రంగాల్లోను, ఆధ్యాత్మికంగా తాము కీలకంగానే ఉంటున్నామన్నారు. అయితే తమలో అనేక కుటుంబాలు సామాన్య, మధ్యతరగతి జీవనాన్ని సాగిస్తున్నామని తెలిపారు. ఆర్థికంగాను, విద్యా, వైద్యం పరంగాను అనుకున్నంత ప్రగతిని ≫2



## మణిపూర్ నుంచి తిరిగివచ్చిన విద్యార్థులు

### ప్రత్యేక విమానాల్లో హైదరాబాద్ చేరిక

**విజయవాడ, మే8, ప్రభాతవార్త ప్రతినిధి:** మణిపూర్‌లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సురక్షితంగా సోమవారం ప్రత్యేక విమానాల్లో హైదారాబాద్, కోలకత్తాచేరుకున్నారు. వారిని తిరిగి వారి వారి స్వస్థలాలకు పంపించేందుకు ఎపి ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. మణిపూర్‌లో అక్కడి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో హింస చెలరేగింది. గిరిజనులు, గిరిజనేతరుల మధ్య హింసాత్మక ఘర్షణలతో ఆరాష్ట్రం అట్టుడుకుతోంది.ప్రార్థనా స్థలాలు, వాహనాలకు నిరసన కారులు నిప్పంటించి భారీగా ఆస్తి, ప్రాణనష్టం కలిగించారు. ఈ పరిస్థితుల్లో తెలుగు విద్యార్థులు భయానకమైన ≫2

## తిరుమలలో మళ్లీ నిఘా వైఫల్యం!



### మొన్న డ్రోన్ కెమెరా చిత్రీకరణ.. ఉగ్రవాదుల పేరుతో మెయిల్... నేడు సెల్‌ఫోన్ కెమెరాలో ఆనందనిలయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రసిద్ధిగాంచిన హిందు పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతపై ఇటీవల కాలంలో నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు ప్రస్ఫుటమవుతోంది. పోలీసు, విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి, ఆక్టోపస్ బల గాలతో బాటు టిటిడి సెక్యూరిటీ వ్యవస్థ 24 గంటలూ అప్రమత్తంగానే వ్యవహరిస్తున్నట్లు చెబుతున్నా ఆలయ భద్రత విషయంలో లోపాలు వెలుగు చూస్తున్నాయి. ఓ వైపు మూడంచెల తనిఖీలు నిర్వహిస్తూ...చీమ చిటుక్కుమన్నా ఆగమేఘాలపై రంగం లోకిదిగే భద్రత దళాలు అప్రమత్తంగా ఉంటున్నా .... చిన్నపాటి లోపాలు ఏడుకొండలస్వామి ఆలయ రక్షణకు అవాంతరాలుగా మారుతున్నాయి. ఇందుకు నిదర్శనంగా నాలుగు నెలల క్రిందట ఓ ప్రైవేట్ సంస్థకు చెందిన సిబ్బంది డ్రోన్‌కెమెరాను ఏకంగా గోవిందుని ఆలయం ముందు ఆస్థానమండపం వద్ద నుంచి ఆలయం పైభాగం పరిసరాలు చిత్రీకరించి సోషల్ మీడియాలో ప్రసారం చేయ ≫2

## నేటి నుంచి 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం

**విజయవాడ, మే 8,ప్రభాతవార్తప్రతినిధి:** సంతృప్త స్థాయిలో ప్రజావినతుల పరిష్కారమే లక్ష్యంగా ఎపి ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమాన్ని అమలులోకి తెస్తోంది. "జగనన్నకు చెబుదాం" పేరిట ఈ కార్యక్రమం అమలులోకి వస్తోంది. 1902 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా నేరుగా సిఎం జగన్‌కు తమ సమస్యలను ప్రజలు వివరించే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభిస్తోంది. సిఎం జగన్ ఈ కార్యక్రమాన్ని స్వయంగా ప్రారంభిస్తారు.ప్రతి వినతి పరిష్కారం అయ్యే విధంగా ఈ కార్యక్రమంలో ట్రాకింగ్ ఉంటుంది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీకు ఎదురయ్యే మీ సమస్యలకు మరింత మెరుఐన నాణ్యమైన పరిష్కారం ≫2

## హిందుపురం వన్‌టౌన్ సిఐ ఇస్మాయిల్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

**విజయవాడ,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** హిందుపురం వన్‌టౌన్ సిఐ ఇస్మాయిల్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అడ్వకేట్ కమీషనర్‌గా వెళ్లిన న్యాయవాది,కోర్టు సిబ్బందిపై సిఐ దురుసు ప్రవర్తనను హైకోర్టు ధర్మాసనం సుమోటో ఫిర్యాదుగా తీసుకుని విచారణ జరిపింది. జ్యూడిషియల్ అధికారిపై దాడి, సీఐ ప్రవర్తన కోర్టు విధులను ఆటంక పరచడమేనని వ్యాఖ్యానించింది. హిందుపురం సీఐపై కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభించాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది.హిందుపురం వన్‌టౌన్ పరిధిలో ఓ వ్యక్తిని పోలీసులు అక్రమ నిర్బంధంలో ఉంచారన్న ఆరోపణలు రావడంతో అక్కడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అడ్వేకేట్ కమీషన్‌ను ఏర్పాటు చేసారు..అడ్వకేట్ కమిషనర్ న్యాయవాది పి.ఉదయ్‌సింహారెడ్డిని నియమించారు.నిర్భందంలో ఉంటే ఆ వ్యక్తిని తమ ముందు హాజరుపరచాలని కోర్టు ఆదేశించింది.దీంతో కోర్టు ఆదేశాల మేరకు 2022 అక్టోబర్ 1 హిందుపురం వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళారు.గిరిష్ అనే వ్యక్తి అక్రమ నిర్బంధంలో ఉన్నారని, పోలీసులు కొట్టినట్లు గుర్తించారు. గిరీష్‌ను కోర్టుకు తీసుకు ≫2



09-05Pg2exHMNWJQE:Layout 1 5/9/23 12:19 AM Page 1



# కర్ణాటకలో ముగిసిన ఎన్నికల ప్రచారం



కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా సోమవారం బెంగళూరులో ఓ బస్సులో ఎక్కి ప్రయాణికులతో మాట్లాడుతున్న రాహుల్

**● చివరి రోజున రాహుల్ వినూత్న ప్రచారం ● బస్సులో మహిళలతో ముచ్చటించిన కాంగ్రెస్ నేత**

**బెంగళూరు, మే 8:** కర్ణాటకలో ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. కర్ణాటక అసెంబ్లీలో మొత్తం 224 స్థానాలుండగా.. ఈ నెల 10న ఒకే విడతలో పోలింగ్ జరగనున్నది. 13న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 2613మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను ఎన్నికల సంఘం ఇప్పటికే పూర్తి చేసింది. అవసరమైన భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించింది. ముందస్తు సర్వేల ప్రకారం ప్రధాన పోటీ అధికార బీజేపీ, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మధ్యేనని వెల్లడైంది. అయితే, జెడి(ఎస్) కూడా కొన్ని స్థానాలు గెలుచుకోనున్నది. చివరిరోజు ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఒకింత వెరైటీని ప్రదర్శించారు. బెంగళూరు కన్నింగ్‌హామ్ రోడ్డు పక్కన ఉన్న 'కేఫ్ కాఫీ డే' షాపులో ఓ కప్పు కాఫీ తాగారు. పక్కనే బీఎంటీసీ బస్‌స్టాప్ ఉండగా, అక్కడ ఉన్న విద్యార్థులు, మహిళా ఉద్యోగులతో ఆ రాష్ట్ర సమస్యలపై ముచ్చటించారు. ఆ తర్వాత బస్సులో ప్రయాణిస్తూ మహిళలతో మాట కలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేపడితే మహిళలకు ప్రకటించిన గృహలక్ష్మి పథకం, రాష్ట్రంలోని బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి వారికి వివరించారు. గృహలక్ష్మి పథకం కింద ఇంటి యజమానురాలికి నెలకు రూ.2000 చొప్పున ఇస్తామని కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో పేర్కొంది. కాంగ్రెస్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించినవారిలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్, మాజీ సిఎం సిద్ధరామయ్య, తదితరులున్నారు.

**25 నియోజకవర్గాల్లో ప్రధాని మోదీ ప్రచారం**

మరోవైపు కర్ణాటకలో మరోసారి అధికారం చేపట్టేందుకు బిజెపి తన సర్వశక్తుల్నీ ఒడ్డింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన నినాదాన్నే ఇక్కడా వల్లె వేసింది. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి...వాటిని లింగాయతులు, వక్కలిగ వర్గాలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. చివరి దశ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీని రంగంలోకి దింపింది. 25 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో భారీ బహిరంగసభలు, మెగా రోడ్‌షోలను ప్రధాని నిర్వహించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ, స్మృతి ఇరానీ, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, అస్సాం సిఎం బిశ్వశర్మ, కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై, మాజీ సిఎం యడియూరప్ప,కన్నడ సినిమా హీరో కిచ్చా సుదీప్, తదితర నేతలు తమ అభ్యర్థుల తరఫున జోరుగా ప్రచారం సాగించారు. జెడిఎస్ ప్రచారం మాత్రం ఏమంత హడావుడి లేకుండా సాగింది. రైతులకు పలు సంక్షేమ పథకాలను ఆ పార్టీ ప్రకటించింది. ప్రధానంగా రైతులు, వ్యవసాయ రంగ అభివృద్ధి ఎజెండాగా ఆ పార్టీ తమ ఎన్నికల ప్రచారంలో చెప్పుకుంది. జెడిఎస్ వ్యవస్థాపకుడు హెచ్‌డి దేవెగౌడ, ఆయన కుమారుడు, మాజీ సిఎం కుమారస్వామి, తదితర నేతలు తమ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు.



సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ యువసంఘర్షణ సభలో యూత్ డిక్లరేషన్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ అగ్రనేత ప్రయాంక గాంధీ. చిత్రంలో రేవంత్ రెడ్డి తదితరులు

## హైకోర్టు తీవ్ర ఆగ్రహం

≫వెళ్తానని చెప్పగా, సిఐ ఇస్మాయిల్ అడ్వకేట్ కమిషనర్‌నూ దురుసుగా ప్రవర్తించారు. ఆయనపై చేయిచేసుకున్నారు.ఈ వ్యవహారంపై ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు గతంలో సీఐ ఇస్తాయల్‌ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు వివరణ ఇవ్వాలని కోరింది.సిఐ ఇస్మాయిల్ ఇచ్చిన సమాధానం పట్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు సంతృప్తి చెందలేదు.ఈ అంశంలో డిజిపి నుంచి రెండు వారాల్లో వివరణ కోరాలని అనంతపురం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జితో పాటు అప్పటి జస్టిస్ బట్టు దేవానంద్ రిజిస్ట్రీకి స్పష్టం చేసారు.సకాలంలో డీజీపీ నుంచి సమాధానం రాలేదని న్యాయమూర్తికి హైకోర్టు హైకోర్టు రిజిస్ట్రీ గతంలోనే తెలిపింది.తాజాగా ఈ కేసుపై విచారణను జరిపిన హైకోర్టు సీఐపై కోర్టు దిక్కరణ చేపట్టాని ఆదేశాలు జారీ చేసింది.

## తిరిగివచ్చిన విద్యార్థులు

≫పరిస్థితులు చవిచూసారు.వారిని రాష్ట్రానికి రప్పించేందుకు అన్ని సహాయక చర్యలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేసారు.విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అక్కడ 161 మంది ఎపి విద్యార్థులున్నారని గుర్తించామని ప్రకటించారు.వారిని మణిపూర్‌లోని ఇంపాల్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానాల్లో హైదారాబాద్, కోల్‌కత్తా తరలిస్తామని తల్లిదండ్రులు ఎటువంటి అధైర్యపడవద్దని ప్రకటించారు. ఈ క్రమంలో రాష్ట్రప్రభుత్వ అధికారులు ఏవియేషన్ అధికారులతో సంప్రదించి,ప్రత్యేక విమానాల్లో రాష్ట్రానికి రప్పించాడని అనుమతి తీసుకున్నారు.దీంతో మణిపూర్ నుంచి ప్రభుత్వ ఖర్చులతో విమానాల్లో విద్యార్ధిని, విద్యార్థులు నేటి మధ్యాహ్నానికి హైదారాబాద్,కోల్‌కత్తా చేరుకున్నారు. మరి కొంతమంది విద్యార్థులు సాయంత్రానికి,రాత్రికి వారి,వారికి నిర్దేశించిన విమానాశ్రయాలకు చేరుకుంటారు.అక్కడ నుంచి వారిని ప్రత్యేక బస్సుల్లో వారి పట్టణాలు, నగరాలకు తరలిస్తారు. ఎపి సమాచార శాఖ అందించిన వివరాలను అనుసరించి 106 మంది ఎపి విద్యార్థులు మణిపూర్ నుంచి హైదారాబాద్‌కు నేటి మధ్యాహ్నం చేరుకున్నారు.వారికి ఏంపీ మార్గాని భరత్ స్వాగతం పలికారు. అందరిని తమ స్వస్థలాలకు చేరుస్తామని తెలిపారు. మరో వైపు మణిపూర్‌నుంచి 55మంది విద్యార్థులు కోల్‌కత్తా చేరుకున్నారు. అక్కడనుంచి మొదట 27 మంది విద్యార్థులు మొదట విమానంలోనే హైదారాబాద్ చేరుకుంటారు. మధ్యాహ్నం రెండుగంటల ప్రాంతానికి మరో 15 మంది విద్యార్థులు హైదరాబాద్‌కు విమానంలో చేరుకుంటారు.రాత్రికి మరో 13 మంది విద్యార్థులు కోల్‌కతా నుంచి హైదారాబాద్ చేరుకుంటారు.మన రాష్ట్రానికి చెందిన తెలుగు విద్యార్థులతో పాటు తెలంగాణా స్టూడెంట్స్‌ను హైదరాబాద్‌చేర్చారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు సమన్వయంతో ప్రత్యేక బస్సుల్లో విద్యార్థు లను స్వస్థలాలకు పంపిస్తున్నాయి. తమ పిల్లలను సురక్షితంగా రాష్ట్రానికి తరలించిన ఎపఇ ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసారు. సిఎం జగన్ ఈవిషయంలో అత్యంత సమన్వయంతో వ్యవహరించి, తమపిల్లలను క్షేమంగా రాష్ట్రానికి రప్పించడం సంతోషంగా ఉందని పలువురు తల్లిదండ్రులు వ్యాఖ్యానించారు. విద్యార్థులు మణిపూర్‌నుంచి రాష్ట్రానికి చేరకునేంతవరకు సిఎం జగన్ అధికార యంత్రాంగంతో పూర్తి సమన్వయంతోఉన్నారని సిఎం కార్యదర్శి ముత్యాలరాజు తెలిపారు.

## ఆనందనిలయం చిత్రీకరణపై చట్టరీత్యా చర్యలు: టిటిడి

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆనందనిలయం పరిసరాలను చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్ హెచ్చరించారు. దేవాదాయ శాఖ టిటిడి నిభంధనల మేరకు తిరుమల ఆలయంలోనికి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్‌లు, వీడియో చిత్రీకరణ వస్తువులు తీసుకెళ్లడం నిషేధం. అలాంటిది ఆదివారం రాత్రి భారీ వర్షంకురిసిందని, దాదాపురెండుగంటలు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడటంతో భక్తులెవరో పెన్ కెమెరాతో వచ్చి ఇలా చేశారని అనుమానం వ్యక్తం చేస్తున్నామన్నారు. సిసిటివిల పుటేజీ ద్వారా సదరు భక్తుడిని గుర్తించి చర్యలు తీసుకుంటామని చెప్పిన సివిఎస్ఓ సోమవారంరాత్రికిరాత్రే ఓమహిళభక్తురాలని ఎలా చెప్పేశారనేదికూడా ఇప్పుడు అనుమానాలకు తావిస్తోంది. ఏది ఏమైనా ఈ భారీలోపం తప్పిదంపై టిటిడి ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తే తప్ప ఇలాంటివాటిని అరికట్టలేరనేది భక్తులనుంచి వినిపిస్తున్న వాదనలు.

## మళ్లీ నిఘా వైఫల్యం!

≫డంతో పెద్ద దుమారాన్ని రేపింది. ఈ తప్పిదంపై టిటిడి అధికారులు చేతులు కాలాక ఆకులుపట్టుకున్న చందంగా ఆలయం ముందు అత్యాధునిక నిఘానేత్రాలు ఉన్నా కనిపెట్టలేకపోగా డ్రోన్‌తో చిత్రీకరించిన సిబ్బంది ఫోటోలను సామాజికమాధ్యమాల్లో పోస్టుచేయడంతో సంచలనం కలిగించింది. ఈ వ్యవహారంపై టిటిడి అధికారులు తప్పిదాలను కప్పిపుచ్చుకునేలా పొరబాటు జరిగిందని సమర్థించుకున్నారు. అంతేగాక తప్పిదమనే వివరణతో సరిపెట్టుకున్నారు. ఆరోజు ఘటనలో భద్రత సిబ్బందిపై చర్యలు తీసుకునివుంటే తరచూ ఇలాంటి తప్పిదాలు జరగవనే వాదన వేలాదిమంది భక్తుల నుంచి వ్యక్తమవుతోంది. అంతేగాక పవిత్రమైన తిరుమలకు నిషేధమున్న మద్యం,మాంసం,ధూమాపానం,చివరకు గంజాయికూడా కాంట్రాక్టు సిబ్బంది చేరవేస్తున్నారంటే టిటిడిలో విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం, ఎస్‌పిఎఫ్ విభాగం పనితీరు ఏ పాటిదో తెలుస్తుంది. ఈ రెండు విభాగాల్లో మితిమిరిన జోక్యం....ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, పోలీసుశాఖనుంచి డిప్యూటేషన్‌పై తీసుకున్న హోమ్‌గార్డులు ఇలా ఎవరి ఇష్టానుసారం పెత్తనం చేస్తుండటమే భద్రతపై సమన్వయలోపం తేటతెల్లంచేస్తోంది. ఈ బలమైన ఆధారాలు వెల్లడువుతున్న తరుణంలో పటిష్టంగా విధులు నిర్వహించాల్సిన నిఘాభద్రత విభాగం, ఎస్‌పిఎఫ్ విభాగాలు సామాన్యభక్తుల పట్ల చేస్తున్న తనిఖీలు అనుమానితులపై ఉండటం లేదనేది బహిరంగ సత్యం. అంతేగాక నాలుగురోజుల క్రిందట ఏకంగా తిరుమలలో పారిశుధ్యకార్మికుల పేరుతో ఉగ్రవాదులు మకాం వేశారనే పోలీసులకు అందిన మెయిల్ ఆధారంగా పుకార్లు సృష్టించారు. ఈ పుకార్లతో తిరుమలలో హల్‌చల్ చేసిన పోలీసు,భద్రత విభాగం నిజంగా దీనిపై కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లిప్తంగా ఉంటుందనే విమర్శలు లేకపోలేదు. ఇందుకు మళ్లీ తాజాగా కొందరు భక్తులు తమవెంట సెల్‌ఫోన్ (పెన్‌కెమెరా అంటున్న టిటిడి భద్రత విభాగం)ను ఆలయంలోనికి తీసుకెళ్లి ఏకంగా ఏడుకొండలవాడు కొలువైన ఆనందనిలయం నాలుగువైపులా చిత్రీకరించారంటే భద్రత వైఫల్యం ఏంటనేది అర్థమవుతుంది. అసలు సెల్‌ఫోన్‌నే వెంట తీసుకెళ్లారా?లేక పెన్‌కెమెరాతో ఆలయం లోపలకు చేరారా అనేది స్పష్టంగా వెల్లడించలేకపోతున్న టిటిడి నిఘాభద్రత విభాగం అధికారుల పనితీరు మాత్రం ఆందోళనకరంగా మారింది. ఇందుకోసమే పటిష్టభద్రత వ్యవస్థను తిరుమలలో నెలకొల్పారు. అంతకుమించి ఆక్టోపస్ భద్రత దళాలు అనుక్షణం తమ డేగకళ్లతో పహారాకాస్తున్నా చిన్నచిన్న తప్పిదాలు మాత్రం దేశవిదేశాల్లోని వెంకన్న భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. దీనికంతటికీ టిటిడి నిఘాభద్రత (విజిలెన్స్ సెక్యూరిటీ)విభాగంలో ఏళ్ళతరబడి తిష్టవేసిన డిప్యూటేషన్ అధికారులు, ఏదో మొక్కుబడిగా తమ విధులు నిర్వహించి, తమ పని చక్కబెట్టుకున్నామనుకుంటున్న అధికార వ్యవస్థ లోపాలేననేది అవగతం చేసుకోవాలి. దాదాపు నాలుగువేలమందిపైగా భద్రత బలగాలు కొండపై ఆలయ భద్రతకు ఉన్నా తప్పిదాలను నియంత్రించలేకపోతుండటం విచారకరం. ఆలయంలోపలకు సెల్‌ఫోన్ తీసుకెళ్లినా, పెన్‌కెమెరా తీసుకెళ్లినా ఆనందనిలయం పరిసరాల్లో నిఘానేత్రాల పర్యవేక్షించే సిబ్బంది నిద్రపోయారా? కనిపెట్టలేకపోవడం వెనుక లోపం ఎవరిదనేది ఇప్పుడు సంచలనంగా మారింది.పైగా అకాల భారీవర్షానికి రెండుగంటలు విద్యుత్‌సరఫరా అంతరాయంతోనే ఇలా జరిగిందని టిటిడి భద్రత విభాగం ప్రకటించడం మరీ కోసమెరుపు.

## 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం

≫చూపాలన్న తపనతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.సంక్షేమ పథకాలు అందుకోవడంలో ఇబ్బందులున్నా, పెన్షన్‌కానుకల్లో సమస్యలు ఎదురైనా, ఆరోగ్యశ్రీ సేవలు పొందడంలో అవాంతరాలు ఎదురైనా రైతన్నలకైనా. అక్కచెల్లెమ్మలకైనా అవ్వాతాతలకు ఇతర ఇబ్బందులున్నా 'జగనన్నకు చెబుదాం' ద్వారా పరిష్కరించుకునే వీలు కలుగుతుంది. రెవెన్యూ రికార్డులకు సంబంధించి ఏమైనా సమస్యలున్నా, ప్రభుత్వ సేవలకు సంబంధించి మరే ఇతర వ్యక్తిగత ఇబ్బందులున్నా, 'జగనన్నకు చెబుదాం' ద్వారా సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళవచ్చు.

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయగానే కాల్‌సెంటర్ ప్రతినిధి సంప్రదింపులోకి వస్తారు.ఆయనకు సమస్యను చెప్పగానే ఫిర్యాదు నమోదు చేసుకుని వైఎస్ఆర్ (యువర్ సర్వీస్ రిక్వెస్ట్) ఐడిని కేటా యిస్తారు. ఎప్పటికప్పుడు అర్జీ స్టేటస్ గురించి ఎస్‌ఎంఎస్ ద్వారా ఫిర్యాదికి అప్డేట్ అవుతుంది. సమస్య పరిష్కారం అయిన తరువాత ప్రభుత్వ సేవలుపై అభిప్రాయాన్ని పంచుకోవడానికి వీలు లభిస్తుంది. ఈ కార్యక్రమాన్ని మంగళవారం సిఎం జగన్ తన కార్యాలయం నుంచి లాంఛనంగా ప్రారంభిస్తారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:08/05/23

| DAY - SINGAM SERIES Dr No:186 | DAY - KUIL SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.100000/- 187148 | 1st Prize Rs.100000/- 568793 |
| 2nd Prize Rs.7000/- 10186 | 2nd Prize Rs.7000/- 46297 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17016 18800 19047 22636 24415 | 43636 52129 52627 54217 57131 |
| 25689 51953 58263 84196 89772 | 71978 90774 93737 94669 98746 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1033 2756 3785 3832 4579 4873 5545 | 0891 1922 3148 3914 4260 5408 5498 |
| 7311 8756 9667 | 9224 9244 9933 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0620 0912 1930 3213 3923 4320 5746 | 0304 3391 4009 4407 5025 5314 5418 |
| 6339 7023 8527 | 5611 6277 6574 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1089 3037 4504 5776 7485 9222 | 0023 1932 2937 4352 5637 6636 8850 |
| 0008 1491 3238 4758 5865 7496 9242 | 0099 2053 3046 4463 5638 6637 8855 |
| 0073 1629 3326 4835 5900 7513 9414 | 0314 2087 3120 4572 5666 6662 8923 |
| 0097 1634 3418 4933 5910 7516 9446 | 0604 2117 3204 4670 5749 6796 8962 |
| 0254 1790 3528 5011 6049 7540 9572 | 0650 2245 3254 4788 5869 6840 9255 |
| 0315 1819 3716 5072 6127 7667 9590 | 0756 2317 3343 4823 5880 6883 9328 |
| 0328 2083 3786 5092 6252 7735 9654 | 0791 2410 3384 4844 5999 6891 9356 |
| 0492 2188 3807 5210 7070 8311 9742 | 0853 2469 3467 4881 6020 7647 9626 |
| 0532 2244 3812 5234 7078 8419 9801 | 1113 2545 3556 4942 6032 7874 9673 |
| 0557 2331 4054 5243 7101 8683 9923 | 1174 2578 3617 5031 6330 7962 9800 |
| 0700 2795 4110 5334 7180 8862 | 1367 2604 3625 5034 6349 8156 |
| 0788 2891 4141 5355 7203 8961 | 1394 2668 3901 5172 6427 8198 |
| 0914 2910 4341 5523 7264 8986 | 1744 2705 4088 5277 6470 8317 |
| 1057 2977 4494 5525 7344 9041 | 1781 2867 4104 5427 6488 8445 |
| 1083 3008 4502 5578 7449 9104 | 1785 2932 4168 5519 6562 8754 |

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:08/05/23

| DAY - ROSA SERIES Dr No:186 | DAY - DEAR SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.100000/- 419442 | 1st Prize Rs.100000/- 836827 |
| 2nd Prize Rs.7000/- 00931 | 2nd Prize Rs.7000/- 98098 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00926 06204 15716 16060 18648 | 13960 22952 26995 32924 43336 |
| 20944 21307 33045 64580 66531 | 60634 68469 78079 87465 94449 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2278 2496 3077 3733 4536 4623 6135 | 0389 0430 0733 1351 4984 5478 5692 |
| 6957 9069 9734 | 6899 8338 9443 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1095 3251 4848 5109 5290 5990 6144 | 0926 2016 2358 4288 5092 5251 5312 |
| 8575 9830 9898 | 7731 8263 8772 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0089 1454 2609 4018 5508 7702 9204 | 0056 2072 3857 5041 6171 7805 9046 |
| 0133 1489 2839 4028 5524 7786 9326 | 0203 2149 3861 5413 6239 7874 9047 |
| 0181 1650 2902 4052 5630 7807 9362 | 0225 2218 3947 5440 6328 7907 9087 |
| 0222 1795 2928 4072 5707 7865 9486 | 0392 2401 4033 5455 6387 7976 9208 |
| 0223 1818 2936 4326 5726 7916 9567 | 0534 2414 4158 5583 6509 8028 9317 |
| 0343 1837 3079 4416 5952 7998 9585 | 0562 2537 4233 5730 6529 8052 9619 |
| 0450 1871 3093 4428 6055 8260 9693 | 0645 2608 4374 5811 7027 8148 9653 |
| 0454 1885 3423 4532 6339 8373 9808 | 0920 2690 4441 5860 7098 8166 9742 |
| 0659 1888 3446 4686 6420 8585 9952 | 0984 2782 4478 5885 7143 8168 9799 |
| 0685 1917 3585 4921 6753 8636 9964 | 0993 2821 4587 5895 7171 8242 9947 |
| 0718 2055 3859 5032 6826 8649 | 1157 3068 4600 5916 7242 8523 |
| 0748 2112 3896 5069 7147 8660 | 1244 3099 4644 5918 7525 8542 |
| 0833 2211 3942 5214 7203 8720 | 1246 3161 4707 6073 7531 8896 |
| 1115 2506 3976 5249 7207 8738 | 1247 3250 4886 6083 7605 8959 |
| 1128 2578 3988 5265 7598 8770 | 1730 3539 4971 6100 7709 8961 |

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:08/05/23

| DAY - THANGAM SERIES Dr No:186 | DAY - VAIRAM SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.100000/- 162134 | 1st Prize Rs.50000/- 276185 |
| 2nd Prize Rs.7000/- 38605 | 2nd Prize Rs.7000/- 34754 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14652 26442 34228 35497 39613 | 02188 15130 22100 24494 31475 |
| 49299 54692 65648 65961 89970 | 39195 44573 63806 85828 93918 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0078 0943 1928 2522 3098 4376 4387 | 0348 1993 2429 3320 4029 4121 4944 |
| 4865 6647 8007 | 4970 6460 8826 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1306 2596 2629 2648 3407 4243 4365 | 0921 1033 1910 2065 2555 3173 5167 |
| 8781 9018 9027 | 6585 7503 9098 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0116 2004 4022 4934 5886 7008 8484 | 0059 1322 3022 4916 6591 7831 8858 |
| 0306 2054 4025 4975 5889 7105 8688 | 0134 1426 3104 5046 6700 7880 8865 |
| 0491 2175 4105 4979 6068 7290 8771 | 0213 1461 3127 5148 6737 7937 8921 |
| 1062 2297 4131 5147 6077 7577 8951 | 0229 1496 3565 5184 6750 7962 8975 |
| 1194 2729 4143 5313 6334 7857 9020 | 0302 1574 3676 5353 6837 8259 9007 |
| 1253 2953 4258 5394 6337 7864 9186 | 0385 1636 3731 5376 6980 8316 9497 |
| 1298 3267 4545 5500 6344 7928 9418 | 0391 1638 3943 5444 7167 8332 9541 |
| 1345 3436 4597 5505 6388 8000 9509 | 0400 1795 3978 5491 7177 8430 9742 |
| 1454 3445 4645 5581 6511 8011 9662 | 0475 1922 4280 5693 7325 8439 9911 |
| 1485 3635 4664 5696 6518 8041 9678 | 0556 1934 4346 5800 7407 8457 9977 |
| 1512 3718 4738 5750 6589 8080 | 0754 1985 4619 5881 7550 8491 |
| 1688 3729 4747 5772 6822 8270 | 0864 2533 4746 5900 7578 8538 |
| 1782 3755 4760 5784 6935 8331 | 1219 2796 4813 6216 7582 8666 |
| 1843 3863 4837 5825 6958 8354 | 1252 2856 4833 6298 7693 8687 |
| 1938 3906 4847 5845 6966 8364 | 1307 2931 4849 6519 7771 8800 |

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:08/05/23

| DAY - NALLANERAM SERIES Dr No:186 | DAY - MANI SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.50000/- 314967 | 1st Prize Rs.50000/- 593355 |
| 2nd Prize Rs.7000/- 24860 | 2nd Prize Rs.7000/- 60331 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02814 05697 29260 45347 50457 | 20898 24212 36996 57121 63620 |
| 50941 76450 76820 90856 92572 | 67269 83460 93224 96377 99842 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2187 4657 5150 5434 6896 7162 8044 | 0856 1413 1597 2024 5801 6189 6730 |
| 9196 9268 9668 | 7250 7384 8883 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1100 1398 2864 3070 4336 5015 6903 | 1644 3106 4774 4896 5448 5932 6047 |
| 7857 8703 9413 | 7693 7965 8312 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0213 2230 3641 4812 6034 7689 8972 | 0058 0871 2272 3785 5420 6760 8656 |
| 0219 2409 3646 4866 6121 7770 9029 | 0078 0997 2335 4363 5852 6852 8861 |
| 0280 2419 3683 4919 6222 7785 9044 | 0113 1217 2392 4427 5860 6862 8976 |
| 0338 2497 3694 5218 6304 7937 9053 | 0133 1392 2497 4429 5966 6868 9216 |
| 0449 2662 3703 5222 6383 7958 9088 | 0227 1460 2507 4470 6104 6987 9524 |
| 0543 2733 3704 5229 6479 7967 9215 | 0304 1563 2565 4600 6186 7041 9593 |
| 0630 2836 3964 5235 6525 8191 9316 | 0369 1565 2645 4676 6425 7182 9664 |
| 0696 3091 3965 5306 6802 8346 9519 | 0635 1768 3096 4835 6451 7295 9779 |
| 0885 3103 4000 5411 7225 8465 9520 | 0679 1840 3163 4866 6461 7361 9799 |
| 1261 3110 4062 5490 7238 8595 9628 | 0704 1976 3212 4982 6481 7441 9984 |
| 1437 3119 4260 5645 7257 8610 | 0708 1977 3229 5044 6540 7595 |
| 1510 3248 4395 5730 7271 8825 | 0732 2017 3362 5157 6608 7893 |
| 1612 3565 4597 5749 7347 8830 | 0828 2045 3395 5192 6699 8322 |
| 1849 3596 4693 5876 7530 8840 | 0839 2080 3577 5202 6735 8329 |
| 2160 3600 4807 5940 7671 8890 | 0848 2197 3745 5203 6744 8469 |

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:08/05/23

| DAY - KUMARAN SERIES Dr No:186 | DAY - VISHNU SERIES Dr No:186 |
|---|---|
| 1st Prize Rs.50000/- 168345 | 1st Prize Rs.50000/- 643133 |
| 2nd Prize Rs.7000/- 78644 | 2nd Prize Rs.7000/- 34317 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25157 28818 29602 30564 39569 | 03766 06356 18224 29101 41669 |
| 47295 59637 66093 79029 97757 | 46239 48435 52957 58506 81282 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0372 0622 1410 1943 2626 3186 6026 | 0867 2932 3086 4862 5160 5727 6377 |
| 8029 9671 9985 | 9232 9672 9792 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0544 0631 1163 1550 3840 4687 4717 | 1139 1442 2330 3704 3739 4318 5271 |
| 4957 7715 7805 | 6598 8946 9926 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1991 3170 4978 6062 7862 9103 | 0011 1649 2928 4359 5997 7394 8960 |
| 0163 2087 3383 5148 6122 7894 9201 | 0085 1832 2941 4411 6104 7453 9095 |
| 0222 2103 3528 5169 6126 7954 9378 | 0089 1842 3256 4655 6126 7625 9106 |
| 0313 2116 3707 5183 6185 8068 9381 | 0292 1885 3284 4798 6166 7790 9160 |
| 0590 2138 3794 5243 6193 8158 9407 | 0434 1897 3321 4808 6178 7824 9388 |
| 0612 2237 4055 5503 6271 8275 9531 | 0484 2044 3450 4894 6246 8000 9416 |
| 0653 2321 4223 5506 6278 8342 9571 | 0524 2069 3484 4899 6604 8005 9524 |
| 0821 2533 4310 5510 6320 8481 9582 | 0642 2073 3721 4998 6710 8041 9574 |
| 0987 2631 4514 5533 6529 8521 9598 | 0704 2086 3856 5207 6783 8175 9700 |
| 1133 2653 4563 5541 6752 8629 9752 | 0751 2228 4062 5225 6825 8284 9739 |
| 1179 2708 4651 5583 6763 8761 | 1237 2253 4141 5394 6866 8656 |
| 1209 2718 4720 5639 6818 8801 | 1455 2580 4183 5491 7144 8672 |
| 1279 2735 4850 5664 6941 8803 | 1475 2648 4205 5527 7153 8674 |
| 1581 2918 4929 5674 7450 8900 | 1500 2791 4264 5811 7306 8717 |
| 1699 3082 4956 6015 7624 8930 | 1614 2854 4352 5918 7331 8908 |

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:08/05/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:186 | DAY - LION SERIES Dr No:45 |
|---|---|
| 1st Prize Rs.50000/- 532728 | 1st Prize Rs.50000/- 218221 |
| 2nd Prize Rs.7000/- 65136 | 2nd Prize Rs.7000/- 42921 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19148 21207 32516 43429 54352 | 18836 29200 29985 31711 42404 |
| 65620 76217 76674 87868 98913 | 53490 64704 75592 86331 97183 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0094 1708 3137 3579 3766 4001 5051 | 1180 3603 3618 4174 5387 6161 6504 |
| 6565 7361 7450 | 8271 8872 9800 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0847 1013 1996 2147 2803 3563 7183 | 1800 2184 3060 3607 3997 4383 7770 |
| 7824 8333 9886 | 8158 8371 8525 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1541 3216 4603 6117 7614 9150 | 0002 2045 3244 4609 6125 7370 8748 |
| 0137 1570 3221 4722 6123 7712 9160 | 0034 2143 3289 4667 6137 7385 8900 |
| 0395 1751 3391 4733 6393 7896 9194 | 0062 2380 3451 4730 6171 7451 8908 |
| 0557 1913 3649 4905 6499 7988 9382 | 0206 2387 3581 4758 6172 7494 8947 |
| 0631 2022 3884 4932 6548 8005 9420 | 0325 2637 3646 4949 6220 7541 9121 |
| 0782 2069 4145 5092 6587 8081 9481 | 0497 2703 3664 4955 6452 7545 9212 |
| 0960 2131 4189 5109 6637 8173 9542 | 0527 2743 3676 5319 6540 7558 9353 |
| 1191 2132 4225 5447 6821 8519 9568 | 0585 2755 3777 5512 6619 7653 9412 |
| 1224 2219 4290 5619 6882 8533 9655 | 0710 2757 3991 5578 6621 7666 9903 |
| 1250 2815 4329 5642 6946 8535 9975 | 0769 2784 4069 5848 6739 7976 9992 |
| 1260 2839 4341 5842 7028 8585 | 0857 2895 4105 5928 6741 8129 |
| 1297 2960 4357 5937 7054 8865 | 1067 2969 4111 5935 6766 8319 |
| 1347 3120 4538 6045 7057 9074 | 1329 2998 4120 6003 6939 8334 |
| 1442 3158 4551 6056 7391 9080 | 1553 3017 4275 6042 7009 8376 |
| 1444 3192 4559 6109 7464 9102 | 1836 3028 4472 6092 7247 8493 |

## సిక్కుల సంక్షేమానికి కార్పొరేషన్

≫సాధించని స్థితిలో ఉన్నామన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఆటోమొబైల్‌రంగంలో వ్యాపారాభివృద్ధికి తమకు సహకరించాలని కోరారు.తమలో కొందరు సంచార వ్యాపారాలు సాగించే సందర్భంలో పలు సమస్యలు ఎదుర్కోంటున్నట్లు తెలిపారు.తమ సిక్కులను ఆదుకునేందుకు సామాజికంగా అండగా ఉండేందుకు ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవశ్యకతను వారు సిఎం జగన్‌కు వివరించారు. ప్రత్యేకంగా తమ కోసం కార్పోరేషన్ ఉండటం వలన తమ వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.సిఎం జగన్ సిక్కు మత పెద్దల విజ్ఞప్తికి స్పందిస్తూ సిక్కులు రాష్ట్ర సాంస్కృతిక జీవనంలో అంతర్భాగంగా మారారన్నారు.వారు ఆయా రంగాల్లో సాధిస్తున్న ప్రగతి అభినందనీయమన్నారు. కచ్చితంగా అతి త్వరలోనే సిక్కుల కోసం ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసారు. త్వరలో జరుగబోయే మంత్రివర్గ సమావేశంలో సిక్కు కార్పోరేషన్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటా మన్నారు.ఆ వెంటనే ఆర్డినెన్స్ కుడా తీసుకుని వస్తామన్నారు.సిక్కు మత పెద్దలు కోరినట్లే గురుద్వారాలకు ఆస్తి పన్ను నుంచి మినహాయింపు ఇస్తామన్నారు.వాటి అభివృద్ధి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. గురుద్వారాల్లో పూజారులైన గ్రందీలకు,పుజారులు,పాస్టర్లు, మౌల్వీల్లానే అన్ని రకాల ప్రయోజనాలను కల్పిస్తామన్నారు.గురునానక్ జయంతి రోజైన కార్తీక పౌర్ణమి నాడు సెలవుదినంగా ప్రకటించేందుకు కుడా అంగీకారం తెలుపుతున్నట్లు సిఎం జగన్ తెలిపారు.ఇందుకు అనుగుణంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు.సిక్కుల కోసం ఒక మైనార్టీ విద్యాసంస్థను ఏర్పాటు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని సిఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.అన్ని రంగాల్లోను మైనార్టీలు అభివృద్ధిని సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యా, వైద్యరంగాల్లో మైనార్టీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం జగన్ తెలిపారు. ఆయా రంగాల్లో ఆసక్తిని చూపించే మైనార్టీ వర్గాలకు తమ ప్రభుత్వం ఆర్ధికంగా సహకారం అందిస్తోంద న్నారు. మైనార్టీలకు చెందిన ఆస్తులను పరిరక్షిస్తుందన్నారు.

ఈ విషయంలో ఒక స్థిరమైన కార్యచరణతో ప్రభుత్వం ముందడుగులు వేస్తోందన్నారు. అదే దిశలో సిక్కులందరికి ప్రభుత్వం ప్రయోజనాలను కల్పిస్తుందన్నారు. సిక్కులు సూక్ష్మ,చిన్న,మధ్యతరగతి పారిశ్రామికరంగంలో ముఖ్యంగా కీలక పాత్ర వహిస్తున్నారు. వారికి ఈ రంగంలో ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు. ఈరంగంలో అభివృద్దిని సాధించేందుకు ప్రభుత్వం అర్ధికంగా అండగా నిలుస్తోందన్నారు. పారిశ్రామిక రంగాల్లోను సిక్కులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. సిక్కులు రాష్ట్రాభ్యున్నతికి అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు.కచ్చితంగా అన్ని సందర్భాల్లోను వారికి అండగా ఉంటామన్నారు.

## టెక్సాస్ కాల్పుల్లో తెలుగు యువతి మృతి



**హైదరాబాద్ (ఎల్.బి.నగర్,) మే 8 ప్రభాతవార్త :** అమెరికాలో మరోసారి తుపాకీ పేలింది. ఈ తుపాకీ పేలుళ్లలో హైదరాబాద్ యువతి మూల్యం చెల్లించుకోవలసి వచ్చింది. అమెరికాలో విద్యాభ్యాసం కోసం వెళ్లి అక్కడే ఉద్యోగం చేస్తూ ఆ యువతీ స్థిరపడింది. కూతురి మరణం వార్తతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నగరంలోని సరూర్‌నగర్‌కు చెందిన రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి నర్సిరెడ్డి అరుణల కూతురు తాటికొండ ఐశ్వర్యారెడ్డి(27) టెక్సాస్‌లోని ప్రీమియం అవుట్‌లెట్ మాల్‌లో జరిగిన కాల్పుల్లో మృతి చెందింది. వీరి స్వస్థలం నల్గొండ జిల్లా నేరేడుచర్ల. కాగా మృతురాలి తండ్రి నర్సిరెడ్డి న్యాయవాది వృత్తి చేస్తూ అంచలంచెలుగా ఎదిగి రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదిగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. న్యాయమూర్తి నర్సిరెడ్డికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉంది. ఐశ్వర్యరెడ్డి 2018లో పైచదువుల కోసం వెళ్లి అక్కడే పర్ఫెక్ట్ జనరల్ కాంట్రాక్టర్స్ కంపెనీలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌కు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అలెన్ ప్రీమియం అవుట్‌లెట్స్ అనే పెద్ద మాల్‌లో స్థానిక కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ ఘటన జరిగింది. కాగా సరూర్ నగర్‌లోని న్యాయమూర్తి నివాసం వద్ద లోపలికి రావడానికి ఎవరిని అనుమతించడం లేదు, ఎటువంటి వివరాలు కూడా వెల్లడించడం లేదు.

### వారం - వర్జ్యం

**9-5-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి
చవితి సా.05-25; మూల రా.07-11
వర్జ్యం సా.05-39 ల 07-11
తిరిగి తె.04-13 ల 05-43
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు యథాతథం. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**వృషభం:** సామాన్య ధన లాభం. శుభ కార్యాలకు అనుకూలం.

**మిథునం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** వ్యాపారులకు పోటీ అధికం. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. విద్యార్థులకు అపూర్వ విజయం.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** వాహన యోగం. సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఖర్చులను నియంత్రిస్తారు.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు సామాన్యం. రుణాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**ధనుస్సు:** ఖర్చులధికం. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**మకరం:** రుణాలు చేస్తారు. చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా ఉండండి.

**కుంభం:** వృథా సంచారం చేస్తారు. అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

09-05Pg3exHMNWJQE:Layout 1 5/9/23 12:26 AM Page 1



# అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా నిలుస్తున్నాం

## దువ్వాంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి బొత్ససత్యనారాయణ

**విజయనగరం(గరివిడి), మే8 (ప్రభాత వార్త) :** పేద ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ.. సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అటు అభివృద్ధికి, ఇటు సంక్షేమానికి చిరునామాగా నిలుస్తున్నామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి వారికేం కావాలో అవి అందజేస్తున్నామని గుర్తు చేశారు. గరివిడి మండలంలోని దువ్వాం గ్రామంలో సోమవారం చేపట్టిన గడప గడపకుమన ప్రభుత్వం, రోడ్డు పనులకు శంకుస్థాపనల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. దీనిలో భాగంగా ముందుగా రూ.2 కోట్ల అంచనాతో నిర్మించనున్న గరివిడిబొప్పడాం రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో సేరిపేట, దువ్వాం గ్రామాలకు అంతర్గత రోడ్ల నిమిత్తం మరొక రూ.20 లక్షలు కేటాయిస్తూ ప్రకటన చేశారు. దువ్వాంలో ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి బొత్స పలు అంశాలపై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై, చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలను ఆరా తీశారు. సేవల అందుతున్న తీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందిని వేదిక ముందుకు పిలిచి వారు అందిస్తున్న సేవల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రజల నుంచి కొన్ని విజ్ఞప్తులు రాగా మంత్రి స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మశాన వాటిక నిమిత్తం పంట భూములు పోతున్నాయని కొందరు మంత్రి దృష్టికి తీసుకురాగా.. భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపాలని స్థానిక రెవెన్యూ అధికారులకు సూచించారు. అంతర్గత రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా ప్రకటించారు. మంగళవారం నుంచి ప్రారంభం కానున్న జగనన్నకు చెబుదాం ప్రజలు వారి కష్టాలు, ఇతర సమస్యలు చెప్పుకునేందుకు ఓ చక్కని వేదిక అని మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ప్రజలతో ముఖాముఃి నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గరివిడిబొప్పడాం రోడ్డు పనులకు శంకుస్థాపన



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో మృత్యుంజయ అభిషేకాలు

**శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణం: భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్స వానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహా పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

**మృత్యుంజయునికిషోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్స వం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.

# వైఎస్సార్సీ సర్పంచ్ ధనలక్ష్మి ఆత్మహత్య ప్రభుత్వ హత్యే



## ఈ సంఘటనకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలి - అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి

**అద్దంకి, మే 8, ప్రభాతవార్త** పెండింగ్ బిల్లులు ప్రభుత్వం నుండి రాక ఉమ్మడి ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం రామచంద్రాపురం గ్రామానికి చెందిన అధికార పార్టీ మహిళా సర్పంచ్ ధనలక్ష్మి ఉరివేసుకొని తనువు చాలించిందని ఈ ఆత్మహత్య ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వ హత్యే అని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేసారు. సర్పంచ్ ఆత్మహత్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలని రవికుమార్ సోమవారం విడదల చేసిన ప్రకటనలో పెర్కొన్నారు. పెండింగ్ బిల్లులు రాక ఆదివారం దర్శిమండల రామచంద్రాపురం సర్పంచ్ బాదం ధనలక్ష్మి చేసిన అప్పులు తీర్చలేక, వడ్డీలు కట్టలేక, ఇంట్లోనే బాధతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడటం ఈ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శమని గొట్టిపాటి విమర్శించారు. వైసిపి నేతృత్వంలోని జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వైసిపి సర ్పంచ్‌కే ఇటువంటి దుస్థితి ఏర్పడటం ఈ రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాల్సి న అంశమని గొట్టిపాటి పెర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి 8660 కోట్లు విడదలైతే వాటి దారిమల్లించి రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడుకోవడమే ఈ దుస్థితికి కారణమని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కళ్ళు తెరచి రాష్ట్రంలో 12918మంది అధికార, ప్రతిపక్ష సర్పంచ్‌లు చేసిన పనుల తాలుకు బిల్లులను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌లు ఏకతాటిపై నిలిచి వారి హక్కుల సాధనకు సర్పంచ్‌లు పోరాటం చేయాలని అందుకు తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# అట్టహాసంగా మహిళా పార్కు ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా విచ్చేసిన పర్యాటక మంత్రి ఆర్.కె.రోజా

## స్ఫూర్తి చాటుతూ మూడు కి.మీ. మేర ర్యాలీగా సాగిన వేలాది మంది మహిళలు

## భాగస్వామ్యమైన మంత్రి బొత్స, జడ్పీ ఛైర్మన్, ఎంపీ, ఎమ్మెల్సీలు, కలెక్టర్ తదితరులు

**విజయనగరం, మే8 (ప్రభాత వార్త) :**రాష్ట్రంలోనే మహిళల కోసం ప్రత్యేకంగా రూ.92.58 లక్షలతో విజయనగరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిర్మించిన ప్రకాశం పంతులు మహిళా పార్కు ప్రారంభోత్స వం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఆధునిక వసతులు, స్విమ్మింగ్ పూల్, ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు తదితర సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకొచ్చిన పార్కును రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, విజయనగరం కార్పొరేషన్ పాలకవర్గ ప్రతినిధులు భాగస్వామ్యమయ్యారు. మహిళా పార్కు ప్రారంభోత్స వాన్ని పురస్కరించుకొని స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియం నుంచి నిర్వహించిన ర్యాలీ విజయవంతంగా సాగింది. మంత్రి ఆర్.కె.రోజా, డిప్యూటీ స్పీకర్, జడ్పీ ఛైర్మన్, ఎంపీ ఇతర ప్రముఖులు ముందు నడవగా వేలాది మంది మహిళలు వెనుక ర్యాలీగా సాగారు. సాంస్కతిక వైభవాన్ని చాటుతూ నిర్వహించిన ప్రదర్శనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ బృందాలు ప్రత్యేక వాయిద్యాలు, గరగ నృత్యాలు, థింసా నృత్యాలతో చూపరులను ఆనందింపజేశారు. ఆనంద గజపతి ఆడిటోరియం నుంచి ప్రారంభమైన ర్యాలీ సింహాచలం మేడ, కోట జంక్షన్, మూడు లాంతర్లు జంక్షన్, గంట స్తంభం కూడలి మీదుగా ప్రకాశం పంతులు మహిళా పార్కు వరకు కోలాహలంగా సాగింది. అనంతరం అక్కడ రిబ్బన్ కత్తిరించి మంత్రి ఆర్.కె.రోజా, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యానారాయణ, డిప్యూటీ స్పీకర్, జడ్పీ ఛైర్మన్, ఎంపీలతో కలిసి పార్కును ప్రారంభించారు. అనంతరం ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ పూల్, పిల్లల ఆట పరికరాలను, హోం థియేటర్లను పరిశీలించారు.

వివిధ ప్రాజెక్టుల రాకతో జిల్లా ఖ్యాతి మరింత పెరిగింది : మంత్రి రోజా ఈ సందర్భంగా పార్కు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పలు అంశాలపై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ, అభిమానం వల్ల విజయనగరం జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని, దీని వల్ల జిల్లా ఖ్యాతి మరింత పెరిగిందని పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, మెడికల్ కాలేజీ, గ్రీన్ ఫీల్డ్ హైవే, ఇతర ప్రాజెక్టులు జిల్లాకు మణిహారంగా నిలుస్తాయన్నారు.



సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు.

అందరి సమన్వయంతో ముందుకెళ్తున్నాం : డిప్యూటీ స్పీకర్ అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారుల సమన్వయంతో, సహకారాలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పేర్కొన్నారు. విజయనగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో,

గ్రామీణ పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన పనుల గురించి డిప్యూటీ స్పీకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, వరుదు కల్యాణి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, నగర మేయర్ విజయలక్ష్మి, ఉప మేయర్లు శ్రావణి, రేవతి ఇతర ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# అమరావతి పరిధిలో ఆర్-5 జోన్‌పై సుప్రీం కోర్టులో వచ్చేవారం విచారణ

**విజయవాడ,మే8.ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి పరిధిలోని ఆర్-5 జోన్ విషయంలో దాఖలైన ఫిరా ్యదుపై వచ్చే ్వారం సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుంది.రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసి ఎలక్ట్రానిక్ సిటీ నిర్మాణానికి కేటాయించిన భూమిని ఇళ్ళ స్ద లాలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోలను నిలుపుదల చేయడానికి నిరాకరిస్తూ ఏపీ హైకోర్టు గతవారం మద్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాజధాని రైతులు సుప్రీం కోర్టులో స్పెషల్‌లీవ్ పిటిషన్ దాఖలు చేసారు.రైతులు స్వచ్ఛంధంగా ఇచ్చిన భూములను ప్రభుత్వం ఒప్పందానికి విరుద్ధంగా కేటాయించడంపై స్టే విధించాలని సుప్రీం కోర్టును కోరారు.అమరావతి రైతుల పక్షాన కట్టా రాజేంద్రప్రసాద్ వర్సె ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పేరున దాఖలైన ఈ పిటిషన్‌పై వెంటనే విచారణ చేపట్టాలని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం ముందు పిటిషనర్ తరపు న్యాయవాదులు స్పష్టం చేసారు.దీనిప స్పందించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పిటిషన్‌పై వచ్చే వారం విచారణను చేపడతామని ప్రకటించారు.సీఆర్డీఏ పరిధిలో అమరావతిలో పేదలకు ఇళ్ళ స్దలాలను కేటాయించేందుకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇళ్ళ స్దలాల కేటాయింపు ఆర్-5 జోన్‌ఏర్పాటు చేసింది.ఈ జోన్ ఏర్పాటు.పేదలకు ఇళ్ళ స ్దలాల కేటాయింపు అంశంపై అమరావతి రైతులు హైకోర్టును ఆశ్రయించారు.ఈ ఉత్తర్వులపై ఇంటీరియమ్ స్టే ఇవ్వాలని ఏపీ హైకోర్టును రైతులు కోరారు.అయితే వారి పిటిషన్‌ను గత వారం ఏపీ హైకోరు ట కొట్టేసింది.దాంతో రైతులు గతవారంతంలో సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసారు.దీనిపై వచ్చే వారం విచారిస్తామని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవి చంద్రచూడ్ సోమవారం ప్రకటించారు.

# రాబోయే ఎన్నికల్లో టిడిపికి ప్రజలే బుద్ధిచెబుతారు

## - రాష్ట్రపురపాలక మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న నవరత్నాల పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని సచివాలయం-2వ పరిధిలోని పుల్లలచెరువు రోడ్డు, గాయత్రి దియేటర్ పలు ప్రాంతాలల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చే సమస్యలకు పరిష్కరించే విధంగా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. గాయత్రి దియేటర్‌కు వెళ్ళే రహదారిలో ఉన్న విద్యుత్ పెద్దలైను తమ ఇండ్లపై ఉందని కాలనీ ప్రజలు మంత్రిదృష్టికి తీసుకురాగా వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఎఇని ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జగనన్న కాలనీ ద్వారా పేదోళ్ల ఇంటి కళ నెరవేర్చుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన అన్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసేందుకు ఏమి లేక చంద్రబాబు ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలపై విమర్శలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ కాలంలో అనేక స్కాంలు జరిగాయని వాటిపై విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారి చేసిందన్నారు. నాడు చంద్రబాబు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేశారని.. అందుకే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీని నామరూపాలు లేకుండా చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టి అడ్రస్ లేకుండా చేసేందుకు ప్రజలు సిద్దం అవుతున్నారని, మరోసారి జగనన్నను సీఎం చేసుకోడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపి దొంత కిరణ్‌గౌడ్, జడ్పటీసీ చేదూరి విజయభాస్కర్, సర్పంచ్ అరుణాబాయి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సిఎం కెసిఆర్ 'ది కేరళ స్టోరీ" సినిమా చూడాలి :బండి సంజయ్

**హైదరాబాద్, మే 8 ప్రభాతవార్త** : మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సిఎం కెసిఆర్ "ది కేరళ స్టోరీ" సినిమా చూడాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ అన్నారు. సోమవారం కాచిగూడలోని తారకరామ థియేటర్‌లో బిజెపి నేతలతో కలిసి "ది కేరళ స్టోరీ" సినిమాను చూశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ది కేరళ స్టోరీ లాంటి సినిమాలు వారానికి ఒకటి తీస్తామని ప్రకటించారు. ది కేరళ స్టోరీ వంటి సినిమాలకు టాక్స్‌లో మినహాయింపు ఇస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో మైనర్ ముస్లిం అమ్మాయిలను..సౌదీ షేక్ వచ్చి పెళ్లి చేసుకుని తీసుకు వెళ్తున్నారని, పాతబస్తీ మహిళలకు రక్షణ ఇవ్వకుండా మజ్లిస్ ఏం చేస్తోంది అని బండి సంజయ్ ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చాకనే అన్ని వర్గాల మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ది కేరళ స్టోరీ సినిమా డైరెక్టర్, నిర్మాతకు బెదిరింపులు కాల్స్ వస్తున్నాయని పేర్కొన్నారు. 14న కరీంనగర్‌లో నిర్వహిస్తోన్న హిందూ ఏక్తా యాత్రకు ది కేరళ స్టోరీ డైరెక్టర్, ప్రొడ్యూసర్ వస్తున్నారని తెలిపారు.

# చెరువులో చేపలు చనిపోవడంపై దర్యాప్తు

## - బాధితులను ఆదుకుంటాం

## - రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దొరబాబు

**కాకినాడ బ్యూరో, మే 8, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా పెదా ్దపురం ఆర్బిపట్నంలో రాఘవమ్మ చెరువులో చేపలు మృతిచెందిన సంఘటనపై ఘటనా స్థలాన్ని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు పరిశీలించి వివరాలు అడిగి తెలునుకున్నారు. సుమారు 70 టన్నులకు పైగా చేపలు మృతి చెంద డంతో సంబంధిత విషయం పై మంత్రి సిదిరి అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయడం జరుగుతుందని చెరువులో విష ప్రయోగం వలన కానీ చుట్టు పక్కల ఫ్యాక్టరీ వ్యర్థజలాల వలన కానీ చేపలు మృతి చెందాయి అనే విషయాన్ని అధికారులు నిర్ధారించిన తర్వాత కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని దొరబాబు తెలిపారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి అనునిత్యం వాటిని పరిశీలించుకుంటూ మంచి లాభం వస్తుందని ఆశగా ఉన్న తరుణంలో గుర్తుతెలియని వ్యక్తులు కలుషిత వ్యర్థాలు కలపడం వల్లే తమ చెరువులో చేపలు చనిపోయాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.



# రైల్వే ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు, వెల్కమ్ కిట్ల అందజేత

**గుంతకల్లు రైల్వే, మే 8 ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల, వినియోగదారుల రక్షణ, భద్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రతి రైల్వే ఉద్యోగి నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులను సక్రమంగా నిర్వర్తించాల్సి ఉంటుందని డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి అన్నారు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు, రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేసే ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. రైల్వే శాఖ జాతీయ స్థాయిలో, 2021లో గ్రూప్-సి, 2022 గ్రూప్-డి ఖాళీల భర్తీకై పరీక్షలను నిర్వహించింది. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులలో 1850 మంది అభ్యర్థులకు గుంతకల్లు రైల్వే డివిజన్‌కు కేటాయించారు. ఏప్రిల్ 13న స్థానిక రైల్వే ఇన్స్ట్యూట్‌లో జరిగిన మెగా రోజ్‌గార్ మేళలో 1200 మందికిగాను 550 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. మిగిలిన 650 మంది అభ్యర్థులకు సంబంధించిన నియామక పత్రాలను ఈ నెల 16 తర్వాత అర్హులైన అభ్యర్థులకు పంపిణీ చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు రైల్వే జోనల్ ఉన్నతాధికారులు, కీలకమైన భద్రతా విభాగాలైన ఇంజినీరింగ్, ఆపరేటింగ్ విభాగాలలో ముందస్తుగా 300 ట్రాక్ మెన్‌లతో పాటు మరో 300 పాయింట్స్ మెన్ పోస్టులను గుంతకల్లు డివిజన్‌కు కేటాయించారు. ఈ నేపథ్యంలో స్థానిక డిఆర్ఎం కార్యాలయం సమీపంలో కొత్తగానిర్మించిన రైల్వే క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగంలో అభ్యర్థుల ధృవీకరణ పత్రాలను పరిశీలించిన అనంతరం అర్హులైన వారికి సంబంధించి రోజుకు వంద మందికి చొప్పున నియామక ప్రక్రియను పూర్తి చేసి, అందుకు సంబంధించిన వెల్కమ్ కిట్లను అందజేస్తున్నామని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, డిపిఓ సెల్వకుమార , ఆయా విభాగాల సంబంధిత అధికారులు, సీనియర్ సబార్డినెట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పర్స నల్ బ్రాంచి విభాగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.



అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డిఆర్ఎం రమణారెడ్డి


# ఎవరితోనో మాట్లాడించడం కాదు దమ్ముంటే నువ్వే చర్చకు రా

## చంద్రబాబుకు మంత్రి మేరుగు నాగార్జున సవాల్

**సచివాలయం,మే8, ప్రభాతవార్తః** రాష్ట్రంలో దళిత సంక్షేమం గురించి ఎవరితోనో మాట్లాడించడం కాదు నువ్వు మనిషివైతే.. రాజకీయాల్లో కొనసాగాలని అనుకుంటే నువ్వే బహిరంగ చర్చకు రా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు సవాల్ చేశారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే చర్యలు చేపడుతుంటే చంద్రబాబు నాయుడు రైతుల వద్దకు వెళ్లి బురద రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో ఇలాంటి ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు ఆయన ఎప్పుడూ కనీసం స్పందించిన దాఖలాల్లేవని ఆరోపించారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో కంటే వైసీపీ మూడున్నరేళ్ల కాలంలోనే దళిత సంక్షేమానికి ఎక్కువ నిధులు ఖర్చు చేసిందని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఎస్సీ కార్పోరేషన్ గురించి మాట్లాడుతున్న చంద్రబాబు, లోకేష్‌కు దమ్ముంటే టీడీపీ హయాంలో ఎస్సీ కార్పోరేషన్‌లో జరిగిన అవినీతిపై చర్చించడానికి రావాలని కూడా నాగార్జున సవాల్ చేశారు. బహిరంగ చర్చకు ఎప్పుడు ఏ సమయానికి ఎక్కడికి రావాలన్నా తాము సిద్ధమేనని ప్రకటించారు.

# దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడు : ఆచార్య సర్వోత్తమరావు

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** నవవిధభక్తి మార్గాలలో ఒకటైన దాస్యభక్తికి ప్రతీక హనుమంతుడని తిరుపతి ఎస్వీవిశ్వవిద్యాలయం తెలుగు విశ్రాంత ఆచార్యులు కె. సర్వోత్తమరావు అన్నారు. సోమవారం అన్నమాచార్య కళామందిరంలో జరుగుతున్న తాళ్లపాక అన్నమాచార్యుల 615వ జయంతి ఉత్స వాలలో భాగంగా మూడవరోజు నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షవహించి అన్నమయ్య-హనుమత్ కీర్తనలు అనే అంశంపై ప్రసంగించారు.శ్రీవారి అవతారమైన శ్రీరాముడు, హనుమంతుడు మధ్య దాస్య భక్తిని, శరణాగతిని తెలియజేస్తూ అన్నమయ్య పలు సంకీర్తనలు రచించారన్నారు. హనుమంతుడిని సేవకుడిగా, నమ్మినబంటుగా, బలశాలిగా,ధైర్యశాలిగా, వ్యాకరణవేత్తగా, పండితుడిగా అన్నమయ్య కీర్తించారని తెలిపారు.తిరుమలలోని అంజనాద్రిలోనే హనుమంతుడు జన్మించారని చెప్పేందుకు బలమైన ఆధారాలు ఉన్నాయన్నారు.అనంతరం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు నల్లన్న అన్నమయ్య-గ్రామీణ జీవనం అనే అంశంపై ఉపన్యసించారు. గ్రామీణ జీవితంలోని మాధుర్యాన్ని ,జానపదాలను, గ్రామాల్లోని సామెతలను, నానుడులను అన్నమయ్య తన సంకీర్తనల్లో పొందుపరిచారని వివరించారు. అన్నమయ్య సంకీర్తనల్లో పౌరాణిక అంశాలకు పెద్దపీట వేశారని ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అన్నమయ్య-పౌరాణికత అనే అంశంపై ప్రసంగించారు.తదనంతరం



సాయంత్రం తిరుపతికి చెందిన ఆర్.బుల్లెమ్మ బృందం సంగీత సభ, సీతాలక్ష్మీ బృందం హరికథా గానం వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు ఆకెళ్ల విభీషణ శర్మ ,అధికారులు, కళాకారులు,భక్తులు పాల్గొన్నారు.

# కులాన్ని చూసి ఓటేయ్యొద్దు - విలువలు గల జీవితంతో విజయాలు

## - ఎఎన్‌యు పూర్వవిద్యార్థి పోసాని కృష్ణ మురళి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మే8, ప్రభాతవార్త:** సమాజంలో కులాభిమానం, ప్రాంతీయతత్వం, మతాభిమానం ఉండటం సహజమే అయినా కులాన్ని చూసి ఓటేయడం మంచి పరిణామం కాదని ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత, నటుడు, ఏపి ఫిల్మ్‌డెవలప్‌మెంట్ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళి విద్యార్థులకు సూచించారు. యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల వార్షికోత్స వ వేడుకలు సోమవారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న వర్సిటీ పూర్వ విద్యార్థి అయిన పోసాని కృష్ణ మురళి మాట్లాడుతూ నైతిక విలువలు, వ్యక్తిత్వం విజయానికి బాటలు వేస్తాయని, సమాజంలో నిజాయితీగా ఉంటే విజయాలు వస్తాయన్నారు. నిజాయితీని మించిన అస్త్రం మరొకటి లేదన్నారు. ఒకరిని మోసం చేయాలనే ఆలోచనలో ఉండొద్దని అది నిన్ను నిర్వీర్యం చేస్తోందన్నారు. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ విద్యార్థులుగా ఉన్న మీకు సమాజంలో ఏం జరుగుతుందో చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ప్రతీ అంశంలో మీకు అవగాహన ఉంటుందన్నారు. నిజాయితీ విలువైన జీవితాన్ని ఇచ్చేందుకు



మాట్లాడుతున్న పోసాని కృష్ణ మురళి

దోహదపడతాయని పేర్కొన్నారు. చదువులు పూర్తిచేసుకుని సమాజంలోకి వచ్చే మీకు పౌరునిగా ఎలా ఉండాలో కనీస అవగాహన ఉండాలన్నారు. నీలాగ నువ్వుండు, ఇతరులను ఇబ్బంది పెట్టనంతకాలం నీ ఉన్నతి ఎక్కువగానే ఉంటుందన్నారు. ముప్పై ఐదేళ్ళ తర్వాత వర్సిటీకి వచ్చానని నేను ఇక్కడే ఎంఏ తెలుగు కోర్సు చేశానని, తన విద్యార్థి దశలో జరిగిన కొన్ని సంఘటనలు గుర్తుచేసుకున్నారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ కోర్సు లు పూరిచేసుకుని జీవితంలోకి వెళ్తున్న విద్యార్థులు సమాజంలో మీ వ్యక్తిత్వాన్ని ప్రదర్శించాలన్నారు. ప్రపంచం మీకై ఎదురుచూస్తుందన్నారు. అలాగే దేశంలో ఆయా రంగాల్లో మీ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అందుకు ఎక్కువ భాషలపై పట్టుసాధించాలన్నారు. భిన్న సంస్కృతులు, సాంప్రదాయాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఉన్నత నైతిక విలువలను ప్రదర్శించి లక్ష్యాలను సాధించాలన్నారు. సత్యంకోసం నిలబడాలని తద్వారా మీకున్న లక్ష్యాలు, మీ తలిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాలు నెరవేరుతౌయన్నారు.


ఏమీ తెలియని అమాయకులకు మౌనమే సగం బలం. అయితే ఈసూక్ష్మం తెలుసుకున్న వారిని అమాయకులని అనుకోలేము.

- సాధి

# రాజకీయాల్లో పెరుగుతున్న నేరచరితులు!

పేదరికం, వ్యాధులు, ధనం వస్తూంటాయి, పోతూంటాయి. కానీ కీర్తి, జ్ఞానం, విద్య వస్తేపోవు. అలాగే కాలం, యవ్వనం, పరువుపోతే రావు. ఇక పాపపుణ్యాలు నీడలా వెంటవస్తాయని పెద్దలంటారు. అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతినియమబద్ధంగా తమ ప్రవర్తన, వ్యవహారశైలి, నడవడిక, క్రమశిక్షణేకాదు వేషభాషల పట్ల కూడా ఎంతో జాగ్రత్తలు తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహారశైలి ప్రతినిత్యం వెయ్యికళ్లు గమనిస్తుంటాయనే జంకు,భయం వారిలో ఉండేవి. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునేవారు ప్రతి అడుగు ఆచితూచి వేసేవారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం వీటన్నింటిని మించి ప్రవర్తన పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు.నేరచరితుల పక్కన కూర్చోడానికి కూడా భయపడేవారు. ప్రతి అడుగు ఎంతో ఆచితూచి వేసేవారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్ని రంగాలతోపాటు రాజకీయరంగంకూడా కలుషితమైపోతున్నది. నేరచరితులు రాజకీయాల్లో ప్రవేశించకుండా అటు అత్యున్నత న్యాయస్థానం, ఇటు ఎలక్షన్ కమిషన్ ఇంకెందరో ప్రజాస్వామ్యవాదులు ఎన్నిరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నా నిరోధించలేకపోతున్నారు. ఎప్పటికప్పుడు పెరిగిపోతూనే ఉన్నాయి. నేరచరితులకు టిక్కెట్లు ఇవ్వకూడదని వివిధ పార్టీనేతలు చెప్తున్న మాటలు ఆచరణరూపం దాల్చడం లేదు. రానురాను ఈసంస్కృతి పెరిగిపోతుండడానికి దేశంలోనూ, వివిధరాష్ట్రాల్లోనూ ప్రజాప్రతినిధుల సభల్లో పెరిగిపోతున్న నేరచరితుల సంఖ్య అద్దంపడుతున్నది. ఈ పార్టీ ఆపార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలు అదేబాటలో నడుస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఏమి చేసి అయినా పిలిపించుకొని అధికారాన్ని కైవసం చేసుకోవాలనే ఆరాటంలో వారు నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాట పోరాటంలో చేయకూడని,చేయరాని పనులు చేస్తున్నారు. 'రాజ్యం వీరభోజ్యం' అన్న రాజుల నాటి సూక్తిని అమలు చేస్తూ అనేక మంది నేరస్తులు బరిలోకి దిగుతున్నారు. ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా ఎన్నికల్లో కోట్లాది రూపాయలు వెదజల్లుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. రాజకీయ అవినీతిని నిర్మూలించకుండా దేశంలో అవినీతిని పారద్రోలలేం. అలాగే నేరసంస్కృతి ఉన్న వ్యక్తులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడలేమనే విషయం అందరికి తెలిసిందే. కానీ దీనిని నిరోధించలేకపోతున్నారు. 2004లో 15వ లోక్‌సభకు ఎన్నికైన వారిలో 24శాతం సభ్యులపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండేవి. 2009 16వ లోక్‌సభలో ఆ సంఖ్య మరో ఆరుశాతం పెరిగి 30 శాతానికి చేరింది. 2014లో లోక్‌సభ ఎన్నికల్లో ప్రభుత్వం మారిన తర్వాత గుణాత్మక మార్పు వస్తుందని ఆశించినా నిరాశే మిగిల్చాయి. 2019లో జరిగిన 17వ లోక్‌సభలో నలభైమూడుశాతానికి క్రిమినల్ నేపథ్యం ఉన్న సభ్యులు చేరుకున్నారు. అవినీతికి, నేరప్రవృత్తికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన ఆమ్ ఆద్మీ పార్టీ కాలంలో కూడా నేరచరితులు పెరుగుతూనే ఉన్నారు.మొత్తం డెబ్భైమంది సభ్యులు ఉండే ఢిల్లీ శాసనసభలో 2015 ఎన్నికల్లో ఇరవైనాలుగు మంది నేరచరిత్ర ఉన్నవారుగెలిస్తే ఆతర్వాత జరిగిన ఎన్నికల్లో అది 42కు పెరిగింది. సుప్రీంకోర్టు ఆ మధ్య తన తీర్పులో రాజకీయ పార్టీలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు సూచించింది. రాజకీయపార్టీలు తమ వెబ్‌సైట్‌లో నేరచరిత్ర ఉన్నవారు వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేసింది.పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను తెలపాలని ఆదేశించింది. అలాగే నేరచరిత్ర ఉన్న వ్యక్తులు నామినేట్ చేయాల్సివస్తే అందుకు రాజకీయ పార్టీలు సరైన కారణాలు చూపగలగాలని కూడా స్పష్టం చేసింది.పార్టీలు ఇచ్చిన సమాచారాన్ని సామాజికమాధ్యమ వేదికలతోపాటు ఒకస్థానిక భాష, ఒక జాతీయ వార్తాపత్రికల్లో ప్రచురించాలని, వీటిని పాటించడంలో విఫలమైతే కోర్టు ఆదేశాలను ధిక్కరించినట్లుగా భావించి ఇసి నోటీసు జారీ చేయాలని పేర్కొన్నది. ఇలాంటి చర్యలుఎన్ని తీసుకున్నా నేరస్తుల ప్రవేశాన్ని పూర్తిగా నిరోధించలేకపోతున్నారు. గత యేడాది దేశ అత్యున్నత రాష్ట్రపతికి జరిగిన ఎన్నికల్లో ఓటేసిన వారిలో నలభైనాలుగు శాతం మందిపై క్రిమినల్ కేసులున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఏదిఏమైనా కులం, డబ్బుతోపాటు నేరచరిత్ర కలిగిన వారి అభ్యర్థిత్వాలే పరిశీలనలోకి వస్తున్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బును తిరిగి రాబట్టుకోకుండా ఉంటాడా? ఇందుకు ఆయన ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని దోచుకోకుండా ఉండగలుగుతాడా? తదితర అంశాలు ఆలోచిస్తే ప్రజాస్వామ్యం ఏమేరకు వర్ధిల్లుతున్నదో అర్థమవుతుంది. రాజకీయాలకు సామాన్య కార్యకర్తలే కాకుండా ఆదర్శ విధానాలు, నీతి నిజాయితీలు దూరంగా నెట్టబడుతున్నాయి. తాము చేసిన తప్పులు తమను ఎక్కడ భూస్థాపితం చేస్తాయో ననే అనుమానంతో పదవీవ్యామోహంలో భయపడిపోయి నైతిక విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్య సంప్రదా యాలను మంటగలిపి రాజకీయ పార్టీలు ఈ సంకుచిత సంప్రదాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. వీటన్నింటికి ప్రజా చైతన్యమే పరిష్కారంగా చెప్పొచ్చు. అధికార దర్పంతో అహంకార వైఖరితో తాము ఏమి చేసినా చెల్లిపోతుందనే నేరచరితులను రంగంలోకి తెస్తున్న పార్టీలకు, నేతలకు గుణపాఠం చెప్పాలి. ఏ పార్టీలో ఉన్న నేరస్తులందరిని తిరస్కరించాలి. అందుకు ప్రజలనుమేలుకొల్పి జాగృతులను చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులందరిపై ఉంది.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడడం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణ మహర్షి

యాచన వల్ల మానవుడు అల్పుడౌతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసివచ్చింది.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### మంత్రులు ఆత్మవిమర్శ చేసుకోవాలి!

భోగాపురం విమానాశ్రయం విషయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గారి ద్వంద్వ వైఖరిపై పత్రికలు వాస్తవాలు ప్రచురిస్తే మంత్రులు బొత్స సత్యనారాయణ, బూడి ముత్యాల నాయుడు ఆపత్రికలపై పసలేని వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. గత ప్రభుత్వంలోనే విమానాశ్రయానికి భూసేకరణ జరిగింది. అప్పుడు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి ఎన్నో అడ్డంకులు సృష్టించిన వైనం మంత్రులు విస్మరించడం, వారు పదవుల కోసం ఆత్మవంచన చేసుకోవడమే! వాస్తవానికి రాష్ట్రంలో పత్రికలపై కక్షసాధింపు,వివక్ష చూపిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే. అధికార వేదికలపై నుంచి తమ పాలనలో లోపాలు ఎత్తి చూపుతున్న పత్రికలపై ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు ఎవరూ అడ్డుకోలేరు. ఈ వాస్తవాన్ని పాలకులు అర్థం చేసుకోకపోతే తగినమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. అధికారం శాశ్వతం కాదు. పత్రికాస్వేచ్ఛ శాశ్వతం, అజరామరం!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరుజిల్లా

### అంతిమ ఘడియలు!

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పైచేయి కోసం అధికార పార్టీ సీనియర్ నేతల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. సవాళ్లు, ప్రతి సవాళ్ల ఏడుపులు పెడబొబ్బలతో మీడియా ముందు వాపోతున్నారు. జగన్‌ని నమ్మి మోసపోయామని, నష్టపోయామని గగ్గోలుపెడుతున్నారు. పాలనా వ్యవహారాల్లో మితిమీరిన జోక్యం,అవినీతి పర్యవసానమే ఈదుస్థితికి ప్రధాన కారణం, ముఖ్యమంత్రి ప్రజల సమస్యలను గాలికి వదిలేసి వీధికెక్కిన నేతలను పిలిచి పంచాయతీలు చేయడం దైనందిన కార్యక్రమంగా మారింది. ప్రజల నమ్మకం వమ్ము అయింది.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద,కృష్ణాజిల్లా

### కుట్రలు, కుతంత్రాల పునాదుల పార్టీ!

సొంత పార్టీనేతలే కుట్రలు చేస్తున్నారని మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వాపోతున్నారు. అసలు ఆ పార్టీ పుట్టుకే పెద్ద కుట్ర పూరితం.కుటుంబంలో కుట్రలు,హత్యల్లో కుట్రలు, కోడికత్తి కుట్ర ఆపై వైద్యంలో కుట్ర,నారాసుర రక్తచరిత్రలో కుట్ర? ఆయనెవరో పార్టీ కార్యకర్త సుబ్బారావు గుప్తా ఇదే విషయాలు చెబితేవారిని చిత్రహింసలకుగురిచేశారు.ఇంకాగొంగట్లో తింటూ వెంట్రుకలు ఏరుకోవడం ఎందుకు?సొంత పార్టీలోనే కుట్రలు, కుతంత్రాలుంటే పార్టీ భవిష్యత్తు మాటే మిటి? పార్టీనేతలే ఒకరినొకరు నమ్మకంటే ఇకప్రజలు ఎలా నమ్ముతారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మంత్రుల వ్యాఖ్యలు అర్థరహితం!

అకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు గగ్గోలు పెడుతున్నారు.ముఖ్యమంత్రి కానీ,మంత్రులుకానీ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వం ఎన్ని విధాలా ఆదుకుంటుందని మనోధైర్యం రైతులకు కల్పించవలసిన తరుణంలో మొహం చాటేశారు. గత మార్చిమాసంలో అకాలవర్షాలకు జరిగినపంటనష్టం అంచనాలు ఇంతవరకు పూర్తికాలేదు. రైతులకష్టనష్టాలు అన్ని దినపత్రికల్లో పతాక శీర్షికలతో వస్తున్నాయి. అయినా మంత్రులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూశారు. ఇప్పుడు ప్రతిపక్ష నేత పర్యటనకు వచ్చిన తర్వాత హడావిడి చేస్తూ కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదు, చేసిన దానికి చెల్లింపులు లేవు. చంద్రబాబుపై ఎదురుదాడికి మాత్రం అత్యుత్సాహం చూపిస్తారు. రైతులను నిలువునా ముంచిన ఈ పాలకులకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుంది.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం

### మేధావులు నోరువిప్పాలి

రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఉద్యోగుల వేతనాలు జమకాక ఆందోళన చెందుతున్నారు. బిల్లులురాక గుత్తేదార్లు వైకాపా నేతలు మాత్రం దోపిడీలో తమకు సరైన వాటాదక్కక మోసపోయామని గగ్గోలు పెడుతున్నారు. స్థూలంగా రాష్ట్ర పరిస్థితి ఇది. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగాఅయినదానికి కాని దానికిప్రతిచిన్న విషయానికి రాద్ధాంతం చేసిన మేధావులు నోరు విప్పడం లేదు. ఇది వారి భావదారిద్ర్యానికి పరాకాష్ట. ఇంకా ఉన్నామంటూ నీతి సూత్రాలు చెప్పడానికి మీడియా ముందుకు వస్తారు మహానుభావులు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### పెండింగ్‌లో బిల్లులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాల కోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్,టిఎస్‌జిఎల్ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలల తరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాంగ్రెస్‌తో కలిసేదెవరు! కలిసొచ్చేదెవరు?

**కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంగా భావించే రాహుల్‌గాంధీకి ఆకర్షణ శక్తి లేకపోవడం వల్ల ఆ పార్టీ భవితవ్యం గురించి ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. అయితే కాంగ్రెస్‌కు సంప్రదాయ ఓటు బ్యాంక్ ఉన్నా దానిని నిలబెట్టుకునే సామర్థ్యం, సిద్ధాంతబలం ప్రస్తుత కాంగ్రెస్‌కు లేదనే భావన ప్రస్తుత నేతల్లో ఉంది. కొంత మంది వృద్ధ నాయకులు తనువు చలించగా, మరికొంత మంది అధికారంలో లేని కాంగ్రెస్‌లో ఉండడం దండగ అని భావనలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని రాహుల్ గాంధీ వదులుకుంటే దాన్ని సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేకి కట్టబెట్టడం గుడ్డిలో మెల్ల. అయితే ఆయన సొంత రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జనం పట్టంకడితే తప్ప కాంగ్రెస్ పార్టీ, ఖర్గేల పరువు నిలబడేటట్లు లేదు.**

వరిగొండ నవీన్ కుమార్

విపక్షాల బలహీనతే నరేంద్రమోడీకి బలమని ప్రముఖ చరిత్రకారుడు, సామాజిక విశ్లేషకుడు రామచంద్రగుహ ఏనాడో చెప్పారు. దాదాపు ఇదే అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకుడు ప్రశాంత్ కిషోర్ కూడా చెప్పారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న వేళ దానికి కాయకల్ప చికిత్స చేసేందుకు ఆయన స్వయంగా చేసిన ప్రతిపాదనలను అప్పట్లో కాంగ్రెస్ అధిష్టాన వర్గంలో కొంత మందికి రుచించలేదు. సరిగ్గా కాంగ్రెస్ ఓటమి పాలై అందులోని సీనియర్‌లంతా ఒక్కొక్కరుగా దూరమవుతున్న వేళ ఆయన కాంగ్రెస్‌కు తులసి తీర్థం పోయాలని సంకల్పించుకున్నా కాంగ్రెస్ పార్టీలోకి ఆయనను కొందరు అనుమతించలేదు. ఆనాటి నుంచి ఆ పార్టీ రోజురోజుకీ మరింత బలహీనపడుతూనే ఉంది. దీనికంతకూ కారణం అధికారంలో లేకపోవడం, పదవులు అనుభవించిన వారంతా ఆ పార్టీని వదిలివెళ్లిపోవడం. అధికారం ఎక్కడుంటే అక్కడ సంపన్న రాజకీయ వేత్తలు చేరిపోవడంతో కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక వెన్నుదన్ను కూడా లేదు. గత తొమ్మిదేళ్లుగా దేశరాజకీయాలు మోడీ చుట్టూ తిరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఆశాదీపంగా భావించే రాహుల్‌గాంధీకి ఆకర్షణ శక్తి లేకపోవడం వల్ల ఆ పార్టీ భవితవ్యం గురించి ఎవరూ అంచనా వేయలేకపోతున్నారు. అయితే కాంగ్రెస్‌కు సంప్రదాయ ఓటు బ్యాంక్ ఉన్నా దానిని నిలబెట్టుకునే సామర్థ్యం, సిద్ధాంతబలం ప్రస్తుత కాంగ్రెస్‌కు లేదనే భావన ప్రస్తుత నేతల్లో ఉంది. కొంత మంది వృద్ధ నాయకులు తనువు చాలించగా, మరికొంత మంది అధికారంలో లేని కాంగ్రెస్‌లో ఉండడం దండగ అని భావనలో ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని రాహుల్ గాంధీ వదులుకుంటే దాన్ని సీనియర్ నేత మల్లికార్జున ఖర్గేకి కట్టబెట్టడం గుడ్డిలో మెల్ల. అయితే ఆయన సొంత రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జనం పట్టంకడితే తప్ప కాంగ్రెస్ పార్టీ, ఖర్గేల పరువు నిలబడేటట్లు లేదు. అందుకే అక్కడ కాంగ్రెస్ చావోరేవో తేల్చుకోవాలనే స్థాయిలో పోరాడుతోంది. అప్పుడే కాంగ్రెస్ వచ్చే యేడాది జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నిలదొక్కుకుని బతికి బట్టకట్టకలదు. ఇప్పటికిప్పుడు కాంగ్రెస్ పార్టీ మాయమైపోతుందని ఎవరూ విశ్లేషించలేరు. కాగా జనామోద నిర్ణయాలు తీసుకున్నా, తీసుకోకపోయినా అధికార పీఠం మీద మోడీ బాగా నిలదొక్కుకున్న పరిస్థితుల్లో విపక్షాల ఐక్యత ఎంతో అవసరం. కానీ ఏ రెండు పార్టీల చెలిమి చూసినా పొత్తు పొసగని నైజమే కనపడుతోంది. వివిధ రాష్ట్రాల్లో రాజ్యమేలుతున్న ప్రాంతీయ పార్టీలు మాత్రమే కేంద్రంలోఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రయత్నిస్తున్నాయి. ఎవరికి వారే మోడీ పాలనపై సవాళ్లు విసురుతున్నారు. కానీ నలుగురినీ కలుపుకుని రావడంలో వారంతా



విఫలమవుతున్నారు. కాంగ్రెస్ మినహా మిగిలిన విపక్షాలు కలిస్తేనే మోడీని ఇంటికి పంపేయవచ్చని కొన్ని పక్షాలంటే, బిఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుమాత్రం కాంగ్రెస్‌ను కలుపుకొని వెళ్లాల్సిన అవసరం ఉందని అంచనా వేస్తున్నారు. మోడీ పీఠం కదిలించాలంటే కాంగ్రెస్ ఆసరా కావాల్సిందేనని ఆ దిశగా అడుగులు వేసి అధికారం కోల్పోయిన నేతగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు చరిత్రలో మిగిలిపోయారు. 1983లో కాంగ్రెస్‌పార్టీ అవినీతి పాలనకు వ్యతిరేకంగా పుట్టినపార్టీ తెలుగుదేశం. కానీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేశారనే కోపంతో మోడీ వ్యవహారశైలిని వ్యతిరేకించి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని ఆంధ్రా ప్రజలు సమ్మతించలేదు. అందుకే గత ఎన్నికల్లో రాహుల్ గాంధీతో అంటకాగేందుకు సిద్ధమైన చంద్రబాబును పనిగట్టుకొని ఓడగట్టారు. అందుచేత ఆయన తన నిర్ణయమే తనను అధికారానికి దూరం చేసిందని గ్రహించి, ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ పార్టీతో అంటీముట్టనట్లు వ్యవహరించారు. అయినా ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ ఊసే ఎత్తలేదు. కేంద్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు, ఇప్పటి మోడీ ప్రభుత్వ పాలనకూ పెద్ద తేడా కనపడదు. కానీ అప్పటి కాంగ్రెస్ పెత్తనానికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ అదే కాంగ్రెస్‌తో చేరి మోడీ మీద పోరాటం చేసిన విషయం ఒక చారిత్రక రాజకీయ తప్పిదంగా మిగిలిపోయింది. ఆనాటి రాజకీయ కాకలో చంద్రబాబు మోడీ మీద ఎన్నో కువిమర్శలు చేశారు. అప్పటి నుంచీ ఎన్నో సార్లు మోడీని ప్రసన్నం చేసుకోవాలని ప్రయత్నించినా కుదరలేదు.దానికి కొనసాగింపుగా వచ్చే యేడాది ఆంధ్రప్రదేశ్‌లో జరిగే సార్వత్రిక ఎన్నికల ముందస్తు వ్యూహంలో భాగంగా చంద్రబాబు తాజాగా ఇప్పుడు మోడీ విధానాలకు అనుకూల ప్రసంగాలు చేశారు. అంటే మోడీ పట్ల సానుకూల దృక్పథంలో ఉన్నారన్నమాటే. ఇక విపక్షాలను ఐక్యపరచాలనుకున్న ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ తాజాగా ఆపార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చి దాదాపు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానన్న సంకేతాలు ఇచ్చారు. రాజీనామాను ఉపసంహరించుకున్నా ఆయనకు రాజకీయాలపట్ల శ్రద్ధ తగ్గిపోతోందన్న విషయం ఇటీవల మహారాష్ట్రలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు కళ్లకు కట్టినట్లు చెబుతున్నాయి. మోడీపై ఒంటికాలి మీద లేచిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ నిశ్శబ్ద పోరాటం మీదనే నమ్మకం పెట్టుకున్నట్లున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాత్రం కాంగ్రెస్‌తో కలిసి ఉన్నారు. ఒకరి చల్లని చూపులు మరొకరి మీద ఉంటాయి. మరోపక్క బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కూడా మోడీని వ్యతిరేకిస్తూ సొంత వ్యూహంతో ముందుకు కదిలారు. ఎవరికారణాలు వారికున్నాయి. వీరంతా కలవడమెప్పుడు? మోడీకి వ్యతిరేకంగా అశేష దేశ ఓటర్లను ఏకం చేయగలిగేది ఎప్పుడు? వ్యూహకర్తలు, అనుభవజ్ఞులు లేని కాంగ్రెస్‌కు మేలుకొలుపు కావాలంటే కర్ణాటక ఎన్నికలే దిక్సూచి కాగలవు. ●

# బిఆర్ఎస్ భవిష్యత్తుకు అక్కడే పునాది!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారత రాష్ట్ర సమితి స్థాపించి 'అబ్ కి బార్‌కిసాన్ సర్కార్' నినాదంతో తెలంగాణ గడ్డ నుండి సుజల దృశ్యం ఆవిష్కరణకు సింహం బయలు దేరింది. రైతు రాజ్యం నిర్మించేందుకు అవసరమైతే బొంతపురుగును ముద్దాడుతాడనే నమ్మకం మహా జనులకు కలిగింది. దేశంలోని విద్యావంతులు, మేధావులు, కవులు, కళాకారులు, కార్మిక, కర్షకలోకం ఎర్రతివాచివేసి జాగృతం చేస్తుంది. దేశం బాగుపడాలంటే బిజెపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందని మరట్వాడా విశ్వసిస్తుంది. మహారాష్ట్రలో ఏర్పాటు చేసి మూడు బహిరంగ సభలను విజయవంతం చేసి మరాఠీల గుండెను ముద్దాడింది. కేంద్రంలోని మోడీ సర్కార్, బిజెపిరైతు వ్యతిరేక విధానాలు కర్షకలోకాన్ని విచ్ఛిన్నం చేస్తూ ప్రత్యామ్నాయం లేదని, విర్రవీగుతున్న తరుణంలో కెసిఆర్ నాయకత్వంలో దేశ భవిష్యత్‌కు విస్తరించాలని జాతి స్వాగతిస్తున్నది. దేశ రాజకీయాల్లో సిఎం కేసిఆర్ అరంగేట్రం చేయడం మహారాష్ట్రకో బదల్నా కెసిఆర్ జరూప్ ఆనా అన్నట్లుగా ప్రతి సభా విజయవంతం అయింది. మరాఠీ ప్రజల అభిమతం నూతన చరిత్రకు నాంది పలికింది. గొప్ప రాజనీతిజ్ఞుడైన కెసిఆర్‌లో సమకాలీన సమస్యలపై అవగాహన, విషయ పరిజ్ఞానం, అన్ని భాషల్లో ఆయనకున్న ప్రావీణ్యత అసాధారణం. ప్రజాస్వామ్య రాజకీయాల్లో ప్రసంగాలకు ఎంత ప్రాధాన్యం ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దేశ రాజకీయాల్లోకి వస్తే తమ జీవితాలు బాగుపడుతాయనే విశ్వాసం, ప్రపంచ దేశాలు అబ్బురపడేలా తెలంగాణ ప్రభుత్వ పాలన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుదేశానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. పాలకులకు ముందుచూపు లేని కారణంగా 75ఏళ్ల అమృత మహోత్సవంలో దేశం అన్ని రంగాల్లో వెనుకబడింది. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం ఒక్కటి కాదు అన్ని రంగాల్లో పాతాళలోకంలో పేరుకు




పోయింది. దేశంలో రాజకీయాలు చేయడానికి కాదు, గుణాత్మక మార్పుల కోసం బిఆర్ఎస్ పుట్టింది. అంబేద్కర్ లాంటిమహానుభావునికి జన్మనిచ్చి మరట్వాడా గడ్డలో నాందేడ్ వేదికగా బిజెపి అరాచకాలను ఎండగట్టి, దేశానికి అన్నంపెట్టే రైతన్నలపై సవతి ప్రేమ కురిపిస్తున్న మోడీ సర్కార్ విధానాలను ప్రశ్నించారు. కాందార్ సభలో స్థానిక సంస్థల్లో గులాబీ జెండా ఎగురడమే లక్ష్యంగా అన్ని జిల్లాపరిషత్‌లో పోటీ చేస్తుందని ప్రకటించడంతో నియామకాలే ఏజెండాగా సాగిన ప్రసంగంతో మహా ప్రజలు రైతుల కిస్మత్ కోసం కెసిఆర్‌కు అవకాశం ఇవ్వాలని అభివాదం చేశారు. ఇప్పటిదాకా చేసింది ఓట్ల రాజకీయాలే కదా? తెలంగాణలో అమలు అవుతున్న రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్ పథకాలు ప్రవేశపెట్టితే మహారాష్ట్రలో బక్క మనిషి అవసరం లేదుకదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. రైతును రాజు చేస్తానని, రైతు ఆదాయం రెట్టింపు చేస్తానని ఉత్తర ప్రగల్భాలు పలికి రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెచ్చి 750 మంది రైతుల ఉసురు పోసుకున్నది. కెసిఆర్ తిరగబడే సరికి చట్టాల బిల్లు విరమించుకుంది. ఆ కాస్త మెరుగుగా ఉన్న రైతన్నల మీటర్ల పేరుతో నడ్డి విరిచింది. అమెరికా, చైనా కంటే కూడా భారత్‌లో ఉన్నంత సాగు యోగ్యమైన భూమి ప్రపంచంలో ఎక్కడా లేదు. కానీ దేశంలో అన్నీ వున్నా అల్లుడినోట్లో శని ఉన్నట్లు కాంగ్రెస్, బిజెపి దొందు దొందే అన్నట్లు ఒకరు అంబానీ భక్తులు, మరొకరు అదానీ భక్తులు.మహారాష్ట్రలో భారీ బహిరంగ సభలు ఒకటిని మించి ఒకటి విజయవంతంకావడం, ఔరంగాబాద్ వేదికకు వచ్చిన ప్రభంజనం చూస్తుంటే 54ఏళ్ల కాంగ్రెస్‌తో 14ఏళ్ల బిజెపితో గోసపడ్డట్టు వారి ఆక్రోశం ఒకవైపు, కనబర్చిన ఉత్సాహం చూస్తే ఆవేదన అర్థంఅవుతున్నది. మహారాష్ట్రలో పుట్టే కృష్ణా,గోదావరి నదులను ఉపయోగించుకోవాలన్న ప్రయత్నం ఎన్నడూ చేయలేదు. నేతలకు చిత్తశుద్ధి ఉంటే ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వొచ్చు. మహారాష్ట్ర ప్రభుత్వంలో ఉండి పేలవమైన సీట్లకు పరిమితమై దిగజారి బిజెపి ఎందుకోసం విషం చిమ్ముతుందో అర్థం చేసుకోలేనంత వెనుకబడి మహా ప్రజలు లేరు. ఆయన ప్రయాణం మొదట పరాజయాలతోనే మొదలై ప్రజల సమస్యలను నిశితంగా అర్థం చేసుకుని మళ్లీ వాటిని వారికే సులువైన మాటల్లో వినిపించడం కెసిఆర్ ప్రత్యేకత. మహా గురించి ఇప్పటికీ కెసిఆర్‌కు ఉన్నంత అవగాహన, ప్రత్యర్థులను ఎదుర్కోవడంలో ఆయన చూపించగల తెగువ ఉన్న నాయకులు మరెవరూ లేరని నమ్మి, మహారాష్ట్ర ప్రజలు అడుగడుగునా పలికిన నీరాజనాలే నిలువెత్తు నిదర్శనం. ●

# మావోల లక్ష్యం రాజ్యం వీరభోజ్యమా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

కార్మికదినోత్సవమైన మేడే పూర్వసంధ్యలో ఆదివారం మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా దామ్రేచా, మన్నెరాజారాం అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టుల అహరిదళ కమాండర్ బిట్లు అడవి మాధవితోపాటు, శ్రీకాంత్, వాసు అనే మరోఇద్దరు మావోయిస్టులు మరణించారు. వీరిపై రూ.38 లక్షల రివార్డు ఉన్నట్టు సమాచారం. ఇటీవల సాయినాథ్ అనే విద్యార్థి హత్యకు వీరు కారకులని,అలాగే రోడ్డునిర్మాణ యంత్రాల దగ్ధంతోపాటు మరెన్నో నేరాలలో వీరునిందితులని తెలుస్తోంది. మహారాష్ట్ర నక్సల్స్ వ్యతిరేక ప్రత్యేక విభాగం సి-60కి చెందిన జవాన్లు, కమాండోలు ప్రాణహిత నదిపరిసర ప్రాంతాల్లో గాలింపు జరుపుతున్న సందర్భంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలం నుంచి పోలీసులు ఆయుధాలు, ఇతర సామాగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు.ఏ రకంగాచూసినా ఈ సంఘటన మావోలకి నిరాశజనకమైనది. ఈ జిల్లాలో గతంలోనూ మావోయిస్టులకు భారీ నష్టం జరిగింది. మొన్నటికి మొన్న ఏప్రిల్ 1న ఇదే జిల్లాలో కీలక మావోయిస్టు ఎన్‌కౌంటరయ్యాడు. 2021 సంవత్సరం శీతాకాలం నవంబర్ 13న జరిగిన భారీఎన్‌కౌంటర్‌లో ఏకంగా మావోయిస్టు కేంద్ర కమిటీ (సిసి) సభ్యుడు,సాయుధ దళాలకు మార్గదర్శనం చేసే తేలేతుమ్డేతోపాటు మొత్తం 27మంది మరణించారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన ఈ ఎదురు కాల్పుల్లో అటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన కీలక మావోయిస్టులు కూడా మరణించారు. మరెందరో గాయపడ్డారు. పెద్దసంఖ్యలో ఆధునిక ఆయుధాలను కోల్పోయారు. అలా మావోయిస్టులకు అపార నష్టం జరిగింది.ఆర్థిక వనరులు, మానవ వనరుల నష్టం చోటు చేసుకుంది. ఈ క్రమంలో భద్రతా బలగాలకూ నష్టం జరిగింది. ఈ రకమైన దృశ్యాలు దండకారణ్యం ఆనుకుని ఉన్న రాష్ట్రాల్లో అటవీ ప్రాంతాల్లో అగుపిస్తాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లా అరన్‌పూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఐఈజి మందుపాతర పేల్చి పదిమంది పోలీసులను బలిగొన్న విషయం విదితమే. బీహార్, జార్ఖండ్‌లలోనూ మావోయిస్టులు హింస రచనను కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా జార్ఖండ్‌లో ఐదుగురు కీలక మావోయిస్టులు ఓ ఎన్‌కౌంటర్‌లో కన్నుమూశారు.వారిఆయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోనూ ఇవే దృశ్యాలు అగుపిస్తున్నాయి. గత డిసెంబర్‌లో ఒడిశా కొందమాల్ జిల్లాలో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారు. ఆంధ్ర ఒడిశా సరిహద్దు (ఏఓబి) ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. తాజాగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లోని పుట్టపాడు అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణలోని చర్లలోకల్ ఆర్గనైజేషన్ స్క్వాడ్ (ఎల్ఓసి) కమాండర్ మడకం ఎర్రయ్య అలియాస్ రాజేశ్‌తోపాటు మరో మావోయిస్టు మరణించాడు. రాజేశ్ ఛత్తీస్‌గఢ్‌కు చెందినప్పటికీ చాలా కాలంగా భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతంలో పనిచేస్తున్నాడు. ఇతను మందుపాతరల తయారీ, అమర్చడం, పేల్చడంలో దిట్ట అని తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఛత్తీస్‌గఢ్, అరుణ్‌పూర్‌లో మందుపాతర పేల్చినఘటనకు సంబంధించి తాజాగా పోలీసులుముగ్గురు మావోయిస్టులను అరెస్టు చేశారు. వారు నేరాన్ని అంగీకరించారని పోలీసులు పేర్కొన్నారు. ఇలా పోరాడుతూ తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధించాలన్నది వారి లక్ష్యం. రాజ్యం వీరభోజ్యం అన్న మాట వారిలో బలంగా నాటుకుంది. అందుకే దశాబ్దాలుగా సాయుధ తిరుగుబాటుకు సంపూర్ణ సన్నాహాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు.వారిదే వీరభోజ్యం అన్న విషయం విదితమే.మరి మావోయిస్టుల రాజ్య కాంక్ష, వీరభోజ్యం ఆశఇలా ఆయుధం ద్వారా, సాయుధ పోరా టం ద్వారాసాధ్యం కాదని గత చరిత్ర తాజాఅనుభవాలు, వర్త మాన పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. అయినా సాహసించి తాము విశ్వసించిన మార్గంలో శతాబ్దం క్రితం చైనాలో మావో మహాశయుడు ఆచరించిన మార్గం ఇక్కడ భారత్‌లోనూ శిరోధార్య మని గుడ్డిగా నమ్మి మావోయిస్టులు ఎంతో తెలివైన చురుకైన తమ వారిని కోల్పోవడం,అదే సమయంలో భద్రతా బలగాలను, పోలీసులను బలితీసుకోవడం ఏమాత్రం భావ్యంకాదు. ఈ చర్యలు వర్తమాన కాలానికి అసలు 'సింక్' కావడం లేదు. ఇసుమంత ప్రయోజనం చేకూరడం లేదు. మరలాంటప్పుడు ఇంతటి వెచ్చటి నెత్తురు వృధాగా నేలపాలు ఎందుకు కావాలి?అందరూ ఆలోచించాల్సిన అంశం. నిశితంగా పరిశీలించాలి. దేశం స్వాతంత్ర్యం పొందాక అనేకానేక ఆకాంక్షలతో వివిధ ప్రాంతాల్లో సాయుధ పోరాటాలు,ఉద్యమాలు, తిరుగుబాట్లు జరిగాయి. కానీ ఏదీ విజయవంతం కాలేదు.కారణం ప్రతి ఐదుసంవత్సరాలకోసారి ప్రజలు తమ ఓటు ద్వారా ప్రభుత్వాన్ని నిర్ణయించుకుంటున్నారు. దీన్ని కాదని మరోదారిలో, మాయదారి దారిలోపయనిద్దామని ఎందరో ఉసిగొల్పినా అవన్నీ తాత్కాలికంగా కనిపించి కనుమరుగయ్యాయి. ఇప్పుడు మావోయిస్టులు ఏ సిద్ధాంతాల పునాదిపై సమసమాజం నిర్మిస్తామని చెబుతున్నారో అదో అదే సిద్ధాంతం ఇరుసుగా ఉమ్మడి భారత కమ్యూనిస్టు పార్టీ 1947-51 ప్రాంతంలో తెలంగాణలో, మరి కొన్నిచోట్ల భీకర పోరాటం చేసింది. గెరిల్లా దళాలను నిర్మించింది. పటాలాలను ఏర్పాటు చేసింది. అయినా రాజ్యాధికారం చేపట్టలేకపోయింది. చివరికి ప్రజాస్వామ్య పంథాలో ఎన్నికల్లో పోటీ చేసినా అధికారాన్ని అందుకోలేకపోయింది.ఆ కుదురులోంచే వచ్చిన మావోయిస్టులు అర్థశతాబ్దం తరువాత ఇప్పుడు ఆ పద్ధతిలో ఎలా రాజ్యాధికారం చేపడతారు? పైగా కాలమాన పరిస్థితులు అనూహ్యంగా మారాయి.ప్రపంచ పరిస్థితులు,శ్రామిక ప్రజల జీవితాలు, జీవన విధానం ఊహాకందని రీతిలో మార్పుచెందాయి. ఈ నేపథ్యంలో తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం ఎలా లభిస్తుంది? ఇది కోటి రూకల ప్రశ్న. సిద్ధాంతం పేరగాక జాతుల పేర తమకు ప్రత్యేక దేశంకావాలని, ఈ దేశం నుంచి విడిపోతామని పోరుబాట పట్టిన పంజాబ్, ఈశాన్య రాష్ట్రాల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో మావోయిస్టులతోపాటు అందరికీ తెలుసు.ఖలిస్థాన్ కోసం తాజాగా తీవ్రంగా ప్రయత్నించిన అమృత్‌పాల్ సింగ్ నెలరోజుల పాటు పంజాబ్ పోలీసులను ముప్పతిప్పలు పెట్టినా తరువాత లొంగిపోయాడు. అరెస్టు అయ్యాడు. ఆదర్శ నాయకుడిగా భావించిన జర్నేల్‌సింగ్ భారత బలగాల చేతిలో హతమైన సంగతి తెలిసిందే. ఈశాన్యరాష్ట్రాల్లో క్రమశిక్షణ గల,సాయుధ సంపత్తిగల సైన్యం గల గ్రూపులు,పార్టీలు అనేకం ఉన్నా ఆయా సందర్భాల్లో సంచలనాలు సృష్టించినా అంతిమంగా శాంతిమార్గం పట్టిన సంగతి, జనజీవన స్రవంతిలో కొనసాగుతున్న విషయం విదితమే. ఇక శ్రీలంకలో ప్రత్యేక తమిళ ఈలం కోసం భయంకరంగా సాగిన యుద్ధం ఆ ఛాయలు పొరుగున ఉన్న తమిళనాడులో బలంగా కనిపించినా చివరకు ఆపోరు చల్లారిపోయింది.ప్రత్యేకదేశం రాజ్యంవీర భోజ్యం అన్న తీవ్రమైన కాంక్ష కలగానే మిగిలిపోయింది.ఈ తమిళ ఈలం నుంచి నక్సలైట్లు వర్ధమాన మావోయిస్టులు ఆయుధ శిక్షణపొంది, మందుపాతరలు తయారు చేయడం, పేల్చడం నేర్చుకుని దశాబ్దాలుగా ఆచరణలో పెడుతున్నా మావోయిస్టులకల నెరవేరే అవకాశం ఇసుమంత కూడా కనిపించడం లేదు.సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లాలోని అడవిలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కీలక మావోయిస్టులు మరణించారు.వీరిపై భారీ మొత్తంలో రివార్డు ఉందని పోలీసు అధికారులు చెప్పారు. ఇలా ఎన్నో ఉదాహరణలు, అనుభవాలు కళ్లెదుట కనిపిస్తున్నా ప్రపంచంలో శక్తిమంతమైన దేశంగా రాజ్యంగా భారతదేశం వేగంగా ఎదుగుతున్న వైనం గమనిస్తున్నా మావోయిస్టులు మాత్రం ఇలా మొండిగా పిడివాద ధోరణిలోరాజ్యభోజ్యం అనుభవించడానికి ఆయుధాలు ఎక్కుపెట్టడం ఏవిధంగా ఆహ్వానించదగ్గ చర్య అనిపించుకుంటుంది?. ●



భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సోమవారం విశాఖ చేరుకున్నారు. పోర్టు గెస్ట్‌హౌస్ వద్ద మాజీ ఉపరాష్ట్రపతికి పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ సాదర స్వాగతం పలికారు.
(ప్రభాతవార్త, విశాఖపట్నం)

## ఆర్టీసి బస్సులో మేయర్





11లో

# అందరూ ఆనందంగా వుండాలన్నదే సీఎం జగన్ ఆకాంక్ష

### డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





7లో

## ఆంధ్రప్రదేశ్ ప్రగతిని రాష్ట్ర విభజన సైతం అడ్డుకోలేకపోయింది

### తలసరి ఆదాయంలో మిగిలిన నాలుగు దక్షిణాది రాష్ట్రాలతో పోటాపోటీగా ఏపీ

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదో సంవత్సరంలోకి ప్రవేశించాం. ఈ సందర్భంగా దేశ ఆర్థికాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల కృషి వాటి వాటాపై సంతోషకరమైన వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ), ఆర్థిక సర్వే గణాంకాల ప్రకారం తోటి దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, మిగతా 11లో

## పల్లా కుటుంబానికి అండగా నిలిచిన ఆడారి ఆనంద్ కుమార్



7లో

## కలెక్టరు గారూ... కార్పొరేట్ కళాశాలల దందాను అరికట్టండి

- అకాడమీల పేరిట ఇంటర్ కళాశాలల కొనసాగింపు
- గుర్తింపు లేకుండానే తరగతుల నిర్వహణ
- చారిటీ ముసుగున వందల కోట్ల రూపాయల వ్యాపారం
- లక్షల్లో ఫీజులు - బెంబేలెత్తిపోతున్న తల్లిదండ్రులు




11లో

కొందరు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు రెచ్చిపోతున్నాయి... గుర్తింపు తీసుకోకుండానే ఇంటర్ మీడియెట్ కళాశాలలు కొనసాగించేస్తున్నాయి... అకాడమీల పేరిట దర్జాగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించేస్తున్నాయి... చారిటీ సంస్థల మాటున రాయితీలు పొందుతున్నాయి... కోట్లాది రూపాయలను ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నాయి... ప్రశ్నించే వారిపై తమదైన పలుకుబడితో విరుచుకుపడుతున్నాయి... విద్యా రంగంలో మాఫియాను తలదన్నే రీతిన దందాలకు పాల్పడుతూ వందల కోట్ల రూపాయల వ్యాపారాన్ని కొనసాగించేస్తున్నాయి...

## మాదక ద్రవ్యాలు లేని సమాజం సాధించడమే లక్ష్యం

### యాంటీ డ్రగ్స్ అండ్ గాంజా క్యాంపెన్‌లో సీపీ త్రివిక్రమ వర్మ



7లో

## పాలవలస భూముల్లో దేవదాయ శాఖ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు




7లో

## భారతదేశం వ్యవసాయ దేశం కావడం అందరూ గర్వించదగ్గ విషయం

### ఎంపి విజయసాయిరెడ్డి


11లో



















# తల్లిదండ్రులు పిల్లల్ని ప్రోత్సహించాలి

## విశాఖ జిల్లాక్రీడల అభివృద్ధి అధికారి సూర్యారావు



పాయకరావుపేట, మే 8 ప్రభాతవార్త

పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థలో గత 14రోజులుగా జరుగుతున్న సమ్మర్‌క్యాంపు నేటితో ముగిసింది. ఈకార్యక్రమం ముగింపుసభకు విశాఖజిల్లాక్రీడల అభివృద్ధి అధికారి ఎన్‌సూర్యారావు ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. సమ్మర్‌క్యాంపులో విద్యార్థులకు వాలీబాల్, హ్యాండ్‌బాల్ భాస్కట్‌బాల్, క్రికెట్, ఖోఖో, టేబుల్‌టెన్నిస్, ఆర్ట్‌అండ్ క్రాఫ్టు స్కేటింగ్ డాన్సు, యోగా, స్పోకెన్ ఇంగ్లీషు తదితర అంశాలనందు శిక్షణ ఇచ్చారు. ఈసంధర్భంగా సూర్యారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలయందు ఆసక్తికనపరచాలని తెలిపారు. విద్యార్థులు ఈతరహా శిక్షణలద్వారా మానసిక ఉల్లాసంతో పాటు తమ ఆలోచన సరళినైపుణ్యత పెంచుకునే దిశగా మార్చుకుంటారని అన్నారు. సీనియర్ ప్రిన్సిఫాల్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులతో పాటుగా తల్లిదండ్రులు కూడా తన దినచర్యలో వ్యాయామం ఒక దినచర్యగా చేసుకోవాలని ఆటపాటలద్వారా తల్లిదండ్రులు వారికి మరింత చేరువకాగలరని తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్, అంజి, సురేష్ పాల్గొన్నారు.

# శివాలయం వద్ద భక్తుల సందడి

పాయకరావుపేటరూరల్, మే 8 ప్రభాతవార్త



తాండవానదితీరంలో గల కట్రోల్‌కొండ తాండవాశివలింగేశ్వర శ్రీ ఉమా మహేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద సోమవారం ఆలయకమిటీ ఆధ్వర్యంలో అలాగే పర్యవేక్షణలో పాయకరావుపేట, తుని జంటపట్టణాల పరిసరప్రాంతభక్తులు శివలింగంవద్ద ప్రత్యేకపూజలు ఆచరించారు. పాలతోనూ పంచామృతాలతోనూ లింగాభిషేకం గావించారు. ఆలయంచుట్టూ ముమ్మారు ప్రదక్షిణలు చేసి గణపతిని, శ్రీసుబ్రమణ్యేశ్వర, నందీశ్వరుని దర్శించారు. ఇక్కడ ప్రత్యేకపూజలు ఆచరణ అనంతరం ఉమామహేశ్వరి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. పండితోత్తములు శ్రీవేంకటేశ్వరశర్మ ఇందుకు సంభందించి గోత్రనామాలతో పూజలు గావించి భక్తులకు శఠగోపంతో ఆశీర్వచనలు చేసారు. పలువురు భక్తులు ఆలయప్రాంగణంలో ఉన్న నవగ్రహాల వద్ద ప్రత్యేకపూజలు ఆచరించారు. భక్తులకు ప్రసాదాన్ని అందచేసారు. ఈసంధర్భంగా జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులు భక్తిప్రపత్తులతో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో కమిటీనిర్వాహకులు అప్పన్న, శివ, ఈశ్వరరావు, లోవరాజు, రమణ వీరితో పాటుగా గురు ఉటాభవానీ, పండితులు పవన్, స్వామి తదితరులు ఉన్నారు.

# క్వారీ యజమానులపై చర్యలు తీసుకొని-రైతులకు న్యాయం చేయాలి



మాకవరపాలెం మే 8 ప్రభాతవార్త

నల్లరాయి క్వారీ యజమానులపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలంటూ జి.కోడూరు రెవిన్యూ పరిదిలోని రైతులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాధు చేసారు. ఈమేరకు సోమవారం మండలంలోని జి.కోడూరు రెవిన్యూ పరిదిలోని జి.వెంకటాపురం సుభ ద్రయ్యపాలెం ఎకరకన్నపాలెం జి.కోడూరు గ్రామాలకు చెందిన కొంతమంది రైతులు నల్లక్వారీ యాజమాన్యంపై ఫిర్యాధు చేసారు. జి.కోడూరు రెవిన్యూ పరిదిలోని సర్వేనెంబరు 332లో 24హెక్టార్లు నల్లరాయి క్వారీని తామరం గ్రామానికి చెందిన రాజాసాగి నాగవెంకట సూర్యనారాయణరాజుకి నాలుగు సంవత్సరాలు క్రితం ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.కార్వీ నడుస్తున్నప్పటి నుంచి చుట్టుప్రక్కల భూములకు చెందిన రైతులు వ్యతిరేకిస్తూ వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. గతంలో క్వారీ నిర్వహణ వలన జీడి,మామిడి పంట పొల్లాల్లో రాళ్లు ఎగిసిపడుతున్నట్లు రైతులు ఫిర్యాధులో పేర్కొన్నారు. క్వారీ వలన పడుతున్న ఇబ్బంతులు జిల్లా కలెక్టర్ అర్‌డిఓ గనులశాఖ ఎడి తహశీల్దార్‌కు ఫిర్యాధు చేయడం జరిగిందన్నారు. అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో న్యాయస్థానం ఆశ్రయించినట్లు తెలిపారు.దీంతో ఏడాది కాలంగా కార్వీ పనులు నిలిపివేసినా మరలా నెలరోజులుగా కొంతమంది క్వారీ వద్దకు వచ్చి పనులు ప్రారంభించేందుకు రైతులను భయభ్రాంతులు చేస్తున్నట్లు ఫిర్యాధు చేసారు.హైకోర్టు కేసు ఉన్నప్పటికి క్వారీ పనులు ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నారని దీనిపై కలెక్టర్ స్పంధించి క్వారీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరాలు వలన విద్యార్థులు ఎంతో మేలు

మాకవరపాలెం మే 8 ప్రభాతవార్త



వేసవి సెలవుల్లో విద్యార్థులకు సమయం వృధాకుండా వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి మరింత సామర్ధ్యం పెంచేందుకు శిక్షణా తరగతులు ఎంతో ఉపయోగపడతాయని మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లిశిరీషా అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞానం శిభిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ పాఠశాలలు సెలవులు కారణంగా విధ్యార్థులు సెల్‌ఫోన్లు టివి లకు పరిమితమై పుస్తకానికి దూరమౌతారన్నారు. ఇటువంటి శిక్షణా తరగతులు ఏర్పాటుచేయడం వలన చదువుతో పాటు ఇతర కళలుపై వారికి ఉన్న నైపుణ్యానికి పదును పెట్టేందుకు మంచి అవకాసమన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుందరరావు మాట్లాడుతూ వేసవి సెలవులు విధ్యార్ధులకు వృధా కాకుండా ప్రభుత్వం విజ్ఞాన శిభిరం ఏర్పాటుచేయడం మంచ కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో శాఖాగ్రంధాలయాధికారి చంద్రకళ మాట్లాడుతూ మే 8వ తేదీ నుంచి జూన్ 11 వరకూ శిక్షణాశిబిరం జరుగుతుందన్నారు. శాఖాగ్రంధాలయంలో నవంబరు 14 నుంచి డిజిటల్ లైబ్రెరిగా మారుతుందన్నారు కార్యక్రమంలో మాకవరపాలె గ్రామ పెద్దలు అల్లంపల్లి వెంకటరమణ ఎంపిటిఎఫ్ మండలశాఖ అధ్యక్షలు నిద్దర శ్రీరామూర్తి గౌతమీ లలిత కళాసమిత వ్యవస్థాపకులు పి.రంరాజు కార్యదర్శి ఎం.శేషగిరిరావు బాపన్న నవీన్ నాగేశ్వరరావు నూకరాజు భాస్కరరావు విధ్యార్ధులు పాల్గోన్నారు.

# వసతిగృహాల్లో పేలవంగా పది ఫలితాలు

## జిల్లా గౌరవఅధ్యక్షులు జల్లూరిప్రసాదరావు

పాయకరావుపేట, మే 8 ప్రభాతవార్త

వసతిగృహాల్లో పదవతరతి పరీక్షల్లో ఫలితాలు ఆశాజనకంగా లేవని 68మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తే 31మంది మాత్రమే 46శాతంగా ఉత్తీర్ణత చెందడం పట్ల దళితకులాల సంక్షేమసేవాసంఘం జిల్లా గౌరవఅధ్యక్షులు జల్లూరిప్రసాదరావు పదిఫలితాలపై పెదవివిరిచారు. ఒక్క కోటఉరట్ల మినహా మిగతా వసతిగృహాల్లో పదిఫలితాలు పేలవంగా ఉన్నట్లు తెలిపారు. సోమవారం ఈసంధర్భంగా జల్లూరి తెలియచేస్తూ పాయకరావుపేట విడిజన్‌లో గల బాలురవసతిగృహంనె-1లో 8మందికిగాను 1విద్యార్థి ఉత్తీర్ణత చెందాడని, అలాగే బాలురనెం-2లో ఇద్దరు విద్యార్థులకు 1విద్యార్థి ఉత్తీర్ణతచెందగా కోటఉరట్లలో బాలికలు 7గురు హాజరుకాగా 7మంది ఉత్తీర్ణత చెందారని, బాలురు నక్కపల్లిలో 10మంది పరీక్షలు వ్రాయగా కేవలం ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణత చెందారని, పాయకరావుపేట బాలికలలో 22మందికి 8మంది ఉత్తీర్ణత, దార్లపూడిలో బాలికల్లో 8మందికి 6గురు ఉత్తీర్ణత, యలమంచిలి బాలికల్లో 11మందికి 5గురు ఉత్తీర్ణత ఈవిధంగా కోటఉరట్ల మినహా మిగిలిన వసతిగృహాల్లో పదిఫలితాలు పేలవంగా ఉన్నాయన్నారు. పాయకరావుపేట పరిధిలో వసతిగృహాల్లో సహాయసంచాలకులు అధికారి ఇంకా సంభందిత అధికారుల విధులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్లే అలాగే పర్యవేక్షణ లేకపోవడం పట్టించుకోకపోవడం వంటి కారణాల మూలంగా పదవతరగతి ఫలితాలు దారుణంగా ఉన్నట్లు తెలిపారు. పాయకరావుపేటలో అన్ని పాఠశాలల్లో 84శాతం రాగా అదేపాఠశాలలో చదువుకున్న వసతిగృహవిద్యార్థులకు అతాతక్కువశాతం 46గా రావడం దురదృష్టకరంగా తెలిపారు. వసతిగృహాల్లో చదువుకున్న 10వతరగతి విద్యార్థులకు పరీక్షాఫలితాలు పేలవంగా ఉండేందుకు గల కారణాలపై సమగ్రవిచారణ చేపట్టవలసిందిగా అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూరల్ అధ్యక్షులు గౌతాడసహదేవుడు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్యాలయంలో వైర్లు చోరీ

## నలుగురు వ్యక్తులు అరెస్టు

పాయకరావుపేట, మే 8 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ రాజుగారిబీడు ప్రాంతం వద్దగల విద్యుత్‌కార్యాలయంలో ఆఫీసుగది తాళం పగలకొట్టి 100మీటర్లు పొడవుగల అల్యూమినియంకట్ట, 120మీటర్లు నలుపురంగుగల కేబుల్‌వైర్లు రెండు ఎబి స్విచ్‌లు మూడు చక్రాల రిక్షాపై తస్కరించుకు పోయినట్లు పోలీసులు తెలిపారు. ఈకేసుకు సంభందించి డిప్యూటీ ఎగి జ్క్యూటివ్ ఇంజనీర్ ఇచ్చిన పిర్యాదుమేరకు 4గురు ముద్దాయిలను అదుపులోనికి తీసుకుని అరెస్టుచేసి రిమాండుకు పంపినట్లు ఎస్ఐ జోగారావు సోమవారం తెలియచేసారు.

# గ్రంధాలయంలో వేసవి విజ్ఞానశిబిరం ప్రారంభం



పాయకరావుపేట, మే 8 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతి ఏటా గ్రంధాలయాల్లో నిర్వహిస్తున్న వేసవివిజ్ఞాన శిబిరాన్ని ఈఏడాదికూడా ప్రతిష్టాత్మకంగా నిర్ణయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా సోమవారం ఈవేసవి విజ్ఞాన శిబిరాన్ని ఎంఈవో గాంధీప్రారంభించారు. ఈనెల 8నుంచి వచ్చేనెల 11వరకూ నెలరోజులకు పైగా జరగనున్న ఈవేసవి విజ్ఞాన శిబిరంలో అనేకమంది విద్యార్థులు పాల్గొని గ్రంధాలయాల్లో విద్యార్థుల మేధస్సు పెంచే పుస్తకాలు చదవడం జరుగుతుంది. దీనితో పాటు అనేకమంది ఉపాధ్యాయులతో అన్ని సబ్జెక్టు పై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థులను ఉద్దేశించి ఎంఈవో గాంధీ మాట్లాడుతూ గ్రంధాలయాలు విద్యార్థులకు దేవాలయాలు వంటివని గుడిలో భగవంతుడు ఉంటే గ్రంధాలయాల్లో విద్యార్థులకు విజ్ఞానం పెంచే పుస్తకాలు ఉంటాయన్నారు. ప్రతివిద్యార్థి ప్రభుత్వం కల్పించిన ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపు ఇచ్చారు. ప్రస్తుతం గ్రంధాలయాల్లో విద్యార్థులకు కావలసిన అన్నిరకాల పుస్తకాలు ఉన్నాయని ప్రతివిద్యార్థి ఈపుస్తకాలు చదివేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం నరేష్, సత్యనారాయణ, లైబ్రరీ ఇంచార్జి వామాలశ్రీను, విశ్రాంతి లెక్చరర్ సీతారామమూర్తి, వైహనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నగా ఓమూల ఉన్నా..గతమెంతో మిన్న..

## శిధిలావస్థలో విసిరివేయబడ్డ మండల తొలిఅల్లూరివిగ్రహం

కొయ్యూరు, మే8, ప్రభాతవార్త



చూడటానికి చిన్నగా, ఓ మూలపడిఉన్నా, ఈ విగ్రహం గతచరిత్ర మాత్రం ఎంతో మిన్న. మండలకేంద్రమైన రాజేంద్రపాలెం అల్లూరిసీతారామరాజు స్మారకమందిరంలో ఆదివారం ఒకవైపు అల్లూరిసీతారామరాజు శతవర్ధంతి వేడుకలు ఘనంగా సాగుతుండగా, నూతనంగా ఏర్పాటుచేసిన పెద్దపెద్ద అల్లూరివిగ్రహాలకు అతిథులు పూలమాలలువేస్తూ ఘనంగా నివాళులర్పిస్తుండగా, అదే స్మారకమందిరం ఆవరణలో ప్రహారీగోడ ప్రక్కగా ఓ అల్లూరి విగ్రహం విసిరేయబడి ఉంది. దీనిని ఎవరూ పట్టించుకున్న దాఖలాలేలేవు. దీనికి కారణం ఇది శిధిలావస్థలో ఉండటమే. అయితే అల్లూరి జీవితచరిత్ర తెలిసిన కొందరు పెద్దలు సుమారు 45ఏళ్లక్రితం తయారుచేయించిన మండలంలోని తొలి అల్లూరి విగ్రహం ఇదే అంటే ఎవరికీ నమ్మశక్యంకాదు. రాజేంద్రపాలెంలో మొట్టమొదట స్మారకమందిరం ఏర్పాటుచేసి గోడలపై కొన్ని సంఘటనలను చిత్రరూపంలోవేసి, ఏర్పాటుచేసిన తొలివిగ్రహం ఇది. దీనిని తిలకించేందుకు అప్పట్లో చుట్టుప్రక్కల గ్రామాలనుండి ప్రజలు తండోపతండాలుగా వచ్చేవారని అప్పటిపెద్దలు చెప్పుకొస్తున్నారు.

# అల్లూరియూత్ రక్తదానశిబిరానికి విశేషస్పందన



కొయ్యూరు, మే8, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వేదికగా ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ సౌజన్యంతో, రాజేంద్రపాలెం అల్లూరియూత్‌కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానశిబిరానికి విశేషస్పందన లభించింది. పాడేరు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, జెడ్పీచైర్మన్ జల్లిసుభద్ర, ఎంపిపి బదుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పవెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ మేరీరోజ్, చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, వైసిపినేతలు గాడిసత్యనారాయణ, రీమెలగంగాధర్ తదితరులు ఈ శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించారు, బల్లాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 49మంది యువకులు రక్తదానంచేయగా, వారికి సర్టిఫికెట్లు అందజేసారు.

# నూతన హైవేపై ప్రయాణం జిగ్ జాగ్

## హడలిపోతున్న వాహనదారులు

గొలుగొండ మే 8, ప్రభాతవార్త



మండలానికి అనుకోని నిర్మాణం జపుతున్న జాతీయ రహదారి నూతన హైవేపై ప్రయాణం జిగ్..జాగ్ మారింది. వాహన దారులు హడలెత్తుతూ ప్రాణాలను సాగిస్తున్నారు. హైవేలో ఉన్న ఏలేశ్వరం ఏత్రవరం నూడలి తూర్పుగోదావరి జిల్లా,అల్లూరి జిల్లా,అనకాపల్లి జిల్లాలను కలుపుతూ అరకు మీదిగా నిర్మాణం జరుపుకుంటున్న నూతన హైవే పూర్తిగా ప్రమాదకంగా మారిందని ఏక్కడకక్కడ బుదతోనిండి వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. భారీ వాహనాలే పలు ఇబ్బందుల పడుతూ ప్రయాణం సాగిస్తున్నాయి. ఇక కార్లు, బైకులు వారితే చెప్పనక్కర లేదు. వాహనాలు ఒక్క వైపు నుండి మరోవైపుకు జారుతున్నాయని వాహన చోదకులు చెబుతున్నారు. ఇటీవలే కురిసిన వర్షాలకు నూతన రోడ్డు మెత్త ం జారుబల్లగా మారి ప్రయాణికులను బెంబేలు ఏత్తిస్తున్నాయి. మట్టి గ్రావెల్‌తో నింపి రోడ్డు అదునీకరణ చేస్తుడటంతో ఈ దుస్థితి ఏర్పాడిదని చెబుతున్నాను. ఏక్కడబడితే అక్కడ రోడ్డుపై నీటి నిల్వలు ఉండిపోవడం అవి పూర్తిగా బుదమయంగా మారాయి. పాత కృష్ణాదేవిపేట నుండి శరభన్నపాలెం వెళ్ళే మార్గంలో నిత్యం ప్రయాణం సాగించే వ్యాపారులు, ఉద్యోగులు తమ వాహనాలను నిడిపంచుకోని వేళుతున్న సందర్భాలు ఉన్నాయి. రోడ్డు మెత్తం నాసిరకం గ్రావెల్ వాడటం వలన జారుదు స్వాభావంగా మారాయి. ఇదేతీరుగా గత పది రోజులుగా ఇబ్బందులు పడుతూ ప్రయాణాలు సాగిస్తున్నామని వాహనదారులు చెబుతున్నారు. కాంట్రాక్టర్ పనులపై పర్యవేక్షణ లేకపోవడం కోండ ప్రాంతాలైనా నాణ్యమైన గ్రావెల్ వాడక పోవడం ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రాబోవు వర్షాలకు రోడ్లు ఏలా ఉంటాయె ఉహించుకోవాలని చెబుతున్నారు. కోయ్యూరు,శరభన్నపాలెం వైపు నుండి ఎఎల్ పురం మీధిగా ఏక్కువగా ప్రయాణాలు జరుగుతుంటాయి. జాతీయ రహదారి కావడంతో అధికారులు ఏమీ పెద్దగా పర్యవేక్షణ చేయకపోడం ఇంటువంటి దుస్థితి దర్శినం ఇస్తుదని చెప్పవచ్చు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలకు ఈ వేసవిలో పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. జాతీయ రహదారి నూతనంగా నిర్మాణం జరుగుండటంతో కోత్త ఉత్సాహం కోసం వచ్చే పర్యటకులకు ఇటువంటి ప్రమాదకర రహదారులు దర్శనం ఇస్తుంటే హడలిపోతున్నారు. అధికారాలు జాతలేక పోగా ఇంటువంటి సమయంలో కనీసం పర్యవేక్షణ లేకపోయింది. ఇదే తీరు కోనసాగితే ప్రమాదాలు సంఖ్య పెరుగుతుందని పలువురు చెబుతున్నారు. కాంట్రాక్టర్ సుదీర ప్రాంతాల్లో ఉండటం హైవే పనులు అన్ని ప్రాంతాలో జరుగుతుండటంలో అధికారులే పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సి ఉందని అయా ప్రంతాల ప్రజలు కోరుతున్నారు.

# ఎంవిఆర్ సౌజన్యంతో శైవక్షేత్ర దర్శనాలు



గొలుగొండ మే 8, ప్రభాతవార్త

మండలంలో కొమిర గ్రామం నుండి యంవిఆర్ సౌజన్యంలో శైవ క్షేత్రాల దర్శినంకోరకు సోమవరాం బయలు దేరి వెళ్ళారు. గ్రామ మాజీ సర ్పంచ్ కర్రి నాయుడు ఆధ్వర్యంలో గ్రామం నుండి మహిళలు, పురుషులు 50మంది బయలుదేరినట్లు తెలిపారు. మొదటి దర్శనం అన్నవరం అక్కడ నుండి విశాఖపట్నంలో నూతనంగా నిర్మంచిన శ్రీ వెంటకటేశ్వరస్వామి అలయం,సింహచలం దర్శించుకుటామని అన్నారు. అనకాపల్లికి చెందిన ఎంవిఆర్ సంస్థవారు ఈ సౌకర్యం కల్పించారని అన్నారు.

# ప్రొఫెసర్ బాబీవర్దన్ చేతుల మీదుగా జెట్లీకి నేషనల్ జర్నలిస్టు అవార్డు

పెందుర్తి ప్రభాతవార్త



ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం స్కూల్ విభాగాధిపతి ప్రముఖ జర్నలిజం బుక్ రచయిత ప్రొఫెసర్ బాబివర్ధన్ చేతుల మీదుగా సినియర్ జర్నలిస్టు (జ్యోతి పత్రిక )ఉత్తరాంధ్ర బ్యూరో దోంతల.జెట్లీ నేషనల్ బెస్ట్ జర్నలిస్టు అవార్డు అందుకున్నారు. సోమవారం నగరంలోని ప్రొఫెసర్ బాబివర్ధన్ స్వగృహంలో జెట్లీ కి అవార్డు అందజేయడం జరిగింది. వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దూటూరు కు చెందిన మనం పౌండేషన్ ఇటీవల వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే సందర్భంగా దేశవ్యాప్తంగా 20 మందికి ఈ అవార్డులను ప్రకటించగా వాటిలో ఆంధ్రప్రదేశ్ నుంచి విశాఖపట్నం చెందిన జెట్లి దోంతలకు ఈ అవార్డు రావడం అభినందనీయం అని పెర్కొన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపులూ సాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితులు చేరుకోవాలని ఆశీర్వదించారు.

# అందుబాటులో సంపూర్ణ మిశ్రమ దాణా



మాడుగుల, మే 8, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో 60% సబ్సిడీపై సంపూర్ణ మిశ్రమ దాణా అందుబాటులో ఉన్నట్లు మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా.చిట్టి నాయుడు సోమవారం రాత్రి తెలిపారు. ఆసక్తి గల పాడి రైతులు మీ దగ్గర్లోని రైతు భరోసా కేంద్రంలో గాని పశు వైద్యశాలలో గాని సంప్రదించవచ్చని కోరారు. కేజీ ధర రూ.15.90లు కాగా సబ్సిడీ రూ.9.40లు పోను రైతు చెల్లించవలసిన ధర రూ.6.50లు చెల్లించాల న్నారు. వేసవి కాలంలో ప్రతి పాడి రైతు ఇది వాడినట్లయితే పాల దిగుబడి పెరిగి, పాలలో వెన్న శాతం కూడా పెరుగుతుందనీ కాబట్టి ఆసక్తిగల రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనల సభ

ఆనందపురం, మే 8, ప్రభాతవార్త



10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన లొడగలపాలెం సర్పంచ్ నడగల రాజేశ్వరి రమణ దంపతులు సన్మానించారు. 2023వ సం.లో జరిగిన 10వ క్లాస్‌లో లోడగలవాని పాలెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) స్కూల్‌లో 2వ రాంక్ 588 మార్కులు సాధించిన నమ్మి భారతికి గ్రామంలో మంచి మార్కులతో పాసైనా గోలగాని వర్షిణితో పాటు మిగతా విద్యార్థినిలకు ఉత్తీర్ణులు అయినా వారందరకీ లోడగలవానిపాలెం నెలతేరు, ఈగల వానిపాలెం, బి.సి. కొలని, ఎస్సీ కాలనీ పరిధిలోగల 10వ తరగతిలో ఉత్తీర్ణులైన అందరని అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థినిలకు బుక్స్, స్టేషినరీ సర్పంచ్ గారు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాండ్రంకి అప్పారావు, వైస్ సర్పంచ్ నాగరాజు, బంక సూర్యనారాయణ, నమ్మి భారతికి రూ.1500, గొలగాని వర్షిణికి రూ.1000 నగదు నజరానా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి బంక కృష్ణం నాయుడు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు రౌతు అప్పల రాజు, వార్డ్ మెంబర్ కొమ్మూరి శ్రీను, గోలగాని అప్పారావు, లొడగల వెంకరావు, వార్డ్ నెంబర్లు వాలం టీర్లు, గ్రామ ప్రజలు గ్రామ కార్యదర్శి అనురాధ, కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళకి సర్పంచ్ కృతకజ్ఞతలు తెలుపుతూ సన్మానం చేయడం జరిగింది.

## కృష్ణాపురం గ్రామ సచివాలయాన్ని

# ఆకస్మిక తనఖీ చేసిన పద్మనాభం ఎంపీడీవో ఎం.విజయ్‌కుమార్



పద్మనాభం, మే 8, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామపంచాయితీలో ఉన్న సచివాలయాన్ని సోమ వారం ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ సందర్శిం చుట జరిగినది. తనిఖీల్లో భాగంగా కృష్ణాపురం సచివాల యంలో లీవ్ రిజిస్టర్లు, తీర్మానం రిజిస్టర్లు, క్యాష్ బుక్కు లు తనిఖీ చేయుట జరిగినది. అనంతరం కృష్ణాపురం హౌసింగ్ లేఔట్, రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం బిల్డింగులు సందర్శించడం జరిగింది. సచివాలయం సిబ్బందిని సంక్షేమ పథకా లను పేద ప్రజలకు అందివ్వడంలో అలసత్వం వహించవద్దని పనివేళలను సక్రమంగా పాటించాలని తెలిపారు. ఈ పర్యటనలో కృష్ణాపురం గ్రామ సచివాలయం సెక్రటరీ సచివాలయ సిబ్బంది జిల్లా రైతు విభాగం అధ్యక్షులు మో కర అప్పలనాయుడు పాల్గొన్నారు.

# ల్యాండ్ పులింగ్ లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ



పద్మనాభం, మే 8, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం నర్సాపురం గ్రామంలో సోమవారం జరిగిన గ్రామసభ సమావేశంలో ల్యాండ్ పులింగ్ లబ్ధిదారులకు పద్మనాభం తహశీల్దార్ సమక్షంలో పత్రాలు పంపిణీ చేశారు. ఈ పంపిణీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీల నిర్మాణాల నిమిత్తము ప్రభుత్వం సేకరించిన ల్యాండ్ పులింగ్లో నష్టపోయిన రైతులకు లబ్ధి పత్రాలు పంపిణీ చేయుట జరిగినది. ఈ కంపెనీలో భాగంగా నరసాపురం గ్రామ రైతులు 95 మంది రెడ్డిపల్లి గ్రామ రైతులు ఇద్దరు తుని వలస గ్రామ రైతులు నలుగురు గంధవరం గ్రామ రైతులు 12 మంది మొత్తం 138 మంది రైతులకు లబ్ధి పత్రాల పంపిణీ చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ల్యాండ్ పులింగ్ ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు పద్మనాభ మండల తహశీల్దార్ తోట శ్రీవల్లి పద్మనాభం జడ్పిటిసి ఎస్.గిరిబాబు నరసాపురం గ్రామ సర్పంచ్ సుంకర బంగారప్పుడు రైతులు పాల్గొన్నారు.

## కొత్త కొవ్వాడలో పద్మనాభం జడ్పిటిసి సుంకర గిరిబాబు

# సొంత నిధులతో త్రాగనీరు బోరు ఏర్పాటు

పద్మనాభం, మే 8, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కొత్త కొవ్వాడ గ్రామంలో కొన్నేళ్లుగా నీటి సమస్యతో బాధపడుతున్న ఎస్సీ కాలనీ ప్రజలకు పద్మనాభం జడ్పిటిసి సుంకర గిరిబాబు తన సొంత నిధులతో రూ.50 వేలు ఖర్చుపెట్టి సోమవారం తన తల్లి దండ్రులు సుంకర వెంకట లక్ష్మీనారాయణ రావు తల్లి సూర్య కాంతం దంపతులు జ్ఞాపకార్థం బోరు వేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త కొవ్వాడ కాలనీవాసులు ఎన్నో సంవత్సరాలు గా ఉన్న తాగునీటి సమస్యకు పరిష్కార మార్గం చూపారని జెడ్పిటిసి గిరిబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నీటి సమస్యను కొవ్వాడ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ కోన బాల శ్రీనివాస్‌కు పరిష్కార మార్గం చూపించినందుకు కాలనీవాసులు కొవ్వాడ గ్రామపంచాయితీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండలం ఎంపీపీ కె.రాంబాబు మండల స్థాయి అధికారులు కొత్త కొవ్వాడ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదుతో డ్రైనేజీల నిర్మాణం



పద్మనాభం, మే 8, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామ పంచాయతీ 1వ వార్డు సభ్యులు, భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహంతి అప్పలరమణ (శ్రీనివాస్) కొద్ది నెలల కింద కలెక్ట రేట్ స్పందనలో పాండ్రంగి వీధిలో డ్రైనేజీ కాలువలు నూతనంగా ఏర్పాటు చేయాలనీ ఇచ్చిన అర్జీకు అధికారులు స్పందించి గ్రామాలలో డ్రైనేజి నిర్మాణాలు చేపట్టుటచే సమస్యకు పరిష్కార మార్గం అయిందని ఈ సందర్భంగా తెలిపారు. సమస్యలను పరిష్కరించుటలో అధికారులు చూపిన చొరవకు అందరుకు ప్రత్యేక అభినందనలను గ్రామ ప్రజలు తెలిపారు.

# వెన్నలపాలెంను ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా

## గడప గడపలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్



పరవాడ, మే 9, ప్రభాతవార్త

వైఎస్సార్ పార్టీకి కంచుకోటగా మారిన వెన్నలపాలెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అన్నారు. సోమవారం స్థానిక వైసిపి నాయకులు, అధికారులుతో కలసి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ వెన్నలపాలెంలో గడపగడపకు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ ఇంటింటికి తిరిగి వారికి ప్రభుత్వ పథకాలు అందుతున్నది లేనిది అడిగితెల్సుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందించెందుకు తమ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ, వాలెంటీర్ల వ్యవస్థ తీసుకువచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేయడానికి నిధులు మంజూరు చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలోవైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి, జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు, ఎండిఓ హేమసుందరరావు, తహశీల్దార్ ప్రకాశరావు, ఇఓఆర్‌డి పద్మజ, సర్పంచ్ వెన్నల అప్పారావు, కార్యదర్శి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## -జిల్లా ఎస్పీకెవి మురళికృష్ణ

అనకాపల్లి, మే 8, ప్రభాతవార్త




ప్రజా సమస్యల పరిష్కరం కోసం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు దారులకు న్యాయం చేయాల్సిన భాధ్యత మనపై ఉందని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ మురళి కృష్ణ సోమవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మురళి కృష్ణ పాల్గొని భాదితుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వాటిపై వెంటనే విచారణ నిర్వహించాలని క్రింది స్థాయి సిబ్బందికి సూచించారు. స్పందన కార్యక్రమంకు 36 ఫిర్యాదులు అందాయని ఎస్పీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## అందరూ ఆనందంగా ఉండాలన్నదే సిఎం జగన్ ఆకాంక్ష : డిప్యూటీ సీఎం బూడి

మాడుగుల, మే 8, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజలందరూ ఆనందంగా సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. సోమవారం మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరాపల్లి మండలం వేచలం పంచాయతీ పరిధిలోని వేచలం, రెడ్ల కల్లాలు, బోడ బోళ్ల కల్లాలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బూడి ముత్యాలనాయుడు గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను ఐదు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు భారతరత్న అంబేద్కర్, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందిస్తున్నా సంక్షేమ పథకాల ద్వారా వేచలం సచివాలయం పరిధిలో 2,703 మంది లబ్ధిదారులకు 8,04,19,778 కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చినట్టు చెప్పారు. అలాగే జల్ జీవన్ మిషన్ ద్వారా 1.55 కోట్ల రూపాయలతో ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేయడంతో పాటు అదనపు నీటి అవసరాల కోసం నిర్మాణ దశలో ఉన్న 90 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్, కల్లాలలో నివాసం ఉంటున్న వారికోసం 10 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన రెండు వాటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా సుమారు రూ.2.7 కోట్లతో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, బిటి రోడ్లు, అంగన్వాడీ వంటి అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. కల్లాలలోకి నివాసం ఉంటున్న వారి దగ్గరకు బైక్‌పై వెళ్లి 461 నివాసాలను సందర్శించి, ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను అందించి, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. గ్రామంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని అందరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి ఇంకా సంక్షేమ పథకాలు పొందేందుకు ఎవరైనా అర్హులు ఉంటే వారి వివరాలు తెలియజేయాలని అలాంటి వారికి సంక్షేమ పథకాలు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. దివ్యాంగులను పలకరించి వారికి కావలసిన చేయూత అందిస్తానని హామీ ఇచ్చిన మంత్రి. వృద్ధులను ప్రత్యేకంగా పలకరించి వారి యోగక్షేమాలు అరా తీసి వారికీ ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి రూ.20 లక్షలతో శాశ్వత వనరుల సంకల్పన, సమస్యల పరిష్కారని నిధులు మంజూరు చేశారు. జగనన్న ఇళ్ల పథకం ద్వారా స్థలాలు ద్వారా 43 మంది లబ్ధిదారులకు సొంతింటి స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అధికారులతో కలిసి సంయుక్తంగా గ్రామంలో నమోదైన పలు సమస్యను అక్కడిక్కడే మంత్రి పరిష్కరించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారుల ఆలనాపాలనాపై, కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. వైసీపీ మండల పార్టీ ప్రెసిడెంట్ బూరె బాబురావు, ఎంపీడీవో సుబ్బా లక్ష్మి, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతారి నాయుడు, మండల గ్రామ స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలులేని సమాజం సాధించడమే లక్ష్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మాదక ద్రవ్యాలులేని సమాజాన్ని సాధించడమే ముఖ్య లక్ష్యమని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.సి.ఎమ్. త్రివిక్రమ వర్మ అన్నారు. విశాఖ నగర పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా (యాంటీ డ్రగ్స్ అండ్ గంజా క్యాంపెన్) కార్యక్రమాన్ని దువ్వాడలోని విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కాలేజీలో డ్రగ్స్ వద్దు-చదువే ముద్దు అనే నినాదంతో నిర్వహించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిర్వహించిన క్యాంపెన్‌కు ముఖ్య అతిథిగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ హాజరై విద్యార్థులకు యాన్టి-డ్రగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలులేని సమాజాన్ని సాధించడం కోసం ప్రభుత్వాలు, సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులందరూ కలిసి పని చేయాలని సూచించారు. యువతకి అవగాహన కల్పించే ఉద్దేశంతో కళాశాలకు రావడం జరిగిందని తెలిపారు. మాదక ద్రవ్యాలు వాడటము వలన ఆరోగ్యం పాడవటంతో పాటు, కుటుంబ సభ్యులతో ప్రేమసంబంధాలు తగ్గిపోతాయని, ఆర్థిక ఇబ్బందులు మొదలవుతాయని తెలిపారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ దూరంగా ఉంటూ మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల అడిగిన సందేహాలను నివృత్తి చేస్తూ చట్టాలపైన అవగాహన కల్పించారు. డా.వి.మధుసూదనరావు మాట్లాడుతూ విజ్ఞాన్ కళాశాలలో ఇప్పటివరకు డ్రగ్స్ కేసులు లేవని, విద్యార్థులు అందరికి డ్రగ్స్ పైన పూర్వ అవగాహన ఉందని అలాగే నగర సి.పి త్రివిక్రమ వర్మ ఒక బాధ్యత తీసుకొని కళాశాలకు వచ్చి విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డా.జె.సుధాకర్ ప్రినిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ పెంచుకుంటూ మంచి భవిష్యత్తుకు బాట వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చివరిగా యాంటీ డ్రగ్స్ అండ్ గాంజా క్యాంపెన్ గోడ పత్రికలను విడుదల చేశారు. కార్యక్రమ ఉద్దేశ్యం తెలుసుకున్న విద్యార్థులు, వారి తల్లి దండ్రులు నగర పోలీసులకు, కాలేజీ యాజమాన్యానికి హర్షం తెలియజేశారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 67 ఫిర్యాదులు

### స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సీపీ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ సీఎం త్రివిక్రమ వర్మ స్వయంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో క్రైమ్స్ డి.సి.పి నాగన్నతో కలిసి సీపీ త్రివిక్రమ వర్మ నగర పోలీసు అధికారులు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించ వలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 67 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయన్నారు.

## పల్లా కుటుంబానికి అండగా నిలిచిన ఆడారి

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు శ్రీహరిపురం పవన్ పుత్ర నగర్ నివాసి పల్లా శ్రీధర్ (45) హెచ్‌పీసీఎల్ కంపెనీలో పని చేస్తూ విధి నిర్వహణలో మరణించారు. వీరి కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కుటుంబ పెద్ద మరణించడంతో విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆనంద్ కుమార్ సకాలంలో స్పందించి కంపెనీ ప్రతినిధులతో చర్చించి మరణించిన కార్మికుడు శ్రీధర్ కుటుంబానికి కంపెనీ నుంచి నష్టపరిహారంగా హెచ్‌పీసీఎల్ కంపెనీ నుంచి రూ.14 లక్షలు, ఆనంద్ సొంత నిధులతో రూ.2 లక్షలను మొత్తం రూ.16 లక్షలు నష్టపరిహారం ఇప్పించుటకు అంగీకారం తెలిపారు. అలాగే మృతుని కుటుంబాల్లో ఒక వ్యక్తికి కంపెనీ తరపున ఉపాధిని కల్పించేటట్లు హెచ్‌పీసీఎల్ కంపెనీ ప్రతినిధులతో చర్చించి, ఒప్పించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మృతిని కుటుంబానికి అండగా ఉంటూ తదుపరి జరిగే దహన సంస్కార ఖర్చులను కూడా ఆనంద్ స్వయంగా ఇస్తానని తెలియజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి మృతుని కుటుంబానికి ఏ కష్టం వచ్చినా మేమందరం తోడుంటామని భరోసా కల్పించారు. పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్‌తో పాటు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, వైఎస్సార్ టియుసి జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, స్థానిక కార్పొరేటర్ పివి సురేష్, 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు అఖిలపక్ష పార్టీ ప్రతినిధులు పృధ్వీరాజ్, నాగభూషణం, కె.సత్యనారాయణ, పిలక రామ్మోహన్ రెడ్డి, అజయ్, హెచ్‌పీసీఎల్ కంపెనీ వారితో చర్చలను ఫలప్రదం చేయుటకు తోడ్పాటును అందించారు.

## పాలవలస భూముల్లో దేవాదాయ శాఖ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, పాలవలస గ్రామంలో సర్వే నెంబర్ 55/1, 55/3లలో గల 10 ఎకరాల దేవాదాయ ధర్మదాయ శాఖ భూమిని కొందరు అమ్మకము చేయుటకు ప్రయత్నిస్తున్నారని తెలుసుకొని సోమవారం ఉదయం 11 జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారిణి కె.శిరీష ఆధ్వర్యంలో సదరు స్థలం బోర్డులు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాథ స్వామి వారి దేవాలయం కార్యనిర్వహణాధికారి ఎస్. నానాజీ, ధర్మకర్తల మండలి సభ్యులు చైర్మెన్ కె.గిరిరాజు దేవాదాయ ధర్మదాయ శాఖ తనిఖీదారు బి.వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు. సర్వే నెంబర్ 55/1,55/3లలో గల సుమారు 10 ఎకరాల భూమి రెవిన్యూ రికార్డ్స్ ప్రకారం గ్రామ దేవత భూమిగా నమోదు చేయబడింది. గుడిలోవ గ్రామం శ్రీ రంగనాథస్వామి దేవస్థానం రికార్డులలో కూడా నమోదు చేయబడింది. ఇది దేవస్థానంకు చెందిన భూమి, కావున ఈ భూమిపై ఏ విధమైన లావాదేవీలు చెల్లవని ఆక్రమణదారులు శిక్షార్హులని కె.శిరీష హెచ్చరించారు.

## నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి : రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్

భీమునిపట్నం, మే 8, ప్రభాతవార్త



ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యతతో కూడిన జగనన్న విద్యా కానుకలు (జె.వి.కె -4) అందాలంటే మండల స్టాక్ పాయింట్‌లో ఉన్న క్వాలిటీ కంట్రోల్ కమిటీ సభ్యులు నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ పేర్కొన్నారు. భీమునిపట్నంలోని ప్రకృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉన్న పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను పరిశీలించి చక్కగా పుస్తకాలన్నీ సర్ది ఉండడంతో సంతృప్తిని వ్యక్తం చేయడంతో పాటు మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ. బాలామణి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, మండల వనరుల కేంద్ర బృందాన్ని అభినందించారు. మండల స్టాక్ క్వాలిటీ కంట్రోల్ యూనిట్ తనిఖీ చేయాలని ఆయన సూచించారు. ఇందుకోసం స్టాక్ పాయింట్లలో ఏర్పాటుచేసిన క్వాలిటీ వాల్ వస్తువులతో సరఫరాదారుల నుంచి వచ్చిన వస్తువులను సరిపోల్చాలని తెలియజేశారు. నాణ్యతలేని వస్తువులు వచ్చినట్లయితే తీసుకోకుండా తమకు తెలియజేయాలని సూచించారు. సరఫరాదారుల నుండి వచ్చిన జేవీకే వస్తువులను స్టాక్ పాయింట్లకు ఇచ్చిన నిబంధనల ప్రకారము గదులు ఏర్పాటు చేసి వాటికి స్టాక్ ఇన్‌చార్జ్‌తో పాటు స్టాక్ రిజిస్టర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బాలామణి మాట్లాడుతూ తమకు ఇప్పటివరకు మొదటి విడతగా 36,220 పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు (65,022) మండలానికి సరిపోయినన్ని వచ్చాయని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్జెడి, రాష్ట్ర పరిశీలకులు బి.లింగేశ్వర్ రెడ్డి, ప్రకృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 10న పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్ష

భీమునిపట్నం, మే 8, ప్రభాతవార్త

ఈనెల బుధవారం 10న పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్ష ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1గం. వరకు భీమునిపట్నం పరిధిలో ఆరు సెంటర్స్‌లో జరుగును. ఈ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినవని 950 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతారని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హెచ్.బి.పెన్సిల్, బ్లూ/బ్లాక్ ఇంకు పెన్, రబ్బర్, షార్ప్‌నర్, హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు పత్రం (ఆధార్ కార్డు) తెచ్చుకోవలెను. ఉదయం 10గం.కు పరీక్ష హాల్లోకి విద్యార్థులు అనుమతించబడుదురని డా.సి.హెచ్. మురళి కృష్ణ, ప్రిన్సిపాల్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫర్ విమెన్, భీమునిపట్నం తెలిపారు.

## మందుబాబులకు అడ్డాగా గంటస్తంభం స్టేజ్

### చర్యలు తీసుకోవాలని 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ వినతి

భీమునిపట్నం, మే 8, ప్రభాతవార్త



భీమిలి గంటస్తంభం వద్ద నూతనంగా నిర్మించిన మార్కెట్ సముదాయం మందుబాబుల కార్యకలా పాలకు అడ్డాగా మారిందని, దుర్వాసనతో చుట్టు ప్రక్కల ప్రాంత ప్రజలు నానా అవస్థలు పడుతు న్నారని భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా భీమిలి జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాముకి 3వ వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు, కార్పొరేటర్ గంటా అప్పల కొండలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్పొరేటర్ పలు సమస్యల గురించి వివరిస్తూ గంటస్తంభం ఏరియా భీమిలి పట్టణానికి ఆదర్శమని అన్నారు. ఆ ప్రాంతంలో గత తెలుగుదేశం పార్టీ హయాంలో వ్యాపారస్తుల సౌకర్యార్థం మార్కెట్ సముదాయం నిర్మించడం అయిందని అన్నారు. కానీ నేడు ఈ ప్రాంతంలో ఆరుబయట మల, మూత్ర విసర్జన చేయడం చుట్టు ప్రక్కల ప్రజలకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదేవిధంగా మందుబాబులు ఇక్కడే పగలు, రాత్రి తేడా లేకుండా వారి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మెయిన్ రోడ్డులో ఉన్న మార్కెట్ సముదాయంను జీవిఎంసీ పడగొట్టిందని, కొత్తవి నిర్మించాలన్న ప్రతిపాదన ఉన్నప్పటికీ నేటికి కార్యరూపం దాల్చలేదని అన్నారు. కొత్తవి నిర్మించినట్లయితే వ్యాపారస్తులకు అనువుగా ఉంటుందని, జీవిఎంసీ కూడా ఆదాయం వచ్చే అవకాశం ఉందని కార్పొరేటర్ గంటా అప్పలకొండ కోరారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు మాట్లాడుతూ 3వ వార్డులో ఉన్న సామాజిక భవనాలను ఆయా గ్రామాల ప్రజలకు వారి శుభాకార్యక్రమాలు చేసుకొనుటకు ఇవ్వాలని, వారే వాటిని నిర్వహించుకొనే విధంగా అనుమతులు ఇవ్వాలని అన్నారు. ఎగువపేట చెరువులో ఉన్న నీరు బయటకు వెళ్ళుటకు దారిలేక అక్కడే నిల్వ ఉండటం వలన దుర్వాసన రావడం, పిల్లలు చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఆడటం వలన అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. భీమిలిలో ఉన్న పాత మున్సిపల్ కమీషనర్ బంగ్లా, మహాత్మా గాంధీ పాఠశాల వద్ద ఉన్న పాత తహశీల్దార్ చౌల్ట్రీ శిదిలావస్థకు వచ్చాయని, దాని ద్వారా పిచ్చి మొక్కలు రావడం వలన విషజంతువులు సంచరిస్తున్నాయని అన్నారు. అందువలన వాటిని పూర్తిగా పడగొట్టి వాటిస్థానంలో కొత్తవి నిర్మించి వినియోగంలోకి తేవాలని అన్నారు. పైన సూచించునటువంటి సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తారని గంటా నూకరాజు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చురకల రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు సంకురుభుక్త జోగారావు, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, జలగడుగుల మురళి, రాజగిరి రమణ, గండిబోయిన పోలిరాజు, కందుల సుందర్ రావు, శ్రీనివాసరావు, వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ది బెస్ట్ ఉమెన్ ఫ్యాకల్టీ అవార్డుకు ఎంపికైన డా.జ్యోతి

భీమునిపట్నం, మే 8, ప్రభాతవార్త



స్థానిక ఎస్‌విఎల్‌ఎంఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భీమునిపట్నం తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ సిహెచ్ జ్యోతి ది బెస్ట్ ఉమెన్ ఫ్యాకల్టీ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డు చెన్నై గ్రాబ్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ తమిళనాడు వారు ప్రధానం చేశారు. ఈ అవార్డును ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో సేవ, నైపుణ్యం, ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి అవార్డును ప్రధానం చేస్తారు. ఈ సంవత్సరం ఎంపికైన వారిని చెన్నైలో అవార్డు ప్రధాన ఉత్సవంలో ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించారు. తమ కళాశాల అధ్యాపకురాలు ఈ అవార్డును పొందడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.మంజుల, కళాశాల అధ్యాపక సిబ్బంది తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ సిహెచ్ జ్యోతిని ప్రత్యేకంగా అభినందించారు.

## బస్కి పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వంకు అపూర్వ స్వాగతం


అరకులోయ, మే 8, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని మారుమూల బస్కి పంచాయితీ సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు ఘన స్వాగతం లభించింది. దీనిలో భాగంగా పంచాయతీ పరిధిలోని దేవరపల్లి, బొండగుడ గ్రామాలలో నియోజకవర్గం శాసన సభ్యులు చెట్టి పాల్గుణ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు గ్రామస్తులు డప్పు, గిరిజన థింసా నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పండగ వాతావరణంలో అంతులేని ప్రజల సంతోషాలతో ప్రతి గడపలో అపూర్వ స్వాగతల మధ్య గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. జగనన్నే-మన భవిష్యత్తు కార్యక్రమంలో 437 గడపలకు వెళ్లిన ఎమ్మెల్యే అక్కడి ప్రజల యోగక్షేమాలు, ప్రభుత్వ పరిపాలన, సంక్షేమ అమలు తీరు, గ్రామ సమస్యలు తెలుసుకుంటూ, ప్రజల దృష్టి నుంచి వచ్చిన సమస్యలను సంబంధించిన ప్రభుత్వ అధికారులకు సమస్య పరిష్కారం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండలం ఎంపీపీ ఉషారాణి, స్థానిక ఎంపిటిసి, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, స్థానిక సర్పంచ్, మండల పోరం అధ్యక్షుడు పాడి రమేష్, అల్లూరి సీతారామరాజు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎల్‌బి కిరణ్ కుమార్, అరకు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పాంగి నరసింగరావు, బల్లుగుడ సర్పంచ్ కొర్ర రాధిక, స్థానిక ఉప్ప సర్పంచ్ రామచందర్, స్థానిక పంచాయితీ నాయకులు జగన్, నాగేష్, రమేష్, మత్స్యరాజు, మండల వైసీపీ నాయకులు సమర్ది రఘునాథ్, ఎం బాలరాజు, శెట్టి రామారావు, జన్ని నరసింహమూర్తి, పంచాడి తిరుపతి, ఏంటిఆర్ సాంబ, డుంబ్రిగుడ మండల నాయకులు బాక సింహాచలం, చిక్కుడు మల్లేష్, అగతంబిడి గణపతి, సచివాలయం ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ సభ్యులకు బీమ పరిహారం పంపిణీ


చోడవరం, మే 8, ప్రభాతవార్త



చోడవరం మండలం లక్కవరం సహకార సంఘ పరిధిలో పలువురు లబ్ధిదారులకు సోమవారం జనరల్ ఇన్సూరెన్స్ భీమపరిహారాన్ని వారిలో సీరంరెడ్డి అప్పలనాయుడు కుటుంబానికి రూ.15వేలు, బండారు దేవుడమ్మ కుటుంబానికి రూ.15వేలు, లక్కవరపు పెంటయ్య కుటుంబానికి రూ.15వేలు, వేపాడ లక్ష్మణ కుటుంబానికి రూ.15వేలు చొప్పున సంఘ అధ్యక్షుడు బి.శ్రీనివాస రాజు చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు కే ఆదినారాయణ, కే రాము, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## పి.ఆర్.ఇంజినీర్స్ సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేసిన ప్రతినిధులు


మాడుగుల, మే8 ప్రభాతవార్త



పంచాయితీరాజ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై ఏపీ పిఆర్ అసోసియేషన్ సంఘ సభ్యులు మండలంలోని తారువ గ్రామం క్యాంప్ కార్యాలయంలో సోమవారం రాత్రి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడుని కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అలాగే ఎంజిఎన్ఆర్ఈజీఎస్, ఎస్.డి.ఎఫ్ పనులపై విజిలెన్స్ నివేదికలు నిలిపివేయాలని జెఎసి ఛైర్మన్ వివి.మురళి కృష్ణనాయుడు మంత్రిని కోరగా అయన సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు అధ్యక్షులు అప్పారావు, బి.రత్న ప్రసాద్ కార్య నిర్వాహక కార్యదర్శి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుకు ఆర్థిక సాయం పంపిణీ

మాడుగుల, మే 8, ప్రభాతవార్త



మాడుగులలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకి మాడుగుల అర్బన్ కాలనీ నివాసం ఉంటున్న యాల్లా కొండమ్మ అనే మహిళ రైతుకు సంబంధించిన చూడి గేదె పిడుగుపాటుతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాడుగుల జనసేన పార్టీ నాయకులు రొబ్బామహేష్ సొంత నిధులు రూ.10వేలు సోమవారం సాయంత్రం వేమన గోవిందు చేతులు మీదగా బాధితురాలికి జనసేన పార్టీ తరపున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల జనసైనికులు ఇల్లపు రమేష్, గళ్ళగణేష్, అప్పి, నూకరాజు, వేపాడ నాగు, సంతోష్, నూకరాజు, నాయుడు, ఊడి పండుతో పాటు కాలనీకి చెందిన యువకులు పాల్గొన్నారు.

## ఆమోదయోగ్యంగా బిఆర్‌టిఎస్ సమస్య పరిష్కరిస్తాం

### ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ జివింసి కౌన్సిల్లో అనేక మార్లు పోరాడిన కార్పొరేటర్ పివి నరసింహం డిమాండ్ల వినిపించిన బాధితులు

పెందుర్తి మే 8 ప్రభాతవార్త



సింహాచలం బిఆర్‌టిఎస్ రోడ్డు విస్తరణ పనులు ఆగిపోయిన ప్రాజెక్టు బాధితులతో సోమవారం సమావేశం నిర్వహించారు. స్థానిక గౌరీ కల్యాణ మండపము లో జరిగిన ఈ సమావేశానికి అధిక సంఖ్యలో గ్రామస్థులు బిఆర్‌టిఎస్ బాధితులు పాల్గోని వారి డిమాండ్లు తెలియజేశారు. ప్రధానంగా ఎమ్మెల్యే అవంతి. శ్రీనివాసరావు బాధితులు అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అందరికి ఆమోదయోగ్యంగా సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి అందరికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే జిల్లా కలెక్టర్ జివిఎంసి కమిషనర్ తదితరులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని పెర్కొన్నారు. నిర్వాసితులు బిఆర్‌టిఎస్ బాధితులు గ్రూపుగా ఎమ్మెల్యే కు అధికారలకు వారి డిమాండ్లు పై విజ్ఞప్తి సమర్పించారు. ఈ సమస్య పైవార్డు కార్పోరేటర్ పివి.నరసింహం అనేక మార్లు జివిఎంసి కౌన్సిల్లో ప్రస్తావిస్తూ పరిష్కారం కోసం డిమాండ్ చేసిన సంగతి అందరూ గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో కూడా కార్పోరేటర్ బాధ్యతలు తరపున డిమాండ్ చేశారు. బాధితులంతా వినతిపత్రం అందిస్తూ ప్రధానంగా కనీసం 100 గజాల స్థలం ఇవ్వాలని హుడా లేఅవుట్ చేసే అభివృద్ది పరచాలని న్యాయంగా టిడిఆర్లు ఇవ్వాలని కూల్చేసిన భవనాలను ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం అందించాలని కోరారు. బిఆర్‌టిఎస్ నిర్మాణానికి తాను సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని అయితే అందువల్ల స్దానిక పట్టు కోల్పతున్నామని వీరంతా ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి వచ్చిన ఆస్తులను రహదారి వస్తరణ కోసం త్యాగం చేస్తున్నమని అందరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్పోరేటర్ పివి నరసింహం గ్రామస్దులు తరపున గట్టిగా తన వాదన వినిపించారు. రూరల్ తాసిల్ధార్ రమణయ్య టౌన్ ప్లానింగ్ ఏసిపి అలాగే వైసిపి నాయకులు కర్రి.స్వామి ,ఎర్ర.వరంబాబు, వార్డు అధ్యక్షులు ఈశ్వరరావు, దాసరి.కనకరాజు ,గంట్ల .కిరణ్, లోగిశ. మాధవ రామరాజు, తదితరులు పాల్గోన్నారు.

## ప్రకృతి అందాలకు సిరి... విశాఖ కైలాస గిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త



మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట న్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

కోర్కెలు తీర్చే కైలాస నాధుడు

కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరఎరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిల పరిచే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషల్లోనూ ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఓ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

వినోదానికి కేరాఫ్

విశాఖ కైలాసరిని వినోదానికి కేరాఫ్‌గా చెబుతారు. సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో 380 ఎకరాల విస్తీర్ణంలో విసరించి ఉన్న ఈ ప్రదేశంలో పర్యాటకులు ఎంతో అమూల్యమైన సమయాన్ని గడుపుతారు. ఎత్తైన తెల్లని శివపార్వతుల విగ్రహ రూపాలు టరిస్టులను విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడ ఫొటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. 2014లో వచ్చిన హుద్ హుద్ తూఫాన్‌లో కైలాసరిలో అనేక ప్రదేశాలు దెబ్బతిన్నా ఈ శివ పార్వతుల విగ్రహాలు మాత్రం చెక్కు చెదరకపోవడం విశేషం. కైలాసరిలో వివిధ పర్యాటక ఆకర్షణలను వీక్షించేందుకు టాయ్ ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఇందులో ఏసీ, నాన్ ఏసీ అనే రెండు విభాగాలు ఉంటాయి. ఏసీ బోగీల్లో పెద్లకు రూ.110, పిల్లలకు (4 నుంచి 8 సంవత్సరాల లోపు) రూ.80, నాన్ ఏసీ బోగీల్లో పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50లు, రుసుము వసూలు చేస్తారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, స్నేహితులతో కలిసి ఇందులో సరదాగా షికారు చేయడం ఎంతో బాగుంటుంది.

కైలాస గిరిలో పిల్లలకోసం ప్రత్యేక పార్కులు, ఆట ఎరికరాలు అందుబాటులో ఉంటాయి. గుర్రపు స్వారీను కూడా ఇక్కడ ఎంజాయ్ చేయవచ్చు. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరినీ ఆకర్షించే ఆమ్యూజ్‌మెంట్ పార్క్ మరో అదనపు ఆకర్షణ. ఇందులో పెద్దలకురూ.40, పిల్లలకు రూ. 20 (3 ఏళ్ల లోపు) ప్రవేశ రుసుము వసూలు చేస్తారు. వాతావరణ విషయాలను తెలుసుకునే డాప్లర్ వెదర్ రాడార్ స్టేషన్‌నుకూడా కైలాసరిలో పర్యాటకులు వీక్షించవచ్చు. పార్క్ ముందు భాగంలో ఉండే టైటానిక్ వ్యూ పాయింట్ నుంచి సాగర తీర అందాలను చూడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. వేసవి కాలం, శీతాకాలం సమయాల్లో కైలాసగిరికి టూరిస్టుల తాకిడి అధికంగా ఉంటుంది. కైలాస గిరి మెట్ల మార్గం, రోడ్డు మార్గం, రోప్ వే మార్గం ద్వారా పర్యాటకులు చేరుకోవచ్చు. వీటిలో రోప్ వే ప్రయాణం టరిస్టులకు మరపురాని విధంగా ఉంటుంది. నగర అందాలను వీక్షిస్తూ సాగే ఈ ప్రయాణాన్ని పర్యాటకులు తప్పక ఆస్వాదించి తీరాలి. ఇందులో రానూ పోను పెద్దలకు రూ.75, పిల్లలకు రూ.40 రుసుము వసూలు చేస్తారు.

ఎలా చేరుకోవాలి...

విశాఖపట న్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి 10.5 కిలోమీటర్లు. రైల్వే స్టేషన్ నుంచి 11.7 కిలోమీటర్లు, ఎయిల్ పోర్ట్ నుంచి 18 కిలోమీటర్లు దూరంలో కైలాసగిరి పర్యాటక ప్రాంతం ఉంటుంది. ఇక్కడికి పర్యాటకులు బస్సు, ఆటో, క్యాబ్ రవాణా ద్వారా సులభంగా చేరుకోవచ్చు.

కైలాస గిరి భారత దేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఉన్న ఒక కొండపైన ఉన్న ఉద్యాన వనం. ఈ పార్క్ విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ చేత అభివృద్ధి చేయబడింది. ఇది 380 ఎకరాల (150 హెక్టార్లు) భూభాగం, ఉష్ణమండల చెట్లతో కప్పబడి ఉంటుంది. 360 అడుగుల (110 మీ.) వద్ద ఉన్న కొండ, విశాఖపట్నం పట్టణాన్ని విస్తరిస్తుంది.

2003లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కైలాసరిని ఉత్తమ పర్యాటక ప్రదేశంగా గుర్తించింది. సగటున, సుమారు మూడు లక్షల మంది భారతీయ, విదేశీ పర్యాటకులు ప్రతి సంవత్సరం ఈ ఉద్యానవనాన్ని సందర్శిస్తారు. వాతావరణాన్ని కాపాడటానికి, వుడా ఈ కొండను ప్లాస్టిక్ రహిత మండలంగా ప్రకటించింది. ఒక కేబుల్ కారులో కొండ పైభాగానికి చేరుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో ఇది మొదటిది.

## బొండ్రుగూడలో వెల్‌నెస్ సెంటర్ స్లాబ్ పనులను పరిశీలించిన వైసీపీ నాయకులు

ముంచంగిపుట్టు, మే 8 ప్రభాతవార్త



జోలాపుట్టు పంచాయితీ పరిధిలో బొండ్రుగూడ గ్రామంలో పర్యటించి వెల్‌నెస్ సెంటర్ స్లాబ్ పనులను వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్‌రావు, వైసీపీ సీనియర్ నాయకులు జగబంధు, జయదేవ్ తదితరులు పరిశీలించారు. ప్రభుత్వం హయాంలో సచివాలయం పరిధిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం వెల్‌నెస్ సెంటర్ ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని నాయకులకు, కార్యకర్తలకు తెలిపారు. నిజమైన అభివృద్ధి ప్రభుత్వంలోనే జరుగుతున్నాయని పరిపాలించిన ప్రభుత్వాలు ఒక్క పంచాయితీ కార్యాలయం కూడా కట్టలేకపోయారు కానీ ప్రభుత్వం హయాంలో మూడున్నర సంవత్సరంలోని ఏ రాష్ట్రంలో లేనటువంటి సచివాల వ్యవస్థ రాష్ట్రంలో తీసుకువచ్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని ఈ సచివాలయాలు పూర్తి అయితే ప్రజలకు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలకంఠం, వైసీపీ నాయకులు జగబంధు సర్పంచ్ జయదేవ్ శివ భాగోతం, ఇంజనీర్ అసిస్టెంట్ అనే కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

యలమంచిలి, మే 8, ప్రభాతవార్త



జిల్లా పల్లపు ప్రాంతాలలో ధాన్యం సేకరణ వేగం గా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ప్రత్యేక అధికారి జె.నివాస్‌తో కలిసి రాంబిల్లి మండలంలో పర్యటించారు. దిమిలి మర్రిపాలెం మురుపాక గ్రామాలు పర్యటించారు. వాతావరణ కేంద్ర సూచనలను అనుసరించి వర్షాలు పడే అవకాశం ఉన్నదని సమాచారం మేరకు వరి కోతలు చేపట్టవద్దని అన్నారు. ధాన్యం సేకరణ పూర్తి కావస్తుందని అధికారులు తెలిపారు. అంతకుముందు దిమిలి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వైద్య సేవలను సీజనల్ వ్యాధులు, మందుల నిల్వలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. మర్రిపాలెం గ్రామంలో వర్షాలకు పాడైన రోడ్డును పరిశీలించారు. ఈ పర్యటనలో డిఎంహెచ్వో డా.ఏ హేమంత్, తహశీల్దార్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం

చోడవరం, మే 8, ప్రభాతవార్త

చీడికాడ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఈ.నరసింహమూర్తి, సచివాలయం మహిళా పోలీస్ రమాదేవి, బ్రాంచ్ పోస్టుమాస్టర్ పి.అనూష, టీచర్స్ ప్రసాద్, బాలు, బీడీసీ నిర్వాహకులు పాల్గొన్నారు. విచ్చేసిన అతిథులు పుస్తకపఠనం ఆవశ్యకతను తెలిపారు. ఈ విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా లైబ్రేరియన్ ఎం.ఎస్ జోగేశ్వరి విద్యార్థులకు సూచించారు.

## సంక్షేమ బాటే ముఖ్యమంత్రి లక్ష్యం : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం, మే 8, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలందరూ సంఖ్యామంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆదిశగా సంక్షేమ బాటలో పయనిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తున్నారని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చెప్పారు. కాబట్టి ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగపరుచు కోవాలని కోరారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలం లక్ష్మీపురం సచివాలయం పరిధిలో గల దామనపల్లిలో నిర్వహించిన గడపగడపకి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులోకి రావాలంటే మరల జగనన్న ముఖ్యమంత్రి కావాలని అందుకు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. అలాగే గ్రామాలలో మంచినీరు విద్యుత్తు రహదారులు వంటి కనీస మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి జరుగుతుందని అవసరమైన చోట్ల నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాకు సత్యారావు, గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ బలిరెడ్డి సత్యారావు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు. సందర్భంగా పలువురు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు.

## ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరం

మాడుగుల, మే 8, ప్రభాతవార్త



రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నుంచి అన్ని గ్రంథాలయాల్లోనూ వేసవి విజ్ఞాన్ శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ శిబిరాలు జూన్ 11వ తేదీ వరకు కొనసాగుతాయి. మాడుగుల గ్రంథాలయంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు ఈ శిబిరాన్ని ప్రారంభించగా, మండల పరిషత్ అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, స్థానిక గ్రంథాలయ అధికారి వై.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు. వేసవిలో విద్యార్థులు పక్కదోవ పట్టకుండా, మండుటెండలో తిరగకుండా వారిలో విజ్ఞానం పెంపొందించేందుకు ఈ శిబిరాలు ఎంత ఉపయోగపడతాయని గ్రామ సర్పంచ్ కళావతి ఉపసర్పంచ్ శ్రీనివాసరావు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల కథలు, కథనాలు, సృజనాత్మక కార్యక్రమాలు వద్దే జ్ఞానాన్ని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మాడుగుల విద్యార్థులు పంచుకోవాలని గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు కోరారు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఇందుకు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

## ముగిసిన పాలిసెట్ ఉచిత శిక్షణ

మాడుగుల, మే 8, ప్రభాతవార్త



సృజనవాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిసెట్ కోచింగ్ కార్యక్రమం సోమవారంతో ముగిసింది. గతంలో 17వ తేదీ నుండి ఈనెల ఎనిమిదో తేదీ వరకు పదో తరగతి విద్యార్థులకు పాలిసెట్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కోచింగ్‌కి చుట్టూ ప్రక్కల ఉన్న 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి 80 మంది విద్యార్థులు హాజరై శిక్షణ పొందరు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సోమవారం సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలుకూరి భైరవ కృష్ణ (వడ్డాది) చేతుల మీదుగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను సత్కరించారు. విద్యార్థులకు మంచి ర్యాంకులు రావాలని అలాగే జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉపాధ్యాయులు పెద్దలు సంస్థ సభ్యులు ఆకాంక్షించారు. సృజనవాణి సంస్థ సమన్వయకర్త రామారావు మాట్లాడుతూ విద్యార్థులు మాకు ఇచ్చే బహుమతి మంచి ర్యాంక్ అని బాగా చదివే మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలుకూరి భైరవకృష్ణ, ఉపాధ్యాయులు హరికృష్ణ, తలుపుల నాయుడు, గ్యాని రామారావు పాల్గొన్నారు.

## 25 నుండి రెండవ దశ భూ సర్వే ప్రారంభం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మే 8, ప్రభాతవార్త



జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పథకం రెండవ దశ భూముల రీ సర్వే ఈనెల 25 నుండి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చెప్పారు. కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి 22 మండలాల రెవెన్యూ అధికారులతో సోమ వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సైన్డ్ భూములకు పట్టాలు పంపిణీ, రీసర్వే, పివిటిజి ఓటరు నమోదు, ఫారం 6బి, ఫారం 7 సేకరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో ఫారం బి.6 సేకరణ పూర్తి చేయాలని పేర్కొన్నారు. డి పట్టా భూముల సేకరణపై ఎస్సైన్డ్ కమిటీకి, జిల్లా ఇన్‌చార్జి మంత్రికి నివేదించాలని సూచించారు. ఎస్సైన్డ్ భూములకు పట్టాలు పంపిణీ చేయడానికి పట్టాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫైనల్ రికార్డు ఆఫ్ రైట్స్, ఫారం 13 నోటిఫికేషన్ జారీ, వెక్టరైజేషన్ నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి లక్ష్యాలను సాధించాలని స్పష్టం చేసారు. రీ సర్వే, మ్యుటేషన్లు, డి.పట్టా భూముల సేకరణపై తహశీల్దారులు దృష్టి పెట్టాలన్నారు. భూ సమస్యలపై ఫిర్యాదులు వస్తే ఆర్ఐ స్థాయి అధికారిని విచారణాధికారిగా నియమించాలని అన్నారు. లబ్దిదారునితో మాట్లాడి విచారణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జెకెసి పోర్టల్‌ను తహశీల్దారులు నిరంతరం పరిశీలించాలని చెప్పారు. వంద గ్రామాల్లో ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి దీసారని అన్నారు. 142 గ్రామాల్లో ఫారం 13 నోటిఫికేషన్ పూర్తి చేసారని మిగిలిన గ్రామాల్లో నిర్దేశించిన సమయానికి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, రంపచోడవరం పిఓ సూరజ్ గనోరి, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డిఆర్ఓ పి.అంబేద్కర్, 22 మండలాల తహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా రెడ్డిపల్లి ఏకగ్రీవ ఎన్నిక

చోడవరం, మే 8, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా సి.పి.ఐ. నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి బాలెపల్లి వెంకటరమణ ప్రకటించారు. కొడవంటి గోవిందరావు భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన రైతు సంఘం జిల్లా సమావేశంలో కొత్త కమిటీ నియామకం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అధ్యక్షత వహించి జిల్లాలో మూతపడిన షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరవాలన్నారు. జిల్లాలో అత్యధిక శాతం రైతాంగం చెరకు, వరి పంటలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, అధికార పక్షంలో ఉన్న పాలకవర్గం రైతులపై కపట ప్రేమ నటిస్తూ రైతులు ఆత్మహత్యలకు పురుగుల్పే పద్ధతుల్లో నిర్ణయాలు తీసుకోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి తగిన చర్యలు చేపట్టి అనకాపల్లి జిల్లాలో ఉన్న తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని, గోవాడ సుగర్స్‌ను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతు సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తూ కలెక్టర్ ఆఫీస్‌ని ముట్టడి చేసే కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. వెంటనే అధికారులు అధికార పార్టీలో ఉన్న నాయకులు స్పందించకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజానదొర బాబు (వేచలపు వెంకటరమణ కాసుబాబు), గురుబాబు, మాకిరెడ్డి రామానాయుడు, కోరిబిల్లు శంకర్రావు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అధికలోడు కలిగి ఉన్న లారీకి జరిమానా

మాధవధార, మే 8, ప్రభాతవార్త



గత రాత్రి తాడిచెట్ల పాలెం, కంచరపాలెం మెట్టు, జ్ఞానాపురంల వద్ద జరిగిన వాహనాల తనిఖీల్లో తాడిచెట్లపాలెం నుండి కంచరపాలెం మెట్టు గుండా జ్ఞానాపురం వైపు విశాఖపట్నం పోర్ట్‌లోనికి రాళ్ల లోడుతో వెళుతున్న ఏపీ 39యుఎం 4989 నెంబర్ గల ట్రాలర్ లారీని కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ల అప్పారావు కంచరపాలెం మెట్టు వద్ద జరిగిన వాహనాలు తనిఖీల్లో సదరు ట్రాల్లర్ లారీని పట్టుకొని రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ అధికారులకు అప్పగించగా ఇన్‌చార్జి ఆర్టీఓ వేణు గోపాలరావు లారీ అధికలోడు కలిగి ఉన్నందుకు, నెంబర్ ప్లేట్ సరిగా లేనందున వాటికి రూ.80,900లు ఫైన్‌గా విధించడం జరిగిందని తెలిపారు. వాహనదారులు, లారీ యజమానులు వారి వాహనాలకి నిర్దేశించిన పరిమితికి మించి అధిక లోడులను లారీల్లో వేయకూడదని అలా అధిక లోడుతో ప్రయాణిస్తున్న వాహనాలను తనిఖీల్లో చెక్ చేసి వాటిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ తెలిపారు. రాత్రి, పగలు సమయాలలో గాని పోర్ట్‌లోకి లోడింగ్, అన్లోడింకి వెళుతున్న లారీలను బిఆర్టీఎస్ రోడ్లో అనుమతించడం జరగదని పోర్ట్ లోపలికి బయటకు వెళ్లే లారీలు అన్నీ కూడా పోర్ట్ రోడ్డులో ప్రయాణం చేయాలని షీలా నగరు, ఎన్ఏడి మీదుగా ఎన్‌హెచ్-16 గుండా ప్రయాణాలు సాగించాలని ప్రమాదాల నివారణకు సహకరించాలని సీఐ మళ్ల అప్పారావు కోరారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, గిరిజన సంఘం అందిస్తున్న సేవలు అమోఘం

అరకులోయ, మే 8, ప్రభాతవార్త



డా.బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, గిరిజన సంఘం అందిస్తున్న సేవలు అమోఘమని, ఈ సేవలు పేద విద్యార్థులకు ఎంతగానో మేలు చేస్తున్నాయని పంచాయితీ రాజ్ డిఈ అమర్నాథ్ అన్నారు. స్థానిక గిరిజన సంఘం భవనంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, గిరిజన సంఘం సంయుక్తంగా గత పది రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. డా.బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం, గిరిజన సంఘం ఉచిత పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ వంటి ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు గాను అందించడాన్ని ఆయన అభినందించారు. గిరిజన ప్రాంతంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు పెరిగితేనే వెనకబడిన ప్రాంతాలు అభివృద్ధి జరుగుతాయని అన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం వంటి సౌకర్యాలు గిరిజన ప్రాంతంలో ఎంతో అవసరమని తెలిపారు. నిర్వాహకులు చిరంజీవి మాట్లాడుతూ గత కొంతకాలంగా విద్యార్థులకు ఉచితంగానే వివిధ ప్రవేశ పరీక్షలకు శిక్షణలు ఇస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మరిన్ని సేవలును పెద్దలు సహాయ, సహకారాలతో అందించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతాన్ని మరో మణిపూర్ చెయొద్దు

### గిరిజన సంఘం అల్లూరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్నయ్యపడాల్

చింతపల్లి, మే 8, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతాన్ని మరో మణిపూర్ చెయ్యొద్దని గిరిజనుల సహనాన్ని పరీక్షించొద్దని గిరిజన సంఘం అల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. సోమవారం గిరిజన సంఘం నాయకులతో కలిసి ఈనెల 11న బోయ వాల్మీకులను జస్టిస్ జాబితాలో చేర్చే తీర్మానాన్ని రద్దు చేయాలని. జీవో నెంబర్ త్రీకి చట్టబద్ధత కల్పించాలని, హైడ్రో పవర్ ప్రాజెక్టులు అనుమతులు రద్దు చేయాలని తదితర డిమాండ్లతో ముద్రించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో గిరిజన తెగలలోకి మైతెలి అనే గిరిజన నేతర కులస్తులను చేరుస్తూ అక్కడ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున పోరాటం జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. జనాభాలో 65 శాతం ఉన్న మైతెలి కులాలను గిరిజన తెగల లోకి చేర్చడాన్ని తీవ్రంగా అక్కడున్న గిరిజన ప్రజానికం వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అదే పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చే పరిస్థితి తీసుకురావద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలు హక్కులను ఉల్లంఘిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం విధానాలు ఒకటైతే కేంద్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ చట్టం తీసుకొచ్చి అడవులను కార్పొరేట్ కంపెనీలకు కారు సౌకగా కట్టబెడుతుందని అన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఉన్న గిరిజన చట్టాలు గ్రామసభ పెస కమిటీ అనుమతులు 1/70 చట్టం వంటి చట్టాలు ఇవన్నీ గిరిజనులకు రక్షణ చట్టాలని ఇకపై ఈ చట్టాలు ఎందుకు పనికి రావని కేంద్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ చట్టం ద్వారా రుజువు చేసిందని గిరిజన ప్రాంతంలో ఉన్న బిజెపి గిరిజన నాయకులకు ఇవేమీ అర్థమైనట్లు లేదని అన్నారు. ఈనెల 19న జిల్లా మహాసభ పాడేరులో వచ్చేనెల 8,9 తేదీలలో రాష్ట్ర మహాసభలు అరకు వేలిలో జరుగుతాయని గిరిజన చట్టాలు హక్కులు ప్రభుత్వాలు విధానాలు కూలంకుషంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు ఈ మహాసభలు వేదికలు కానున్నాయని గిరిజనులు అందరూ సహకరించాలని కోరారు. కాఫీ రైతులకు రావాల్సిన కోట్లాది రూపాయల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఈ నెల 11న పాడేరులో జరుగుతున్న ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో గిరిజనులంతా అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్. గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి, గిరిజన సంఘం నాయకులు మజ్జి రాంబాబు కిల్లో సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు, కట్టడాలను సర్వేచేస్తున్న బృందాలను పెంచండి

వి.ఆర్.పురం, మే 8, ప్రభాతవార్త



పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం ద్వారా ముంపుకు గురవుతున్న చిన్నమట్టపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని, గుండుగూడెం, చింతరేవుపల్లి, ప్రత్తిపాక గ్రామాల్లో, నిర్మాణాలు, కట్టడాలను సర్వే చేస్తున్న సర్వే బృందాలను పెంచాలని చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు తహశీల్దార్ శ్రీధర్‌ను కోరారు. సోమవారం ఈ మేరకు రామారావు సంభందిత గ్రామాల ప్రజలతో కలిసి, తహశీల్దార్ శ్రీధర్‌కు అక్కడి పరిస్థితులను వివరించారు. ఇళ్ల కట్టడాలు, ఇతర నిర్మాణాలు ప్రతీ ఒక్కదాన్ని పకడ్బంధీగా కొలతలు వేయాలన్నారు. అలా పకడ్బంధీగా కొలతలు తీసుకోవాలంటే, ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోరని, ఆలశ్యం అయిన కొద్ది నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారని రామారావు తహశీల్దార్‌కు విన్నవించారు. అదే విధంగా వెంకంపాలెం గ్రామంలో 16 మంది గిరిజన రైతులు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని చేస్తున్నారని, వారికి సర్వే నెంబర్ 25/2, ఎకరాలు డికెడి పట్టా మంజూరు చేసి, బాధిత రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటం జయరాజు, గుటాల ముత్యాలరావు, కడుపు శీను, కోట్ల సత్యనారాయణ, గూటల సీతారాం, పిట్టా రాముడు, వెంకన్న, ముర్రం రాజయ్య, సచివాలయం కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

## అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి

పీఎం పాలెం, మే 8, ప్రభాతవార్త



ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న పార్క్‌నందు సమావేశం అయిన నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ విభాగంలో సిఆర్పీలుగా పని చేస్తున్న ఉద్యో గులు చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని విశాఖ జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు సమాఖ్య ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సమాఖ్య అధ్యక్షుడు జేఎం నాయుడు మాట్లాడుతూ న్యాయమైన మీ కోరికలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పట్నాయక్ మాట్లాడుతూ చిరకాలంగా అపరిష్కృతంగా సమస్యలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కాకర్ల వెంకట రామిరెడ్డి దృష్టికి మంగళ, బుధవారాలలో తీసుకు వెళ్లి పరిష్కార మార్గం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ఉపాధ్యక్షులు నీలాపు శ్రీనివాస రావు, ప్రచార కార్యదర్శి కేవెల్ శ్రీనివాస్, ఎన్ఎఫ్ఇ సంఘం సభ్యులు దీనాకుమారి, సన్నివాబు శ్రీనివాస రావులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

పీఎం పాలెం, మే 8, ప్రభాతవార్త



డాబా గార్డెన్స్ లలిత నగర్‌లో గల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఉన్న కమిటీలో ఉన్న వైద్యశాఖ కన్వీనర్ కామేశ్వరరావు అందులో నిర్వహించిన వైద్య శిబిరానికి సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు, పినాకిల్ హాస్పిటల్‌కి సంబంధించి సంబంధిత డాక్టర్లు దంత, కంటి సమస్యలను, హృదయ సమస్యలను, మధుమేహ సమస్యలను పరీక్షించి దానికి సంబంధించిన ల్యాబ్ టెస్టులు బిపి షుగర్, కంటి సామర్థ్య పరీక్షలు, ఈసీజీ, సాధారణ వ్యాధులను పరీక్షించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. పై సంస్థ సభ్యులకు డా.సురేష్, ప్రజలకు వైద్య సేవ చేసినందుకు అవకాశం కల్పించినందుకు కామేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుక

పాడేరు, మే 8, ప్రభాతవార్త



స్థానిక జిల్లా రెడ్ క్రాస్ కార్యాలయంలో రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెంగ్రి దునత్ జయంతి, రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవం సోమవారం నిర్వహించారు. స్థానిక జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ చైర్మన్ సుమిత్ కుమార్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అధ్యక్షులు అభిషేక్ ఆదేశాల మేరకు కార్యవర్గ సభ్యులు రెడ్ క్రాస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు సూర్యరావు, జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమం నిర్వహించారు .అలాగే స్థానిక పేద మహిళలకు హైజిన్ కిట్స్, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్, మాస్కోలు, సుమారు 120 మంది మహిళలకు పంపిణి చేశారు. అంతకముందు రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. రక్తదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రమాదంలో ఉన్న వారిని రక్షించడం తదితర సేవా కార్యక్రమాలను రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పలువురు వాలంటీర్‌గా పనిచేస్తున్నారని తెలిపారు. ఆ మహానుభావుని ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. రెడ్ క్రాస్ సేవలను మరింత బలోపేతం చేసేందుకు స్థానిక జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తీవ్రంగా కృషి చేస్తున్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సభ్యులు సుబ్రహ్మణ్యం, సంజీవ్ రావు, కో-ఆర్డినేటర్ లోహితస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం, కలెక్టర్ చొరవతో జిల్లా విద్యార్థులు మణిపూర్ నుండి రాక

పాడేరు, మే 8,ప్రభాతవార్త



ఉన్నత విద్య నిమిత్తం మణిపూర్ రాష్ట్రం వెళ్లి అక్కడ జరుగుచున్న అల్లర్లలో చిక్కుకున్న జిల్లా విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ చొరవతో జిల్లాకు చేరుకుంటున్నారు. అల్లూరి జిల్లా నుండి ఎన్ఐటి, ఐఐటిలలో ఉన్నత విద్య కోసం ముగ్గురు విద్యార్థులు (హుకుంపేటకు చెందిన కే.హేమంత్ బాబు, ఎన్ఐటిబీ పాడేరు మండలంకు చెందిన పి.అనిల్ కుమార్, ఐఐటి బి సేలియంట్ జోయ్ఫర్, ఐఐటి) మణిపూర్‌లో చిక్కుకున్న విషయం విధితమే. ఈ నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మణిపూర్ ప్రభుత్వంతో చర్చించటంతో పాటు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చొరవ తీసుకుని ఢిల్లీ ఆంధ్రభవన్ అధికారులతో చర్చించి విద్యార్థుల వివరాలు వారికి అందచేసి ఎప్పటికప్పుడు విద్యార్థుల గూర్చి, వారి క్షేమ సమాచారం గూర్చి ఆరా తీయటం, వారికి అవసరమైన సహాయ సహకారాల కోసం ఢిల్లీ అధికారులకు విజ్ఞప్తి చేయటంతో వారంతా సురక్షితంగా బయటపడగలిగారు. గత రెండు రోజులుగా కలెక్టర్ నిరంతర పర్య వేక్షణతో సోమవారం తెలుగు రాష్ట్రాల విద్యార్థులతో బాటు జిల్లాకు చెందిన ముగ్గురు విద్యార్థులను ప్రభుత్వం విమాన టికెట్లు భరించి పంపించింది. ఐతే పరిస్థితులకు అనుకూలంగా కలకత్తా విమానంలో భయలుదేరిన ముగ్గురు విద్యార్థులు మధ్యాహ్నం 12.30 గంటలకు కలకత్తా చేరుకున్నారు. తిరిగి రాత్రి 9.30 గంటలకు కలకత్తా నుండి భయలుదేరి రాత్రికి హైదరాబాదు చేరుకొని అక్కడ నుండి మంగళవారం ఉదయం స్వగ్రామాలకు చేరుకుంటారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడినప్పుడు వారు చాలా కలత చెందామని ఆవేదన వ్యక్త పరిచారు. ఎన్ఐటిలో చదువుతున్న హేమంత్ బాబు మాట్లాడుతూ హాస్టల్‌లో భయం భయంగా ఉన్నామని, హాస్టల్‌లో సరుకులు నిండుకున్నందున గత మూడు రోజులుగా రెండు పూటలు మాత్రమే కొద్ది కొద్దిగా ఆహారం పెడుతున్నారని, మంచి నీటి వనరులలను విషతుల్యం చేయటంతో సెక్యురిటీ రక్షణతో వేరే ప్రాంతం నుండి తాగు నీరు తెచ్చుకుని కొద్ది కొద్దిగా వినియోగించుకున్నామని, భయటకు వెళితే తుపాకుల, బాంబుల మోతతో భయం వేసేదని ఆవేదన చెందారు. అదేవిధంగా ఐఐటి విద్యార్థులు అనిల్ కుమార్, జోయ్ఫర్ మాట్లాడుతూ వారి ప్రాంతంలో పరిస్థితి కొంత కంట్రోల్‌లోనే ఉన్నప్పటికీ ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయపడే వారిమని తెలిపారు. ఎట్టకేలకు వారు స్వగ్రామం చేరుకోటానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ ప్రతిపాదిస్తే 24 గంటల్లో మంజూరు


### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మే 8, ప్రభాతవార్త

ఎన్ఆర్ఇజిఎస్ పథకంలో వేజ్ సీకర్స్ అందరికీ పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తే 24 గంటల్లో మంజూరు చేస్తానని, దగ్గరలో ఉన్న మండలాల వారు వ్యక్తిగతంగా వచ్చి మంజూరులు పొందవచ్చని ఎంపిడిఓలకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన మండలస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి హేబిటేషన్ నుండి పనులు ప్రతిపాదించాలన్నారు. కొయ్యూరు మండలం నుండి సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ ప్రతిపాదించక పోవటంపై ఆ మండల ఎంపిడిఓ, తహసిల్దార్ పై కలక్టర్ ఆగ్రహం వ్యక్త పరిచారు. జిల్లాలో ప్రతీ రోజు లక్ష మంది కూలీలకు పనులు కల్పించాలని ఆదేశించారు. ప్రతీ మండలంలో పని దినాలు పెరగాలన్నారు. మారుమూల గ్రామాలకు పనులు గుర్తించి జాబ్ కార్డు కలిగిన ప్రతీ లబ్దిదారునికి పనులు కల్పించాలని చెప్పారు. ఆధార్ సీడింగ్ చేయాలన్నారు. చిన్న పిల్లలకు కూడా ఆధార్ సీడింగ్ చేయాలని, 0-5 ఏళ్ల పిల్లలకు ఆధార్ కార్డు కోసం అవసరమైన జనన ధృవీకరణ పత్రాలు జారీకి ప్రతిపాదలను పంపిస్తే వెంటనే అనుమతులు జారీ చేస్తామని చెప్పారు. అదేవిధంగా గర్భవతులకు ఆర్సిహెచ్ ఐడిని రూపొందించి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు అందిచాలన్నారు. రైతులందరికి రైతు భరోసా అందించే విధంగా వ్యవసాయాధికారులు చర్యలు చేపట్టాలన్నారు. విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సచివాలయ సిబ్బంది సర్వీస్ రిజిస్టర్లను పంపించాలని ఆదేశించారు. ద్రవ, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై పంచాయితీ తీర్మానాలు పోనీ స్వచ్ఛ భారత్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. జగనన్న విద్యా కానుక మెటీరియల్ వచ్చిన వెంటనే సరఫరా చేయటం జరుగుతుందని, నాణ్యత తెలిసేలా శ్యాంపిల్స్ పంపిస్తామని, ఎంపిడిఓ అధ్యక్షతన కమిటీ పరిశీలించి నాణ్యత లేకపోతే తిప్పి పంపించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలు పునఃప్రారంభం నుండి వారంలోగా విద్యార్థులకు జేవికే కిట్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. పెద్ద రైతులకు పురుగుమందులు, విత్తనాలు, ఎరువులు వేసేందుకు వీలుగా రూ.10 లక్షల విలువైన డ్రోన్లు 20 శాతం సబ్సిడీతో పంపిణీకి రైతులను గుర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి కొండల రావు, డ్వామా పిడి రమేష్ రామన్, డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ సంద్, ఉపాధిహామీ ఎపిడి, ఎపిఒలు, 22 మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుమార్తెను సన్మానించిన సీఐ, ఎస్ఐ


నర్సీపట్నం, మే 8, ప్రభాతవార్త



10వ తరగతి పరీక్షల్లో 72.26 శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. టెన్త్ పరీక్షల్లో బాలికలే పైచేయి సాధించారు. గతేడాది కంటే ఈసారి 5శాతం ఉత్తీర్ణత పెరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో 3.47 శాతం ఉత్తీర్ణత పెరగడటం గమనార్హం. తాజాగా విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో అనకాపల్లి రోలుగుంట మండలం జడ్పీహెచ్ హైస్కూల్లో చదువుతున్న హెడ్ కానిస్టేబుల్ సురేష్ కుమార్ కుమార్తే, 10వ తరగతి పరీక్షల్లో 522 మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ సౌమ్యకు కొత్తకోట సీఐ డైరీ కనుకగ ఇచ్చి అభినందనలు తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన వారి జీవితంలో మరింత విజయవంతమయ్యేలా ప్రోత్సహించే ఏ అవకాశాన్ని మనం ఎప్పుడూ వదులుకోకూడదు అని చెప్పారు. చదువులో మంచి గ్రేడ్‌లు సాధిస్తూ కష్టపడుతున్న వారికి, కొత్త విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని కోరారు. స్థానిక స్టేషన్ ఎస్సై కార్తీక్ కలం బహుకరించి విద్యార్థినికి హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు. అలాగే రాబోయే పరీక్షలలో కూడ మంచి గ్రేడింగ్‌తో ఉత్తీర్ణత సాధించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ, స్థానిక స్టేషన్ ఎస్సై, పోలీస్ వారి బృందంతో కుమారి సౌమ్యను శాలువా కప్పి సన్మానం చేశారు.

## స్పందన ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు : నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, మే 8, ప్రభాతవార్త



స్పందనలో వచ్చే ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అన్నారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. పలు సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు స్పందన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రీన్ అంబసిడర్స్ అర్థనగ్న ప్రదర్శన.. ర్యాలీ



రామభద్రపురం, మే 8 ప్రభాతవార్త : ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర నుండి గ్రీన్ అంబసిడర్ అర్ధనగ్న, భిక్షాటన చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఓ కార్యా లయం దగ్గర ముట్టడి జరిగింది. గత 18 నెలలు నుండి బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని 2020లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10 వేల రూపాయిలు జీతం ఇవ్వాలని కార్మికుల భద్రత పరికరాలు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్క రించాలని కోరుతూ గ్రూప్ ఇన్సూరెన్స్ చేయాలి. బల్ల రిక్షా మదుపు ప్రభుత్వమే చెల్లించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. కార్మికుల ప్రమాద భీమా 20 లక్షల సౌకర్యం కల్పించాలి. కార్మికులు మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, రాజకీయ వేధింపులు ఆపాలి, బకాయి ఉన్న జీతాలు వెంటనే చెల్లించకపోతే ఎంపిడిఓ ఆఫీసు ముందు రిలే నిరాహార దీక్ష చేపడతామని మండల కార్యదర్శి బలస శ్రీను అన్నారు. కృష్ణ, వెలగాడ సింహచలం, పట్టింగ తౌడు, భవాని, చిన్నమ్మలు పాల్గొన్నారు.

## కళాశాల అఫిలియేషన్‌కు పక్కాగా పరిశీలన



పార్వతీపురం, మే 8 ప్రభాతవార్త : రానున్న విద్యా సంవత్సరంలో ప్రైవేట్ కళాశాలల అఫిలియేషన్ పునరుద్ధ రణకు నిబంధనలు పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రైవేటు కళాశాలల అఫిలియేషన్ పునరుద్ధరణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్ష తన సోమ వారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతులు మంజూరుకు తనిఖీ బృందాలు పత్రాలను పక్కాగా పరిశీలించాలన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో అఫిలియేషన్ పునరుద్ధరణ మంజూరు చేసేందుకు ప్రైవేటు కళాశాలలు సమర్పించిన పత్రాలను తనిఖీ బృందాలు క్షుణ్ణంగా పరిశీలన చేయాలని సూచించారు. తనిఖీ చేసిన నివేదికను అఫిలియషన్ కమిటీకి అందజేయాలన్నారు. కమిటీ నిర్ణయం మేరకు ఇంటర్ మీడియట్ బోర్డ్‌కు నివేదికను పంపించనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ కళాశాల అప్లికేషన్ పునరుద్ధరణ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వైస్ చైర్మన్, జిల్లా అగ్నిమాపక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్ సభ్యులుగా, ప్రాంతీయ ఇంటర్మీడియట్ అధికారి కన్వీనర్‌గా పనిచేయనుంది. తనిఖీ బృందంలో పార్వతిపురం జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి డి.మంజుల వీణ, కొమరాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వై.నాగేశ్వరరావు, పార్వతీ పురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకులు జి.ప్రదీప్ కుమార్ వున్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు పోలీస్ సూపరింటెండెంట్ డా. ఓ.దిలీప్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీను బాబు, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, శ్రీకాకుళం, విజయనగరం ఆర్ఐఓలు ఎస్.తవిటి నాయుడు, ఎమ్.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గంట్యాడలో వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం



గంట్యాడ, మే 8 ప్రభాతవార్త : వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సోమవారం గంట్యాడ మండల కేంద్రంలో శాఖ గ్రంథా లయాధికారి రామభద్ర రాజు అన్నారు. గంట్యాడ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ తరపున వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా ప్రారం భించడం జరిగింది. అనంతరము వేసవి విజ్ఞాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కృష్ణంరాజు, గ్రామ కార్యదర్శి వర్మ, పశు వైద్య సిబ్బంది, 108 సిబ్బంది ఆవిష్కరించారు. గ్రంథాలయ అధికారి రామభద్రరాజు మాట్లాడుతూ మే 8 నుంచి జూన్ 11 వరకు వేసవి విజ్ఞాన శిబిరము కొనసాగుతుందని విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన సదస్సులు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులందరూ ప్రతిరోజు వేసవివిజ్ఞాన శిబిరానికి హాజరుకావాలన్నారు. అనంతరం విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించారు.

## విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి చదువుకోవాలి



దత్తిరాజేరు, మే 8 ప్రభాతవార్త : వేసవి సెలవులు నేపథ్యంలో విద్యార్థులు గ్రంధాలయాలకు వచ్చి విజ్ఞా నాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయం ఉపాధ్యాయుడు శ్రీనివాసరాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, అధికారులతో వేసవి విజ్ఞాన శిబిరం కర పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పౌర గ్రంథాలయ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహించారు. కథలు కథనాలు సృజనాత్మక కృత్యాలు చిత్రలేఖనం పేపర్ ఆర్ట్స్ థియేటర్ ఆర్ట్స్ వంటి కథలను ప్రతిరోజు 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తారు. కాబట్టి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు వ్యవసాయ అధికారి అనురాధ పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం కొనుగోలు చేసినా.. అమ్మినా కఠిన చర్యలు



శృంగవరపుకోట, మే 8 ప్రభాతవార్త : రేషన్ బియ్యం కొనుగోలు చేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్ మూర్తి తెలిపారు. ప్రభుత్వం మీద మధ్య తరగతి ప్రజలకు పౌష్టిక ఆహారాన్ని అందించే లక్ష్యంతో ఆహార భద్రత చట్టం క్రింద మిల్లర్ల వద్ద నుండి 40 రూపాయలకు కొనుగోలు చేసి చౌక ధరల దుకాణాలు ఎండియూ వాహనాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. రక్త హీనత లేకుండా ఉండేందుక పంపిణీ చేయడం జరుగుతుందని అటువంటి బియ్యాన్ని నమ్మినచో రేషన్ కార్డులు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు పెట్టడం జరుగు తుందని అలాగే రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసిన వారిపై సెక్షన్ 19జి ఏపీ స్టేట్ పిడిఎస్ కంట్రోల్ ఆర్డర్ 2018 కింద సిక్స్‌ఏ కేస్‌తో పాటు క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా కొనుగోలు చేసిన అమ్మిన వివరాలు 9640620377 ఫోన్ నెంబర్‌కు తెలియ జేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామస్థాయిలో వాలంటీర్లు సచివాలయం సిబ్బంది రేషన్ బియ్యం పంపిణీ అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు.

## చెరువుల పరిరక్షణకు పోస్టుకార్డు ఉద్యమం



విజయనగరం, మే 8 (ప్రభాత వార్త) : రాష్ట్రంలో జరుగుతున్న భూముల రీసర్వేలో ఆక్రమిత చెరువులను జిరాయితీ లుగా చూపించే ప్రక్రియను వ్యతిరేకిస్తూ పోస్ట్‌కార్డు ఉద్యమం చేపడతామని ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల. కృష్ణమూర్తి నాయుడు తెలిపారు. పట్టణంలోని కనపాక యూత్ హాస్టల్లో జరిగిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పాత రికార్డులను సంపాదించి వాటిని ఆధారంగా చెరువులు ఆక్రములను తొలగింపు కోసం పోరాటం సాగిస్తామన్నారు. ఆక్రమణలపై హైకోర్టును ఆశ్రయించడం ద్వారా వాటిని ఆపడం జరుగుతుందన్నారు. అనంతరం రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలో జామి మండలం జాగారం గ్రామానికి చెందిన జాగరపు ఈశ్వర్ ప్రసాద్‌ను రాష్ట్ర అధ్యక్షులుగా వేనుకు న్నారు. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి విజయనగరం జిల్లాలో కబ్జాలకు గురియైన చెరువులు రక్షణ కోసం జిల్లా కలక్టర్ నాగలక్ష్మికి వినతిపత్రం ఇచ్చి గోకపేట చెరువు కబ్జాకు గురివుతున్న అధికారులు చర్యలు తీసుకోలేదని, చెరువులు, వాగులు, గెడ్డలు, నదుల రక్షంచే చర్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి రఘు చక్రవర్తి, పంచిరెడ్డి కృష్ణ రావు, పోలా శ్రీను, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు వంగలి దాలినాయుడు శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కిల్లనా గంగరాజు, విజయనగరం జిల్లా అధ్యక్షులు తెంటూ కాశీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీని ఢీకొన్న ట్రాక్టర్

### - బాలిక దుర్మరణం - ఒకరికి గాయాలు



పాచిపెంట, మే 8 ప్రభాతవార్త : ఏడోవతరగతి చదువుతున్న చిన్నారి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం దగ్గర యల మంచలి గ్రామానికి చెందిన బొత్స తనూషా (12) ఏడో తరగతి చదువు తోంది. పాఠశాలలకు శెలవులు కావడంతో పాచిపెంట మండలం విశ్వనాథపురం గ్రామంలో బర్ల శ్రీరాములునాయుడు తాత ఇంటికి వచ్చింది. ఈలోగా చిన్నమేరంగిలో పండగకి స్కూటీ పై వెళుతుండగా విశ్వనాథపురం జంక్షన్ జాతీ రహదారి వద్ద సోమవారం ఉదయంఈ సంఘటన చోటుచేసుకుంది. ట్రాక్టర్,స్కూటీనిఢీ కొట్టడంతో తనుషా అక్కడక్కడే మృతి చెందింది. ఒకరికి గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం వారిని సాలూరు నుంచి విజయనగరం ఆసుపత్రికి తరలించారు. సాలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ధనంజయరావు సంఘటన స్థలానికి వచ్చి శవ పంచనామా జరిపి పోస్టుమార్టం నిమిత్తం సాలూరు కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చుట్టం చూపునకు వచ్చిన అమ్మాయి ప్రాణాలు కోల్పోవడంతో విశ్వనాథపురంతో పాటు చుట్టు ప్రక్కల మరికొన్ని గ్రామాల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ముక్కు పచ్చలారని చిన్నారి మృత్యువు పాలుకావడంతో చాలామంది వాహనాలు నడిపే డ్రైవర్లు తాగి నడుపుతున్నారని మంచాడ వలస గ్రామం దగ్గర ఉన్న వైన్ షాపును వెంటనే మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. బ్రాందీ షాపు దారి పక్కన ఉండడంతో చాలా మంది అక్కడ ఆగి, త్రాగి వాహనాలు నడుపుతున్నారని ఆరోపిస్తున్నారు. సాలూరు నుంచి వస్తున్న ట్రాక్టర్ నెంబర్ ఏపి 37బివై 7902 కాగా పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి ప్రమాదానికి బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సాలూరు సిఐ ధనంజయరావుతో పాటు పాచిపెంట ఎస్ఐ వెంకటరమణ, సాలూరు ఎస్ఐ హాజరయ్యారు.

### సహకార సంఘాల్లో

## కామన్ సర్వీసెస్ సెంటర్లు ప్రారంభం

### డీసీసీబీ సీఈఓ జనార్ధన



విజయనగరం కార్పొరేషన్, మే 8 ప్రభాతవార్త : ఉమ్మడి విజయనగరం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగానికి, గ్రామీ ణులకు వివిధ రకాల సేవలను అందు బాటులోకి తీసుకొచ్చేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కామన్ సర్వీసెస్ సెంటర్లను ప్రారంభించాలని నిర్ణయించారు. కేంద్రప్రభుత్వం నాబార్డు ద్వారా 40 రకాల సేవలను గ్రామీణులకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి కెంబూరు జనార్ధన సోమవారం పార్వతీ పురం సహకార సంఘంలో కామన్ సర్వీసెస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని 95 సహకార సంఘాలు ఉండగా, మొదటివిడతగా 59 సహకార సంఘాల్లో కామన్‌సర్వీసెస్ సెంటర్లను ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. ఈమేరకు ఈ సెంటర్లు ఏర్పాటుకు సంబంధించి అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సెంటర్లను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాల్లో కరెంటు బిల్లుల చెల్లింపు, ఆధార్ నమోదు వంటి తదితర సేవలను అందిస్తామన్నారు. గతంలో మీ సేవ కేంద్రాల్లో అందించిన అన్నిరకాల సేవలను కామన్ సర్వీసెస్ సెంటర్లద్వారా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ ఎజిఎంలు బిఎస్ఎస్ ప్రసాద్, పి.రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపేటలో పిడిఎఫ్ బియ్యం పట్టివేత

బొబ్బిలి మే8 (ప్రభాత వార్త) : పట్టణ పరిధిలో మల్లంపేట గ్రామంలో పిడిఎఫ్ బియ్యాన్ని వ్యాపారస్తుల వద్ద నుండి విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 145 క్వింటాల్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బి.సింహాచలం బియ్యాన్ని సీట్ చేశారు. విడిపించిన కోటాను కొనుక్కొని తిరిగి అమ్ముతున్నారని, అలా చేయకూడదన్నారు. వ్యాపారి రమణమూర్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌డిటి సాయికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్లలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురాలి



గుర్ల, మే 8 (ప్రభాత వార్త) : గుర్ల మండలంలో టిడిపి పార్టీని పూర్వవైభవం తీసుకు రావడానికి కార్య కర్తలంతా కృషి చేయాలని రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసి నాయుడు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో గల దుర్గా దేవి ఆలయంలో తాటిపూడి గ్రామ కార్య కర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టీడీపీ అధ్యక్షులు శ్రీ చనమల్ల మహేశ్వరరావు ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు మాట్లాడుతూ రేపు జరగబోయే సాధారణ ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికులగా పనిచేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలలో ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరించుకుని తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తారని కోరారు. కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులునాగులపల్లి నారాయణరావు తాటిపూడి పంచాయతీ సర్పంచ్ రామకృష్ణ తాటిపూడి పంచాయతీ టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూపట్టాలు ఇవ్వాలని ఎమ్మార్వోకు వినతి



సాలూరు, మే 8 ప్రభాతవార్త : సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాలూరు పట్టణ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసామని నాయకులు చెడ్డ. శ్రీనివాసరావు స్థానిక విలేకరులకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టుచిన్నూరు పంచాయతీ డొంకల వెలగ వలస గ్రామ గిరిజన రైతులు తాత తండ్రుల నుండి డొంకల వెలగవలస రెవెన్యూ పరిధి లో గల అన్నర్వేడు భూములను సుమారు 60 కుటుం బాలు సాగు చేస్తూ జీవిస్తున్నామని తెలిపారు అనేక సందర్భాల్లో పట్టాల ఇవ్వాలని అధికారులను స్థానిక ప్రజాప్రతినిధులను గిరిజన శాఖ మంత్రిని కోరడం జరి గిందన్నారు. అయినా ఇంతవరకు సర్వేలు చేయలేదు పట్టాలు ఇవ్వలేదని ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధి కారులు సమస్యను పరిశీలన చేసి సర్వేలు చేసి పట్టాలిచ్చి గిరిజన రైతులకు న్యాయం చేయాలని కోరారు. మర్రి శ్రీనివాసరావు, చెడ్డ సీతారాం, చెడ్డ.రాము, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపీ సంఘం ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం



విజయనగరం టౌన్, మే 8 ప్రభాతవార్త : విజయనగరం స్థానిక మహారాజ ప్రభుత్వ రక్తనిది నందు ఉత్తరాంధ్ర సామా జిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది. ప్రభుత్వ రక్తనిది వైద్యులు డాక్టర్ శిరీష మాట్లాడుతూ వలంటరిగా రక్తదానం చేసిన గ్రామీణ వైద్యుల సంఘం వారికి అభినందనలు తెలియజేశారు రక్తనిది ద్వారా గోషా, మహారాజ ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు ఉచితంగా అందిస్తున్నామని, వీరిని ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేయడానికీ సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు గెద్ద చిరంజీవి, కోశాధికారి ఉమాశంకర్ సిటీ ఇంచార్జ్ గుప్త, దివాకర్, ఝూన్సి, భవానీ, ఆదినారాయణ పాల్గొన్నారు. విజయనగరం యూత్ ఫౌండేషన్ ఇశ్రామస్ సామాజిక కార్యకర్త అబ్దుల్ రవూఫ్ రామకృష్ణ మాస్టారు మద్దతు తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 09 మే 2023

## అట్టహాసంగా మహిళా పార్కు ప్రారంభోత్సవం

### - ముఖ్య అతిథిగా విచ్చేసిన పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా





విజయనగరం, మే8 (ప్రభాత వార్త) : రాష్ట్రంలోనే మహిళల కోసం ప్రత్యేకంగా రూ.92.58 లక్షలతో విజయనగరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిర్మించిన ప్రకాశం పంతులు మహిళా పార్కు ప్రారంభోత్సవం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఆధునిక వసతులు, స్విమ్మింగ్ పూల్, ఓపెన్ జిమ్, పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు తదితర సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకొచ్చిన పార్కును రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, విజయనగరం కార్పొరేషన్ పాలకవర్గ ప్రతినిధులు భాగస్వామ్యమయ్యారు. మహిళా పార్కు ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియం నుంచి నిర్వహించిన ర్యాలీ విజయవంతంగా సాగింది. మంత్రి ఆర్.కె.రోజా, డిప్యూటీ స్పీకర్, జడ్పీ ఛైర్మన్, ఎంపీ ఇతర ప్రముఖులు ముందు నడవగా వేలాది మంది మహిళలు వెనుక ర్యాలీగా సాగారు. సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ నిర్వహించిన ప్రదర్శనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆనంద గజపతి ఆడిటోరియం నుంచి ప్రారంభమైన ర్యాలీ సింహాచలం మేడ, కోట జంక్షన్, మూడు లాంతర్లు జంక్షన్, గంట స్తంభం కూడలి మీదుగా ప్రకాశం పంతులు మహిళా పార్కు వరకు కోలాహలంగా సాగింది. అనంతరం అక్కడ రిబ్బన్ కత్తిరించి మంత్రి ఆర్.కె.రోజా, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యానారాయణ, డిప్యూటీ స్పీకర్, జడ్పీ ఛైర్మన్, ఎంపీలతో కలిసి పార్కును ప్రారంభించారు. అనంతరం ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ పూల్, పిల్లల ఆట పరికరాలను, హోం థియేటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా తపలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, వరుదు కల్యాణి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, నగర మేయర్ విజయలక్ష్మి, ఉప మేయర్లు శ్రావణి, రేవతి ఇతర ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సమస్యల పట్ల

## నిర్లక్ష్యం వహించడం తగదు

### - ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి శివప్రసాదరావు



విజయనగరం కార్పొరేషన్, మే 8 (ప్రభాత వార్త) : రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించడం ప్రభుత్వానికి తగదని ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి పి.ఎస్.ఎస్.వి.శివప్రసాదరావు అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై సోమ వారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వం జారీ చేస్తున్న జీవోల వల్ల నానా ఆగచాట్లు పడుతున్నారని చెప్పారు. అనేక ఉద్యమాలు చేసి జర్నలిస్టులు సాధించుకున్న అనేక సౌలభ్యాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ వైఖరిపట్ల జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా అక్రిడేషన్ మంజూరులో జరుగుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని రాష్ట్ర యూనియన్ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎలిశెట్టి సురేష్‌కుమార్, టి.రాధాకృష్ణ, వి.ఎం.పాత్రో, ఎం.విజయబాస్కర్, డేవిడ్‌రాజు, వై.ఎస్.పంతులు తదితరులు పాల్గొన్నారు.

### సత్యనారాయణ స్వామి ఆలయంలో

## ఘనంగా సామూహిక వ్రతాలు



నెల్లిమర్ల, మే 8 (ప్రభాత వార్త) : మండలంలోని కొత్తపేట సమీపం (చిన్న అన్నవరం)లో నూతనంగా నిర్మించిన రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా జరిగాయి. ఆలయంలో సత్యనారాయణ స్వామి ప్రతిష్టా మహోత్సవాలు ఆదివారం జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తొలిసారిగా సోమవారం సామూహిక వ్రతాలను నిర్వహించారు. ఈ వ్రతాన్ని ప్రముఖ వేద పండితుడు రంపా కోదండ రామశర్మ (రాంబాబు) ఆధ్వ ర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వ్రతంలో సుమారు 150 దంపతులు పాల్గొన్నారు. వ్రతంలో పాల్గొన్న వారికందరికి ఆలయ ధర్మకర్త సురేష్ కొండేటి, పార్వతి దంపతులు స్వామి ప్రతిమను, చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఆలయాన్ని చిన్న అన్నవరంలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇదే స్థలంలో కళ్యాణ మండపం నిర్మించి నిత్య వ్రతాలు, వివాహాలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు, అందుకు అనుగుణంగా ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఎస్‌సి సెల్‌రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజపృన్న, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ గురాన అసిరినాయుడు, గురాన చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన వికాసానికి శిక్షణా శిబిరాలు దోహదం



గరివిడి, మే 8 ప్రభాతవార్త : వేసవి శిబిరంలో విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలు ప్రదర్శించుకోవాలని మండల విద్యాశాఖాదికారి పి.రామారావు కోరారు. 35 రోజులు పాటు గరివిడి శాఖ గ్రంథాలయంలో నిర్వహించే ప్రత్యేక వేసవి శిబిరాన్ని మండల విద్యాశాఖాధికారి పి.రామారావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌ని ప్రతీ విద్యార్థి సద్వినియోగ పరుచుకోవాలన్నారు. కథలు వినుట, పుస్తక సమీక్షల్లో పాల్గొనడం, చిత్రలేఖనం అభ్యసనం, పేపరు క్రాఫ్ట్స్, స్పోకెన్ ఇంగ్లీషు, గణిత మెళకువులు వంటి అనేక అంశాలు వేసవి శిబిరంలో విద్యార్థులు అభ్యసించి తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల న్నారు. శిక్షణా శిబిరాన్ని విద్యార్థుల విజ్ఞాన వికాసానికి దోహదికారిగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. సమ్మర్ క్యాంపు ప్రారంభ కార్యక్రమంలో శాఖ గ్రంథాలలు అదికారి ఎం.ఉషారాణి, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయులు కల్యాణ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి



పార్వతీపురం, మే 8 ప్రభాతవార్త : ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మన్యం జిల్లా కమిటీ, జర్నలిస్టులు సోమవారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలో జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ కరోనా వల్ల మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన 5 లక్షల రూపాయలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, అక్రిడేషన్ల కోసం ఇచ్చిన జీవో వల్ల జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జర్నలిస్టులు ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్న అనేక సౌలభ్యాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ వైఖరి పట్ల వర్కింగ్ జర్నలిస్టులు అందరూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియాకు జిల్లా కేంద్రంలో నాలుగు అదనపు అక్రిడేషన్లు మంజూరు చేయాలని, న్యూస్ పేపర్స్ కు సర్కులేషన్ నిబంధన పేరుతో కొత్త విధించకుండా మండలానికి ఒక అక్రిడేషన్ ఇవ్వాలని, చిన్న పత్రికలకు అక్రిడేషన్ సంఖ్యను పెంచాలని, జిల్లాల విభజన నేపథ్యంలో బస్సు పాసులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెల్లుబాటు అయ్యేలా ఇవ్వాలన్నారు. జర్నలిస్టులు అందరికీ ఏసీ బస్సుల్లో కూడా పాసులు చెల్లెలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికి 3 సెంట్ల ఇంటి స్థలం, ఇండ్లు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు దాడుల నివారణ కమిటీని వెంటనే పునరుద్ధరించాలన్నారు. యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీని పునరుద్ధరించాలన్నారు. రైల్వే లో రాయితీలను పునరుద్ధరించాలని, తమిళనాడు తరహాలో జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు గంగి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) మన్యం జిల్లా కన్వీనర్ అల్లువాడ కిషోర్. సీనియర్ జర్నలిస్టులు ఆర్.ఎస్.ఎన్.మూర్తి, నారాయణరావు, అనంత్, శంకరరావు, రామారావు, సుధాకర్ రాము, శేఖర్, శంకరరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనికీల్లో పట్టుబడిన 144 కేజీల గంజాయి

**– ఐ20 కారులో 60కిలోలు, టాటా సఫారీలో 83కిలోలు**

**– ఆటోలో ఒక వ్యక్తి వద్ద కిలో గంజాయి పట్టివేత – నిందితులు రిమాండ్‌కి తరలింపు**



శృంగవరపుకోట, మే 8 ప్రభాతవార్త : ఎస్.కోట మండలం, బొడ్డవరలోని పోలీసు చెక్ పోస్ట్ వద్ద తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, వీఆర్వోల టీముతో కలిసి ఆదివారం వాహన తనిఖీలు చేస్తుండగా మూడు కేసుల్లో మొత్తం నలుగురు వ్యక్తులు పట్టుబడగా, వారి నుండి వేర్వేరుగా 144 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.కోట పోలీసు స్టేషన్ ఆవరణలో ఎస్.ఐ జె.తారకేశ్వరరావుతో కలిసి సోమవారం నిర్వహించిన ప్రెస్మీట్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.సింహాద్రినాయుడు వెల్లడించారు. సీఐ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీ వారి ఆదేశాల మేరకు పోలీసు చెక్ పోస్ట్ వద్ద సిబ్బందిని పెంచి పటిష్టమైన నిఘాతో పాటు ముమ్మరంగా వాహనాల తనికీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆదివారం ఏజెన్సీ వైపు నుండి వస్తున్న ఆటోను తనిఖీ చేస్తుండగా రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్‌కి చెందిన మోహిత్ కుమార్ అనే వ్యక్తి ఆటో దిగి పారిపోతుండగా సిబ్బంది పట్టుకుని తనిఖీ చేయగా ఒక కేజీ గంజాయి బ్యాగులో లభించిందన్నారు. అలాగే ఐ20 కారును తనిఖీ చేయగా 60 కేజీల గంజాయితో విశాఖపట్నం ఆరిలోవ ప్రాంతానికి చెందిన సాయిరాం, బొండాం గ్రామానికి చెందిన వీరాస్వామి పట్టుబడ్డారన్నారు. అయితే పట్టుబడ్డ వీరిద్దరికీ విశాఖపట్నంకి చెందిన నితీష్ అనే వ్యక్తి గంజాయి ప్యాకెట్లతో కూడిన కారును అప్పగించి ముందుగా వెళ్లాడని, దీంతో నితీష్ అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసి పరారీలో ఉన్నట్లు చూపించామన్నారు. ఏజెన్సీ వైపుగా వస్తున్న టాటా సఫారీ కారును తనిఖీ చేయగా 83కేజీల గంజాయితో కేరళ రాష్ట్రానికి చెందిన లిషాన్ కేపీ అనే వ్యక్తి పట్టుబడినట్లు చెప్పారు. ఆంధ్రాలో గంజాయి పంట లేకపోయినా పక్కనే ఉన్న ఒరిస్సా బోర్డర్ చటువా నుండి దగ్గరగా గల ఈ రహదారి మీదుగా విశాఖ, ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు గంజాయి ప్యాకెట్లను నిందితులు తరలిస్తూ పట్టుబడుతున్నారని సీఐ చెప్పారు. 60కిలోల గంజాయిని రూ.లక్ష 20వేలు, 83కిలోల గంజాయిని రూ.లక్షా 80వేలు, కిలో గంజాయిని రూ.3,500 చొప్పున నిందితులు కొనుగోలు చేసినట్లు తెలిపారన్నారు. కాగా పట్టుబడ్డ నలుగురు నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సీఐ సింహాద్రినాయుడు, ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు.

## కిడ్నీ బాదితునికి శిష్టకరణ సేవా సంఘం ఆర్థికసాయం




గరివిడి, మే 8 ప్రభాతవార్త : స్థానిక బంగారమ్మ కాలనీలో నివాసముంటున్న కిడ్నీ బాదితుడు బలివాడ మహేష్‌కు స్థానిక శిష్టకరణ సేవా సంఘం 31,500 రూపాయలు ఆర్థిక చేయూత నందించి ఆదుకుంది. బలివాడ మహేష్‌ని ఆదుకునే క్రమంలో శిష్టకరణ సేవా సంఘం వివిధ గ్రూపులకు సందేశాలు పంపి ఆర్థిక నిధులు సమకూర్చింది. ప్రధానంగా శిష్టకరణం లిఫ్టింగ్ సొసైటీ మాతృభూమి సేవా సంఘాల సాయంతో పోగు చేసిన పైకాన్ని కిడ్నీ బాదితునికి అందించి బాధితుని వైద్య వ్యయాన్ని భరించింది. నిత్యావసర సరుకులు కూడా ఆ కుటుంబానికి అందించి సేవా దృక్పథాన్ని శిష్టకరణ సంఘం చాటుకోవడం ముదావహం. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంఘ ప్రతినిధులు వాండ్రంగి వెంకటేష్, దొంకాడ రామచంద్రరావు, టి.ప్రసాద్ పట్నాయక్, పట్నాయకుని శంకరరావు, ఇప్పలవలస గోపాలరావు, జోగారావు, పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రజక కుల సంఘం అధ్యక్షుడుగా భాస్కరరావు



నెల్లిమర్ల, మే 8 ప్రభాతవార్త : విజయనగరం జిల్లా రజక కుల సంఘం అధ్యక్షుడుగా నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామానికి చెందిన తంగేటి భాస్కరరావు ఎన్నికయ్యారు. విజయనగరంలో జరిగిన జిల్లా కమిటి ఎన్నికల్లో భాస్కరరావును జిల్లా అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా మలిచర్ల చిట్టి తల్లి ఎన్నికయ్యారు. కార్యదర్శిగా జంపా చిన్న, ముఖ్య సలహాదారులుగా రాయవలస గోవింద, పొలిమేర చిన్నా రావు, జిల్లా ఉపాధ్యక్షుడుగా కెల్ల సత్యం, పొట్నూరు శ్రీను, కోశాదికారిగా మడిపల్లి రాజారావు, సహాయ కోశాధికారిగా గంగ్రేటి ఆదినారాయణ, సంయుక్త కార్యదర్శిగా వెలిగాపు గణపతి, గంగ్రేటి సింహాచలం, ఎంఎస్‌పి రాజు ఎన్నికయ్యారు కాగా పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్‌గా ఎలిగాపు విజయలక్ష్మి, ప్రధాన సలహాదారుడుగా అంపిల్లి గౌరీశెట్టి, సంయుక్త కార్యదర్శిగా కింతాడ రాము, కమిటి సభ్యులుగా ఆర్.చిట్టిబాబు, కె.రామారావు, కె.అప్పలరాజు, ధర్మవరపు గురుమూర్తి, దాకమర్రి అప్పల నాయుడు, జంపా శంకరరావు ఎన్నుకున్నట్లు తంగేటి భాస్కరరావు వివరించారు.

## వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గుర్ల, మే 8 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రంథాలయాలలో చేపట్టిన ఉచిత వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, ఎంపిపి ప్రతినిది పొట్నూరు సన్యాసినాయుడులు తెలిపారు. సోమవారం వారు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం నందు 6 నుండి 10వ తరగతలలో చదువుచున్న విద్యార్థులకు యోగ, మెడిటేషన్, డ్రాయింగ్, స్పోకెన్, ఇంగ్లీష్ గ్రామర్, చెస్, క్యారమ్స్, సంగీతం, తదితర అంశాలపై ఉచితంగా శిక్షణ ఇస్తారని చెప్పారు. ఈ అంశాలను బయట కోచింగ్ తీసుకుంటే దాదాపుగా రెండు నుంచి మూడు వేల రూపాయలు తీసుకుంటారని, కానీ గ్రంథాలయం నందు ఉచితంగా శిక్షణ ఇస్తారని చెప్పారు. కావున పిల్లలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎం ఇఒ భాను ప్రకాష్ మట్లాడుతూ పిల్లల మనోవికాసానికి, జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవడానికి దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో డీఎల్ డిఎ చైర్మెన్ బంగారు నాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతి రావు, రాగోలు ఎంపిటిసి రామక్రిష్ణ, గ్రంధాలయం మాస్టర్ రామారావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైతు ప్రజా సంక్షేమ ప్రభుత్వం

**– ఎమ్మెల్యే కంబాల, ఎమ్మెల్సీ పాలవలస**



వంగర, మే 8 ప్రభాతవార్త : రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిరైతు పక్షపాతని, వ్యవసాయానికి పెద్ద పీట వేశారని రాజాం నియోజకవర్గ శాసనసభ్యులు కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కోపరేటివ్ నూతన అధ్యక్షరాలుగా (ఛైర్మన్)గా మరిశర్ల విజయలక్ష్మీ, సభ్యులుగా రామారావు, గాడి మధులను నియమించి, వారితోప్రమాణ స్వీకారం జరిపించి కార్యక్రమంలోపాల్గొని వారు మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు, ప్రజల సంక్షమానికి పెద్దపీట వేసిందన్నారు. విద్య, వ్యవసాయం, ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వమన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు పెట్టిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలనచేస్తున్నారని వారు అన్నారు. పిల్లలు చదువులు తల్లిదండ్రులకు భారం కాకూడదని వారి పూర్తి భాద్యత తీసుకొని, నాడునేడు, అమ్మఒడి వంటి అనేక రకాలైనటువంటి సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. వంగర పిఏసీఎస్ నూతన కార్యవర్గం జిల్లాలో మొదటి స్థానంలోవున్నట్లు తీర్చి దిద్దా లని, మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని వారు నూతన కమిటీ కు సూచించారు. రైతులకు రుణాలు ఇచ్చి అందర్నీ సంతృప్తి పరిచేటట్లు కోపరేటివ్ సొసైటీను విజయవంతంగా నడిపించాలని, మేము మీవెంట ఉండి, మీకు మా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం కోపరేట్ అధ్యక్షులురాలు మరిశర్ల విజయలక్ష్మిని, కోపరేటివ్ మెంబర్లను ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస. విక్రాంత్, ఎంపీపి ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ, జెడ్పీ టీసీ ప్రతినిధి కరణం సుదర్శనరావు బొకేలను అందించి, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కోపరేటివ్ సిబ్బంది, పలువురు సర్పంచులు, జడ్పిటిసి ప్రతినిధి కరణం సుదర్శనరావు బోకేలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కోపరేటివ్ సిబ్బంది, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ బొంతు వెంకటరావు, ఎంపిడివో వి.శ్రీనివాసరావు, తహశీల్దార్ డి.ఐజాక్, మరిశర్ల గంగారావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓగా బాధ్యతలు చేపట్టిన ప్రేమ్‌కుమార్‌కు అభినందనలు



పార్వతీపురం, మే 8 ప్రభాతవార్త : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, అదే విధంగా నూతన డీఈవోగా బాధ్యతలు చేపట్టిన ఎన్ ప్రేమ్ కుమార్‌లను నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కలిసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీలను అందచేసి అభినందనలు తెలియచేసినట్లు ఏపీ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం సోమవారం విలేఖరులకు తెలిపారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించడం పట్ల కలెక్టర్ సంఘ నాయకులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారన్నారు. విద్యాపరంగా జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు అన్ని ఉపాధ్యాయ సంఘాలతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించాలని, తగిన సూచనలు సలహాలు అందచేయాలని జిల్లా కలెక్టర్ ను కోరగా, యూనియన్లతో కోఆర్డినేషన్ సమావేశం త్వరలోనే ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ అంగీకరించారని సామల తెలిపారు.

## వేసవి తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

**– ఎంపీపీ బి.ప్రమీల**




పాచిపెంట, మే 8 ప్రభాతవార్త : వేసవి తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బి.ప్రమీల సూచించారు. సోమవారం పాచిపెంట గ్రంథాలయ కేంద్రంలో వేసవి తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి తరగతుల వలన పిల్లలు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. లైబ్రేరియన్ ఉదయ భాస్కర్ ఈనెల 8 నుండి జూన్ 11 వరకు వేసవి తరగతులను నిర్వహిస్తామని చెప్పారు. కళలు పుస్తక పఠనం చిత్ర లేఖనం పెద్దలు చెప్పే కథలు పేపర్ ఆర్ట్ థియేటర్ ఆర్ట్ వంటి సృజనాత్మక కార్యక్రమాలను ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కృష్ణాజి, విశ్రాంత ఉపాధ్యాయులు బలివాడ మన్మధరావు పాల్గొన్నారు.

## గోవిందా దేవాలయాల నిర్మాణానికి విరాళాలు



గరుగుబిల్లి, మే 8 ప్రభాతవార్త : గోవిందా దేవాలయాలను నిర్మించడం ఆద్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇది మంచి కార్యక్రమం, అయితే మన పూర్వీకులు నిర్మించి నేడు జీర్ణావస్తలో ఉన్న దేవాలయాలను పునర్ నిర్మించాలని ఆశించడం మహా పుణ్య కార్యక్రమం. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన తోటపల్లి టెంపుల్స్ డెవలప్‌మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులందరికీ ధన్యవాదాలు.. ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం ప్రభుత్వ భాధ్యత మాత్రమే కాదు. మన భాధ్యతగా భావించి విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికీ చేతులు జోడించి నమస్కారాలు తెలియజేసుకుంటున్నాం. ముఖ్యంగా మన ప్రాంతం కాదు, మన జిల్లా కాదు.. విశాఖపట్నం వాసులు వైష్ణవీ దంపతులు శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి వారి కోరికను మన్నించి ఏకశిలా విగ్రహాలతో పాటు 20 లక్షల రూపాయలు విరాళము ఇచ్చి జీర్ణోద్ధరణ చేయడానికి ముందుగా అండదండలు అందించారు. ఈ క్రమంలోనే చాలామంది దాతలు, మన ట్రస్టీ లు చేతనైనంత సహాయం చేశారు. శిథిల దేవాలయాన్ని భక్తులంతా కలసి అత్యంత సుందరంగా తీర్చిది ద్దే బృహత్తర కార్యక్రమం చేయబోతున్నాము.. ప్రజాశక్తికి ఉన్న గొప్పతనం అందరికీ తెలియజేసే ఈ గొప్ప అవకాశాన్ని మనమంతా సద్వినియోగం చేసుకుందాం. మన దగ్గర నిధులు లేక పోయినా దేవుడి మీద, మన మీద అత్యంత విశ్వాసంతో మే నెల 11 న 4 కోట్ల రూపాయల ప్రణాళికతో నూతన దేవాలయాలకు, అదనపు భవనాలకు శంకుస్థాపనకు శ్రీకారం చుడుతున్నాము. ఆరోజు దాతలను ప్రోత్సహించి, విరాళాలు ప్రకటించే విధంగా మన కృషి చేయాలని కోరుతున్నాము. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణను విజయవాడ కార్యాలయంలో కలసి శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. అలాగే దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటపల్లి టెంపుల్స్ డెవలప్‌మెంట్ సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ద్వారపురెడ్డి దనుంజయరావు, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ డా.డి.పారి నాయుడు, ఆక్టివ్ ట్రస్టీ శ్రీరామ చంద్రమూర్తి పాల్గొన్నారు.

## గాయపడిన విద్యార్థికి ఆర్థిక సాయం



మక్కువ మే 8 ప్రభాతవార్త : మండలంలోని వెంకటభైరిపురం హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న తామరకండికి చెందిన కె.గణేష్ క్రికెట్ ఆడుతూ గాయపడటం వలన అతనికి అత్యవసర వైద్యం నిమిత్తం సుమారు మూడు లక్షల రూపాయలు అవసరం మేరకు సహాయం కోరిన వెంటనే స్పందించి తలో చేయి వేసి ఎమ్మెస్సార్ యూత్ సభ్యులు సుమారుగా 31000 రూపాయలు అందజేశారు. ఎమ్మెస్సార్ యూత్ సభ్యులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సహాయం దాసరి.సాయికిరణ్ ద్వారా వారి తల్లి తండ్రుల కు ఈరోజు సాయంత్రం అందించడం జరిగినది. ఎమ్మెస్సార్ పిలుపు మేరకు ఈ సహాయం అందించిన ప్రతీ ఒక్కరికీ తాము ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని కుటుంబ సభ్యులు అన్నారు.

**అలీజాన్ హత్య కేసులో**

## మిగిలిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

**– జిల్లా ఎస్పీని కలిసిన మృతుడు అలిజాన్ భార్య**



విజయనగరం క్రైం, మే 8 ప్రభాతవార్త : గత నెల 15 వ తారీకు రాత్రి నుంచి కనబడకుండా పోయిన షేక్ అలీ జాన్ భార్య ఫిర్యాదు మేరకు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ ఎఫ్ఐఆర్ నమోదయింది తదనంతరం 18తేదీన నాడు నలుగురు వ్యక్తులు రెండో పట్టణ పోలీస్‌స్టేషన్లో లొంగిపోవడం అలీజాన్‌ను తామే హత్య చేశామని పద్మనాభం మండలం సమీపంలో మృతదేహాన్ని కాల్చివేసామని చెప్పడంతో పోలీసు వారు మరుసటి రోజు ఉదయానికి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసులో లొంగిపోయిన నలుగురిని తప్ప మరెవరిని కూడా పోలీసులు అరెస్టు చేయకపోవడం బార్ నిర్వాహకులు, అతని అనుచరులు పాత్ర ఉన్నట్టు మాకు అనుమానంగా ఉందని, తన భర్త కనిపించని నాటినుండి కూడా బార్ నిర్వాహకులు, హత్య కేసులో అరెస్ట్ అయిన నలుగురికి మధ్య జరిగిన ఫోన్ సంభాషణలు కాల్ డేటాపై దృష్టి సారించాలని, ఈ కేసులో వారి పాత్ర ఉన్నట్టు చాలా అనుమానాలు ఉన్నాయని, ఆ దిశగా విచారణ జరపాలని జిల్లా ఎస్పీని అలీ జాన్ భార్య షేక్ నజీమా వారి కుటుంబ సభ్యులందరూ కోరారు. ఎస్పీ ఆ దిశగా కూడా విచారణ చేస్తామని భరోసా ఇచ్చారు. నిందితులు ఎంతటి వారైనాసరే కఠినంగా శిక్షిస్తామని తెలియజేశారు.

## కూనేరు, ఉద్దంగి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం



మెంటాడ, మే 8 (ప్రభాత వార్త) : మండలంలోని కూనేరు, ఉద్దంగి గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉప ముఖ్య మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొర నిర్వహించారు. సోమవారం గ్రామాలలో ఇంటింటికీ వెళ్లిన రాజన్న దొర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ద్వారా ఇప్పటివరకు చేకూరిన లబ్ధిని లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ సారికి ఈశ్వరరావు, కూనేరు సర్పంచ్ మూట శ్రీరాములు, ఉద్దంగి సర్పంచ్ కొర్రయి లక్ష్మి, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు దాట్ల హనుమంత రాజు, రత్నాకర్, మాజీ ఎంపీపీ ఎస్.సింహాచలం, మయూరి అప్పల నాయుడు, తహసిల్దార్ ఆదిబాబు, ఎంపీడీవో త్రివిక్రమ రావు, ఏపిఎం దేవుడు బాబు, హౌసింగ్ ఏఈ డేవిడ్, ఏపీవో, సీఐ లెంక అప్పలనాయుడు, ఎస్సై సిద్ధార్థ కుమార్, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యవలస దేవుడమ్మను కలిసిన మంత్రి రోజా



మక్కువ, మే 8 ప్రభాతవార్త : మండలంలో పాపయ్య వలసకు చెందిన దేవుడమ్మను మంగళవారం మంత్రి ఆర్కే రోజా దర్శించుకున్నారు. మంత్రి ఎటువంటి ఆడంబరాలు లేకుండా సాధారణంగా దేవుడమ్మను కలవడం జరిగింది. కలిసిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి రోజా వస్తున్నట్లు తెలియడంతో పెద్ద ఎత్తున అభిమానులు పాపయ్యవలస వచ్చి రోజాను చూసేందుకు పోటీపడ్డారు.

## భాస్వంత్‌కు ఎంఈఓ అభినందనలు



రేగిడి, మే 8 ప్రభాతవార్త : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాలవలస వెలువర్తి భాస్వంత్ విద్యార్థి 10వ తరగతి పరీక్షల్లో 578 మార్కులు సాధించి ప్రథమనస్థానంలో నిలిచి సత్తా చాటాడు. మరువాడ ధర్మతేజ 573 మార్కులు సాధించి ద్వితీయస్థానంలో నిలిచాడు. పాఠశాల స్థాయిలోనే కాకుండా మండలస్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన భాస్వంత్‌కు మండల విద్యాశాఖాధికారి వరప్రసాదరావు, పాఠశాల హెచ్ఎం బంకి పార్వతి, ఉపాధ్యాయులు, సిబ్బంది, లింగాలవలస రిటైర్డ్ హెచ్ఎం దానేటి భావనరావు, గ్రామపెద్దలు అభినందించారు.

## సంక్షేమ పాలన, ఉద్యోగ నియామకాలు టిడిపితోనే సాధ్యం

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి బంగార్రాజు**



భోగాపురం, మే 8 ప్రభాతవార్త : రాష్ట్రంలో సంక్షేమ పాలన, యువకు లకు ఉద్యోగ నియామకాలు తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని కొండ్రాజు పాలెం గ్రామం లో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సోమవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో బంగార్రాజు మాట్లాడుతూ పదవి కోసం స్వంత చిన్నాన్నను చంపిన చరిత్ర జగన్‌దని ఆయన విమర్శించారు. అలాంటి వ్యక్తి రాష్ట్ర ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని ఆయన ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక అల్లాడుతున్నారని అన్నారు. ఉద్యోగ నియామకాలు జరగాలంటే టిడిపి ప్రభుత్వం రావాలని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ పిడుగు తోటరావు, టిడిపి మండల నాయకులు వంక గురుమూర్తి, మండల తెలుగు యువత అధ్యక్షుడు సరగడ తోగుల్‌రెడ్డి, బడి ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిక్షణా శిబిరాలు ప్రారంభం



ఎల్.కోట మే8 (ప్రభాత వార్త) : మండల కేంద్రంలోని ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో జూన్ మే8 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వివిధ అంశాలకు సంబంధించి శిక్షణ ఇచ్చేందుకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వ హిస్తున్నట్లు గ్రంధాలయాధికారి డి.శ్రీధర్ తెలిపారు. ఈ శిబిరాలలో కథలు, కధనాలు, పుస్తక సమీక్షలు, చిత్రలేఖనం పేపర్ ఆర్ట్, థియేటర్ ఆర్ట్ వంటి సృజనాత్మక విషయాలు నిపుణులైన శిక్షకులు ద్వారా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు 1 నుంచి 10వ తరగతి వరకు చదివే పిల్లలు శిబిరంలో పాల్గొనవచ్చునన్నారు. తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను ఈ శిబిరాలకు వచ్చేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. గ్రంధాలయా ధికారి డి.శ్రీధర్ మాట్లాడుతూ మే 8 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వివిధ అంశాలకు సంబంధించి శిక్షణ ఇచ్చేందుకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలలో పలు అంశాల్లో నిపుణులైన శిక్షకులు ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.

## వాహన తనిఖీలు చేపట్టిన సిఐ రవి కుమార్



రాజాం, మే8 (ప్రభాత వార్త) : రాజాం అంతకాపల్లి, మొగలి వలస జంక్షన్ వద్ద వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, ఇతర త్రా పత్రాలు తనిఖీ చేపట్టారు. వాహన దారుల వద్ద సరైన పత్రాలు లేకపోతే అపరాధ రుసుము చెల్లించాలంటే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశం వ్యవసాయ దేశం కావడం అందరూ గర్వించదగ్గ విషయం

## ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, మే 8,ప్రభాతవార్త

భారత దేశం వ్యవసాయక దేశంగా పేరుగాంచింది అనేది ప్రతి భారతీయ వ్యవసాయదారుడు గర్వించదగ్గ విషయం అని ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లోని వ్యవసాయదారులు నిరాశ, నిస్ప్రహలతో ఉన్నారన్నారు. ఎందువలనంటే ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోవడం, అధిక వర్షాలు, కాలం కాని కాలంలో వర్షాలు, ఉత్పత్తి చేసిన పంటలకు సరైన గిరాకీ రాకపోవడం, కొనుగోలుదారుడు సరైన సమయంలో పంటలను కొనుగోలు చేయకపోవడం తదితర కారణాలతో రైతుల పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రైతుల సమస్యలను ఎదుర్కొనేందుకు బృహత్తర ప్రణాళికలు సిద్దం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చేసేందుకు సైన్స్ అండ్ టెక్నాలజీతో ప్రత్యేక స్టార్టప్‌లను వ్యవసాయరంగంలో ప్రవేశపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యవసాయదారులు వ్యవసాయానికి వినియోగించే సారవంతమైన భూములు, విత్తనాలపై రీసెర్చ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేరళ, మాలాపురం వద్ద జరిగిన హౌస్‌బోట్ మునిగిన ప్రమాదంలో సుమారు ఏడుగురు చిన్నారులతో సహా 22 మంది ఉన్నారన్నారు. బిజెపి కేంద్ర టూరిజం మినిస్టర్ కృష్ణారెడ్డి ప్రమాదంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దీనికి కారణమైన వారిపై చర్యలు, సంఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# కాశీ, గంగా ప్రసాదం పంపిణీ, అన్నదానం

జగదాంబ, మే 8,ప్రభాతవార్త



గంగా పుష్కరాలకు, కాశీ పుణ్యక్షేత్రం దర్శించుకోలేని భక్తులకు, శ్రీస్వామి వివేకానంద సంస్థ వారు కాశీ, గంగను ప్రత్యేకంగా తీసుకువచ్చి వారికి వాటితో పాటు, ప్రసాదాన్ని ప్రముఖ సంఘసేవకులు ద్రోణంరాజు, శ్రీవాత్సవ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్య క్రమంలో పాల్గొన్నారు. కాశీ యాత్రలో స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్, కీర్తిశేషులు సూరాడ సత్తియ్య,డిఎస్ అగర్వాల్, ఎం.ఎస్‌హక్, మల్లశివసత్యనారాయణ,కె.రామారావు, సీనియర్ పాత్రికేయులుఎం.అచ్చిరాజులకు నివాళులర్పించారు. కాశీలో కీర్తిశేషులైన సభ్యులందరికి కూడా పిండప్రదానాలు చేసి వారి ఆత్మకు శాంతిని చేకూర్చారు. వచ్చిన భక్తులందరికి కూడా భోజనాలను ఏర్పాటు చేసారు. అందరూ కాశీగంగను అందించినందుకు ఎంతగానో సంతోషించారు. పుష్కరాలకు వెళ్ళలేకపోయినా, గంగా పుష్కరాల నీళ్ళు మా వద్దకు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. కాలభైరవునికి కూడా పూజలు చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు,జగ్గుపల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

# అన్నమాచార్య సంకీర్తనతో శ్రీనివాస కటాక్షం



జగదాంబ, మే 8,ప్రభాతవార్త

శృతిలయ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో చిన్నజీయర్‌స్వామి వారి దివ్య ఆశీస్సులతో అన్నమాచార్యుని 615వ జయంతి సందర్భంగా 'బ్రహ్మ కడిగిన పాదము' పేరిట అన్నమాచార్య సంకీర్తన పోటీలను నిర్వహించి సోమవారం విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేసారు. ఈ కార్యక్రమాన్ని సింహాచలం దేవస్థానం పురోహితులు కరిసీతారామాచార్యులు జ్యోతిని వెలిగించి అన్నమాచార్య సంకీర్తన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కె.సీతారామా చార్యులు ప్రసంగిస్తూ అన్నమాచార్య సంకీర్తనలతో శ్రీవెంకటేశ్వరస్వామి వారి పరిపూర్ణకటాక్షం లభిస్తుందన్నారు. ముఖ్యఅతిథి సెంచూరియన్ యూనివర్శిటి ఉపకులపతి ఆచార్య జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిదశ నుండేభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. సంగీత కళలో రాణిస్తున్న విద్యార్థులను అభినందించారు. విజేతలైన విద్యార్థులకు అతిదుల చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంస పత్రాలను అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వి.ప్రభాకర్,ఎంఎస్ మాధవ్,మెటోడి సిహెచ్‌వి సత్యనారాయణ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్,కొణతాలరాజు,సన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు శాఖాగ్రంథాలయంలో 11వ తేదీ వరకూ వేసవి విజ్ఞాన శిబిరం

## గ్రంథాలయాధికారిణి ఎం.సత్యవతి

పాడేరు, మే 8,ప్రభాతవార్త



ఈనెల 8వ తేదీ(సోమవారం) నుంచి 11వ తేదీ వరకూ పాడేరు శాఖా గ్రంథాలయంలో విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు పాఠశాల విద్యార్థినీ విద్యా ర్థులకు ఐదు సంవత్సరాల నుండి 15 సంవత్సరాలు వయస్సు గల బాలబాలికలకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించనున్నామని పాడేరు శాఖా గ్రంథాలయం గ్రంథాలయాధికారిణి ఎం.సత్యవతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అలాగే ఈనెల 8వ తేదీ సోమవారం పాడేరు శాఖాగ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరంలో 30 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని సత్యవతి తెలిపారు.ఈ వేసవి శిక్షణా శిబిరానికి టీచర్లు ఎం.లాలికుమారి, వి.భాగ్యలక్ష్మి పిల్లలకు కథలను వివరింగా ప్రతీ రోజూ ఒక ఉపాధ్యాయులు పాల్గొని వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని గ్రంథాలయాధికారి సత్యవతి తెలిపారు.ఈ వేసవి శిక్షణా శిబిరంలో స్పోకెన్ ఇంగ్లీష్,డ్రాయింగ్, పేయింటింగ్, బొమ్మలు గీయడం,కథలు చదవటం,రీడింగ్,రైటింగ్ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలు నివారణపై సిబ్బందికి అవగాహన



పాడేరు, మే 8,ప్రభాతవార్త

అల్లూరి సీతా రామరాజు జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో ఉన్న సాయి లాడ్జీ సిబ్బందికి అగ్ని ప్రమాదాలు జరిగేటప్పుడు లాడ్జీలో ఉన్న ఏర్పాటు చేసిన అగ్ని ప్రమాదాల నిరావరణ పరికరాలను ఏవిధంగా ప్రాథమిక స్థాయిలో నివారించాలనే దానిపై లాడ్జీ సిబ్బందికి పాడేరు అగ్నిమాపక కేంద్రం హెడ్ ఆఫీసర్ ఎల్.బాలకృష్ణ అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. లాడ్జీలో అగ్ని ప్రమాదాలు నివారణకు ఏర్పాటు చేసిన అగ్ని నివారణ పరికరాలను ప్రదర్శిస్తూ వాటని ఏప ప్రమాదాలకు ఏవిధంగా వినియోగించాలని ఎలా ప్రధమిక స్థాయిలో అగ్నిప్రమాదాలను అరికట్టాలి ఎలా నివారించాలనే దానిపై సిబ్బందిలో అవగాహన కల్పించారు.ఫైర్ సేఫ్టీని ప్రతీ ఒక్కరూ లాడ్జీల్లో ఏర్పాటు చేసుకోవాలని అవసరమైన అవగాహన కార్యక్రమాలు సిబ్బందికి కల్పించి ప్రమాదాలు నివారణకు ఏవిధంగా అప్రమత్తంగా ఉండాలనే దానిపై చెప్పడం జరుగుతుందని ఎల్.బాలకృష్ణ తెలిపారు. సాయి లాడ్జీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సాయి లాడ్జీ యజమాని పేరూరి రామకృష్ణ(ఆర్‌కె),ఫైర్ స్టేషన్ ఎస్ఎఫ్‌ఒకెపి నాయుడు,ఫైర్‌మేన్స్ ఎస్.గిరీష్,కె.రాము,లాడ్జీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సులో మేయర్

గోపాలపట్నం, మే 8, ప్రభాతవార్త

నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సోమవారం తన విధులకు హాజరయ్యేందుకు గాను ఆర్టీసి బస్సులో ప్రయాణించారు. ఆరిలోవలోని క్యాంప్ కార్యాలయం నుంచి కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం వరకు బస్సులో ప్రయాణించిన ఆమె డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమాలు పూర్తయిన తర్వాత తిరుగు ప్రయాణం కూడా బస్సులోనే చేశారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వాసులు వారానికి ఒక్కసారైనా సొంత వాహనాలను విడిచి పెట్టి ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించాలని కోరారు. తద్వారా నగరంలో విపరీతంగా పెరిగిపోతున్న కాలుష్యాన్ని కొంతవరకైనా అరికట్టవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రగతిని రాష్ట్ర విభజన సైతం అడ్డుకోలేకపోయింది

5వ పేజీ తరువాయి

కేరళ, తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగంలో ముందుకు దూసుకుపోతోంది. 2014 ఫిబ్రవరి - జూన్ మాసాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన ఫలితంగా అనేక రకలుగా అనుకూల పరిస్థితులు ఎదుర్కొన్న సవ్యాంధ్ర ప్రదేశ్ ఆర్థిక పనితీరు సంతృప్తికరంగా ఉంది. అంతేకాదు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై స్థాయి మెట్రోపాలిటన్ నగరం రాజధానిగా లేనప్పటికీ ఏపీ గణనీయమైన స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (జీఎస్డీపీ) సాధించిందని ఈ గణాంకాలు వివరిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ జీఎస్డీపీ రూ. 13.2 లక్షల కోట్లు, పారిశ్రామికంగా, విద్య, సామాజిక రంగాల్లో మొదటి నుంచీ ముందున్న తమిళనాడు రూ. 24.8 లక్షల కోట్ల జీఎస్డీపీ సాధించగా, తర్వాత కర్ణాటక రూ. 22.4 లక్షల కోట్లు, తెలంగాణ రూ. 13.3 లక్షల కోట్లు, కేరళ రూ. 10 లక్షల కోట్లతో ముందుకు సాగుతున్నాయి. ఈ లెక్కల ప్రకారం 9 సంవత్సరాల క్రితం విడిపోయిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల జీఎస్డీపీలను కలిపితే రూ. 26.5 లక్షల కోట్లు అవుతుంది. అంటే ఒకవేళ రాష్ట్ర విభజన జరిగి ఉండకపోతే జీఎస్టీడీపీ విషయంలో తమిళనాడు కన్నా ఉమ్మడి ఏపీ ముందుండేది. ఒక ఆంగ్ల వాణిజ్య పక్షపత్రిక 2022కు సంబంధించి ఆర్బీఐ, ఎకనామిక్ సర్వే నుంచి లభించిన గణాంకాల ఆధారంగా కొన్ని అంచనాలు వేసింది.

### తలసరి ఆదాయంలోనూ ఏపీ పరుగులు తీస్తోంది

దక్షిణాది ఐదు రాష్ట్రాల్లో ఐటీ, ఔషదాల పరిశ్రమల కేంద్రం హైదరాబాద్ అంతర్భాగంగా ఉన్న తెలంగాణ రూ. 2,65,623 తలసరి ఆదాయంతో అగ్రభాగాన నిలవడంలో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. కాని హైదరాబాద్ వంటి పారిశ్రామిక మహానగరం ఆంధ్రప్రదేశ్‌లో లేకున్నా ఈ రాష్ట్రం రూ. 2,07,771 తలసరి ఆదాయం నమోదు చేసుకోవడం నిజంగా ఘనవిజయమే. ఎందుకంటే, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర సాంకేతిక, వైద్య విద్యలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో చాలా ఆలస్యంగా విద్యా సంస్థలు నెలకొల్పారు. ప్రైవేటు రంగంలో భారీ పరిశ్రమలు, అత్యధిక జీతాలు చెల్లించే రంగాలు కూడా ఏపీలో ఇంకా చెప్పుకోదగ్గస్థాయికి ఎదగలదు. ఆంధ్ర ప్రాంతం ప్రధానంగా వ్యవసాయాధారిత ప్రాంతం. ఈ రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఇతర టెక్నాలజీ కోర్సులు చదివిన విద్యార్థులు పీజీ చదువుల కోసం అమెరికా, కెనడా, ఐరోపా దేశాలు, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వెళ్లి స్థిరపడడం ఎక్కువ. ఈ నేపథ్యంలో ఏపీ రూ. 2,07,771 తలసరి ఆదాయం సాధించడం నిజంగా ప్రశంసనీయం. ఐటీ, ఇతర టెక్నాలజీ రంగాలు, గట్టి పునాదులున్న ఫార్మా రంగాల ద్వారా 21వ శతాబ్దపు నగరంగా రూపుదిద్దుకున్న గ్లోబల్ సిటీ హైదరాబాద్ అంతర్భాగం కావడం వల్ల తెలంగాణ దక్షిణాదిన తలసరి ఆదాయంలో అగ్రభాగాన నిలిచింది. తొమ్మిదేళ్ల క్రితం సొంత ప్రయాణం మళ్లీ ప్రారంభించిన ఏపీ తలసరి ఆదాయంలో మంచి ప్రగతి సాధించిందనే చెప్పవచ్చు. కాగా తలసరి ఆదాయంలో జాతీయ సగటు అయిన రూ. 1,50,007ను ఈ ఐదు దక్షిణాది రాష్ట్రాలు దాటి అందనంత ముందుకెళ్లడం ఈ ప్రాంతంలోని ఆర్థిక, సామాజిక, మౌలిక సదుపాయాల పునాదులకు అద్దంపడుతోంది. దక్షిణాదిన ఈ ఐదు రాష్ట్రాల్లో కర్ణాటక, తెలంగాణ మధ్య ఆర్థికాభివృద్ధికి సంబంధించి గట్టి పోటీ ఉందని కూడా ఆర్బీఐ గణాంకాలు సూచిస్తున్నాయి. అయితే, మిగిలిన మూడు రాష్ట్రాలూ ఈ రెండింటితో పోటీపడుతూ ముందుకు పరిగెడుతున్నాయి. మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ సహా ఈ ఐదు దక్షిణాది రాష్ట్రాలూ భారత ఆర్థిక ప్రగతికి గ్రోత్ ఇంజన్లుగా ఉపయోగపడుతున్నాయి.

# కలెక్టరు గారూ... కార్పొరేట్ కళాశాలల దందాను అరికట్టండి

గోపాలపట్నం, మే 8, ప్రభాతవార్త

తమ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు ఎంతకైనా ఆరాట పడతారన్న ఒకే ఒక్క అంశాన్ని ఆసరాగా చేసుకుంటున్న కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు బరితెగిస్తున్నారు. ఇంటర్మీడియెట్ బోర్డు నుంచి ఎటువంటి గుర్తింపును పొందకుండానే కళాశాలలు నిర్వహిస్తూ కోట్లాది రూపాయలను దండుకుంటున్నారు. ప్రకటనలతో ఊదరగొడుతూ, తల్లిదండ్రులను కవ్విస్తూ కొనసాగిస్తున్న కార్పొరేట్ కళాశాలల దందా మాఫియానే తలదన్నే రీతిలో కొనసాగుతుందన్న విమర్శలు వినవస్తున్నాయి.

### అకాడమీల పేరిట అరాచకాలు:

కొందరు కార్పొరేట్ ఇంటర్మీడియెట్ కళాశాలల యాజమాన్యాలు ఇంటర్మీడియెట్ బోర్డు నుంచి అనుమతులు తీసుకోకుండానే బ్రాంచీలను నిర్వహించేస్తుండడం గమనార్హం. దీనికి వారు దొడ్డిదారులు తొక్కుతున్నారు. అకాడమీ పేరుతో బ్యానర్లు పెడుతూ ఇంటర్మీడియెట్ తరగతులను నిర్వహించేస్తున్నారు. ఐకాన్, ఐపిఎల్, సూపర్ 60 ఇలా రకరకాల తరగతుల పేర్లతో లక్షల్లో ఫీజులను ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుంటున్న వీరు ఒక్కొక్క విద్యార్థి నుంచి లక్ష రూపాయలకు పైగా సంవత్సరానికి గాను ఫీజును దండుకుంటున్నారు. ఇంతా చేస్తే జాయిన్ అయిన వందలాది మంది విద్యార్థుల్లో పట్టుమని పదిమందికి కూడా ఫస్టు మార్కులు రాని కళాశాలలు ఎన్నో వున్నాయి. ఈ విషయం పక్కన పెడితే అసలు గుర్తింపే లేకుండా ఏవిధంగా కళాశాల నిర్వహిస్తున్నారన్న దానిపై జవాబు చెప్పే నాథుడే కరువయ్యాడు.

### చారిటీ ముసుగులో:

తమ దందాను కొనసాగించేందుకు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు సరికొత్త పంధాను అనుసరిస్తున్నారు. ఏదో తలకు మాసిన ఛారిటీ సంస్థతో ఒప్పందం చేసుకుని తద్వారా అకాడమీ అన్న బోర్డు మాటున తరగతులు నిర్వహించేస్తున్నారు. ఛారిటీ పేరుతో ప్రభుత్వం నుంచి అనేక రాయితీలు పొందుతూ రెండవ మార్గంలో కూడా అక్రమంగా ఆర్జించేస్తున్నారు. సదరు కార్పొరేట్ సంస్థలు అందించే ఫీజుల రిసీప్ట్‌లలో ఫలానా ఛారిటీ సంస్థ స్పాన్సర్ చేస్తున్నట్టుగా స్పష్టంగా పేర్కొంటున్న విషయం గమనార్హం. పబ్లిక్‌గా జరుగుతున్న ఈ మోసాలను అరికట్టాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడం వెనుక భారీ మొత్తాలు ముడుపులుగా చేతులు మారుతున్నాయని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

### ఒకే గుర్తింపుతో అనేక బ్రాంచీలు:

కార్పొరేట్ సంస్థలు ఇంటర్మీడియెట్ బోర్డు నుంచి ఒక ప్రాంగణానికి అనుమతి తీసుకుని పలు బ్రాంచీలు నిర్వహిస్తూ అవినీతికి పాల్పడుతున్నాయి. అనుమతి లేని ప్రాంగణంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను అనుమతి ద్వారా లభించిన కోడ్‌ను ఆధారంగా తీసుకుని పరీక్షలు రాయిస్తున్నారు. ప్రాంగణాలకు రకరకాల పేర్లను పెడుతూ డిమాండ్‌ను పెంచుతూ తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు ఫలానా ప్రాంగణం ప్రసిద్ధి చెందిందని ప్రచారం చేస్తూ వందల కోట్ల రూపాయలను ఆర్జించేస్తున్నారు. తీరా చూస్తే సదరు ప్రాంగణానికి సరైన గుర్తింపు కూడా వుండడం లేదు. ఈ వ్యవహారంపై కలెక్టరు వంటి ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సి వుంది. భూమిలో వేళ్ళూనికిపోయిన కార్పొరేట్ సంస్థలు చిన్నపాటి ప్రభుత్వోద్యోగులను నయానా, భయానా ఒప్పించేస్తూ తమ దందాకు రాజమార్గం వేసుకుంటున్నందున కలెక్టరు స్థాయి అధికారులే సరైన చర్యలు చేపట్టాల్సివుంది. ప్రభుత్వాధికారులు కొరడా ఝుళిపిస్తే కార్పొరేట్ యాజమాన్యాల అడ్డదారులకు చరమగీతం పాడడంతో పాటు పేద మధ్యతరగతి తల్లిదండ్రులకు వెసులుబాటు లభిస్తుంది. గతంలో ఇదే వ్యవహారంపై పలుమార్లు సదరు కార్పొరేట్ కంపెనీలతో మీటింగ్‌లు నిర్వహించి హెచ్చరించినప్పటికి పరిస్థితి యధా స్థితికే వస్తుంది. ఇప్పటికైనా నిర్దిష్ట నియమ నిబంధనలను అమలుచేసి విద్యా రంగంలో బరితెగింపు వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని వేలాదిమంది కోరుతున్నారు.

# విశాఖ-తిరుపతి రైలు రీషెడ్యూల్

జ్ఞానాపురం, మే 8, ప్రభాతవార్త

విశాఖపట్టణం నుంచి తిరుపతికి నడిచే ప్రత్యేక రైలు (08583) ఈనెల 8వ తేదీన విశాఖలో రాత్రి 07.10 గంటలకు బయలుదేరాల్సిఉంది. ఈ దారిలో పలు రైళ్ల ఇన్‌కమింగ్ లింక్‌లో ఏర్పడిన అవాంతరాల నేపద్యంలో ఈ రైలు అదేరోజు రాత్రి 9.15 గంటలకు బయలుదేరింది. ప్రయాణికులు ఈ మార్పును గుర్తించినప్పటికీ ఇబ్బందులు పడాల్సి వచ్చింది. సకాలంలో రైలు సమయాలు మార్పు విషయం తెలియకపోవడంతో సకాలంలోనే స్టేషన్‌కు వచ్చినప్పటికీ రాత్రి 9 గంటల వరకు వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తిరుపతికి భారీ రద్దీ నెలకొనడంతో సమయం పెరిగినప్పటికీ రద్దు కాలేదన్న ఆనందంతో ప్రయాణికులు రీషెడ్యూల్ కోసం తెలుసుకుని రాత్రి 9 గంటల వరకు వేచి చూశారు. రైల్వేశాఖ ఈ మార్పు సాంకేతిక కారణాలతో ఏర్పడటంతో ప్రయాణికులు సహాకరించాలని కోరుతున్నారు.

# జూ పార్కులో తెల్లపులి మృతి

ఆరిలోవ, మే 8, ప్రభాతవార్త

ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో సోమవారం కుమారి అనే తెల్లపులి (19) గత కొంతకాలంగా మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంతో బాధపడుతూ మృతిచెందినట్లు జూ అధికారులు ఒక ప్రకటణలో తెలిపారు. 2004లో జన్మించిన ఈ పులి 2007లో హైదరాబాద్‌లోని నెహ్రూ జంతు ప్రదర్శనశాల నుండి వైజాగ్ జూ పార్కుకు తీసుకువచ్చారు. 16 సంవత్సరాల జీవిత కాలంలో మొత్తం 9 తెల్లపులి పిల్లలకు జన్మనిచ్చింది.

# దివ్యాంగుల చదరంగం పోటీల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, మే 8, ప్రభాతవార్త



వికాస్ నగర్ ఆర్టీఐ స్టేడియంలో రెండు తెలుగు రాష్ట్రాల దివ్యాంగుల చదరంగం పోటీలు ముగిశాయి. ముఖ్య అతిధిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గౌరవ అతిధిగా బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి సర్టిఫికేట్స్, మెడల్స్, నగదు బహుమతులు ప్రధానం చేశారు. చెవుడు, మూగ, అంధ మూడు విభాగాల్లో మొదటి స్దానంలో గెలుపొందిన టీంకి 40వేల చొప్పున లక్షా 20వేల నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా అతిధులు మాట్లాడుతూ ఏబీసీ ట్రస్ట్ అధినేత డాక్టర్ స్వరూప్, ఏఎన్నాఆర్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 2 వందల మంది దివ్యాంగ చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారని, అంగవైకల్యం ప్రతిభకు ఏ మాత్రం అడ్డంకం కాదని నిరూపించారని అన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ స్ధాయి దివ్యాంగుల చెస్ విజేత నవీన్, జాతీయ కార్యదర్శి యేసు రాజు, రాహూల్, రంజిత్, అమ్మ బ్లడ్ బ్యాంక్ వినోద్‌బాలు, కొరియోగ్రాఫర్ డైరక్టర్ వెంకట్, చిలకర్ర వెంకటరమణ, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్ధాయి కబడ్డీ పోటీల గోడపత్రిక ఆవిష్కరణ



గాజువాక, మే 8, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ దుర్గమాంభ అమ్మవారి పండగ మహోత్సవం సందర్బంగా సీతానగరం గ్రామంలో ఎస్ఆర్‌వైఎస్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16, 17, 18 తేదీలలో జరగబోవు జిల్లా స్దాయి కబడీ పోటీల గోడపత్రికను గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. సభాధ్యక్షులుగా ఏపీ సివిల్ సప్లయి డైరక్టర్ మొల్లి చిన్నయాదవ్ నిర్వహించారు. ఈ సందర్బంగా నాగిరెడ్డి మాట్లాడుతూ సీతానగర గ్రామం కబడీకి పుట్టినిల్లు వంటిదని ప్రసంసించారు. అలాగే గత 40ఏళ్లగా ఎస్ఆర్‌వైఎస్ఎస్ ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో ఎన్నో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, బిజెపి గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, కార్పొరేటర్ ఉరుకూటి చందు, నాయకులు నక్క వెంకటరమణ, పల్లా రమణ, అనిపెద్ది మసేనురావు, అచ్చిలనాయుడు, నమ్మి అప్పారావు, నంబారు పైడయ్య, ఆర్గనైజింగ్ కమిటీ మొల్లి నూకరాజు, పుర్రా పెంటారావు, నక్కా గంగరాజు, మొల్లి సన్ని, నమ్మి శ్రీను, మొల్లి అప్పలరాజు, నంబారు సింహాద్రి, మొల్లి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# నోమో ఫోబియాపై వినియోగదారుల అధ్యయనం

విశాఖపట్నం, మే 8,ప్రభాతవార్త

ప్రపంచ స్థాయి స్మార్ట్-ఉపకరణం బ్రాండు అయిన ఒప్పో, విశ్లేషణా సంస్థ అయిన కౌంటర్‌పాయింట్ సమన్వయంతో బ్యాటరీ ఉత్కంఠగా అనిపించే నోమోఫోబియోపై ఒక వినియోగదారు అధ్యయనంను విడుదల చేసింది. ఇ ండియాలో ప్రతి నలుగురిలో ముగ్గురు వ్యక్తులు తమ స్మార్ట్‌ఫోన్ నుండి తాము విడిపోతామేమో అనే భయం అయిన నోమోఫోబియా కలిగి ఉన్నట్టుగా ఈ నివేదిక ఎత్తిచూపింది. నోమోఫోబియా అనే శీర్షిక గల నివేదిక:లో బ్యాటరీ ఉత్కంఠ వినియాగదారు అధ్యనము-ఈ ఫోబియా కలగడానికి, అయిపోతున్న బ్యాటరీలు ఎలా ప్రధానకారకాంశాలు అవుతున్నాయో అర్థం చేసుకోవడానికి ఇది వినియోగదారుల మనోభావాలను పరిశోధించిది. ఈ నివేదికపై వ్యాఖ్యానిస్తూ, ఒప్పో ఇండియా, సిఎంఒ దమ్యంత్‌సింగ్ ఖనోరియా ఇలా అన్నారు. ఒప్పో తన టెక్నాలజీ విన్నూత్నతపై తనకు తాను గర్విస్తోంది. మరియు వినియోగదారు అవసరాలను అర్థం చేసుకోవడానికి మేము స్థిరంగా అధ్యయనాలపై ఆధారపగదాము,. ప్రపంచానికి చిరస్థాయి అయిన విలువ, దయాగుణాన్ని తీసుకువచ్చే ఉత్పత్తులను, అనుభవాలను సృష్టించడం మా ధ్యేమ. ఈ అధ్యయనం నోమోఫోబియా యొక్క సూక్ష్మ అంశాలపట్ల అమూల్యమైన గ్రాహత్యలను అందిస్తోంది. ఇలా పేర్కొనబడిన అవసరాలు, ఆందోళనలనుప్రస్తావించే పరిష్కారాలను అందించడానికి అది ఒప్పోకు సహాయపడుతుంది.కనుగొన్న ఇతర అంశాలలో ఇవి ఉన్నాయి. 65శాతం మంది స్మార్ట్‌ఫోన్ వాడుకదాఉలు తమ బ్యాలరీ ఖాళీ ఇయినప్పుడు చింత'ఉత్కరంఠ, విడిపోయిన భావన, నిస్సహాయత, తప్పిపోతున్నామనే భయం, భీతి, అసురక్షతవంటి భావోద్వేగ అసౌకర్యాన్ని అనుభవిస్తున్నారు. 42 శాతం మంది రెసా ్పండెంట్లు తమ స్మార్ట్ ఫోన్‌ని షోషల్ మీడియా అగ్రస్థానంగా అత్యధికంగావినోదం కోసం ఉపయోగిస్తున్నారు. బ్యాటరీని సంరక్షించుకోవడానికి 65శాతం మంది వాడుకదారులను ఫోన్‌వాడకాన్ని త్యాగాన్ని చేస్తుండగా 82 శాతం మంది సోషల్ మీడియా వాడకాన్ని పరిమితం చేసుకుంటున్నారు.

# 140 కేజీల గంజాయితో పాటు - వాహనం సీజ్



మాకవరపాలెం మే 8 ప్రభాతవార్త

గంజాయి అక్రమం రవాణా చేస్తున్న కారుతో పాటు ముగ్గురు వ్యక్తులను అరస్టు చేసినట్లు ఎస్సై పి.రామకృష్ణారావు తెలిపారు. ఈమేరకు సోమవారం ఎస్సై స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ప్రకారం మండలంలో 140 కేజీల గంజాయిని కారులో తరలిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు మాటుకాసి పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. కారులో అక్రమ గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి నుంచి రూ,15వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమ రవాణాకు ఉపయోగించిన కారు సీజ్‌చేసి ముగ్గని అరస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం

గొలుగొండ మే 8, ప్రభాతవార్త



జిల్లా గ్రంథాలయ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరం గొలుగొండ గ్రందాలయంలో సోమవారం ప్రారంభించారు. మండల కేంద్రానికి అనుకోని ఉన్న గ్రామాల విధ్యార్ధులు సమీకరించి అధికారి రాజుబాబు వక్తలచే ప్రారంభింపచేసారు. ఈ శిబిరంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రుత్తల రామకృష్ణ మాట్లాడుతూ వేసవిలో ఇంటు వంటి శిబిరాలు విధ్యార్ధులకు ఏంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అలాగే పుస్తక పఠనం, క్విజ్, వివిధ రకాలైన కధలు,కధనాలు నేర్పించి గ్రూపులుగా వాటిపై చర్చించే అవకాశం ఉంటుదన్నారు. అనంతరం ఎస్ఐ నారాయణరావు మాట్లాడుతూ వేసివిలో పిల్లలు బైటతిరగకుండా ఉండేదు,వచ్చేఏడాది విధ్యాకు ఉపయోగంగా ఉంటుదన్నారు. వివిద గ్రామల నుండి వస్తున్న పిల్లల మద్య స్నేహాభావం పెంపోందుతదన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, 38 మంది విధ్యార్ధులు పాల్గోన్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SUDIPTA DUTTA D/O SUSANTA KUMAR DUTTA BORN ON 01/01/1981 AND RESIDING AT 12-41-2, ABDUL KALAM STREET, BC ROAD, GAJUWAKA, VISAKHA PATNAM, HAVE CHANGED MY NAME TO SAMAIRA AHMED VIDE AFFIDAVIT DATED 03/05/2023 AT VISAKHAPATNAM.

(Ro.No.5635)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## మునగపాకలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం




విశాఖపట్నం,మే 8 ప్రభాతవార్త

గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మునగపాక మండలం మునగపాక సచివాలయం - 1,2 పరిధిలో శాసనసభ్యులు యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ), రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేటి ప్రసాద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడప గడపకి తిరుగుతూ జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరిస్తూ ప్రజలను అర్హత ఉండి ఇళ్ల స్థలాలు గాని ఇళ్ల స్కీమ్ గాని సంక్షేమ పథకాలు గాని రాలేదా అని అడిగి తెలుసుకుని రాలేదు అన్నవారికి తక్షణమే వారికి ఆ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని ప్రభుత్వాధికారులను ఆదేశించారు. ఈ సమయంలో దాక్షారపు వరలక్ష్మి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉండి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తేజ రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. మునగపాక ఎస్సీ కాలనీ వాసులు కోరిక మేర రాములవారి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే, తేజ వారి సొంత నిధులు రూ.5 లక్షలు విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆర్బీకే సేవలపై రైతులకు అవగాహన కల్పించండి

### జిల్లా ప్రత్యేకాధికారి ఎపిఐఐ సిఎం డి.ప్రవీణ్ కుమార్

పాడేరు మే8,ప్రభాతవార్త



రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలపై గిరిజన రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా ప్రత్యేకాధికారి, ఎపిఐఐసిఎం డి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం పాడేరు మండలంలో పర్యటించి మినుములూరు గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న సేవలు, సచివాలయం ద్వారా అందిస్తున్న పౌర సేవలను పారదర్శకంగా అందించాలన్నారు. గ్రామ సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలపై ఆరా తీసారు. సచివాలయం సబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. పిహెచ్‌సిలో గర్భవతులకు ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పరీక్షలను పరిశీలించారు. మండలంలో ఎంత మంది తల్లులున్నారని అడిగి తెలుసుకున్నారు. గర్భవతులకు ప్రతీ నెలా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. నూరు శాతం ఆసుపత్రి ప్రసవాలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడి ఏపిఓ వి.అభిషేక్, వెలుగు ఎపిడి వి.మురళి, జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, పి.హెచ్.సి. వైద్యాధికారి డా.ప్రవీణ్, పాడేరు తహశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో రోడ్లను తవ్వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నర్సీపట్నం, మే 8, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీలో 27వ వార్డులో ఇంటింటికి కుళాయిల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లను తవ్వేసి డ్రైనేజీలు మూసివేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని 27వ వార్డు మాజీ కౌన్సిలర్ పైల గోవిందు, 24వ వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నం ఆర్డీవో హెచ్ఐవి. జయరాంకు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీ 24వ, 27వ వార్డులో ఇంటింటికి కుళాయిలు చేస్తున్నామంటూ కొత్తగా వేసిన సిమెంట్ రోడ్లను ఇష్టానుసారంగా గోతులు తీసి రోడ్డును తవ్వి వదిలేశారని, దీని వలన లక్షల ప్రభుత్వ ధనం వృధా చేశారన్నారు. ఆ తవ్విన సిమెంట్ రోడ్లను మరమ్మత్తులు చేయకుండా అలాగే వదిలేశారన్నారు. నెలలు గడుస్తున్నా పట్టించుకునే వారు లేరన్నారు. డ్రైనేజీలు మూసుకుపోయి మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తుందని, దీని వల్ల దోమలు బెడద ఎక్కువైందన్నారు. ఎటువంటి మున్సిపాలిటీ రూల్స్ పాటించకుండా పనులు చేపట్టారన్నారు. అంతేకాకుండా రాత్రుల సమయంలో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, వర్షం వస్తున్నప్పుడు నీరు మొత్తం రోడ్లపైకి వస్తుందని, దీని వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేక అనారోగాలకు గురవుతున్నారన్నారు. మున్సిపాలిటీలో అన్ని వార్డుల పరిస్థితి ఇలాగే ఉందన్నారు. కావున తీసిన గోతులను పూర్తిగా పూడ్చి డ్రైనేజీలను మరలా పునఃనిర్మాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 30 అడుగులకు రోడ్డు విస్తరణ చేయాలి



నర్సీపట్నం, మే 8, ప్రభాతవార్త

నర్సీపట్నం శ్రీవెంకటేశ్వరస్వామి గుడి నుంచి తురకబడి మీదుగా కొత్తవీధి పోవు రోడ్డు 40 అడుగుల నుండి 30 అడుగులకు రోడ్డు విస్తరణ చేయాలంటూ స్థానికులు పలువురు సోమవారం మున్సిపల్ కమిషనర్ కనకారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ రోడ్డు విస్తరణ వల్ల 5,6,8,9 వార్డు ప్రజలు తీవ్రంగా నష్టపోతామన్నారు. 40 అడుగుల రోడ్డు విస్తరణ చేపడితే తాము నివసించడానికి కనీసం ఇళ్లు ఉండకుండా పోతాయన్నారు. అలాగే పలు షాపులు నేలమట్టం అవుతాయన్నారు. కావున ఈ రోడ్డు విస్తరణ 40 అడుగుల నుండి 30 అడుగులకు మాత్రమే చేపట్టాలని కోరారు.

## 1630 ఇళ్లు పూర్తి : నర్సీపట్నం హౌసింగ్ డీఈ



నర్సీపట్నం, మే 8, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలో జగనన్న గృహాలు అధిక శాతం నిర్మాణంలో ఉన్నాయని హౌసింగ్ బోర్డ్ డీఈ ఫణి తెలిపారు. 161 అవుట్లలో సుమారు 8945 గృహాలు మంజూరు చేయగా వాటిలో 4230 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. 1630 ఇళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. జగనన్న గృహాలకు డోర్లు, కిటికీలు, పెయింట్లు, ఎలక్ట్రికల్ సామాగ్రితో సహా అన్ని సమకూరుస్తున్నామన్నారు. జూన్ నెలాఖరులోగా గృహ నిర్మాణాలు మొదలు పెట్టాలన్నారు.

## సీనియర్ టిడిపి నాయకులు శ్రీమంతుల నాగేశ్వరరావు మృతి


కూనవరం, మే 8, ప్రభాతవార్త



సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కూనవరం మండల మాజీ టిడిపి అధ్యక్షులు శ్రీమంతుల నాగేశ్వరరావు (83) సోమవారం మృతి చెందారు. అనారోగ్యం కారణంగా హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని మండలంలోని పల్లూరు గ్రామానికి తీసుకురావడం జరిగింది. ఆయన మృతి చెందారన్న వార్త వివిధ రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు సందర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. మండలంలోని రాజకీయ పార్టీల నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి ప్రగాఢసంతాపాన్ని వ్యక్తం చేశారు. మండల తెలుగుదేశం నాయకులు ఎడవల్లి భాస్కరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు సోడి రామయ్య, మాజీ ఎంపీపీ పాడియం అప్పారావు, తదితరులు మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం రోజున అంత్యక్రియలు జరగనున్నట్లు బంధువులు తెలిపారు.

## మండల కేంద్రంలో నాగ జర్రి పాము హల్‌చల్


ముంచంగిపుట్టు, మే 8, ప్రభాతవార్త



మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం నాగ జర్రి పాము హల్ చల్ చేసింది. అంబేద్కర్ పార్క్ సమీపంలో దుకాణంలోకి సుమారు పది అడుగుల పొడుగు ఉన్న విష సర్పం లోపలకు ప్రవేశించింది. షాపులోకి పాము వెళ్లడాన్ని స్థానికులు గమనించారు. షాపులోనికి ప్రవేశించిన పామును సుమారు గంటపాటు శ్రమించి హతమార్చారు. పార్కు సమీపంలో చెరువు పరిసరాల్లో పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరగడంతో విష సర్పాలు తరచూ జనజీవన స్రవంతిలోకి ప్రవేశిస్తున్నాయి. దుకాణాలు, ఇళ్లలోకి చొరబడుతున్నాయి. అలాగే విష సర్పాలు తరచూ స్థానికుల కంటపడటం వలన స్థానికులు భయాందోళనకు గురి అవుతున్నారు. మండల కేంద్రంలో పిచ్చి మొక్కలతో పాటు పారిశుద్ధ్య మెరుగుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆరోగ్య సూత్రాలు

నక్కపల్లి, మే 8, ప్రభాతవార్త



మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వారి ఆరోగ్యాల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంపై అటు అంగన్వాడీ టీచర్లకు ఇటు తల్లులకు అవగాహన కల్పించారు. 104 వైద్యులు చందనపాలెంతోపాటు ఉప్పల్ అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. పౌష్టికరమైన ఆహారం అందజేస్తే ఆరోగ్యవంతులుగా చిన్నారులు ఉంటారని వారికి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఇస్తున్న పౌష్టికాహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చందనాడ పరిసర అంగన్వాడీ కేంద్రాలు కార్యకర్తలు దుర్గారాణి, జయ, వరలక్ష్మితో పాటు పలువురు 104 వైద్యులకు చిన్నారుల గ్రోత్‌కు సంబంధించి వివరాలను తెలియజేశారు. గుడిచర్ల వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఎస్ఎస్‌సీ విజేతలకు అభినందన కార్యక్రమం

చోడవరం, మే 8, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్కవరం నందు ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 500 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులు పాఠశాల కమిటీ చైర్మన్ కర్రి సింహాచలం నాయుడు, ప్రధానోపాధ్యాయులు. జి.జె. సుందర్‌సింగ్ ఆధ్వర్యంలో 11 మంది విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు కె.అప్పన్న, కె.త్రినాధరావు, కె.వి.బి. శంకర్, డి.వి.ఎస్.మహేష్, పి.కొండలరావు, పిడి ఎస్.అప్పలనాయుడు, పి.పార్వతి, వి.నాగమణి పాల్గొని విద్యార్థులను అభినందించి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత ఫలితాలు ఇంటర్ మీడియట్, పాలిటెక్నిక్ ఏపిఆర్‌జెసిలలో సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, మంచి భవిష్యత్తు పొందాలని తెలిపారు. పాఠశాల ఫస్ట్ సాధించిన ఎస్.లతాకర్‌ను పిసి కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు బహుమతులు ఇచ్చి స్వీట్స్ తినిపించారు. మిగిలిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులు స్వీట్స్ తినిపించారు. ప్రధానోపాధ్యాయులు జిజె సుందర్ సింగ్ మాట్లాడుతూ మొత్తం 61 మంది హాజరు కాగా 48 మంది విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఈ విద్యార్థులందరికీ గ్రామ సర్పంచ్ ఎస్.దేముడమ్మ, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.వెంకటరమణ, బి.సింహాచల నాయుడు, పెద్దలు ఎస్.శ్రీను, ఎన్.సూర్యనారాయణ పాఠశాల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా విజ్ఞాన వేసవి శిబిరం ప్రారంభం



నక్కపల్లి, మే 8, ప్రభాతవార్త

మండలంలో చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేసవి శిబిరాన్ని తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు సరస్వతీ దేవి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా వేసవి శిబిరం ఆవశ్యకతను విద్యార్థుల కు తెలియజేశారు. జూన్ 11 వరకూ ఈ శిబిరానికి వచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శన, పుస్తక పఠనం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచారు. స్థానిక హైస్కూల్ సోషల్ ఉపాధ్యాయురాలు వి.శ్రీదేవి, ఉపాధ్యాయుడు జి.అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఆవరణలో జనార్దన్‌తో పాటు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, కమిటీ చైర్మన్ అప్పల రాజు, ఉపాధ్యాయులు వి.శ్రీదేవి, జి.అప్పారావు కలిసి పర్యావరణహితాన్ని కోరుతూ మొక్కలు నాటారు.

## హాకీ క్రీడాకారులను అభినందించిన వైకాపా నేత వీసం




నక్కపల్లి, మే 8 ప్రభాతవార్త

నక్కపల్లి బలిరెడ్డి సత్యవతి హాకీ క్రీడా మైదానంలో రాష్ట్రకాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ సీఎం కప్ హాకీ విజేతలను అభినందించారు. సోమవారం ఎంపిపి ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఉమ్మడి జిల్లా డిఎస్‌డిఓ నగిరెడ్డి సూర్యారావు సమక్షంలో రామకృష్ణ నక్కపల్లికి హాకీ క్రీడాకారులు మంచి గుర్తింపు తెచ్చారంటూ అభినందించారు. తిరుపతిలో ఈ నెల 1 నుండి 5వరకు జరిగిన ఏపీ సీఎం కప్ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలో ఉమ్మడి విశాఖ జిల్లా బాలురు విభాగంలో ద్వితీయ స్థానం బాలికల విభాగంలో తృతీయ స్థానం సాధించిన సందర్భంగా బిఎస్ హాకీ క్రీడాకారులను సత్కరించారు. ఈ సందర్భంగా సూర్యారావు, వీసం రామకృష్ణ మాట్లాడుతూ క్రీడాకారులు హాకీలో రాణించి వాళ్ళ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగడానికి పునాదులు వేసుకోవాలని భవిష్యత్తులో మీరంతా జూనియర్ ఇండియా పోటీలో అర్హత సాదించా లని ఆకాక్షించారు. బిఎస్ హాకీ క్లబ్ క్రీడాకారులకు మంచి తర్ఫీదు ఇచ్చిన డిఎస్ఎ కోచ్ రాంబాబు లాంటివారు ఉంటే క్రీడాకారులకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను హాకీ క్లబ్ నుండి మంచి క్రీడాకారులను అందిస్తున్న సూరిబాబు, కొల్నాటి తాతాజీలను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. క్రీడాకారులను స్కూల్ చైర్మన్ కర్రీ పద్మ, పిడి కుందూరు రాజు, క్లబ్ అధ్యక్షులు చిన్న అప్పారావు, రామచంద్రరావు, నానాజీ, ప్రసాద్, రంజిత్, ఎల్లెటి సత్యనారాయణలు క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండలానికి పేరు తెచ్చావ్...సంతోషంగా ఉంది...

### విద్యార్థిని అభినందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు...

నక్కపల్లి, మే 8, ప్రభాతవార్త



పదో తరగతి పరీక్షలలో 580/600 మార్కులు సాధించి మండలంలోని మొదటి స్థానం సాధించిన డొంకడ గ్రామానికి చెందిన పేద విద్యార్థి నార్ని వెంకట దుర్గ తండ్రి రామకృష్ణలను మండల పరిషత్ అధ్యక్షులు ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ చెందిన కొండలరావు ఎండిఓ దెందుకూరి సీతారామ రాజు ఏపీవో ఈశ్వరరావు, గోడిచర్ల స్కూల్ కమిటి చైర్మన్ రాజులు కలసి దుశ్శాలువాతో సత్కరించి దీవెనలు అందజేశారు. గోడిచర్ల జెడ్పీ హైస్కూల్‌లో చదువుకున్న దుర్గ మండలానికి మంచి పేరు తీసుకురావడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలకే వన్నె తెచ్చారని నానాజీ అభిప్రాయపడ్డారు. వీరితోపాటు నక్కపల్లి బాలికల హై స్కూల్ జానకయ్యపేట, వేంపాడు తోపాటు పలు పాఠశాలలో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను ఉపాధ్యాయులను సత్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పేద విద్యార్థులు అయినప్పటికీ ముఖ్యమంత్రి విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత ఈ ఫలితాలు బట్టి అర్థమవుతుందని నానాజీ అన్నారు. మండలంలో పేద విద్యార్థులకు అండగా ఉంటామని ఎంపీపీ, ఎండిఓ, నానాజీలు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులను అభినందించారు.

## పలు సమస్యలపై స్పందనలో వినతి

నక్కపల్లి, మే 8, ప్రభాతవార్త



నక్కపల్లి మేజర్ పంచాయితీ పరిధిలో ఉన్న జగనన్న లేఔట్ ఒకట్లో గృహ నిర్మాణదారులు రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారని, బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఇదే కాకుండా నక్కపల్లి సర్వే నెంబర్ 237లో (22 ఏ) రికార్డులో ఉన్న ప్రకారం ఎండోమెంట్ రికార్డుల నుంచి గ్రామ కంఠంలో ఉన్న భూమికి సంబంధించి సరిచేసి గ్రామస్తులకు గ్రామ కంఠం ఆధారంగా న్యాయం చేయాలని, నక్కపల్లి స్మశాన వాటిక అభివృద్ధిలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయకుమారి, మాజీ ఉపసర్పంచ్ దేశెట్టి గంగా నాగేశ్వరరావు, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబులు కలసి వేరువేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తెలియజేస్తామని జెసి తెలియజేశారని చెప్పారు. చెప్పిన విషయాలను క్షుణ్ణంగా వినడం ఎంతో సంతోషం కలిగించిందని, సమస్య పరిష్కారం అవుతుందని నమ్మకం కలిగిందని నానాజీ ఆనందం వ్యక్తం చేశారు.

## వినోద్ రాజును ఫోన్లో పరామర్శించిన మాజీ మంత్రి గంటా

ఎస్.రాయవరం, మే 8, ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర నాయకులు ఎస్.రాయవరం మాజీ ఎంపీపీ వి.వినోద్ రాజు కుటుంబాన్ని రాష్ట్ర మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఫోన్లో సోమవారం పరామర్శించారు. నాలుగు రోజుల క్రితం వినోదరాజు తల్లి అరుణమ్మ మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసినదే. ఈ విషయం తెలుసుకున్న గంటా శ్రీనివాసరావు వినోద్ రాజుకు ఫోన్ చేసి సంతాపం తెలియజేస్తూ పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. వినోద్ రాజు, నవీన్ రాజులకు ధైర్యం చెప్పారు.

## వివిధ అంశాలపై పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం

### గంజాయికి ప్రత్యామ్నాయ పంటలను రైతులకు అందించడానికి ప్రణాళిక తయారు చేయండి : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



గూడెంకొత్తవీధి, మే 8, ప్రభాతవార్త

మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సోమవారం ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో అభివృద్ధి, నూతన గృహాల నిర్మాణం, గ్రావిటీ, విత్తనాల పంపిణీ వంటి అనేక అంశాల గురించి చర్చించి వేగవంతంగా పూర్తి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అన్ని అంశాలపై అధికారులు చొరవ చూపి జరుగుతున్న పనులను పరిశీలించాలని తెలిపారు. గతంలో మాదిరిగానే ఆపరేషన్ పరివర్తనలో భాగంగా గంజాయి పంట నిర్మూలనకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు మారుమూల ప్రాంత రైతులకు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. అలాగే నూతన గృహాల నిర్మాణం ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని హౌసింగ్ అధికారులకు తెలిపారు. మండలంలో అన్ని శాఖల అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించి మండల అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీఓ చల్లంగి రాంప్రసాద్, మండల ఇన్‌చార్జ్ హౌసింగ్ ఏఈ ముక్కలి వినయ్, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, ఒక లక్ష్యం ఉంటే ఉన్నత స్థాయికి చేరుకోగలం: అయినంపూడి




నక్కపల్లి, మే 8, ప్రభాతవార్త

విద్యార్థులు మొదటినుంచి తల్లిదండ్రులు చూపించిన మార్గంలో నడుస్తూ వారిని గౌరవిస్తూ క్రమశిక్షణ పట్టుదలతో ఒక లక్ష్యాన్ని చేరు కోవాలని సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అనడానికి నిదర్శనం ఈ ఫలితాలేనని డిసిఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు అయినంపూడి మనీ రాజు అన్నారు. సోమవారం వేంపాడులో ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రు లను అభినందించిన కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 561, 553, 551, 543, 535... ఇలా 500 మార్కులు దాటిన 10 మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులకు గ్రామ పెద్దలు అయినంపూడి మణిరాజు చేతులమీదుగా సత్కరించి వారికి మెమొంటో, పూలమొక్కలు, బహుమతులు మిఠాయిలు అందజేశారు. ఆ సందర్భంగా మణిరాజు మాట్లాడుతూ మేంపాడు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారని సంతోషం చేశారు. గ్రామ ఉపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులు కృషితో మంచి ఫలితాలు రావడమే కాకుండా, ప్రధానమంత్రి మోడల్ స్కూల్కు ఎంపిక కావడం మరింతగా గ్రామస్తులు గౌరవాన్ని పెంచారని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభను, తెలివితేటలను పూర్తిగా క్రమశిక్షణతో సద్వినియోగం చేసుకున్నవారే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుతారని అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరించడంతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేస్తూ ఆనంద భాష్పాలను విడిచారు. పాఠశాల పరంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బందిని మణిరాజు అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని, భవిష్యత్తులో ఒక ప్రణాళిక ప్రకారం చదువుకొని కోరుకున్న రంగంలో స్థిరపడడానికి సహాయపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఏడిద సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మారుమూల ప్రాంతాల అభివృద్ధితో గిరిజనుల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమే -గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి




గూడెంకొత్తవీధి, మే 8, ప్రభాతవార్త

గిరిజనుల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. జీకేవీధి మండలం లక్కవరపుపేట గ్రామ సచివాలయం పరిధిలో సురవరం, కొత్తవలస, లక్కవరపుపేట, బోయపాలెం, కొత్తపాలెం, కె.కోడిసింగి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు పర్యటిస్తూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ సుమారు 240 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గిరిజనుల పక్షాన్న నిలుస్తోందని ప్రతి అంశంలోనూ గిరిజనులకు మేలు జరిగే విధంగానే నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటివరకూ ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సాయం పొందని ప్రతి కుటుంబానికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల రూపంలో ఆర్థిక వెసులుబాటును కల్పిస్తుందని తెలిపారు. ఒక్కొక్క కుటుంబంలో ముగ్గురు నుంచి నలుగురు వరకు సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సాయం పొందుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాల రూపంలో అందుతున్న ఆర్థిక సాయంతో గిరిజనుల ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తున్నారని పేర్కొన్నారు. అందుకే తాను పర్యటించిన ప్రతిచోటా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తాము మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యతలు తీసుకుంటామని ప్రజల స్వయంగా చెబుతున్నారని ఆమె అన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ వైస్ ఎంపీపీ లోతా దేముడు, మండల ఇన్‌ఛార్జి పోతురాజు క్రిష్ణ మూర్తి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సరస్వతి, సత్యనారాయణ, సర్పంచ్‌లు వీరేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు గిరి ప్రసాద్, గంగాధర్ నాయకులు అంజి, రమేష్, మత్స్య రాజు, శ్రీరాములు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక సామాగ్రి పంపిణీ చేసిన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి, మే 8, ప్రభాతవార్త



మండలంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల కేంద్ర పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జగనన్న విద్యాకానుక సామగ్రిని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పై అధికారుల ప్రణాళికల మేర ఉపాధ్యాయులందరూ పనిచేయాలని, ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన సూచనల మేరకు తూచా తప్పకుండా విధులు నిర్వర్తించాలని అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉపాధ్యాయులకు పాల్గొన్నారు.

## గృహ లబ్ధిదారులు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### నూతన గృహ నిర్మాణాలను పరిశీలించిన జీకేవీధి మండల ఇన్‌చార్జ్ హౌసింగ్ ఏఈ ముక్కలి వినయ్




గూడెంకొత్తవీధి, మే 8, ప్రభాతవార్త

మండలంలోని గృహ లబ్ధిదారులందరూ వేగవంతంగా నిర్మాణం పూర్తి చేయాలని జీకేవీధి మండల ఇన్‌చార్జ్ హౌసింగ్ ఏఈ ముక్కలి వినయ్ అన్నారు. సోమవారం గూడెం పాతవీధి గ్రామంలో నూతన గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ లబ్ధిదారులకు ఏ స్థాయిలో నిర్మాణం జరిగితే ఎంత నగదు మంజూరవుతుందో బిల్లుల మంజూరుపై అవగాహన కల్పించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల పని దినాలు కల్పిస్తూ ఇళ్ల నిర్మాణ స్థాయిల వారీగా నగదు జమ చేయబడుతుందని అలాగే వెలుగు పథకం ద్వారా రూ.35వేలు (ఎస్‌హెచ్‌జి) ద్వారా అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని గృహ లబ్ధిదారులందరూ వినియోగించుకుని చాకచక్యంగా నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి

### జాయింట్ కలెక్టర్ జాహ్నవికి వినతిపత్రం అందజేస్తున్న ఎపియూడబ్ల్యూజే జిల్లా నాయకులు


అనకాపల్లి, మే 8, ప్రభాతవార్త



ఎపియూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్రిడేషన్ నిబంధనలు సవరించి, వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్‌లు ఇవ్వాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ జాహ్నవికి ఎపియూబ్ల్యూజే జిల్లా నాయకులు వినతి పత్రం అందజేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఎపి యూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రాంబాబు, జిల్లా అధ్యక్షులు సి.హెచ్. బి.ఎల్.స్వామి సూచనలు మేరకు సోమవారం జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఎపియూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి పి.జోగినాయుడు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కె.చంద్రరావు తదితరులు మాట్లాడుతూ కొన్ని అసంబద్ధ నిబంధనలు ప్రకారమైతే అక్రిడేషన్లు భారీగా కోత పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల నిబంధనలు సవరించి వర్కింగ్ జర్నలిస్టులందరికీ గతంలో మాదిరిగా వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్‌లు ఇవ్వాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపియూడబ్ల్యూజే అనుబంధ అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వై.వి.రమణాజీ, పరవాడ ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు లోకేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం

ఆనందపురం, మే 8, ప్రభాతవార్త



ఆనందపురం శాఖ గ్రంథాలయం నందు సోమవారం ఉదయం 8గం.కు విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అధికారి ఆదేశాల ప్రకారం వేసవి విజ్ఞాన శిబిరంను ఘనంగా ప్రారంభించారు ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి నాయకులు చందక సూరిబాబు, ఆనందపురం ఎంపీటీసీ రెడ్డి బాబు, విద్య కమిటీ చైర్మన్ చందక అప్పలనాయుడు, పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అతిథులు బాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజు ఈ వ్యాసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొని చదివే అలవాటును పెంపొందించు కోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు కొట్టాడా సత్యమూర్తి ఆర్థిక సహాయంతో మిఠాయిలు పంపిణీ చేశారు మ్యాజిక్ బస్సు ఆర్గనైజర్ రమణ ఆధ్వర్యంలో బాల బాలికలకు కొన్ని ఈవెంట్స్ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బివిఎస్ అప్పారావు, సచివాలయ సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది, బాలబాలికలు పాల్గొన్నారు.

# స్వర్ణ దేవాలయం వద్ద మళ్లీ పేలుడు..




## గంటల వ్యవధిలో రెండో ఘటన

**అమృత్‌సర్, మే 8:** పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో స్వర్ణ దేవాలయం సమీపంలో మరోసారి బాంబు పేలుడు తీవ్ర కలకలం సృష్టించింది. స్వర్ణ దేవాలయానికి వెళ్లే మార్గంలోని దర్బార్ సాహిబ్ వద్ద సోమవారం ఉదయం ఈ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం ఆధారాలు సేకరిస్తోంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదని పోలీసులు తెలిపారు. పేలుడు ఎలా జరిగిందన్న దానిపై స్పష్టత లేదు. కాగా స్వర్ణ దేవాలయం సమీపంలో పేలుడు సంభవించడం గంటల వ్యవధిలో ఇది రెండోసారి కావడం విశేషం. గత శనివారం రాత్రి కూడా ఇదే దర్బార్ సాహిబ్ వద్ద పేలుడు సంభవించి కొందరు గాయపడ్డారు. కొన్ని భవనాలు, పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. వరుస పేలుడు ఘటనలతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు స్వర్ణ దేవాలయంలో బాంబు పేలుడు జరిగిందంటూ ఆదివారం నుంచి వార్తలు రాగా, వాటిని పోలీసులు ఖండించారు. అక్కడికి సమీపంలో ఓ హోటల్ వద్ద ఈ పేలుళ్లు జరిగాయని, వాటిపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ఎంపి, ఎమ్మెల్యేలపై ఐదువేలకు పైగా పెండింగ్‌కేసులు

## విచారణ త్వరగా పూర్తి చేయాలని హైకోర్టులు, కేంద్రానికి సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ, మే 8: ఎంపిలు, ఎమ్మెల్యేలపై పెండింగ్‌లో ఉన్న కేసులన్నింటినీ విచారణ సత్వరమే పూర్తిచేయాలని రోజువారి విచారణ వివరాల నివేదికలు ఇవ్వాలని సుప్రీం కోర్టు రాష్ట్రాల హైకోర్టులను ఆదేశించింది. ఇప్పటివరకూ 5097 కేసులు ఎంపిలు, ఎమ్మెల్యేలపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నట్లు సుప్రీం వెల్లడించింది. వీరిలో 44 శాతం లోక్‌సభ ఎంపిలు, 31శాతం రాజ్యసభ ఎంపిలు, 43శాతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపైక్రిమినల్‌కేసులు విచారణ పెండింగ్‌లోఉన్నాయని అమికస్ క్యూరీ వెల్లడించారు. నిందితులు ఈకేసుల్లో విచారణను జాప్యంచేసేందుకు కుట్రలుచేస్తే వారికి మంజూరుచేసిన బెయిల్ ఉత్తర్వులను వెంటనే రద్దుచేయాలనికూడా సిఫారసుచేసారు.మొత్తంకేసుల్లో 40శాతం అంటే 2122 కేసులు ఐదేళ్లకుపైబడి విచారణలేకుండాపెండింగ్‌లో ఉన్నాయని వివరించింది. ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. 1139 కేసులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి. తీర్పువెల్లడించే దశలోనే ఉన్నట్లు తేలింది. బీహార్ రెండోస్థానంలోనిలిచింది అమికస్ క్యూరి విజయ్ హన్సారియా మాట్లాడుతూ కేంద్రం ఈ కేసులకు సంబంధించి పర్యవేక్షణ ప్యానెల్‌కు ఎలాంటి సూచనలు ఇవ్వడంలేదని వివరించారు. 2018 వరకూ చూస్తే మొత్తం 4110 కేసులు పెండింగ్‌లోఉన్నాయి. 2021 నాటికి 4984 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 2020 అక్టోబరునాటికి 4859 కేసులున్నట్లు ఈనివేదికలో వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్‌లో మొత్తంకేసులన్నీ తుదివిడత విచారణలోనే ఉన్నాయి. గతంకంటే 347 కేసులు పెరిగాయి. ప్రస్తుతం 1374 కేసు లు విచా రణలో ఉన్నాయి. కొంత మేర విచారణ మెరుగుపడిందని అంచనా. 364 కేసులు సెషన్స్‌కోర్టు విచారణచేసింది. ఈ విచారణలో 71 మంది మేజిస్ట్రేట్‌లు పాల్గొన్నారు. 4984 కేసులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉంటే వీటిలో 1899 కేసులు ఐదేళ్లకుపై బడినవే ఉన్నాయి. డిసెంబరు 2018 నాటికి 4110 కేసులుంటే 2020 అక్టోబరునాటికి 4859 కేసులున్నాయని అమికస్ క్యూరి విజయ్ హన్సారియా వెల్లడించారు. 2018 నుంచి ఈకేసుకు సంబంధించి హన్సారి వ్యవహరి స్తున్నారు. 2018 డిసెంబరు నాలుగునాటికి 2775 కేసుల్లో తీర్పులు వెలువడినా ఎంపి ఎమ్మెల్యేలపై కేసులు 4122నుంచి 4984కి పెరిగాయి. దీన్నిబట్టిచూస్తే క్రిమినల్ రికార్డులు ఎక్కువగా ఉన్న వ్యక్తులే ఎంపి ఎమ్మెల్యేల స్థానాలకు పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసుల విచారణకు తక్షణ పరిష్కారానికి కఠిన కార్యాచరణ అమలుచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. 4984 పెండింగ్ కేసుల్లో 1651 కేసులు సెషన్స్‌కోర్టుల్లోనే ఉన్నాయి. ఈకేసుల్లో విచారణ రుజువయితే కనీసం ఏడేళ్ల జైలుశిక్షలుపడతాయి. లేదా మరణశిక్షలుకూడా విధించే అవకాశం ఉంది. మిగిలినవన్నీ కూడా 3322 కేసులు మేజిస్ట్రీరియల్ కోర్టుల్లోనే ఉన్నాయి.

# బీహార్ ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ, మే 8:** గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ ఆనంద్ మోహన్ సింగ్ విడుదలపై బీహార్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. హత్యకేసులో దోషిగా ఉన్న అతన్ని ఉన్నట్టుండి జైలునుంచి విడుదల చేయడంపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ధర్మాసనం నితీష్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కాగా తెలంగాణ కు చెందిన జి కృష్ణయ్య బీహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లా మెజిస్ట్రేట్‌గా పనిచేస్తున్న సమయంలో ఆనంద్ మోహన్ అనుచరులు జరిపిన మూకదాడిలో ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ హత్యకేసులో ఆనంద్ యావజ్జీవ శిక్ష అనుభవి స్తున్నారు. అయితే ఇటీవల బీహార్ ప్రభుత్వం జైలు మ్యాన్యువల్ నిబంధనల్లో మార్పులు చేసింది. 14యేళ్లకు మించి జైల్లో ఉన్న 27 ఖైదీలను విడుదల చేయడానికి ఏప్రిల్ 24న నోటిఫికేషన్ జారీచేసింది. ఈ జాబితాలో 15 యేళ్లుగా శిక్షను అనుభవిస్తున్న ఆనంద్ పేరు కూడా ఉంది.దీంతో ఈ ఏప్రిల్ 27న తెల్ల వారుజామునే గ్యాంగ్‌స్టర్ సహ్రస జైలునుంచి బయట కొచ్చారు. ఆనంద్ మోహన్ విడుదలను ఐఎఎస్ కృష్ణయ్య భార్య ఉమా వ్యతిరేకించారు. తన విడుదలను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఆమె పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయ స్థానం బీహార్ ప్రభుత్వంకు ఈ మేరకు నోటీసులు జారీచేసింది.

# ఇంటిపై కూలిన మిగ్ ఫైటర్‌జెట్, ముగ్గురు మృతి



**జైపూర్, మే 8:** భారత వాయుసేనకు చెందిన మిగ్-21 యుద్ధ విమానం సోమవారం ప్రమాదానికి గురైంది. రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్ జిల్లాలో ప్రమాదవశాత్తూ ఓ ఇంటిపై కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. వాయుసేన వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం రొటీన్ శిక్షణలో భాగంగా సోమవారం ఉదయం ఓ మిగ్-21 యుద్ధ విమానం సూరత్‌గఢ్ ఎయిర్‌బేస్ నుంచి టేకాఫ్ అయింది. అయితే కాసేపటికే ఆ ఫైటర్‌జెట్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో హనుమాన్‌గఢ్‌లోని డబ్లీ ప్రాంతంలోని ఓ ఇంటిపైకి కూలి పోయింది. ప్రమాదాన్ని గుర్తించిన పైలట్ పారాచూట్ సాయంతో యుద్ధ విమానం నుంచి బయటకు దూకేశాడు. దీంతో అతడు సురక్షితంగా బయట పడ్డారు. అయితే విమానం కూలిపోవడంతో ఇంట్లో ఉన్న ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రాణ నష్టాన్ని తప్పించేందుకు పైలట్ శతవిధాలా ప్రయత్నించినప్పటికీ వీలుకాలేదు. చివరకు విమానం గ్రామ శివారులో కుప్పకూలింది అని బికనేర్ ఐజీ ఓం ప్రకాశ్ తెలిపారు. ఘటనపై భారత వాయుసేన స్పందించింది. పైలట్ స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిపింది. ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తుకు ఆదేశించినట్లు వెల్లడించింది. వాయుసేనకు చెందిన మిగ్ యుద్ధ విమా నాలు తరచూ ప్రమాదాలకు గురవుతూ వార్తల్లో నిలు స్తున్నాయి. 1971 యుద్ధంలో భారత్‌కు అద్భుత విజయాన్నందించిన ఈ రష్యన్ ఫైటర్‌జెట్లు ఇప్పుడు అపకీర్తి మూట గట్టుకుంటున్నాయి. 1971-72 నుంచి ఇప్పటి వరకు 400 మిగ్-21 ఫైటర్ జెట్లు కూలిపోయినట్లు కూడా తెలిసింది. ఈ ప్రమాదాల్లో 200 మందికిపైగా పైలట్లు, దాదాపు 50 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారత వాయుసేనలో మిగ్-21 విమానాలు ఎక్కువగా ఉన్నాయి. వాటితోనే గస్తీ, శిక్షణ నిర్వహిస్తుండడంతో మిగ్-21లే ఎక్కువగా ప్రమాదాలకు గురవు తున్నాయన్నది నిపుణుల విశ్లేషణ.

# బంగారు గనిలో అగ్ని ప్రమాదం.. 27 మంది మృతి



**లిమా, మే 8:** దక్షిణ అమెరికా దేశమైన పెరూలో ఘోరం జరిగింది. బంగారు గనిలో అగ్నిప్రమాదం సంభవించడంతో 27 మంది ప్రాణాలు కోల్పోయారు. వారంతా నైట్ షిఫ్ట్‌లో ఉన్నారని అధికారులు తెలిపారు. అరెక్విపా నగరానికి సమీపంలోని గనిలో అగ్ని ప్రమాదం జరిగిందని వెల్లడించారు. ప్రాథమిక సమాచారం మేరకు షార్ట్ సర్క్యూట్ కారణంగా పేలుడుసంభవించడంతో మంటలు వ్యాపించినట్లు తెలిపింది. ఘటన సమయంలో గని కార్మికులందరూ 100 మీటర్ల లోతులో పనులు చేస్తున్నా రని పేర్కొంది. వారిలో 27 మంది దుర్మరణం పాలయ్యారని, 175 మందిని సురక్షి తంగా తరలించామని మైనింగ్ సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా రోదనలతో మిన్నంటింది. తమ వారు ప్రాణాలతో తిరిగిరావాలని బాధితుల కుటుంబ సభ్యులు ప్రార్థనలు చేస్తున్నారు. ఎక్కడున్నావ్ డార్లింగ్? అంటూ ఓ మహిళ భర్త కోసం రోదించిన తీరు అక్కడున్న వారిని కలచివేసింది. సహాయచర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. ఇటీవలి కాలంలో ఎన్నడూ ఈ స్థాయి ప్రమాదం జరగలేదని పేర్కొన్నారు.

# భారత్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న ఏడుగురు రోహింగ్యాల అరెస్టు

**లక్నో, మే 8:** నలుగురు మహిళలు సహా ఏడుగురు రోహింగ్యాలను కాన్పూర్‌లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఉగ్రవాద వ్యతిరేక స్క్వాడ్ (ఎటిఎస్) అరెస్టు చేసింది. వీరంతా బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారని ఎటిఎస్ తెలిపింది. వీరంతా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించడానికి ఏర్పాటు చేసిన భారత్‌కు చెందిన ఓ మధ్యవర్తిని కూడా అదుపులోకి తీసుకున్నారని సోమవారం ఇక్కడ అధికారిక ప్రకటన పేర్కొన్నారు. తప్పుడు పత్రాలతో త్రిపుర సరిహద్దుల గుండా బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి కొంతమంది ప్రవేశిస్తున్నారని అందిన సమాచారం మేరకు స్పందించిన ఎటిఎస్ బృందం అక్కడికి చేరుకుని నలుగురు మహిళలుసహా ఏడుగురు రోహింగ్యాలను, భారత్‌కు చెందిన బ్రోకర్‌ను ఈ నెల 6న కాన్పూర్‌లోని ఝూకర్‌కటి బస్‌స్టాప్ వద్ద అరెస్టు చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేశారు.

# ఉక్రెయిన్‌పై ప్రయోగించిన 35 రష్యా డ్రోన్లు కూల్చివేత



**క్యీవ్, మే 8:** ఉక్రెయిన్‌పై దండయాత్రకొనసాగిస్తున్న రష్యా రాత్రివేళల్లో చేస్తున్న దాడులనుసైతం ఉక్రెయిన్ వైమానికదళాలు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. రష్యా యప్రయోగించిన 35 డ్రోన్లను తమ వైమానికదళాలు సమర్థవంతంగా కూల్చివేసినట్లు ఉక్రెయిన్‌ప్రకటించింది. అయితే ఈ దాడుల్లో క్రెమ్లిన్ దళాలు నలుగురు పౌరులను హతమార్చాయని ఉక్రెయిన్ ఆరోపించింది. రెడ్‌స్క్వేర్‌లో సంస్మరణ వేడుకలు జరుగుతున్న సందర్భంగా మాస్కోరక్షణరంగం భద్రతను మరింత కట్టుదిట్టంచేసింది. రెండోప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీని ఓడించిన సందర్భాన్ని రెడ్‌స్క్వేర్‌లో ప్రతిఏటా సోవియట్ సేనలునిర్వహిస్తాయి. సుమారు 21 రష్యా నగరాల్లో మిలిటరీ పేరేడ్‌లు నిలిపివేసింది. విక్టరీడే వేడుకలను భద్రత దృష్ట్యా నిలిపివేస్తున్నట్లు అమెరికా రక్షణశాఖప్రకటించింది. తొమ్మిదవ తేదీ జరిగే విక్టరీ పెరేడ్‌ను చరిత్రలో మొట్టమొదటిసారి నిలిపివేస్తున్నట్లు రక్షణ అధికారులు ప్రకటించారు. మాస్కో, సెయింట్ పీటర్స్‌బర్గ్ వంటి పెద్దనగరాలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. నదులు, కాలువలతో ఉత్తరవెనిస్‌నగరంగా సెయింట్ పీటర్స్‌బర్గ్‌ను పిలుచుకుంటారు. అలాగే జెట్‌స్కీలను కూడా పదవ తేదీవరకూ నిషేధించారు. రష్యా ఇరాన్ తయారీ డ్రోన్లను ఉక్రెయిన్‌నగరాలపై ప్రయోగిస్తోంది. మొత్తం ఉత్తర,దక్షిణ, తూర్పు ఉక్రెయిన్‌నగరాలపై 127 సార్లురపయోగించింది. క్రెమ్లిన్ దళాలు ట్యాంకులు, డ్రోన్లు,మ ఓర్టార్లు, యుద్ధవిమానాలు, బహుళ రాకెట్ లాంచర్లు, భూమినుంచి గాలిలోకి పంపించే క్షిపణులను ఉక్రెయిన్‌పైకి ప్రయోగిస్తున్నట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. ఉక్రెయిన్‌లోని దక్షిణ ఒడెసా ప్రాంతంలోకి సుదూర లక్ష్యాలు ఛేదించే బాంబర్లను ప్రయోగిస్తోంది. వీటితోపాటు ఆరు రష్యా రాకెట్లను కూడాప్రయోగించింది. డోనెట్స్క్ ప్రాంతీయ గవర్నర్ పెట్రో కిరిలెన్కో మాట్లాడుతూ సహజంగానే మే 9వ తేదీ ఉక్రెయిన్‌లో బ్యాంకులకుశెలవుగా ఉంటుందని, ఈసారి యద్ధం కారణంగా ఇవ్వడంలేదని ప్రకటించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడువోలోదిమిర్ జెలెన్‌స్కీ మాట్లాడుతూ జర్మనీ నాజీతత్వంపై విజయానికి గుర్తుగా మే ఎనిమిదవ తేదీ, యూరోప్‌డే సందర్భంగా మే 9వ తేదీలను నిర్వహించుకోవాలని ప్రకటించారు.

# ఉజ్బెకిస్తాన్ అధ్యక్షపదవికి ముందస్తు ఎన్నికలు!



**తాష్కెంట్, మే 8:** ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయేవ్ అధ్యక్ష ఎన్నికలను ముందస్తుగానే నిర్వహించేందుకునిర్ణయించారు. అయితే ఎలాంటి మందస్తు ఎన్నికల తేదీలను మాత్రం ప్రకటించలేదు. గతనెల 30వ తేదీనిర్వహించిన దేశ వ్యాప్త రిఫరెండమ్‌లో ఉజ్బెక్ ఓటర్లు రాజ్యాంగ సవరణలకు ఆమోదం తెలిపారు. దీన్నిబట్టి చూస్తే ప్రస్తుత అధ్యక్షుడు మరో రెండు పర్యాయాలు అధ్యక్షుడుగా కొనసాగేందుకు సానుకూల సూచనలు కనిపిస్తున్నాయి. మధ్య ఆసియా దేశాల్లో ఆయనకు ప్రతిపక్షంగా ఎలాంటి సీనియర్‌నేతలు లేకపోవడం ఆయనకు కలిసొచ్చింది. 35 మిలియన్ల జనాభా ఉన్న ఉజ్బెకిస్తాన్‌లో ప్రస్తుత అధ్యక్షుడికి పోటీగా ఎవ్వరూ ముందుకురాలేదు. స్వదేశంలోను విదేశాల్లో కూడా ఆయన పాలన తీరుకు ప్రశంసలు లభిస్తున్నాయి. మాజీ సోవియట్ రిపబ్లిక్‌ను సరళీకృతం చేయడంలోను, విదేశీ వాణిజ్యం, పెట్టుబడులకు ఆర్థికవ్యవస్థను సరళీకృతం చేయడం కూడా మిర్జియోయేవ్‌కు మంచి పేరుతెచ్చింది. ఆయనకు మరో రెండు సార్లు ఏడేళ్లచొప్పున పదవిలో కొనసాగేందుకు రాజ్యాంగ సవరణలకు రిఫరెండమ్‌లో సానుకూలంగా అభిప్రాయాలు వచ్చినాకూడా తనంత తానుగా తాజా ఓటర్ల తీర్పును కోరుకుంటున్నారు.ప్రస్తుతం తన ఏడేళ్లపదవీకాలంలో కేవలంరేండేళ్లు మాత్రమే పూర్తి చేసుకున్నారు.ప్రస్తుత అధ్యక్షభవనం వివరాలప్రకారం మిర్జియోయేవ్ జారీచేసిన కార్యనిర్వాహక ఉత్తర్వుల్లో ఓటింగ్ వచ్చే జులై 9వ తేదీ నిర్వహిస్తారని వెల్లడి అయింది.

# కేరళలో పడవ ప్రమాదం, 22 మంది మృతి, మరో ఏడుగురి పరిస్థితి విషమం

## మృతుల కుటుంబాలకురూ.10 లక్షల పరిహారం



**తిరువనంతపురం, మే 8:** కేరళలోజరిగిన పడవ ప్రమాదంపై ముఖ్యమంత్రి జ్యుడిషియల్ విచారణకు ఆదేశించారు. మలప్పురం పడవ ప్రమాదంలో మృతుల సంఖ్య 22కి పెరిగింది. మరికొందరు విషమపరిస్థితుల్లో ఉన్నట్లు అధికారులు తెలి పారు. ఒక టూరిస్టు పడవ 30మందికిపైగా ప్రయాణీకులతో నదిలోకి వెళ్లడంతో కేరళలోని మలప్పురంలో మునిగిపోయింది. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించడంవల్లనే ఈప్రమాదానికి కారణం అయిందని అధికారులుసైతం చెపుతు న్నారు. రక్షణ చర్యలు ముగిసిన తర్వాత ఈ సంఘటనపై దర్యాప్తునుప్రారం బిస్తామని పోలీసులు తెలిపారు. ప్రాథమికంగా ఎక్కువమందిని పడవలోనికి రానీయడమేనని అయితే మరింతగా లోతైన దర్యాప్తు చేస్తామన్నారు. పడవ యజమాని నాజర్‌ప్రస్తుతం పరారీలో ఉన్నాడని,ఆతని కోసం గాలిస్తున్నట్లు మలప్పురం పోలీస్ అధికారులు తెలిపారు. తానూర్‌లోని తూవల్ తీరమ్ బీచ్‌వద్దరాత్రి ఏడుగంటలకు ఈప్రమాదం సంభవించింది. సుమారుగా 30 మంది ఈ పడవ ప్రమా దంలో చిక్కుకున్నారు. మరికొందరుఆందోళనకర పరిస్థితుల్లో కొనసాగుతున్నారు. ప్రమాదసమయంలో ఎన్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది రక్షణచర్యలుచేపట్టారు. ముఖ్యమంత్రి పిన రయి విజయన్ తాలూకా ఆసుపత్రిని సందర్శించి బాధితులను పరామర్శించారు. తిరురంగాడి, మలప్పురం ఆసుపత్రు ల్లోని బాధితులందరినీ ప్రమాద వివరాలను అడిగితెలుసుకున్నారు. చేపలుపట్టే పడవను టూరిస్టు సేవలకువినియోగించే విధంగా మార్చారని పడవ యజమానిపై ఫిర్యాదులు వచ్చాయి.ఎలాంటి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా ఈ పడవను నడుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా ప్రమాదంలో మృతుల కుటుంబాలకు పదిలక్షలరూపాయల చొప్పున పరిహారం అందచేస్తున్నట్లు ముఖ్యమంత్రి విజయన్ వెల్లడించారు. అంతేకాకుండా ప్రమాదంపై జ్యుడిషియల్ విచారణకు సైతం ఆదేశిస్తున్నట్లు తెలిపారు.

# జైలులోకి 4 కత్తులు ఎలా వచ్చాయి?

## టిల్లు హత్యను సిబ్బంది ఎందుకు అడ్డుకోలేదు?: ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, మే 8**: దేశ రాజధాని ఢిల్లీలోని తీహార్ జైలులో గ్యాంగ్‌స్టర్ టిల్లు తాజ్‌పురియా హత్యోదంతం కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో విచారణ చేపట్టిన ఢిల్లీ హైకోర్టు వేసిన ప్రశ్నలకు జైలు అధికారులు తెల్లమొహం వేశారు. దాడిని అడ్డుకునేందుకు జైలు సిబ్బంది ఎందుకు ప్రయత్నించలేదని, జైలులోకి నాలుగు కత్తులు ఎలా వచ్చాయని ప్రశ్నల వర్షం కురిపించింది. తీహార్ జైలులో మే 2న టిల్లు తాజ్‌పురియాను తోటి ఖైదీలతో కలిసి మరో గ్యాంగ్‌స్టర్ గోగి అనుచరులు దారుణంగా పొడిచి చంపారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు సిసిటివి కెమెరాల్లో రికార్డు కాగా..ఆ వీడియోలిపుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దాడిలో తీవ్రంగా గాయపడిన టిల్లును జైలు సిబ్బంది తీసుకువస్తుండగా..నిందితులు మరోసారి దాడి చేశారు. ఆ సమయంలో సిబ్బంది వారిని అడ్డుకోకపోవడం ఆ వీడియోల్లో కనిపించింది. దాంతో, జైలు సిబ్బందిపై విమర్శలొచ్చాయి. 2021 డిసెంబర్‌లో గ్యాంగ్‌స్టర్ జితేందర్‌మాన్ అలియాస్ గోగిని రోహిణి కోర్టులో హత్యగావించిన ఉదంతం వెనుక టిల్లు హస్తం ఉన్నదన్న ఆరోపణలున్నాయి. దాంతో,గోగి ముఠాకు చెందినవారు ప్రతీకారంతోనే తీహార్ జైలులోని టిల్లును హత్య చేశారని చెబుతున్నారు. ఈ హత్య జరిగిన తీరును ప్రశ్నిస్తూ టిల్లు తండ్రి, సోదరుడు హైకోర్టును ఆశ్రయించారు. ఘటనపై సిబిఐతో దర్యాప్తు చేయించాలని కోరారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు..జైలు అధికారులు, సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేసింది. "సిసిటివి దృశ్యాలను మేం పరిశీలించాం.ఆ వీడియో జైలులోనిదే అయితే..దాడిని అడ్డుకునేందుకు పోలీసులు ఎందుకు ప్రయత్నించలేదు..? హత్య జరగకుండా ఎందుకు చర్యలు తీసు కోలేదు..? ఇలాంటి ప్రవర్తన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు" అని హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది.జైలులోకి నాలుగు కత్తులు ఎక్కడి నుంచి వచ్చాయని హైకోర్టు ప్రశ్నించింది. దానిపై అఫిడవిట్ సమర్పించాలని తీహార్ జైలు అధికారులను ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను మే 25కు వాయిదా వేసింది. ఆరోజున జైలు సూపరింటెండెంట్ కోర్టుకు హాజరు కావాలని స్పష్టం చేసింది. టిల్లు తండ్రి, సోదరునికి భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించింది. టిల్లు హత్య విషయంలో పోలీసులపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దాంతో, అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. హత్య సమయంలో తీహార్ జైలులో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు తమిళనాడు స్పెషల్ పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1838, మృతులు 11

## దేశంలో మొత్తం బాధితులు 4,49,71,469

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1838 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,71,469కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,14,599మంది కోలుకోగా 25,178మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,692చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,519కి చేరగా,80,17,354మంది వరకు కోలుకున్నారు.1,48,537మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,00,641కి చేరింది.అందులో 68,22,429మంది కోలుకున్నారు. 71,872మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,263కి చేరింది.అందులో 40,46,242మంది కోలుకున్నారు. 40,351మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య36,09,841కి చేరింది. అందులో 35,70,547మంది కోలుకున్నారు. 38,074మంది మరణించారు.

# అరబ్‌లీగ్‌లో సిరియా ప్రాతినిధ్యం పునరుద్ధరణ

## వచ్చే సౌదీ సమావేశానికి సిరియా అధ్యక్షుడు అసద్ రాక

**కైరో, మే 8:** అరబ్‌దేశాలకూటమి సిరియాను మళ్లీ అరబ్ కూటమిలోకి చేర్చుకునేందుకు ఆమోదం తెలిపాయి. ఇందుకు సంబంధించి ఈజిప్టురాజధాని కైరోలో జరిగిన కూటమి సమావేశంలో సభ్యదేశాలన్నీ కూడా 12 ఏళ్ల తర్వాత సిరియాను మళ్లీ అరబ్‌లీగ్‌లో చేర్చుకోవాలని నిర్ణయించాయి. 2011లో మొత్తం 22 దేశాల అరబ్‌లీగ్‌నుంచి సిరియాను బహిష్కరించారు. సుదీర్ఘకాలం పాటుజరిగిన పౌరయుద్ధం కారణంగా ఆదేశం ఇపుడు సమస్యల వలయంలో చిక్కుకుని సంక్షోభంలో అంతమొందుతోందనిలీగ్ భావించింది. ఇపుడు ఈప్రాంతం సంబంధాలను సాధా రణ స్థాయికి తెస్తోంది. సిరియాను ఏకాకిని చేయాలన్న అరబ్‌దేశాల యోచననుంచి బయటకు వస్తున్నాయి. సిరియాను కూడా తమ కూటమిలోచేర్చుకునేందుకు సంఘీభావం ప్రకటించాయి. సిరియాలో అంతర్యుద్ధం ముగిసి ప్రభుత్వం పునరుద్ధరణకు వస్తున్నందున అరబ్‌లీగ్‌లోచేర్చుకోవడమే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సౌదీ అరేబియాలో జరిగే తదుపరి సదస్సులో ఈజిప్టును కూటమిలోకి చేర్చుకునే అవకాశం ఉంది. అధ్యక్షుడు బషర్ అల్ అసద్ ఈమేరకు ప్రాతినిధ్యం వహించవచ్చని అంచనా. గడచిన దశాబ్దకాలంగానే అధ్యక్షుడిపై యుద్ధనేరాలకు పాల్పడుతున్నట్లు అభియోగాలున్నాయి. స్వదేశ పౌరులపైనే నేరాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఇపుడు సిరియా పునరావాసంకింద పునర్నిర్మాణప్రాజెక్టుల్లో బిలియన్ల డాలర్లను వినియోగించే అవకాశం ఉంది. ఇపుడు సిరియా సమైక్యత, భద్రత, స్థిరత్వం అరబ్ గుర్తింపుకోసం అరబ్ పొరుగుదేశాలన్నింటినీ కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు సౌదీ విదేశాంగ మంత్రిత్వశాఖ తన అధికారిక ట్విట్టర్‌లో ప్రకటించింది. అరబ్ లీగ్ సెక్రటరీ జనరల్ అహ్మద్ అబౌల్ ఘేత్ మాట్లాడుతూ వచ్చే 19వ తేదీ జరిగే సదస్సులో సిరియా అధ్యక్షుడు అసద్‌ను పాల్గొనేందుకు ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు.సిరియాను చేర్చుకున్నంతమాత్రాన ఆదేశం అంతర్గత సంక్షోభం ముగిసిపోలేదని, అయితే మొట్టమొదటిసారి 12 ఏళ్ల తర్వాత సిరియాలో నెలకొన్న అన్ని సమస్యలను చర్చించేందుకు ఈ సభ్యత్వం ఆస్కారం కలిగిస్తోందన్నారు. సిరియాతో ఇతర అరబ్‌దేశాలన్నీ కూడా సాధారణస్థాయి సంబంధాలుకొన సాగిస్తాయని చెప్పారు. గతనెల 14వ తేదీ జెడ్డాలోజరిగిన సమావేశంలో గల్ఫ్‌మండలి సభ్యదేశాల ప్రకటనలను పరిశీలించారు. అలాగే ఈనెల 1వ తేదీ సిరియా అంశంపైనే అమ్మన్‌లో జరిగిన సమావేశంలోనూ చర్చలు జరిపారు. ఇందుకు సంబంధించి జోర్డాన్, సౌదీ అరేబియా, ఇరాక్, లెబనాన్, ఈజిప్టు దేశాలతో ఒక మినిస్టీరియల్‌కమిటీని నియమించింది. అమ్మన్ డిక్లరేషన్ అమలుకు ఈ కమిటీ పర్యవేక్షణ చేస్తుంది. 2010లో మాత్రమే సిరియా అధ్యక్షుడు అరబ్‌లీగ్ సదస్సుకు హాజరయ్యారు. 2013లో ప్రతిపక్షనేతలందరూ దోహాలోజరిగిన సదస్సులో పాల్గొన్నారు. అన్ని అండ్డకులను అధిగమించి ఇపుడు సిరియా గల్ఫ్ లీగ్‌లో చేరేందుకు సన్నద్ధం అవుతోంది.



# పసిబిడ్డను రూ.3లక్షలకు అమ్మిన తల్లి అరెస్ట్

**తిరువనంతపురం, మే 8:** ఓ కన్నతల్లి తన నాలుగు రోజుల పసిబిడ్డను రూ.3 లక్షలకు అమ్మేసిన ఉదంతం కాస్త ఆలస్యంగా వెలుగు చూసింది. తిరువనంతపురంలోని కంజిరామ్‌కులం ప్రాంతానికి చెందిన 36 యేళ్ల మహిళ ఏప్రిల్ మొదటివారంలో ఓ ఆడపిల్లకు జన్మనిచ్చింది. నాలుగురోజుల తర్వాత అదే నగరంలోని పిల్లలులేని దంపతులకు రూ.3 లక్షలకు అమ్మేసింది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందడంతో పసికందును అమ్మిన తల్లిని గుర్తించి అరెస్ట్ చేశారు. పసిబిడ్డను కొనుగోలు చేసిన దంపతుల నుంచి స్వాధీనం చేసుకొని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే తాను పసిబిడ్డను అమ్ముకున్నానని నిందితురాలు చెబుతోంది. ఈ కేసులో దర్యాప్తు జరుపుతున్న పోలీసులు..అటు కొనుగోలు చేసిన దంపతులను కూడా నిందితులుగా చేర్చి ప్రశ్నిస్తున్నారు.

# మైసూరు దసరా ఉత్సవాల గజరాజు గోపాలస్వామి మృతి

## మరో ఏనుగుతో ఘర్షణపడి చికిత్సపొందుతూ కన్నుమూత



**మైసూరు, మే 8:** మైసూరు దసరా ఉత్సవాల్లో ప్రతి ఏటా పాల్గొనే గజరాజు గోపాలస్వామి మృతిచెందినట్లు కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై వెల్లడించారు. బుధవారంమైసూరు సమీపంలోని హన్సూరు అటవీక్షేత్రంలో తోటి ఏనుగుతో జరిగిన కొట్లాటలో గజరాజు గోపాలస్వామి గాయాల పాలయి మృతిచెందినట్లు అధికారులుప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా విశేష ప్రాచుర్యం కలిగిన దసరా ఉత్సవాల్లో జుంబో సవారి ప్రదర్శనలో ఈ గజరాజు గోపాలస్వామి పాల్గొంటూ వస్తోంది. గోపాలస్వామికి ముందురోజే మరో క్రూర ఏనుగునుంచి తీవ్ర గాయాలు అయినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ రెండు ఏనుగులను వేరుచేసేందుకు కేర్‌టేకర్లు కృషిచేసినా రెండింటిమధ్య మరింత తీవ్రస్థాయిలో గర్షణ జరిగిందని, తీవ్రగాయాలపాలయిన గోపాలస్వామికి చికిత్స జరిపినా ఫలితం లేకపోయిందని కన్నుమూసిందని అధికా రులు తెలిపారు. అనేక చోట్ల జరిగిన గాయాలకారణంగా రక్తస్రావం ఎక్కువ జరిగింది. 39 ఏళ్ల గజరాజు మైసూరు దసరా ఉత్సవాల్లోనే ఎక్కువ పాల్గొంటున్నది. 2009లో కర్ణాటకలోని హాసన్ జిల్లాలో ఉన్న హేతూరు అటవీప్రాంతంనుంచి గజరాజు గోపాలస్వామిని తీసుకువచ్చారు. కొడగుజిల్లాలోని మట్టిగోడు స్థావరంలోనే ఈ గజరాజును ఉంచి సంరక్షిస్తున్నారు. కాగా మైసూరు గజరాజు గోపాలస్వామి కన్నుమూతపై ప్రధాని నరేంద్రమోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అలాగే కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకూడా గజరాజు మృతికి నివాళులర్పించారు.

# ప్రపంచదేశాల్లో 68.78 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.71 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 8:** ప్రపంచదేశాల్లో కరోనా మళ్లీ పడగవిప్పుతోంది. శీతల దేశాల్లో ఈ వాతావరణం మరింతగా పెరుగుతోంది. ద్వీపకల్పదేశాలు, వ్యాక్సినేషన్ సక్రమంగా కొనసాగని దేశాల్లో అయితే వైరస్ పంజా విసురుతోంది. ప్రపంచదేశాల్లో సోమవారానికి 68.78 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 68.71 లక్షలమందిచనిపోయారు. మరో 39,115 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 66.02 కోట్లకుపగైఆ ఉంటే మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.54 లక్షలమందిచనిపోయారు. మరో 6360 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.48 కోట్లకుపైగా ఉంటే మరో 20.99 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వాటిలో 16.30 లక్షలమరణాలు నమోదయ్యాయి. మరో 6395 మందిరోగులపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.68 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.68 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,595 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశా లోనే మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమంది చనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,94,982 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,735 మంది చనిపోయారు.

రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,893 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,464 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,37,502 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# నా జీవితంలో మర్చిపోలేని వేడుక ఇది: అశ్వనీదత్

స్వప్న మీడియా నుంచి ఇటీవల విడుదలైన చిత్రాలన్నీబాక్సాఫీసు వద్ద అద్భుతాలు, సృష్టించటానికి ముందు మ్యూజికల్ హిట్స్, ఇపుడు నందినిరెడ్డి దర్శకతవ ంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధానపాత్రలు పోషించిన మరో మ్యూజికల్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నీ మంచి శకునములే.తో వస్తున్నారు.. రాజేంద్రప్రసాద్ రావు రమేష్, నరేష్, గౌతమి, షావుకారు జానకి, వాసుకి తదితరులు నటిస్తున్నారు.. తాజాగా మేకర్స్ నాల్గవ పాటను విడుదల చేశారు. కె.రాఘవేంద్రరావు, ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వనీదత్ ఈ సాంగ్ లాంచ్‌లో పాల్గొన్నారు. కె.రాఘవేంద్రరరావు మాట్లాడుతూ, ఈసినిమాలో హీరోయిన్ చాలాబాగుందన్నారు. సంతోష్ శోభన్‌కు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. అశ్వనీదత్‌మాట్లాడుతూ, నా జీవితంలో మర్చిపోలేని వేడుక అన్నారు. 49ఏళ్ల క్రితం సినిమా తీద్దామని విజయవాడ నుంచి బయలుదేరి నవయుగ ఫిల్మ్స్ వారు



మద్రాసులో అల్లు రామలింగయ్యగారి అబ్బాయి అరవింద్‌తో స్నేహంచేశాయి, నీకు అంతా సక్సెస్ జరుగుతుందని చెప్పారు (నవ్వుతూ)... ఇక్కడికి వచ్చిన తర్వాత అరవింద్‌గారితో రాఘవేంద్రరావుగారితో గొప్ప స్నేహం ఏర్పడిందన్నారు. చాలా ఏళ్ల స్నేహం తర్వాత పెళ్లిసందడి చేశామన్నారు..కోటి ఇవరై లక్షలతోసినిమాచేస్తే 14 కోట్లు పే చేసిందన్నారు. మేం విడుదల చేశాం.. మేమే పంచుకున్నాం అన్నారు. ఎపుడూ ఒకేలా ఉన్నామన్నారు. స్వప్న సినిమా, సినీమీడియా, రాఘవేంద్ర మూవీ మీద మేం ముగ్గురం ఎన్నో గొప్ప సినిమాలు తీశామన్నారు. నా సినిమాలు కంటే వాళ్ల సినిమాల వంక చూసినపుడే ఎక్కువ గర్వంగా ఉంటుందన్నారు. నందినిరెడ్డి, ప్రియాంక దత్, స్వప్నదత్‌మాట్లాడారు. మిత్ర విందా మూవీస్‌తోకలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు..

## మాధవే మధుసూదన... సాంగ్

బొమ్మదేవర శ్రీదేవి సమర్పణలో సాయిరత్న క్రియేషన్స్ పతాకంపై తేజ్ బొమ్మదేవర , రషిక లోక్రే జంటగా బొమ్మదేవర రామచంద్రరావు దర్శక, నిర్మాణ సారథ్యంలో తెరకెక్కుతునన ప్రొడక్షన్ నెం2 చిత్రం మాధవ మధుసూదన.. రెండవలిరికల్ సాంగ్ డాక్టర్ పద్మశ్రీ బ్రహ్మానందం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారుఎ.. మాధవే మధుసూదన సినిమానుంచి సైయారా,, సైయారా సాంగ్ చూడటం జరిగిందని, నేను బాగోక పోతే ఎవ్వరినీ పొగడను అన్నారు. బొమ్మదేవర కుమారుడైన తేజ్ బాగా నటించాడని అన్నారు. తేజ్‌కు మంచి భవిష్యత్ ఉంటుంద న్నారు.. కొత్తకుర్రాడు అయినా చాలా ఈజ్ ఉంద న్నారు. డాన్స్ బాగా చేశాడని అన్నారు..దర్శకుడు మంచి అభిరుచి ఉన్న వ్యక్తి



అన్నారు.. నిర్మాతగా కూడ మంచి విజ యం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శక, నిర్మాత బొమ్మదేవర మాట్లాడుతూ, త్వరలో ఈచిత్రానికి సంబంధించి మరిన్ని వివరాలను తెలియ జేస్తామన్నారు.. తేజ్ బొమ్మదేవర, రిషిక లోక్రే, జయప్రకాష్, సుమన్, రామచందర్, శైలజా ప్రియ, నవీన్ నేని, విజయ మాస్టర్ తదితరులు మాట్లాడారు.

## ఓటిటిలో నేరుగా స్ట్రీమింగ్‌కు రెడీ



బెన్ ఎఫ్లెక్ నటించిన ఎయిర్.. చిత్రం డిజిటల్ ప్రీమియర్ అందించబోతున్నట్టు భారత దేశం మెచ్చిన ప్రైమ్ వీడియో ప్రకటించింది.. ఆమెజాన్ స్టూడియోస్, స్కైడ్యాన్స్, స్పోర్ట్స్.మాండలే పిక్చర్స్ నిర్మించాయి.. ఇది ఎఫ్లెక్, మ్యాట్ డామన్‌కు చెందిన ఆర్టిస్ట్స్ ఈక్విటీ చేపట్టిన తొలి ప్రాజెక్టుకూడ. మే 12 నుంచి ప్రపంచ వ్యాప్తంగా 240కి పైగా దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో స్ట్రీమ్ కానుంది..ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన ఎయిర్ ప్రస్తుతం టమోటో మీటర్ నుంచి 92శాతం సర్టిఫైడ్ ప్రెష్ రేటింగ్ అందుకుంది.. నైకీకి చెందిన బాస్కెట్ బాల్ డివిజన్‌కు చెందిన మైఖేల్ జోర్డన్‌కు చెందిన నమ్మశక్యం కాని ఆటను మలుపు తిపిపన భాగస్వామ్యాన్ని వెల్లడిస్తుంది.. అన్నింటినీ పాటిస్తూ సంప్రదాయాన్ని ధిక్కరించేలా సాగే ఆట, అందరినీ కదిలిస్తుంది.. తన కుమారుడిలో ఉన్న అద్భుత నైపుణ్యం గురించి ఏమాత్రం రాజీపడని తల్లి, చరిత్రలో నిలిచిపోయిన దిగ్గజ బాస్కెట్‌బాల్ ఆటగాడి కథ ఇది. మ్యాట్ డ్యామన్ నటించిన చిత్రాన్ని బెన్ ఎఫ్లెక్ దర్శకత్వం వహించటం ఇదే మొదటిసారి..

## 'మేమ్ ఫేమస్' న్యూ రిలీజ్ డేట్



రైటర్ పద్మభూషణ్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత లహరి ఫిల్మ్స్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి చేస్తున్న మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు మేం ఫేమస్.. సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్ర పోషించటం తో పాటు దర్శకత్వం వహిస్తు న్నారు.. ఈ హిలేరియస్ మ్యూజికల్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను అనురాగ్‌రెడ్డి, శరత్ చంద్రు మనోహరన్ కలిసి నిర్మిస్తున్నారు.. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు.. ఈచిత్రాన్ని జూన్ 2న విడుదల చేస్తున్నట్టు గతంలో అనౌన్స్ చేశారు. మేకర్స్.. అయితే ఇపుడీ చిత్రం విడుదల ప్రీపోన్ అయ్యింది.. ముందుచెప్పిన డేట్ కంటే ముందే విడుదల కానుంది.. మే 26న ఈచిత్రాన్ని విడుదల చేస్తన్నట్టు తాజాగా ప్రకటించారు. ఫేమస్ విజయ్ దేవరకొండ మేం ఫేమస్ కొత్త విడుదల తదేఈని వన్‌వేలో అనౌన్స్‌చేసి యంగ్ టీమ్‌ను ప్రోత్స హించారు. మే 26 నుంచి థియేటర్లలో మేం ఫేమస్‌ను చూడమని తన స్టైలో తెలిపారు. టీం వడుదల చేసిన ఫన్ వీడియో ఆసక్తికరంగా ఉంది.. త్వరలోనే ఈచిత్రంలోని ఇతర పాటలను, యూత్‌ఫుల్ ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేయనుంది.. కళ్యాణ్ నాయక్ సంగీతం అందిస్తున్నారు..

## 'ఐక్యూ'రిలీజ్‌కు రెడీ




కాయగూరల రాజేశ్వరి సమర్పణలో కెఎల్‌పి మూవీస్ పతాకంపై సాయి చరణ్, పల్లవి ట్రాన్నీ నటీనటులుగా జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వంలోకాయగూరల లక్ష్మీపతి నిర్మించిన చిత్రం ఐక్యూ... అన్ని కార్య క్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్రయూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేయటం జరిగింది ముఖ్ యఅతిథిగా వచ్చిన నటుడు సుమన్,ప్రతాని రామకృష్ణ గౌడ్, పాండుగోడ్, సేతు మాధవ్ పాల్గొన్నారు..అనంతరం నటుడు సుమన్ మాట్లాడారు.. చాలాకొత్త పాయింట్‌ను సెలక్ట్ చేసుకుని తీసిన ఈసినిమా ప్రేక్షకులకు చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. జిఎల్‌బి శ్రీనివాస్ చక్కటి దర్శకత్వం వహించారు.. సురేందర్‌రెడ్డి మంచి సినిమాటోగ్రఫీ అందించారని అన్నారు. తనకు ఈ సినిమా బిగ్‌హిట్ అవ్వాలని అన్నారు. ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ,సుమన్‌గారు ఇందులో అద్భుతమైన పోలీసు పాత్రలో నటించారు.. చిత్ర నిర్మాతలు లక్ష్మీపతి,చిత్ర దర్శకుడు శ్రీనివాస్ జిఎల్‌బి , సంగీత దర్శకుడు పోలూరి ఘటికాచలం, డిఓపి సురేందర్‌రెడ్డి, చిత్ర హీరోసాయి చరణ్ తదితరులు మాట్లాడారు.

## సూపర్‌స్టార్ 'లాల్ సలాం'

భారీ బడ్జెట్ విజువల్ వండర్స్ చిత్రాలతోపాటు డిఫరెంట్ కంటెంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ చిత్ర నిర్మాణ రంగంలో తమకంటూ ఓ ప్రత్యేక స్థానానిన సంపాదించుకున్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్, రీసెంట్‌గా విడుదలైన పాన్‌ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్ 2తో సూపర్ సక్సెస్ సాధించిన లైకా ప్రొడక్షన్స్ నిర్మాణంలో రానున్నమరో క్రేజీ ప్రాజెక్టు లాల్: సలాం.. ఐశ్వర్య రజనీకాంత్ దర్శకతవ ంలో సినిమా తెరకెక్కుతోంది.. విష్ణు విశాల్, విక్రా ంత్ హీరోలుగా నటిస్తున్న సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈచిత్రంలో సూపర్‌స్టార్ రజనీకాంత కీలకపాత్రను పోషిస్తున్నారనే సంగతి తెలిసిందే. సోమవారం సూపర్‌స్టార్ రజనీకాంత్ లాల్‌సలాం చిత్రంలో పోషిస్తున్న మెయిద్దీన్ బాయ్ క్యారెక్టర్‌కు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది.. లుక్‌ను గమనిస్తే ముస్లీం గెటప్‌లోరజనీకాంత్ రాయల్‌గా కన్పిస్తు న్నారు.. తలైవర్ మాస్ గెటప్ ఓ రేంజ్‌లో ఉంది.. బాషా మాణిక్ బాషాగా అలరించిన సూపర్‌స్టార్ ఇపుడు లాల్ సలాంలో మెయిద్దీన్ బాయ్‌గా మెప్పించబోతున్నారు.. ఈసందర్భంగా లైకా ప్రతినిధులు మాట్లాడారు. డిఫరెంట్ చిత్రాలను అందించటానికి మా లైకా సంస్థ ఎపుడూ సిద్ధంగా ఉంటుందన్నారు.. లాలా సలాం విషయానికొస్తే ఐశ్వర్య రజనీకాంత్ గారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈసినిమాలో సూపర్‌స్టార్ రజనీకాంత్‌గారు మెయిద్దీన్ బాయ్ అనే పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించబోతున్నారు.. ఆయన పాత్రకు సంబంధించిన లుక్‌ను విడుదల చేయటం చాలా హ్యాపీగా ఉంటుంది.. ఆయన తనదైన శైలిలో రాకింగ్ పెర్ఫామెన్స్‌తో ఈచిత్రంలో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటారనటంలో సందేహం లేదు.. ఈచిత్రానికి ఆస్కార్ విన్నర్ ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తు న్నారు.. విష్ణు రామస్వామి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు అని తెలిపారు.






## 'ఫర్హానా' చాలా డిఫరెంట్ మూవీ: ఐశ్వర్యరాజేష్

ఒకే ఒక జీవితం,సుల్తాన్, ఖైదీ, ఖాకీ వంటి విలక్ష ణమైన విజయవంతమైన చిత్రాలుఅందించే డ్రీమ్ వారియర్ పిక్చర్స్ మరోయూనిక్‌కథతోప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. టాలెం టెడ్ హీరోయిన్ ఐశ్వర్యా రాజేష్, ప్రధాన పాత్రలోడ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మించిన ఫర్హానా తమిళంలో సూపర్‌హిట్ అయిన మాన్‌స్టర్, ఒరు నాల్‌కూత్తు చిత్రాలు అందించిన నెల్సన్ వెంకటేశన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు. ఇప్పటిఏ విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. మే 12న సినిమా విడుదల అవుతున్న నేపథ్యంలో యూనిట్ ప్రెస్‌మీట్‌నిర్వహించింది. హీరోయిన్




ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ, ఫర్హానా నాకు చాలా స్పెషల్ మూవీ అన్నారు. నామీద నమ్మకంతో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలు ఈచిత్రాన్నితెలుగు, హింఈ, తమిళ్‌లోవిడుదల చేయటానికి ముందుకు వచ్చి ఇంత భారీగా విడుదలచేస్తున్న నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు. దర్శక, నిర్మాతలు నాపై పెట్టుకున్న నమ్మకం ఒకధైర్యానిన ఇచ్చిందన్నారు. ఒక ఫిమేల్ సెంట్రిక్ ఫిల్మ్ మూడు భాషల్లో విడుదలకావటం పెద్ద విషయం అన్నారు. నెల్సన్ గారి చిత్రాలు యూనిక్‌గా ఉంటాయన్నారు. పర్హానా కూడ చాలా డిఫరెంట్ మూవీ అన్నారు. ఇందులో చాలా బరువైన పాత్ర ఇంటెన్స్ రోల్ షూటింగ్‌కు వెళ్లినపుడు ఒక సవాల్‌గా ఉండేదన్నారు.అన్నీ లైవ్ లొకేషన్స్‌లోషూట్ చేశామన్నారు. మే 1న ఫ్రెండ్స్ అండ్ ఫ్యామిలీతోకలిసి చూడండి అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు నెల్సన్ , నిర్మాత ఎస్ఆర్‌ప్రభు, జస్టిస్ ప్రభాకరన్, ఐశ్వర్య దత్తా, జితన్‌రమేష్ మాట్లాడారు.

## కొత్త చై ని చూడబోతున్నారు: నాగచైతన్య

యంగ్ హీరో అక్కినేని నాగచైతన్య, లీడింగ్ ఫిల్మ్‌మేకర్ వెంకట్ ప్రభు తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం కస్టడీ.. మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌లోఒకటి.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కింది.. ఈప్రతిష్టాత్మక చిత్రాన్ని పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. శ్రీనివాసచిట్టూరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. మే 12న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో నాగచైతన్య మాట్లాడారు. కస్టడీ కథ వెంకట్ ప్రభ గారు చెప్పినపుడు లేని ఆయన్ని గట్టి హగ్ చేసుకున్నానని అన్నారు. నాకు అంత ఎక్సయిట్‌మెంట్ ఇచ్చింద న్నారు.. వెంకట్ ప్రభుగారికి థాంక్స్ అన్నారు. తమిళ్‌లో ఎన్నో హిట్లు ఇచ్చారు. ఇపుడు తెలుగు




ప్రేక్షకులను అలరించటానికి వచ్చిన ఆయనకు స్వాగతం పలుతున్నానని అన్నారు. అలాగే ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు. నా కెరీర్‌లోమోస్ట్ ఎక్స్‌పెన్సివ్ మూవీ అన్నారు. ఎక్కడా రాజీ పడకుండా నిర్మించారని అన్నారు. అరవింద్ స్వామిగారు ఈ కథకి ఓకే చెప్పటంతో మా అందరికీ చాలా కాన్ఫిడెన్స్ వచ్చిందన్నారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు. శరత్‌కుమార్‌గారికి, నాకు చాలా యూనిక్ యాక్షన్ డిజైన్ చేశారన్నారు. ఈచిత్రంలో అద్భుతమైన యాక్షన్ సీన్స్ ఉంటాయన్నారు.. మీరు కొత్త చై ని చూడబోతున్నారని అన్నారు. వెంకట్ ప్రభుగారు అలా డిజైన్ చేశారన్నారు. మీ అందరూ నా కస్టడీలోకి రావాలని, నా కస్టడీలోనే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు వెంకట్ ప్రభు, కృతిశెట్టి, ప్రియమణి, అబ్బూరి రవి మాట్లాడారు.

## స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో 'బలగం'కు అవార్డులు

హిట్ చిత్రాల నిర్మాత దిల్‌రాజు సమర ్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మాతలుగా రూపొందిన చిత్రం బలగం.. కమెడియన్ వేణు వెల్దండి దర్శకత్వం వహిం చారు. హార్ట్‌టచింగ్ ఫ్యామిలీ డ్రామాగా ఈసినిమా ప్రేక్షుకులు, విమర్శకుల ప్రశంసలు అందుకుంది.. ఈ ఏడాది విడుదలైన చిత్రాల్లో బలగం తనదైన స్థానాన్ని సంపాదించుకుంది.. ఇపుడు అంతర్జాతీయం గా అనేక అవార్డులను గెలుచుకుంది.. బెస్ట్‌ఫిల్మ్ బెస్ట్ డైరక్టర్,బెస్ట్‌డ్రామా మూవీ, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ సినిమాటోగ్రాఫర్ ఇలా పలు అవార్డులను అంతర్జాతీయంగా దక్కించుకోవటం బలగం సినిమా తాజాగా ఈ లిస్టులోమరో రెండు అంతర్జాతీయ అవార్డులు వచ్చిపడ్డాయి.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టి ఎన్నో ఇంటర్నేషనల్ అవార్డులను దక్కించుకోబోతున్న బలగం స్వీడిష్ ఇంటరే ్నషనల్ ఫిల్మ్ ఫెస్టివల్2023లో ఉత్తమ నటుడు అవార్డు ప్రియదర్శికి, ఉత్తమ సహాయనటుడు అవార్డును కేతిరి సుధాకర్‌రెడ్డికి వచ్చింది.. ఇది నిజంగా గొప్ప ఎచీవ్‌మెంట్, ఎందుకంటే ఈ స్వీడిష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్స్‌లో2021 ఏడాదిలో ఫహద్ ఫాజిల్ జోజికు ఉత్తమ నిర్మాత చిత్రంగా అవార్డు వచ్చింది.. అలాగే గత ఏడాది మలయాళ చిత్రం నాయట్టు సినిమాకు అవార్డు వచ్చింది.. తర్వాత జాబితాలో బలగం సినిమా చేరింది..





## ఎన్టీఆర్ శతజయంతి పురస్కారాలు

నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు ఈ ఏడాది మొత్తం తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా జరుగుతున్నాయి.. అందులో భాగంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన వేడుకలో కళావేదిక స్పెషల్‌మ్యాగజైన్‌ను విడుదలచేశారు.. నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు తొలికాపీని ఆవిష్కరించారు.. శ్రీమతి అనురాధా దేవి అందుకున్నారు..అనంతరం ఎన్టీఆర్ లైఫ్‌టైం




ఎక్సలెంట్ అవార్డును ఆమెకు అందజేశారు. ఆర్‌విరమణ మూర్తి లైఫ్‌టైం ఎచీవ్‌మెంట్‌ను పొత్తూరి రంగారావుకు, ఎన్టీఆర్ కళావేదిక ఫిల్మ్ అవార్డులను రోజారమణి, రాజ్‌కందుకూరికి, పృథ్వీ, సంగీత దర్శకుడు కెఎంరాధాకృష్ణన్, శివ కందుకూరి కృష్ణసాయి, గాయకుడు సాకేత్ వేగి, వివి రష్మిక,నిర్మాత విజయబాబు, త్రినాద్ పంపన తదితరులకు అందజేశారు. అనురాధా దేవి మాట్లాడుతూ, ఎన్టీఆర్‌ను దేవునిలా భావించే కోట్లాది మందిలో నేను ఒక్కదాన్ని అని, ఆయన మానాన్నగారు రమణమూర్తిగారు మంచిస్నేహితులు అన్నారు. వాళ్లిద్దరూ కళా సేవలోనే జీవితమంతా ఉండిపోయారన్నారు. అలాంటి మహానుభావుడి 100 సంవత్సరాల జయంతిసందర్భంగా కళావేదిక స్పెషల్‌మ్యాగజైన్ ఆవిష్కరణ జరగటం ఆనందంగా ఉందన్నారు.. తెలుగుచలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, కార్యదర్శి ప్రసన్నకుమార్, వైవిఎస్ చౌదరి, అనుపమరెడ్డి, రామసత్యనారాయణ, వివి రష్మిక, దర్శకుడు బాబ్జీ, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సినిమా 'సర్కిల్' మోషన్ పోస్టర్

మోస్ట్ టాలెంటెడ్ అండ్ నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ నీలకంఠ నుంచి మరోఇంట్రెస్టింగ్ సినిమా రాబోతోంది.. గతంలో షో అనే ఫీచర్‌ఫిల్మ్‌తో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్, బెస్ట్ స్క్రీన్‌ప్లే విభాగాల్లో రెండు జాతీయ అవార్డు లు,. అలాగే విరోధి, షోచిత్రాలు ఇండియన్ పనోరమలోకూడ సెలక్ట్ అయ్యాయి.. ఈచిత్రాల దర్శకుడు నీలకంఠ ఆ తర్వాత కమర్షియల్ సక్సెస్‌తోపాటు విమర్శకుల ప్రశంసలు కూడ అందుకున్న మిస్సమ్మ, సదా మీ సేవలు వంటిచిత్రాలతో ఆకట్టుకున్నారు. కొంత గ్యాప్ తీసుకుని ఇపుడు మరోసారి సర్కిల్ అనే చిత్రంతో వస్తున్నారు.. ఈచిత్రానికి ఎవరు. ఎపుడు, ఎందుకు శత్రువులవుతారో అనే ట్యాగ్‌లైన్ ఆకట్టుకుంటోంది.. తాజాగా ఈచిత్రం టైటిల్‌తోపాటు మోషన్ పోస్టర్‌ను కూడ విడుదల చేశారు.. ఈ మోషన్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది... ఒక మోడల్ ఫొటో కెమెరా లెన్స్ తిరుగుతుండగా, దానితో పాటు ఎవరు, ఎపుడు, ఎందుకు శత్రువులవుతారో అనే ట్యాగ్‌తో ఎండ్ అవుతుంది. పోస్టర్‌ను చూస్తుంటే ఇది మరోసారి నీలకంఠ తరహాలోనే సాగే వైవిధ్యమైన సినిమాగా కన్పిస్తోంది.. దీంతోపాటు చిత్ర తారాగణం సైతం ఆసక్తికరంగానే ఉంది.. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ సర్కిల్ మూవీలో సాయి రోనక్, బాబా బాస్కర్, ఆర్షిణ్ మెహతా, రిచా పనై, నైనా,పార్థవ సత్య తదితరులు మాట్లాడారు.



## వైసీపీ ప్రభుత్వంపై బిజెపి చార్జ్‌షీట్



ఇచ్ఛాపురం, మే 8 ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అక్రమాలపై భారతీయ జనతాపార్టీ చార్జిషీట్ పేరుతో ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు పార్టీ జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు జి.సాయికుమేష్ చెప్పారు. ఈ ఉపాధి లేదని, అభివృద్ధి లేదని, ముందస్తు ప్రణాళిక లేదని, పరిశ్రమల్లో పెట్టుబడులు రావడం లేదని కేవలం మతమార్పిడిలు, హిందు దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని పార్టీ అధ్యక్షులు సోము వీర్రాజు ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. బాహుదా వంతెనను వెంటనే నిర్మించాలని ఆర్అండ్‌బి ఎస్ఇ కాంతిమతిని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సాలిన డిల్లీ, కామేశ్వరరావు, ఆనంద్, రవి, మహదేవ్,తదితరులు పాల్గొన్నారు.

## సంబరాల నేపథ్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఇచ్ఛాపురం, మే 8 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల దృష్ట్యా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1976-77 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముంబై, హైదరాబాద్, వర్జీనియా, విజయవాడ తదితర ప్రాంతాల నుంచి చిన్ననాటి స్నేహితులు వచ్చారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు 65వ పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. విరాళాలు పోగు చేసి పాఠశాల ఉపాధ్యాయుల పార్కింగ్ షెడ్‌ను నిర్మించి ప్రారంభోత్సవం చేసి పాఠశాలకు అంకితమిచ్చారు.

## నిరుపేద రోగికి ఆర్థికసాయం



ఇచ్ఛాపురం, మే 8 ప్రభాతవార్త

మండలం మశాఖపురం గ్రామానికి చెందిన అంబటి మాధయ్య లివర్ జాండిస్‌తో బాధ పడుతున్నారు. ఇతనికి మశాఖపురం యువకులు 15వేల రూపాయలు, జనసేనపార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి 4వేల రూపాయలు పవన్ సేవా సంస్థ నుంచి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, ధర్మరాజు, ప్రేమ్ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు

ఇచ్ఛాపురం, మే 8 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఉప్పలవీధి ఉత్సవ మండపం నుంచి ఒకరోజు దాసన్నపేట వద్ద, మరోరోజు రథంవీధి వద్ద వేడుకలు నిర్వహిస్తున్నారు. నిత్యం సాంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. గత రెండు రోజులుగా జమర్దస్త్ బృందం కార్యక్రమాలకు, డాన్స్ ప్రోగ్రాంలకు జనాలు తండోపతండాలుగా వస్తున్నారు. ఎమ్మెల్యేబెందాళం అశోక్ పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించింది.

## గురుమూర్తి కుటుంబానికి బాసటగా సీమూరు గ్రామస్థులు

కవిటి,మే8ప్రభాతవార్త:



గురుమూర్తి కుటుంబానికి బాసటగా సీమూరు గ్రామానికి గ్రామస్థులు పలువురు దాతలు నిలిచారు. కొద్దిరోజుల క్రితం గురుమూర్తి తాటిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. గురుమూర్తికి బార్యతోపాటు ఇద్దరు చిన్నారులు. వారి కుటుంబం ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో ఆ బార్య, ఇద్దరు చిన్నారులు రోడ్డున పడ్డారు.పరిస్థితిని గమనించిన సీమూరు గ్రామస్థులు ఆకుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఆ పిల్లలకు భవిష్యత్తు నివ్వాలని దాతలు ముందుకు వచ్చి ఆశిరిపోలమ్మ యూత్ కమిటీ అద్వర్యంలో 50వేల రూపాయిల విరాళాలు సేకరించారు. ఈ మెత్తాన్ని సోమవారంనాడు బార్య లక్ష్మి చేతికి అందించారు.ఈ కార్యక్రమములో సీమూరు గ్రామానికి చెందిన నాయుడు శివంగి బాలరాజు, మాజీ సర్పంచ్ శివంగి ఆదినారాయణ, శివంగి ధనరాజు, శివంగి వల్లభరావు,దానయ్యలతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఘనత ముఖ్యమంత్రి జగనన్నదే

### జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు

కవిటి,మే8ప్రభాతవార్త:



అభివృద్ధి ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనంటూ జెడ్‌పి చైర్మన్ పిరియా విజయసాయిరాజులు అన్నారు.ఈమేరకు సోమవారంనాడు మండలం బెజ్జిపుట్టుగ గ్రామములో పంచాయితీ నిధులతో నిర్మించిన షాపింగ్‌కాంప్లెక్స్‌లను చైర్మన్ విజయసాయిరాజులుప్రారంబోత్సవం చేసారు.ఈ సందర్భముగా విజయమ్మ మాట్లాడుతూ పంచాయితీలు ఆర్థికంగా పరిపుష్టి చెందాలన్నది ప్రభుత్వ ద్యేయం అంటూ తెలిపారు.ఈ కార్యక్రమములో ఎంఎల్‌సి నర్తు రామారావు,సమన్వయకర్త పిరియా సాయిరాజు,ఎంపిపి కడియాల పద్మప్రకాష్,సర్పంచ్ ఎస్‌పి నారాయణస్వామి,మండలపిరషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజి,కర్రి గోపయ్య,మండలకోప్షన్ పాండవ చంద్రశేఖర్,ఎంపిటిసిలు పూడి నీలాచలం,దుద్ది హేమలత ధర్మారావులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న శ్రేయమిశ్రా

పాతపట్నం, మే 8 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రానికి చెందిన ఎస్‌పి మిశ్రా కుమార్తె శ్రేయమిశ్రా కూచిపూడి, భరతనాట్యంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీతగా ఎంపికై రాష్ట్రపతి ద్రౌపదిముర్మ చేత అవార్డును అందుకున్నారు. ఆమె అనేక రాష్ట్రాల్లో కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలు చేసి అనేక అవార్డులు రివార్డులు సంపాదించుకున్నారు. శ్రేయమిశ్రాను ప్రోత్సహించేందుకు విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గనాయకులు సిరిపురం తేజేశ్వరరావు వారి ఇంటికి వెళ్లి ఆమెను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో అవార్డులు అందుకోవాలని ఆమెను అభినందించారు. ఆయనతో పాటు సిరిపురం మిత్రబృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిట్టు మహాపాత్రోకు అభినందనలు తెలిపిన సిరిపురం తేజేశ్వరరావు

పాతపట్నం, మే 8 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మిట్టు మహాపాత్రో ఈ నెల 6న విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 594 మార్కులతో జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచాడు. విషయం తెలుసుకున్న విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను, అబ్బాయిని కలిసి అభినందనలు తెలియజేసి దుశ్శాలువతో సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జిల్లాస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం గొప్ప విషయమని అన్నారు. మీ నాన్న దుర్గాప్రసాద్ మహాపాత్రో సైకిల్‌షాప్ పెట్టుకుని మిమ్మల్ని కష్టపడి చదివించారని ఆయన పేరు మీరు నిలబెట్టారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు లింగాల వెంకట కృష్ణారావు తదితర సిరిపురం మిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎంటీఎస్ టీచర్స్



పలాస, మే 8 ప్రభాతవార్త

పలాస ప్రగతిభవన్‌లో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును డిఎస్సీ 1998 ఎంటీఎస్ టీచర్స్ కలిసి ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాడు ప్రతిపక్ష నేత హోదాలో జగన్మోహన్‌రెడ్డి చేపట్టి ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం నేడు అధికారంలోకి వచ్చినతర్వాత ఇచ్చిన మాట ప్రకారం డిఎస్సీ 1998 అభ్యర్థులకు ఉద్యోగం కల్పించారని, ఇది 25 ఏళ్ల నాటి కలని గత ప్రభుత్వాల దృష్టికి అనేకమార్లు తమ సమస్యను తీసుకెళ్లామని, తామిచ్చిన వినతులను చెత్తబుట్టలకే పరిమితం చేశారని తెలిపారు. మా అందరికీ గురువుల స్థానంలో నిలబెట్టినఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుతో కలిసి పాలాభిషేకం చేశారు.

## 104 ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలి



పలాస, మే 8 ప్రభాతవార్త

104 ఎంఎంయే ఉద్యోగస్తులకు ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన మామీలు అమలు చేయాలని గతంలో వలే రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా 104 ఎంఎంయూ ఉద్యోగస్తులను నిర్వహించాలని, ఆప్కాస్‌లో చేర్చి ఉద్యోగ బద్రత కల్పించాలని, అలాగే జీఓ నెంబరు 44, 59 ప్రకారం పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని, ఎంప్లాయిస్ కంట్రిబ్యూషన్ అరబిందో యాజమాన్యమే చెల్లించాలని, డిఎస్సీ, ఆర్వో నియమించబడిన సీనియర్ డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 0 నుంచి 5, 5 నుంచి 10, 10 ప్లస్ సంవత్సరాల సర్వీస్ పూర్తయిన వారికి స్లాబ్ సిస్టం ఆటోమేటిగ్గా అప్‌డేట్ చేయాలని, అలాగే ప్రతినెల జీతాలు బకాయిలు లేకుండా చెల్లించాలని, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగస్తులకు స్థానిక ప్రదేశాలకు బదిలీ చేయాలని కోరారు. అలాగే 104 రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ఈ నెల 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరిగే ఉద్యమంలో మొదటి రోజుగా శ్రీకాకుళం జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ మరియు జిల్లా మేనేజర్‌లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో జిల్లా ప్రెసిడెంట్ నారాయణరావు, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బమ్మిడి లోకనాధం, ట్రెజరర్ సనపల నరేష్, కమిటీ మెంబర్ అన్నెపు ధనలక్ష్మి, 104 డ్రైవర్లు, డీఈఓలు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన

పలాస, మే 8 ప్రభాతవార్త



పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఉత్తీర్ణత శాతంతో పాటు 12 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం బ్రాహ్మణతర్లా, లక్ష్మీపురం, నీలిభద్ర, కేదారిపురం, పూర్ణభద్ర, అమలకుడియా గ్రామాల్లో ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థుల ఇంటికి వెళ్లి అభినందనలు తెలిపి మిఠాయిలు తినిపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి ఫలితాలు పొందారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఎస్.వి.రమణారావు, కొయ్యల శ్రీనివాసరావు, డి.జనార్ధనరావు, బి.కిషోర్, ఎస్.భీమశంకర్, వి.విష్ణాచారి, ఎం.మోహనరావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఆర్.రమేష్‌బాబు పాల్గొన్నారు.

## ప్రతి పొదుపు సంఘంలో ఒక జీవనోపాధి యూనిట్

### ఏపీఎం పైడి కూర్మారావు



ఆమదాలవలస, మే 8 ప్రభాతవార్త

గ్రామీణ స్వయంశక్తి సంఘాలలో మహిళలు తీసుకుంటున్న రుణాల నుంచి ప్రతి పొదుపు సంఘంలో కనీసం ఒక జీవనోపాధి యూనిట్ ఉండేటట్లు లక్ష్యం పెట్టుకుని సిబ్బంది పని చేయాలని వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు ఆదేశించారు. సోమవారం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన లోకోస్ యాప్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు వాడుకుంటున్న అప్పులను ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. పిల్లల ఉన్నత చదువులతో పాటు వారి కుటుంబ జీవనోపాదులను మెరుగుపర్చుకోవడానికి మాత్రమే ఉపయోగిస్తూ తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని శతశాతం తిరిగి చెల్లించాలని సూచించారు. ప్రతి సంఘం తమ సొంత నిధులను పూర్తిగా వినియోగించుకున్న తర్వాత సొంత సంస్థలైన గ్రామ సంఘం, మండల సమాఖ్య, శ్రీనిధిని పూర్తిస్థాయిలో వినియోగించుకున్న తర్వాత మాత్రమే మైక్రో క్రెడిట్‌ప్లాన్ తయారు చేసుకుని బ్యాంకు రుణం పొందాలని సూచించారు. హౌసింగ్ ఇల్లు కట్టుకుంటున్న ప్రతి సభ్యురాలికి కనీసం 35వేల రూపాయలు రుణం మంజూరు చేయించాలని తెలిపారు. 18నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు పిఎంజెబివై 70 సంవత్సరాల లోపు మహిళలంతా సురక్ష బీమా యోజనలో నమోదయ్యేటట్లు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లు, అన్ని గ్రామ సంఘాల విఓఎలు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సంతబొమ్మాళి, మే 8 ప్రభాతవార్త



గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ చిన్నవాడు అన్నారు. సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే నౌపడలో సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి వేసవి విజ్ఞాన శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవి విజ్ఞాన శిబిరం 40 రోజులు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చే బాల బాలికలకు కథలను చెప్పించడం, పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సంతబొమ్మాళి, నౌపడ గ్రంథాలయాల అధికారులు రామకృష్ణ, రూపావతి, ఆదర్శ పాఠశాల హెచ్‌ఎం జయకృష్ణారెడ్డి,సంతబొమ్మాళి సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం రామారావు, భవిత స్కూల్ ఉపాధ్యాయులు భాస్కరరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి ర్యాంకులు సంపాదించండి



ఆమదాలవలస, మే 8 ప్రభాతవార్త

బుధవారం జరగబోయే పోలిసెట్ ఎంట్రన్స్ పరీక్ష బాగా రాసి మంచి ర్యాంకులు సంపాదించాలని ఆమదాలవలస ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.నారాయణరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏప్రిల్18 నుంచి పోలిసెట్ ఎంట్రన్స్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణ కళాశాలలో అందించారు. ఈ శిక్షణలో దాదాపు 30మంది విద్యార్థులు పాల్గొనగా వారికి ప్రతిరోజు అధ్యాపకులతో ఉచిత శిక్షణ అందించామన్నారు. మెటీరియల్ ఉచితంగా అందించడంతో పాటు పలు మోడల్ పేపర్స్ ఇచ్చామని పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు సోమవారం మోడల్ టెస్ట్ నిర్వహించామని చెప్పారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు చెప్పారు. మంచి ర్యాంక్ సంపాదించినట్లయితే మీరు అనుకున్న కళాశాలలో చేరవచ్చు అన్నారు. పాలిటెక్నికల్ విద్యపూర్తయిన తర్వాత ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవచ్చని చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబానికి పాలిటెక్నిక్ కోర్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎంట్రన్స్ పరీక్షకు సమయం ఒక్కరోజే ఉన్నందున విద్యార్థులు మోడల్ పేపర్స్‌ను స్టడీమెటీరియల్ పూర్తిగా చదవాలన్నారు. ఆయా గ్రూపును బట్టి సీట్లు ఉంటాయని రిజర్వేషన్లు కేటగిరిలు వారీగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం హెడ్ అన్నెపు గోపి, ఈసీ ఫ్యాకల్టీ హెడ్ పి.శ్రీనివాసరావు, మ్యాథ్స్ అధ్యాపకులు సత్యన్నారాయణ,వివిధ విభాగాధిపతులు, సిబ్బంది ఉన్నారు.

## అమ్మవారి పండుగల సందర్భంగా నీటి సరఫరా

ఆమదాలవలస, మే 8 ప్రభాతవార్త

ఆమదాలవలస పురపాలక సంఘ పరిధిలో మెట్టక్కివలస ఏరియా మరియు అక్కివలస ఏరియా అమ్మవారి పండుగలు సందర్భంగా 9, 10 తేదీల్లో ఉదయం 5.30 నుంచి మంచినీటి సరఫరా చేయబడునని మున్సిపల్ అధికారులు తెలిపారు. కృష్ణాపురం, ఫైర్‌స్టేషన్, సాయినగర్, పుసవానిపేట,కొత్తకోటవారివృధి,మోనంగివారివీధి, లక్ష్మినగర్, పాతినవానిపేట, పూజారిపేట, డాబాలవానివీధి. కుసుమంచివారివీధి, చంద్రయ్యపేట,గణేష్‌నగర్, గేట్ ఏరియా, పాత ఆమదాలవలస, వెంగళరావు కాలనీ ఏరియాలకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 వరకు మంచినీటి సరఫరా చేయబడునని తెలిపారు. ఈరెండు రోజులకు నీటి సరఫరా మార్పులను గమనించి ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు.

## తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

సంతబొమ్మాళి, మే 8 ప్రభాతవార్త



సంతబొమ్మాళి గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీపురంకు వెళ్లే రహదారిలో మోటార్ నుంచి ట్యాంకుకు వెళ్లే మెయిన్ పైప్‌లైన్ పాడైంది. దీంతో గత రెండు రోజులుగా తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ విషయం స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి దృష్టికి గ్రామస్తులు తీసుకురాగానే ఆమె వెంటనే స్పందించి పాడైన పైప్‌లైన్‌ను సిబ్బందితో మార్పించారు. అలాగే రెయ్యపేట మోటార్ ప్లానెల్ బోర్డు కూడా మార్పించారు. వేసవిలో నీటి ఎద్దడి దృష్టిలో పెట్టుకుని సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు దగ్గరుండి పనులు చేయించి నీటి సరఫరాను పునరుద్దరణ చేశారు. అలాగే ఇంజనీరింగ్ అసిస్టెంట్ ధర్మాన కావ్య అలాగే గ్రామ ప్రజలు వార్డు మెంబర్ పాల్గొన్నారు.

## నాలుగు గ్రామాలకు విద్యుత్ నిలిపివేత



జలుమూరు, మే 8 ప్రభాతవార్త

మండలంలోని జలుమూరు గ్రామం, సుబ్రహ్మణ్యపురం,నామాలపేట,కోన సింహాద్రిపేట గ్రామాలకు మంగళవారం సాయంత్రం 3 నుంచి సిరిమానోత్సవం పూర్తయిన వరకు విద్యుత్‌ను ఆయా గ్రామాలకు సరఫరాను నిలిపి వేయబడును. సిరిమానోత్సవం ఊరేగింపు జరుగుతున్న సమయంలో సర్వీసు వైర్లు తీయడం, కలపడంజరుగుతుంది.ఆ సమయంలో దయచేసి వినియోగదారులందరూ వారి తాలుకా ఇన్వెర్టర్ మెయిన్స్ ఆపమని కోరడమైనది. ఈ అసౌకర్యానికి దయచేసి విద్యుత్ సిబ్బందికి సహకరించాల్సిందిగా ఎఇ వారణాశి వెంకటేశ్వరరావు కోరారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ప్రతిఒక్కరి సమాచారం అధికారుల వద్ద ఉండాలి

### సర్వే అండ్ సెటిల్‌మెంట్ కమిషనర్ సిద్ధార్థజైన్

శ్రీకాకుళం, మే 8 ప్రభాతవార్త



జిల్లాలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య సమాచారం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల సమగ్ర సమాచారం సంబంధిత అధికారుల వద్ద ఉండాలని రాష్ట్ర ల్యాండ్స్ అండ్ సెటిల్‌మెంట్ కమిషనర్ మరియు జిల్లా తుపాన్ ప్రత్యేకాధికారి సిద్ధార్థజైన్ పేర్కొన్నారు. సోమవారం హిరమండలంలోని పిహెచ్‌సిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రోగుల నుంచి వివరాలను సేకరించారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పిహెచ్‌ఈఎల్ ద్వారా అందిస్తున్న 108 రకాల సేవలు అమలుపై జిల్లా వైద్యశాఖాధికారి బి.మీనాక్షిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సిబ్బందితో ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్ష జరిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పనితీరును, రికార్డుల నిర్వహణను పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సాయిగీతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిహెచ్‌సి పరిధిలోని పెద్ద సంకిలి సబ్‌సెంటర్‌ను ఆయన పరిశీలించారు. సబ్‌సెంటర్ వార్డు ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్న అనంతరం బ్యారేజ్ సెంటర్ వద్ద గల అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా మహిళలకు అందుతున్న సంక్షేమ పథకాలు, బాలింతలకు గర్భిణీలకు, చిన్నపిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారాలను జిల్లా స్త్రీ శిశుసంక్షేమ శాఖ పథక సంచాలకులను అడిగి తెలుసుకున్నారు. పలువురు మహిళలకు వీటిపై అవగాహన కల్పించి వారి వద్ద నుంచి వివరాలను సేకరించారు. తదుపరి శుభలయ ఆర్ఆర్ కాలనీ పాఠశాల ఆవరణలో జరిగిన నాడునేడు పనులను పరిశీలించారు. పనులపై ఏఈ రామారావును పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా పని చేస్తున్నామన్నారు. ఈ పర్యటనలో టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, టెక్కలి డివిజన్ డిఎంహెచ్ఓ శైలజ, కొత్తూరు ఐసిడిఎస్ సిడిపిఓ విమలరాణి, పలువురు అధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మెరిసిన మౌన్య



కోటబొమ్మాళి, మే 8 ప్రభాతవార్త

మండలం కురుడు పంచాయతీ పాకివలస గ్రామానికి చెందిన ట్యాక్సీవాలా తోట కామేశ్వరరావు కుమార్తె మౌన్య పది ఫలితాల్లో చక్కని ప్రతిభను కనబర్చింది. కోటబొమ్మాళి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో చదువుకున్న మౌన్య 600 మార్కులకు గాను 531 మార్కులను సాధించింది. విద్యార్థిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణానికి సహకరించాలి

కోటబొమ్మాళి, మే 8 ప్రభాతవార్త



మండల కేంద్రం కోటబొమ్మాళి మండల పరిషత్ వాణిజ్యసముదాయాల వెనుక ఉన్న స్థలంలో అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణానికి సహకరించాలని స్థానిక దళిత నాయకులు ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావును కోరారు. సోమవారం ఆయన చాంబర్‌లో కలిసి గత కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్నప్పటికి స్థలం కేటాయింపు జరగలేదని మీ హయాంలో మంజూరు చేసి ఆడిటోరియం నిర్మాణానికి అంగీకరిస్తే దళితులకు మేలు చేసినవారు అవుతారని వారన్నారు. స్పందించిన ఎంపీపీ స్థలాన్ని పరిశీలించి మండల సర్వేయర్‌ను విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాళ్ల సంజీవరావు, దళిత నాయకులు బోకర మోహనరావు, బోకర జడ్డన్న, దువ్వారపు సింహాచలం, విశ్రాంత ఉద్యోగులు కూన మల్లయ్య, కరజాన భాస్కరరావు, ఉపాధ్యాయులు సామ సంజీవరావు, యువ దళిత నాయకులు అక్కురాడ సురేష్ తదితరులు ఉన్నారు.

## వేసవి విజ్ఞాన సదస్సు ప్రారంభం



పాతపట్నం, మే 8 ప్రభాతవార్త

స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవివిజ్ఞాన సదస్సు పాతపట్నం సిఐ వినోద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సమయం పిల్లలు సెల్‌ఫోన్‌లతో మమేకం అవ్వకుండా కాలాన్ని వృధా చేయకుండా ఈ వేసవి విజ్ఞాన సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మరో ముఖ్యఅతిథిగా వచ్చిన ఎస్సై ఎన్.కామేశ్వరరావు మాట్లాడుతూ చరిత్రలో ఎంతోమంది మహానుభావులు పేదరికంలో పుట్టి కూడా ఉన్నత శిఖరాలు అందుకున్నారని అటువంటివారి జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. శాఖ గ్రంథాలయ అధికారి కాళ్ల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సహాయకులుగా ఎడ్ల రామారావు వ్యవహరించారు. వివిధ పాఠశాలల నుంచి 29 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గడబపేట గ్రామస్తులకు కొండపట్టాలు ఇప్పించండంటూ సర్పంచ్ వినతి

కొత్తూరు, మే 8 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గూనభద్ర ఆర్ఆర్‌క కాలనీ పరిధిలో నివశిస్తున్న 42 కుటుంబాలకు కొండ పట్టాలు అందజేయాలని గూనభద్ర ఆర్ అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు సోమవారం సీతంపేట ఐటీడీఏ సముదాయంలో జరిగిన స్పందనలో పీఓ కల్పనాకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన పీఓ కల్పనాకుమారితో మాట్లాడుతూ హిరమండలానికి చెందిన వంశధార నిర్వాసితులైనందున ఉపాధి అవకాశాలు పూర్తిగా లేవని, ఇదివరకే సర్వే కూడా పూర్తయిందన్న విషయాన్ని పిఓ దృష్టికి సర్పంచ్ సాధుబాబు తీసుకెళ్లారు. ఇదే విషయమై స్పందించి తక్షణమే కొండపట్టాలు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన ఐటిడిఎ పిఓకు వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం ఐటిడిఎ సముదాయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ గ్రామసర్పంచ్ పెదకోట సాధుబాబు వెంట గడబపేట గ్రామస్తులు పైల వెంకటరావు, అల్లు దశమి,గొర్లె సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## అన్నంపేట ఉపాధిలో అక్రమాలు

### -పట్టణంలో పని చేసిన వారికి మస్టర్లు -నష్టపోతున్న వేతనదారులు

బూర్జ, మే 8 ప్రభాతవార్త



మండలంలోని అన్నంపూట గ్రామంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా జరుగుతున్న చెరువు పనుల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు సోషల్ ఆడిట్‌లో బట్టబయలు అయ్యింది. గత నాలుగు రోజులుగా గ్రామంలో నిర్వహిస్తున్న సోషల్‌ఆడిట్‌లో వేతనదారులు వారి బాధలను అధికారుల ముందు వెల్లడించారు. హైదరాబాద్, విశాఖపట్నం వంటి పట్టణ ప్రాంతాల్లో పని చేసుకుంటున్న వారికి కూడా మస్టర్లు వేయడంతో వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా డబ్బు జమ అవుతుంది. ఈవిధంగా ఉపాధి సిబ్బంది దుర్వినియోగం చేస్తూ వాళ్ల జేబులు నింపుకుంటున్నారనేది ఆడిట్‌లో స్పష్టమైంది. రాజకీయనాయకులకు, బడాబాబులకు ఈ నగదు చేరుతుందని వేతనదారులు ఆడిట్‌కి వచ్చిన అధికారుల ముందు మొర పెట్టుకున్నారు.ఈ కారణంగా మండుతున్న ఎండల్లో రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి పనిచేసిన నిరుపేదలమైన తమకు శ్రమకు తగ్గ ఫలితం దక్కడం లేదని వేతనదారులు సోమవారం జరిగిన గ్రామసభలో వెల్లడించారు. అవినీతికి అవసరమైన రుజువులు, ఆధారాలు సమాచార హక్కు చట్టం ద్వారా తీసుకుని సిద్ధంగా ఉన్నామని వారు బయటపెట్టారు. అక్రమాలకు పాల్పడిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని కొంత మంది వేతనదారులు డిమాండ్ చేశారు. ఇక్కడ పరిస్థితిని ఏం చేయాలో తోచక ఆడిట్ అధికారులు తెల్ల మొహం వేసుకున్నారు. పూర్తి వివరాలతో ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్తామని వారు గ్రామసభలో తెలిపారు.

09-05Pg10exHMNWJQE:Layout 1 5/9/23 12:13 AM Page 1



## డబ్ల్యుటిసి ఫైనల్‌కు రాహుల్ ఔట్ ఇషాన్ ఇన్..!

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా వచ్చే జూన్ ఏడవ తేదీనుంచి ఆస్ట్రేలియాలోప్రారంభం అవుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి భారత్ జట్టులో మార్పులు చేసారు. గాయపడిన ఓపెనర్ కెఎల్ రాహుల్ స్థానంలో యంగ్ వికెట్‌కీపర్ ఇషాన్ కిషన్‌ని జట్టులోకి ఎంపికచేసినట్లు బిసిసిఐ ప్రకటించింది. ఐపిఎల్ 2023లో ఆడుతూ కెఎల్‌రాహుల్ గాయపడ్డాడు. దాంతో ఇప్పటికే ఐపిఎల్ జట్టు లక్నోసూపర్‌జెయింట్స్‌ని కెఎల్‌రాహుల్ వీడగా ఆతనిస్థానంలో కరుణ్‌నాయర్‌ని తీసుకున్నారు. ఇక తుదివిడత జట్టులో కెప్టెన్‌గా రాహుల్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్య రహానె, ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్‌షమీ మహ్మద్‌సిరాజ్, ఉమేష్ యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లు ఉంటారు. స్టాండ్‌బైగా రుతురాజ్‌గైక్వాడ్, ముకేష్‌కుమార్, సూర్యకుమార్‌యాదవ్‌లను ఎంపికచేసారు.

## ధోనీ కెప్టెన్సీ ఉంటే ఆర్సీబీకి టైటిల్

### పాక్‌మాజీ కెప్టెన్ వసీమ్ అక్రమ్



**ముంబయి:** ఐపిఎల్ చరిత్రలో అత్యధిక టైటిళ్లను సాధించిన జట్టుగా ముంబయి ఇండియన్స్ పేరిట రికార్డు ఉంది. కెప్టెన్ రోహిత్ సారధ్యంలోనే ఐదు కప్‌లను ముంబయి గెలిచింది. తర్వాత ఎంఎస్‌ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు టైటిళ్లను గెలిచింది. స్టార్లతోకూడిన ఆర్సీబీ జట్టుమాత్రం ఒక్కసారి కూడా కప్ గెలవలేదు. మూడుసార్లు ఫైనల్‌కు చేరినా టైటిల్‌మాత్రం సాధించలేదు. అనిల్‌కుంబ్లే 2009, డానియల్ వెటోరి 2011, విరాట్‌కోహ్లీ 2016 సారథ్యంలో బెంగళూరు ఫైనల్‌కువెళ్లింది. ప్రస్తుత సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. ఈక్రమంలో ఆర్సీబీ టైటిల్‌గెలవలేక పోవడంపై పాక్‌మాజీ కెప్టెన్ వసీమ్ అక్రమ్ తీవ్ర వ్యాఖ్యలుచేసాడు. ఆర్సీబీ కూడా మూడు ఐపిఎల్ టైటిళ్లను గెలిచేది. ఎంఎస్‌ధోనీ వారికి కెప్టెన్‌గా ఉండి ఉంటే అది సాధ్యం అయ్యేది. ఇప్పటివరకూ బెంగళూరు ఒక్కటీ గెలవేలుద. అయినా ఫ్యాన్స్‌నుంచి భారీ మద్దతు వస్తోంది. టాప్ ప్లేయర్లు ఆజట్టుసొంతం. విరాట్‌వంటి స్టార్‌ప్లేయర్‌ఉన్నా దురదృష్టవశాత్తూ విజేతగా నిలవలేకపోతోంది. అదే ధోనీ ఆర్సీబీ కెప్టెన్ అయి ఉంటే ఆమూడు టైటిళ్లను గెలిచేది. జట్టుకు కెప్టెన్‌గా ఉండటం ధోనీకి అలవాటుగా మారిపోయింది. విరాట్‌కూడా ఇదేబాటలో ఉన్నా ధోనీ మాయమాత్రంప్రత్యేకం అన్నాడు. ఆతడి మదిలో మ్యాచ్‌కు సంబంధించినన రపణాళికలు సిద్ధంగా ఉంటాయని, బయటకు కూల్‌గా కనిపించినా దోనీ ప్లాన్ మాత్రం జరుపుతూనే ఉంటాడని వెల్లడించాడు. విరాట్‌కూడా ఆటగాళ్లనుప్రోత్సహిస్తాడని, ధోనీ కూడా కూల్‌గా సహచరల్లో విశ్వాసం నింపుతాడన్నాడు.



## ఐసిసి ఫస్ట్‌ర్యాంక్ 48 గంటల్లో ఆవిరి!

**కరాచి:** ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో తొలిసారి నిలిచిన పాకిస్థాన్‌కు ఆ ఆనందం 48 గంటల్లోనే ఆవిరి అయిపోయింది. రెండు రోజులకే మూడోస్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్‌తో జరిగిన చివరి వన్డేలో ఓడిన పాక్ తొలతిస్థానాన్ని ఆస్ట్రేలియాకు కోల్పోయింది. కివీస్‌తో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌ను 4:1 తేడాతో గెలిచినా చివరి మ్యాచ్‌లో ఓడిపోవడంతో పాకిస్థాన్ టాప్ పొజిషన్‌నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. న్యూజిలాండ్‌తోజరిగిన నాలుగో వన్డేలో 102 పరుగులు తేడాతో గెలిచిన పాక్ డెసిమల్స్‌తేడాతో భారత్, ఆస్ట్రేలియా జట్లను వెనక్కినెట్టి ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌స్థానానికి వచ్చింది. పాకిస్థాన్ వన్డేల్లో నంబర్‌వన్‌జట్టుగా నిలవడం ఇదేతొలిసారికావడంతో పాక్ ఫ్యాన్స్ సంతోషించారు. అదేసమయంలో బాబర్ ఆజమ్ 97 ఇన్నింగ్స్‌లో వన్డేల్లో వేగంగా ఐదువేల పరుగుల మైలురాయిని చేరుకున్న క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. చివరి వన్డేలో న్యూజిలాండ్ 47 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది.దీనితో పాక్ మూడోస్థానానికి పడిపోయింది. 113 పాయింట్లతో ఆసీస్ తొలిస్థానంలో ఉంటే 113 పాయింట్లతోనే భారతక్ష్ రెండోస్థానంలోనిలిచింది. 112పాయింట్లతో పాక్ తర్వాతస్థానంలోనిలిచింది.పాక్‌చేతిలో వన్డేసిరీస్‌లో ఓడిన న్యూజిలాండ్ పాయింట్లపట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. న్యూజిలాండ్‌పై అద్భుతంగా ఆడినట్లు చెప్పిన బాబర్ ముగింపు మాత్రం తాము కోరుకున్న విధంగా లేదన్నాడు. చివరివన్డేలో తాము టాపర్డర్ ఆకట్టుకోలేకపోయిందన్నాడు. ఆఘా, ఇఫ్తికర్‌మంచి భాగస్వామ్యం ఇచ్చినా గెలవలేకపోయామన్నాడు.

## లక్నో జట్టుకు పేసర్ మార్క్‌వుడ్ దూరం!



**లక్నో:** ఐపిఎల్ 2023 సీజన్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌కు మరో షాక్ తగిలింది. తొడ కండరాల గాయంతో కెప్టెన్ రాహుల్ సీజన్ మొత్తానికి దూరం కాగా తాజాగా స్టార్ పేసర్ మార్క్‌వుడ్ టోర్నీ నుంచి తప్పుకున్నాడు. తన సతీమణి సారా లోన్స్‌డేల్ రెండో బిడ్డకు జన్మనివ్వడంతో ఈ ఇంగ్లండ్‌పేసర్ స్వదేశానికి వెళుతున్నాడు. ఈ అంశాన్ని ఆతడే స్వయంగా లక్నో సూపర్ జెయింట్‌సన మీడియా ప్రతినిధికి వెల్లడించాడు. ఈ విడియోను లక్నో యాజమాన్యం ట్విట్టర్ వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ సీజన్ ప్రారంభానికి ముందే మార్క్‌వుడ్ మేనేజ్‌మెంట్‌కు సైతం తెలిపాడు. రెండో బిడ్డ న్మించిన తర్వాత వెళ్లిపోతానని కూడా చెప్పాడు. మళ్లీ వస్తాడా రాడా అనేదానిపై స్పష్టత లేదు. ఆతడు చెప్పినమాటలు వింటేమాత్రం మళ్లీ వచ్చే ఛాన్స్‌లేదు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌లు ఆడిన మార్క్‌వుడ్ 11 వికెట్లతో జట్టు విజయంలో కీలకంగా నిలిచాడు. నాభార్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అందుకే స్వదేశానికి వెళ్లాలనుకుంటున్నా. మళ్లీకచ్చితంగా రావడానికి ప్రయత్నిస్తా. నన్ను క్షమించండి ఈసీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు మాత్రమే ఆడాను. ఆడిన మ్యాచ్‌ల్లో వికెట్లుకూడా తీసాను అని చెప్పాడు. లక్నో ఫ్రాంచైజీలోభాగం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపాడు. గాయాల బెడదతో సతమతం అవుతున్న లక్నోకు మార్క్‌వుడ్ దూరం కావడం కోలుకోలేని షాక్. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన లక్నోన ఐదుమ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించి పాయింట్లపట్టికలో మూడో స్థానంలోకొనసాగుతోంది. చివరిమూడుమ్యాచ్‌లకు మూడు గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు విజయాలుసాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.



## స్పైడర్‌మ్యాన్ మూవీకి గిల్ డబ్బింగ్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అదరగొడుతున్న టీమిండియా యువ ఓపెనర్ శుభమన్‌గిల్ కొత్త ఛాన్స్ కొట్టేస్తున్నాడు. మాలివుడ్‌మూవీ స్పైడర్ మ్యాన్ ఎక్రాస్‌ది స్పైడర్‌వెర్స్‌కు శుభమన్ గిల్ డబ్బింగ్ చెపుతున్నాడు. గిల్ హిందీతోపాటు పంజాబీ వెర్షన్‌లకు తన వాయిస్‌ను ఇస్తాడు. ఈ సమాచారం మూవీమేకర్స్ సోమవారం వెల్లడించారు. ఈ యానిమేషన్‌చిత్రాన్ని సోని పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా దేశవ్యాప్తంగా జూన్‌రెండున విడుదల చేయనుంది.

ఈ మూవీ పది భాషల్లో రిలీజ్‌కానుంది. కాగా పవిత్ర ప్రభాకర్ అలియాస్ ఇండియన్‌స్పైడర్‌మ్యాన్ అనే క్యారెక్టర్‌నేపథ్యంలో ఇండియన్ వెర్షన్‌మూవీ సాగుతుంది. హిందీ, పంజాబీ భాషల్లో ఇండియన్ స్పైడర్‌మ్యాన్ చిత్రానికి వాయిస్ అందించడం చాలా సంతోషంగా ఉందని గిల్ అన్నాడు. ఈ సినిమా విడుదలకోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లుచెప్పాడు. మంచి ఫామ్‌లో ఉన్న గిల్ గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా టోర్నీలో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన గిల్ నాలుగు అర్థసెంచరీలతో 469 పరుగులుచేసాడు.

## గిల్ మరింత దూకుడు పెంచాల్సిందే: సెహ్వాగ్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెలరేగుతున్న శుభమన్‌గిల్ ఇదే ఫామ్‌తో కొనసాగాలని, అన్ని ఫార్మాట్లలోను గిల్ ఫామ్‌లో ఉన్నా ఇంకా మెరుగ్గా పరుగులుచేయాలని మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సూచించారు. ఒకవేళ నేనే గిల్‌ను అయితే మాత్రం ఇలాంటి ప్రదర్శనతో తృప్తిపడనని, మంచి ఫామ్‌లో ఉండి పరుగుల సంఖ్యను ఇంకా పెంచుకోడానికి కృషిచేస్తానన్నాడు. ఇపుడు గిల్ విషయంలో మాత్రం పెద్దగ ఆమెరుగుదల లేనట్లుంది. షాట్లు అద్భుతంగా పడుతున్నప్పటికీ ఇంకాస్త దూకుడు ప్రదర్శించాలని, లీగ్‌దశలో చివరి మ్యాచ్‌ల్లో భారీగా పరుగులు చేయాలని, ఈసీజన్‌లో ఆతడినుంచి సెంచరీవస్తుందని ఆశిస్తున్నట్లు సెహ్వాగ్ పేర్కొన్నాడు. చివరివరకూ మరింత దూకుడుతో ఆడాలని, మరిన్ని పరుగులుచేయాలన్నాడు. సీజన్‌ముగిసేసరికి కనీసం 600 నుంచి 700 పరుగులుచేయాలన్నాడు. లక్నో సూపర్‌ఝెయింట్స్‌పై సూపర్ ఇన్నింగ్స్ ఆడిన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌శుభ్‌మన్‌గిల్ 94 పరుగులతో సెంచరీ మిస్‌చేసున్నాడు. గుజరాత్ తరపున అత్యధికపరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలో గిల్ తొలిస్థానంలో ఉన్నాడు. 469 పరుగులుచేసాడు. ఆతడికి చాలాదూరంలో హార్థిక్ పాండ్యా 277 పరుగులతో రెండోస్థానంలో నిలిచాడు.


## ఇన్వెస్టర్లకు చాట్‌జిపిటి కాసుల పంట..

**ముంబై, మే 8:** సాధారణంగా పెట్టుబడులు పెట్టే వారు తమ సొంత పరిజ్ఞానంతో లేదా కొందరు అందించే సూచనలతో ట్రేడింగ్ చేస్తుంటారు. మరికొందరు రిస్క్ తీసుకోలేక మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లలో పెట్టుబడులు పెడుతుంటారు. కానీ ఇప్పుడు ఏఐ ట్రెండ్ ఇందులో సంచలనాలను సృష్టిస్తోంది. పర్సనల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. స్టాక్ పికింగ్‌లో కొంతమంది ప్రముఖ ఇన్వెస్టర్లను ఫాలో అవటం కంటే చాట్‌బాట్ మెరుగైన సలహాలు ఇస్తున్నట్లు కూడా నివేదికలు చెబుతున్నాయి. మార్చి 6–ఏప్రిల్ 28 మధ్య ఫైండర్ డాట్‌కామ్ నిర్వహించినప్రయోగంలో చాట్‌జిపిటి ద్వారా ఎంపిక చేయబడిన 38 స్టాక్‌ల డమ్మీ పోర్ట్‌ఫోలియో 4.9శాతం రాబడిని అందించింది. ఇది టాప్ 10 మ్యూచువల్ ఫండ్స్ సగటు కంటే చాలా ఎక్కువని తేలింది. చాట్‌జిపిటి రాక ప్రపంచ వ్యాప్తంగా అనేక విషయాల్లో మార్పులకు నాంది పలికింది. తాజాగా ఫండ్ మేనేజర్ సూచించిన స్టాక్‌లనుంచి చాట్‌జిపిటి రూపొందించిన డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియోతో కూడిన ఫండ్‌లు మెరుగైనరాబడిని ఇచ్చాయని తెలుస్తోంది. ఫండ్ మేనేజర్లు పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించగల ఫండ్‌లను ఎంచుకుంటారు. కానీ ఇప్పుడు చాట్‌జిపిటి ఈ పనిని చాలా బాగా చేస్తోంది. ఏఐ టూల్ చాట్‌జిపిటి సూచించిన కంపెనీలకు తక్కువ రుణ భారం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ టూల్ సదరు కంపెనీల గ్రోత్ హిస్టరీ వంటి అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుసోతనంది. చాట్‌జిపిటి సూచించిన కంపెనీలజాబితాలో మైక్రోసాఫ్ట్, నెట్‌ఫ్లిక్స్, వాల్‌మార్ట్ కూడా ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం చాట్‌జిపిటిలో ఈ సేవలు కేవలం పెయిడ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికోసం నెలవారీ రుసుము 20 డాలర్లుగా ఉంది. అయితే ఈ తరహా పెట్టుబడి నిర్ణయాలు ప్రస్తుతం కొత్త కాబట్టి కొంత జాగ్రత్త పాటించాలి.




## భారత కరెన్సీని వినియోగించుకోలేకపోతున్నాం: రష్యా మంత్రి

**న్యూఢిల్లీ, మే 8:** భారత బ్యాంకుల్లో తమ దేశానికి చెందిన వందల కోట్ల రూపాయలు పోగుపడి ఉన్నాయని రష్యా విదేశాంగ మంత్రి సర్గే లవ్రోవ్ అన్నారు. ఆ సొమ్మును తాము వినియోగించలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. ఇటీవల గోవాలో జరిగిన షాంఘై సహకార సంస్థ విదేశాంగ మంత్రుల మండలి సమావేశంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'ఇదొకసమస్య. మేం ఆ నగదును వినియోగించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ఆ రూపాయలను మరో కరెన్సీలోకి మార్చాలి. మా భేటీలో ఈ విషయంపై చర్చించాం" అని లవ్రోవ్ తెలిపారు. ఎస్‌సిఒ సమావేశానికిఅనుబంధంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్, లవ్రోవ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో మొదటి 11నెలలు రష్యాకు భారత ఎగుమతులు 11.6శాతం తగ్గి 2.8బిలియన్ల డాలర్లకు చేరాయి. అదే సమయంలో దిగుమతులు 41.56 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఈ మేరకు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాలు వెల్లడించింది. ఉక్రెయిన్‌పై దాడి వల్ల పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలతో ఆదాయం కోసం రష్యా తక్కువ ధరకే క్రూడాయిల్‌ను విక్రయిస్తుండడమే ఇందుకు కారణం. దీనిని భారత్ తనకు అనుకూలంగా మార్చుకుంది. దాంతో భారత్ మాస్కోకు అతిపెద్ద చమురు దిగుమతిదారుగా మారిపోయింది. ఏప్రిల్ నెలలో ఇరాక్, సౌదీ అరేబియా దేశాల నుంచి భారత్‌కు అయిన చమురు దిగుమతుల కంటే రష్యా వాటానే ఎక్కువగా ఉంది. ప్రస్తుతం భారత చమురు అవసరాల్లో 36శాతం ఒక్క రష్యానే తీరుస్తోంది. ఏప్రిల్‌లో భారత్ సగటున 4.6 మిలియన్ బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకోగా, అందులో ఒపెక్ దేశాలు 2.1 మిలియన్ బ్యారెళ్లు ఎగుమతి చేయగా, రష్యా 1.67 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు ఎగుమతి చేసింది.





## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఏ దశలోనూ దిగజారలేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో పాటు విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, బలమైన త్రైమాసిక ఫలితాల వంటి కారణాలు సూచీలను ముందుకు నడిపించాయి. చివరికి సెన్సెక్స్ 709.96 పాయింట్లు పెరిగి 61,764.25 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 195.40 పాయింట్లు పెరిగి 18,264.40 పాయింట్ల వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా వంటి షేర్లు మాత్రమే నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్, మహీంద్రా అండ్ మహీంద్రా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మార్చితో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి కోల్ ఇండియా ప్రకటించిన ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో ఈ కంపెనీ షేర్లు మూడుశాతానికిపైగా నష్టపోయింది. చివరికి 1.83 శాతం క్షీణించి రూ.233.05 వద్ద నిలిచింది. కెనరా బ్యాంకు సోమవారం ఫలితాలను ప్రకటించింది. ఏకీకృత ప్రాతిపదికన నికర లాభం దాదాపు రెండింతలు పెరిగి రూ.3,174.74కి చేరింది. కంపెనీ షేరు 1.37శాతం పెరిగి 314.20 రూపాయల వద్ద నిలిచింది. పెన్నార్ ఇండస్ట్రీస్‌కు రూ.682 కోట్లు విలువ చేసే ఆర్డర్లు లభించాయి. దీంతో కంపెనీ షేరు సోమవారం 6.08 శాతం పెరిగి 75 రూపాయల వద్ద స్థిరపడింది.

## కేంద్రానికి ఆర్‌బిఐ నుంచి భారీ నగదు బదలీ

**న్యూఢిల్లీ, మే 8:** భారతీయ రిజర్వ్ బ్యాంకు నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం డివిడెండ్ ఆదాయాన్ని పొందుతుంది. అయితే 2024లో కేంద్రం ఈ మార్గం ద్వారా అధిక ఆదాయాన్ని పొంద నుందని తెలుస్తోంది. వివరాలోలకి వెళితే విదేశీ కరెన్సీ ట్రేడింగ్ ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంకు గణనీయమైన లాభాలను ఆర్జించిందని తెలుస్తోంది. అయితే ఇవి పరోక్షంగా భారత ప్రభుత్వానికి మంచి రాబడిని అందించనున్నాయని తెలుస్తోంది. బడ్జెట్ అంచనాల ప్రకారం కేంద్రానికి రూ.48వేల కోట్లు వస్తాయని అంచనా వేశారు. అయితే పెద్ద స్థాయిలో డాలర్ అమ్మకాలు, తక్కువ ప్రొనిజనింగ్ అవసరాల దృష్ట్యా అంచనాలకు మించి డివిడెండ్ చెల్లింపులు ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. తాజా పరిస్థితులను చూస్తుంటే రిజర్వ్ బ్యాంకు ఈ సారి కేంద్ర ప్రభుత్వానికి రూ.70 వేల నుంచి రూ.80వేల కోట్ల మధ్య ఉండవచ్చని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు, భారత ఆర్థిక వేత్త గౌరా సేన్‌గుప్తా అంచనా వేశారు. గత సంవత్సరం సెంట్రల్ బ్యాంకు రూ.30,307 కోట్ల మిగులును కేంద్రానికి బదలీ చేసింది. డివిడెండ్లపై అధిక అవుట్ గో సంవత్సరంలో అధిక వడ్డీరేట్లు కారణంగా కూడా ఉండవచ్చు. ఆర్‌బిఐ రివర్స్‌రెపో మోడ్‌లో ఉందని బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ ఎకనామిస్ట్ మదన్ సబ్నవిస్ తెలిపారు. బాండ్ హోల్డింగ్‌లపై వడ్డీ ఆదాయం, లిక్విడిటీ సర్దుబాటు సౌకర్యం కూడా గణనీయంగా ఎక్కువగా ఉండదని అంచనా. అలాగే సెంట్రల్ బ్యాంకు లోన్స్ అండ్ అడ్వాన్సుల నుంచి వచ్చే వడ్డీ ఆదాయంలో తీవ్ర పెరుగుదలకు దారితీయవచ్చని తెలుస్తోంది.




## కోకాకోలా, పెప్సీలకు సూడాన్ షాక్..

**ముంబై, మే 8:** ప్రపంచ వ్యాప్తంగా కోకాకోలా, పెప్సీ కంపెనీల శీతలపానీయాల ఉత్పత్తులు చాలా ప్రాచుర్యం పొందాయి. ఎన్ని స్థానిక ఉత్పత్తులు ఉన్నప్పటికీ, ఈ రెండు కంపెనీల హవా మాత్రం తగ్గడం లేదు.ఈ కంపెనీల వ్యాపారానికి సంబంధించి చరిత్ర పుటల్లో చాలా పేజీలు ఉన్నాయి. అయితే ఈ ప్రపంచ దిగ్గజ కంపెనీలు సుడాన్ దేశంలోని వివాదం కారణంగా ప్రభా వితం అవుతున్నాయి. గమ్ అరబిక్ సరఫరా కొరతను అధిగమించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇది అత్యంత డిమాండ్ ఉన్న ఉత్పత్తి. కూల్ డ్రింక్స్, కాస్మె టిక్స్, మిఠాయిలు వంటి వాటి తయారీలో ఇది చాలా ముఖ్యమైన మూలపదార్థంగా ఉంది. అందుకే 1990ల నుంచి గమ్ అరబిక్ అమెరికా ఆంక్షల నుంచి మినహా యించబడింది. గమ్ అరబిక్ అకాసియా చెట్ల నుంచి లభి స్తుంది. ప్రపంచంలో 70శాతం గమ్ అరబిక్ సరఫరా ఆఫ్రికాలోని సూడాన్ సాహెల్ ప్రాంతం నుంచి ఎగుమతి జరుగుతుంటుంది. ఇది శీతల పానీయాల్లో మూలకాల ను కలిపి ఉంచేందుకు దోహదపడుతుంది. రానున్న 6నెలల్లో గమ్ అరబిక్ లభ్యతఇబ్బందికరంగా మారు తుందని కంపెనీలు ఆందోళన చెబుతున్నాయి. సుడాన్‌లో పరిస్థితులు ఎప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటాయో తెలియక కొనుగోలుదారులు, విక్రయదారులు ఆందోళనలోఉన్నారు. ఈ పరిస్థితుల్లో గమ్ అరబిక్ కొనుగోలుకు కంపెనీలు ప్రత్యామ్నా య దేశాలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. గమ్ అరబిక్ లేకుం డా పెప్సీ, కోక్ వంటి కంపెనీలు ఫార్ములేషన్స్ చేయలేవని గ్లోబల్ టాప్– టెన్ సప్లయర్ అయిన అగ్రిగమ్ డైరెక్టర్ వెల్లడించారు.




## వాణిజ్యం

### కృత్రిమ మేధ అణుబాంబుతో సమానం: వారెన్ బఫెట్

**వాషింగ్టన్, మే 8:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్‌జిపిటి వినియోగంపై ప్రపంచ దిగ్గజ పెట్టుబడిదారుడు వారెన్‌బఫెట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏఐని సృష్టించడం అంటే అణు బాంబును తయారు చేయడంతో సమానమని అన్నారు. దీంతో కృత్రిమ మేధస్సు వినియోగంపై ఆందోళన వ్యక్తంచేస్తున్న ప్రముఖుల్లో వారెన్ బఫెట్ కూడా ఒకరు. చాట్‌జిపిటి టూల్స్ వినియోగం వల్ల మానం మనుగడకు ప్రశ్నార్థకంగా మారుతుందని టెస్లాసిఇఒ ఎలాన్‌మస్క్ వ్యాఖ్యానించారు. ఏఐని నిలిపివేయాలని లేఖలు కూడా రాశారు. తాజాగా ఎలాన్ మస్క్ వ్యాఖ్యలకు ఊతం ఇచ్చేలా వారెన్ బఫెట్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. నెబ్రాస్కాలోని ఒమాహాలో జరిగిన బెర్క్‌షైర్ హాత్‌వే వార్షిక సమావేశంలో చర్చ సందర్భంగా




వారెన్ బఫెట్ ఏఐ సాంతికే పరిజ్ఞానాన్ని అణు బాంబుతో పోల్చారు. ఈ అంశాన్ని న్యూయార్క్ పోస్ట్ నివేదించింది. కొంతకాలం క్రితం ప్రముఖ బిలియనీర్, తన స్నేహితుడు బిల్‌గేట్స్ చాట్‌జిపిటి గురించి చెప్పినప్పుడు, దాని సామర్థ్యాల గురించి తెలుసుకొని ఆశ్చర్య పోయా. కానీ సాంకేతికతపై తాను కొంచెం భయపడుతున్నానని చెప్పారు. అన్ని రకాల పనులు ఒక్కరే చేయగలిగే శక్తి సామర్థ్యాలు ఉన్నప్పుడు మనం మిగిలిన పనుల్నిచేయలేం. కొత్తగా సృష్టించలేం. మనం చేసే పని మంచిదై ఉండొచ్చు. కానీ అందులోనూ కొన్ని దుష్ప్రయోజనాలు ఉన్నాయి. అందుకు సరికొత్త నిర్వచనమే అణుబాంబు. రెండో ప్రపంచయుద్ధ సమయంలో అణుబాంబు ప్రయోగం రుజువు చేసిందని గుర్తు చేశారు. మనం ఏం చేసినా, ఏది కనిపెట్టినా 200 యేండ్ల తర్వాత ప్రపంచానికి మేలు చేసేలా ఉండాలి. ప్రపంచం మొత్తాన్ని ఏఐ మార్చేస్తుందని నమ్ముతున్నట్లు చెప్పిన ఆయన ఏ టెక్నాలజీ మానవ మేధస్సు కంటే మెరుగ్గా ఆలోచిస్తాయని తాను అనుకోవడం లేదని స్పష్టం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.